2020-21

Charity No.: 1137074

# మాతెలుగు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్

Telugu Association of London









# LEO

# GLOBAL OVERSEAS

# తెలుగువారి సేవలో తాల్ TAL Serving Telugu Community



# TAL

## *Action in the last 24 months*
## *(2019 - 2020-2021)*

***Every Saturday & Sunday***

- తూర్పు మరియు పశ్చిమ లండన్‌లో తాల్ కల్చరల్ సెంటర్స్ నిర్వహణ
  Running TAL Cultural Centres in both East and West London

***April***

- ఉగాది సంబరాలు – Ugadi Celebrations
- కూచిపూడి శిక్షణ శిబిరం-1 – Kuchipudi workshop 1

***May - August***

- తాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్
  TAL Premier League Cricket Tournament

***October***

- లండన్ ట్రాఫల్గర్ స్క్వేర్‌లో దీపావళి సంబరాలు
  Diwali On Trafalgar Square, London
- కూచిపూడి శిక్షణ శిబిరం-2 – Kuchipudi workshop 2

***November***

- బాలల దినోత్సవం సంబరాలు – Children's Day Celebrations

***December***

- క్రిస్మస్ సంబరాలు – Christmas Celebrations

***January***

- సంక్రాంతి సంబరాలు – Sankranthi Celebrations in both East and West London
- వాలీబాల్ టోర్నమెంట్ – Volleyball Tournament

***April***

- బాడ్మింటన్ టోర్నమెంట్ – Badminton Tournament - Finals





# మా తెలుగు

**Telugu Association of London - TAL**

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ - తాల్**

# 2020-21

## శ్రీ ప్లవనామ సంవత్సర
## ఉగాది వేడుకల ప్రత్యేక సంచిక



సంపాదకులు

హేమ మాచర్ల

సహ సంపాదకులు

రాజేష్ తోరేటి

సహకారం

సూర్య కందుకూరి
వెంకట్ నీల
విజయ్‌కుమార్ బెలిదె
కృష్ణ పాలకొల్లు

**VIRTUAL EVENT**
**Youtube Stream**
**@TAL UK Channel**

**24 ఏప్రిల్ 2021, శనివారం**

# MAA TELUGU

**24th April 2021**

**TAL Ugadi Celebrations Souvenir**

*Editor*
**HEMA MACHERLA**

*Sub-Editors*
**RAJESH TOLETI**

*Magazine Team*
**SURYA KANDUKURI**
**VENKAT NEELA**
**VIJAYKUMAR BELIDE**
**KRISHNA PPALAKOLLU**

*Cover Painting & Design*
**Giridhar Arasavelli**

*Souvenir Composing & Layout*
**Sita Ponnapalli**
**Akshara Creators**
AG-2, Hyderguda, Hyderabad-500 029
Telangana, India. Phone: 91-99496 56668
Email: sakshara@gmail.com

*Souvenir Printing*
**Arunodaya Printpack Pvt. Ltd.**
Plot No 48, Apparel Park,
Gundla Pochampally Village, Medchal
Hyderabad, Telangana-500014.
www.arunodayaprintpack.com




# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | TAL Committee - Board of Trustees | | 5 |
| 2. | ఛైర్మన్ సందేశము | | 6 |
| 3. | Messages | | 9-17 |
| 4. | Convener Messages | | 19&21 |
| 5. | Editorial | | 23 |
| 6. | ఫండ్ రైజింగ్ ట్రస్టీ సందేశము | | 25 |
| 7. | తాల్ జనరల్ సెక్రటరీ సందేశము | | 27 |
| 8. | తాల్ సాంస్కృతిక కేంద్రం - తాల్ కల్చరల్ సెంటర్ - రాజేష్ తోలేటి | | 28 |
| 9. | కొనసాగుతున్న తాల్ సంస్కృతీ-వైభవం - భారతి కందుకూరి & నవీన్‌కుమార్ | | 29&30 |
| 10. | TAL PR, IT and Communication Team Report | | 33 |
| 11. | తాల్ వార్షిక పత్రిక 'మా తెలుగు' ఆవిష్కరణ - కాళీపట్నం రామారావు & ఓలేటి పార్వతీశం | | 34-35 |
| 12. | TAL Chief Guest - Sri Bhuvanachandra | | 36 |
| 13. | TAL Special Guest - Smt. S.P. Sailaja | | 37 |
| 14. | Covid-19 help for International Students & For India | | 38-39 |
| 15. | తాల్ సర్వసభ్య సమావేశము-2019 (TAL AGM - 2019) | | 41 |
| 16. | తాల్ ఉగాది వేడుకలు - 2019 | | 42-45 |
| 17. | తాల్ దీపావళి వేడుకలు - 2019 | | 47 |
| 18. | బాలల దినోత్సవ వేడుకలు - 2019 | | 49 |
| 19. | TAL Christmas Celebrations - 2019 | | 51 |
| 20. | TAL Premier League - 2019 | | 52-53 |
| 21. | తాల్ సంక్రాంతి సంబరాలు - 2020 | | 55 |
| 22. | తాల్ దీపావళి వేడుకలు - 2020 | | 56-57 |
| 23. | TAL Volleyball Tournament - 2020 | | 58-59 |
| 24. | తెలుగు పాటకు కంఠాభరణం | | 61 |
| 25. | A Heartfelt Tribute to NHS Heroes & Frontline Key workers | | 71 |
| 26. | A Tribute to His Royal Highness Prince Philip | | 73 |
| 27. | అతడొక త్రివర్ణమాల | - వోలేటి పార్వతీశం | 77 |
| 28. | కవిత - ఒంటరిగానే... | - డా॥ మాదిన రామకృష్ణ | 80 |
| 29. | కథ - రామానిజం | - డా॥ కడియాల వివేకానందమూర్తి | 81 |
| 30. | భావోద్వేగమైన మనసులో మాట | - కిరణ్ రెడ్డి | 83 |
| 31. | కవిత - ఉత్సాహాన్నిచ్చేది ఉగాది | - గోపరాజు గోపి | 83 |
| 32. | Our Fight with Covid-19 | - *Dr. Seshagirirao Nimmagadda* | 84 |
| 33. | Poem - Behind The Blank Stare | - *Maureen Deller* | 86 |
| 34. | మృతభాషల పంథాలో తెలుగు | - చిట్టాప్రగడ పవన్‌కుమార్ | 87 |
| 35. | కవిత - ప్రవాసుల జీవనం | - వంశీ మునిగంటి | 88 |
| 36. | ఆమెకి రెక్కలిచ్చిన జేబురుమాలు! | - వాడ్రేవు వీరలక్ష్మీదేవి | 89 |
| 37. | కథ - పిండిమర | - రమేష్ కలవల (కౌండిన్య) | 91 |
| 38. | కవిత - జయహో తెలుగుభాష | - డా॥ పోల. సాయిజ్యోతి | 93 |
| 39. | A Journey with Covid-19 | - *Anuradha Bhupatiraju* | 94 |
| 40. | కవిత - కోవిడ్యుక్త ధర్మం | - డా॥ మూర్తి జొన్నలగెడ్డ | 95 |
| 41. | 'కిరణ్ ప్రభ' - వారి సాహిత్యసేవ | - డా॥ కె.వి. రమణరావు | 96 |
| 42. | కవిత - పరమేశ్వరా! | - వై. విద్యాసాగర్ | 98 |
| 43. | తెలుగు యూత్ అసోసియేషన్ బ్రిటిష్ తెలుగు యువతకు తొలి వేదిక | - బి. రామానాయుడు | 99 |
| 44. | ఆ రోజుల్లో... | - మహేశ్వరీ గెంబలి | 100 |
| 45. | Sanskrit Influence on Modern Europe | - *Dr. V. Bapuji Rao* | 101 |
| 46. | A Blessing in Disguise | - *Gouri Srinivasan* | 103 |
| 47. | Poem - An Bar Francais | - *Frances Gardon* | 105 |
| 48. | కథ - ఈ కథ పేరు చివరికి... | - జయశ్రీ అట్లూరి | 106 |
| 49. | కవిత - శ్రీ సరస్వతి | - సరసిజ | 107 |
| 50. | కథ - అరవైయ్యేళ్లకి చదువుకోకపోయినా మట్టికొట్టుకోనా... | - బిందుమాధవి మద్దూరి | 108 |
| 51. | విలువైన సమయము | - లాస్యప్రియా పత్రి | 109 |
| 52. | కవిత - వర్తమానం లేని భవిష్యత్ | - రమణారావు బోయల్ల | 110 |
| 53. | కవిత - కరుణ లేని కరోనా | - వ్యాకరణం అచ్యుత రామారావు | 111 |
| 54. | కథ - రిటైర్డ్ హస్బెండ్ | - శ్యామలాదేవి దశిక | 112 |
| 55. | కవిత - వలస కూలీ | - రాజేష్ తోలేటి | 114 |
| 56. | కవిత - బ్రతుకు సేద్యం | - రవి కిషోర్ పెంట్రాల | 114 |
| 57. | కథ - ఖాళీ కుర్చీ | - సుమలత దేశ్‌పాండే | 115 |
| 58. | కవిత - స్వప్నంలో ప్రేమగీతం | - రూపేష్ ఆదిమూలం | 116 |
| 59. | కథ - పుత్రోత్సాహం | - ఉప్పులూరి మధుపత్ర శైలజ | 117 |
| 60. | కవిత - గుండెలోని గువ్వలు | - అరవిందా రావు | 120 |
| 61. | An Open Letter From A Parent | - *Anonymous* | 121 |
| 62. | Youth Section | | 123-128 |

## తాల్ కార్యవర్గానికి ప్లవనామ ఉగాది శుభాకాంక్షలు మరియు అభినందనలు

# TAL Committee - Board of Trustees



**Mrs. Bharati Kandukuri**
*Chairman*



**Mr. Rajesh Toleti**
*Vice Chairman & Treasurer*



**Mr. Anil Ananthula**
*Secretary,*
*Truste-Memberships*



**Mr. Ravinder Reddy Gummakonda**
*Trustee-Fundraising*



**Mr. Kishore Kasturi**
*Trustee- IT & PR*



**Mr. Naveen Gadamsethi**
*Trustee-*
*Cultural*



**Mr. Giridhar Putlur**
*Trustee-TCC*



**Mrs. Anita Nomula**
*Trustee-Sports*

# ADVISORS



**Dr. Ramulu Dasoju**



**Mr. Ramanaidu Boyalla**



**Dr. Venu Kavartapu**



**Mrs. Dharmavati Nistala**



**Mr. Sanjay Bhiraju**



**Mr. Satyendra Kumar Pagadala**



**Mrs. Hema Macharla**



**Mr. Sridhar Medichetty**



**Mr. Sridhar Somisetty**



**భారతి కందుకూరి**

చైర్మన్

# చైర్మన్ సందేశము

తెలుగు వారందరికీ ప్లవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

మా బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్‌నీ ఎన్నుకుని, మాపై ఎనలేని నమ్మకంతో ఈ ప్రతిష్ఠాత్మకమైన బాధ్యతను మాపై పెట్టిన తాల్ సభ్యులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

నన్ను చైర్మన్‌గాను, రాజేష్ తోలేటిని వైస్ చైర్మన్‌గాను ఎన్నిక చేసిన మా బోర్డు అఫ్ ట్రస్టీస్‌కి మరియు కీలక విషయాలలో సలహాలిస్తూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ, వివిధ రకాలుగా సహాయపడుతున్న తాల్ సలహాదారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

తెర వెనుక, ప్రతిఫలాపేక్ష లేకుండా ఉదారసేవ చేస్తూ, కార్యక్రమాలకు జీవనాడులైన వాలంటీర్లుకు, ఎగ్జిక్యూటివ్ టీమ్‌కు మరియు, తాల్‌కు స్పాన్సర్స్‌గా ఉన్న దాతలకు, వారిని పరిచయం చేస్తున్న సభ్యులకు కృతజ్ఞతాభి వందనాలు.

తాల్ సభ్యులందరూ ఒక కుటుంబంలాగా కలిసిపోయి, సామూహికంగా బాధ్యతానిర్వహణ చేస్తున్నామని భావిస్తున్నాను మేము చేసే ఏ పనిలో అయినా మంచితోపాటు లోపాలను కూడా ఎత్తిచూపే బాధ్యత సభ్యులందరిదీ అని మనవి చేస్తున్నాను.

తాల్ 2005లో "Unite , Cherish and Share Telugu culture" అన్న మోటోతో, స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు తాల్ సభ్యులు మరియు ఫౌండర్స్, మెంబెర్స్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్, అడ్వైజర్స్, కోర్ టీమ్ అందరూ కలిసి తాల్‌ని యూరోప్‌లోనే నంబర్ వన్ (మొట్టమొదటి ప్రముఖ) సంస్థగా తీర్చిదిద్దారు.

నాకు తాల్‌తో అనుబంధం 2006 నుంచి మొదలయింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ నేనే కాదు మా కుటుంబం అంతా కూడా తాల్‌లో

పలురకాలుగా పాల్గొంటూనే ఉన్నాము. ఈ ప్రయాణంలో ఎంతోమంది స్నేహితులు, ఆప్తులు, సన్నిహితులు అయ్యారు. మనదేశం విడిచి వచ్చిన మాకు తాల్ ఒక సమైఖ్య కుటుంబాన్ని ఇచ్చింది.

నేను 2015 నుంచి తాల్ సాంస్కృతిక కార్యదర్శిగా పనిచేశాను. విభిన్న లలిత కళా ప్రదర్శనలు, ప్రతిష్ఠాత్మకమయిన కార్యక్రమాలు అందజేశాను. అంతేకాదు, చాలామంది మహిళలను, చిన్నారు లను కూడా తాల్ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రోత్సహించాను. ఇంకా మరెన్నో తెలుగు కుటుంబాలు తాల్ కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని, భావితరాలకు తాల్ ఒక ఆదర్శప్రాయమైన వేదిక కావాలని, వారికి మా చేయూతనివ్వాలని ఆశిస్తున్నాను. ఆదర్శవంతులైన భావి నాయకులను తయారుచేసి, తాల్ సంస్థను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలనే మా ఆశయాన్ని నెరవేర్చడానికి ప్రయత్నిస్తాము.

ఈ ప్రయత్నంలో ఎవరికైనా తాల్ టీమ్ ద్వారా కమ్యూనిటీకి సేవ చేయాలనుకుంటే మా టీమ్‌లో ఎవరినైనా సంప్రదించవచ్చు.

తాల్ సాంస్కృతిక కేంద్రాలు, తాల్ స్పోర్ట్స్ విభాగం సంస్థకి రెండు కళ్లు అని నా అభిప్రాయం. వాటిని బలోపేతం చేయడం మన అందరి బాధ్యత.

2010లో మొదలైన TCC ఫస్ట్ బ్యాచ్ స్టూడెంట్స్‌ని ఇప్పుడు మంచి మంచి స్థానాల్లో డాక్టర్స్‌గాను, ఇంజనీర్స్‌గాను, ఫైనాన్షియల్ కన్సల్టెంట్స్‌గాను చూడటం చాలా ఆనందంగా ఉంది.

2020లో ప్రారంభమైన కోవిడ్ వైరస్ చాలామంది జీవితాలను తారుమారు చేసింది. ఆ సందర్భంగా ఇక్కడ చిక్కుకున్న అనేక మంది స్టూడెంట్స్‌కి తాల్ సహాయం చేసింది.

విశాఖపట్నం మరియు శ్రీకాకుళంలో కోవిడ్-19 వలన ప్రభావితమైన పేదలకు తాల్ (తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్) నిత్యావసర సరుకులను జులై మొదటి వారంలో పంపిణి చేశారు. అలాగే ఇండియాలో ఉన్న ఫోక్ ఆర్టిస్ట్స్‌కి తాల్ ప్రోగ్రామ్స్‌లో అవకాశం ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరిగింది.

తాల్ ఎదుగుదలకు ఇంకా ఎంతో చేయవలసింది ఉంది. దానికి నిధులు అవసరం కూడా ఎంతో ఉంది. దానికి మనం అందరం కలిసి కృషి చేద్దాం.

ఈ ఏడాది కోవిడ్ వాక్సీన్ రాకతో కొంత ఆశాజనకంగా ఉంది.

ఈ ప్లవనామ సంవత్సర ఉగాదితో కొత్త ఆశలు చిగురించి మొగ్గలు తొడిగి అందరి జీవితాలు ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలని కోరుకుంటున్నాను

అందరికీ ధన్యవాదాలు

వందనాలు మా తెలుగుతల్లికి...

**భారతీ కందుకూరి**
చైర్మన్
తాల్ కార్యవర్గం, సలహాదారులు మరియు కార్యకర్తల తరపున




SUBHODAYAM
Infra (OPC) Private Limited

SUBHODAYAM
MEDIA

# SUBHODAYAM
GROUP

OUR CULTURE | OUR PRIDE | OUR ASSET



**Lion Dr. Kalapatapu Sri Lakshmi Prasad**
M.Sc., B.Ed
**Managing Director**
SUBHODAYAM Infra (OPC) Private Limited



**Sri Maadhavapeddi Suresh Chandra**
Famous Cine Music Director
**Brand Ambassador**
SUBHODAYAM Infra (OPC) Private Limited

E-mail : info@subhodayaminfra.com Website : www. subhodayaminfra.com



**శ్రీ మండలి బుద్ధప్రసాద్**
మాజీ ఉపసభాపతి, మాజీమంత్రి
ఆంధ్రప్రదేశ్

6 ఏప్రిల్ 2021

## అభినందన

తెలుగు వాడు ఏడనున్న తెలుగువాడు
తెలుగు భాషనే సొంపుగా పలుకుతాడు
మరచిపోని అతని కట్టు
మారిపోని అతని బొట్టు
తలచుకున్న రోమ రోమం పులకరిస్తుంది
అభిమానం పొంగి పొరలి ఉరకలేస్తుంది !

ఎంత నిజం! పలుకు నేర్పిన గడ్డనీ... పుట్టుకకు కారణం అయిన తల్లినీ మరచిపోని ఆంధ్రదేశంలో ఉన్న తెలుగు సోదరీసోదరుల్ని తలచుకుంటే నిజంగానే నాకు రోమరోమం పులకరిస్తుంది. వారి ఆత్మీయతా అభిమానాలు నా మనోఫలకంపై చెరగని ముద్రగా, విడిపోనీయనంత గట్టి బంధంగా నిలచిపోయాయి.

2009 మేలో మొట్టమొదటిసారిగా లండన్ వచ్చాను. డా॥ గోవర్ధన రెడ్డిగారింట్లో మా బస. తెలుగు భాషా సాహిత్యాలు కొడిగట్టిపోకుండా చేతులడ్డుపెట్టి కాపాడిన మహానుభావుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ సమాధి వద్దకు వెళ్లి వారికి నివాళులర్పించాలని నేను, డా॥ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నిర్ణయించుకుని అతికష్టం మీద కెనెసల్ గ్రీన్ స్మశాన వాటికలో బ్రౌన్ సమాధిని పట్టుకున్నాము. సమాధిని చూడగానే కనిపించిందన్న ఆనందం ఒకవైపు కలిగితే, ఆ సమాధి పున్న దుస్థితి మూలంగా కలిగిన వేదన అంతా ఇంతా కాదు.

లండన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు డా॥ రాములు దాసోజు మమ్మల్ని వారింటికి విందుకు ఆహ్వానించారు. బ్రౌన్ సమాధి దుస్థితి వారి దృష్టికి తీసుకువచ్చాము. వారు తమ సంఘ సభ్యులతో చర్చించి పునరుద్ధరణకు పూనుకుంటామని మాటిచ్చారు. లండన్ తెలుగు సంఘం దాదాపు రెండు లక్షలు వ్యయంచేసి బ్రౌన్ నమాధిని పునరుద్ధరించడం మాకేకాదు యావత్తు తెలుగుజాతికి ఆనంద మైంది. పునరుద్దరింపబడిన బ్రౌన్ సమాధిని ఆ తరువాత సందర్శించి ఎంతో ఆనందభరితుడనైనాను. అందుకు కృతజ్ఞతాపూర్వకంగా నేను రచించిన 'లండన్‌లో తెలుగు వైభవస్మృతులు' గ్రంథాన్ని లండన్ తెలుగు సంఘానికి అంకితం చేశాను.

ఆ విధంగా లండన్ తెలుగు సంఘంతో ఏర్పడిన బంధం పలుమార్లు లండన్ రావడానికి దోహద పడింది. ఉగాది ఉత్సవాలకు ఆహ్వానించి సత్కరించారు. తాల్ సభ్యులు హైదరాబాద్ వచ్చినపప్పుడు మా అతిథ్యాన్ని స్వీకరించేవారు.

లండన్‌లో తెలుగు భాషా సంస్కృతులు వికాసానికి తాల్ చేస్తున్న సేవలను ఎంతగా ప్రశంసించినా తక్కువే. తెలుగుభాషను నేర్పించడంలోను, కర్ణాటక సంగీతము, భరత నాట్యాలు, మృదంగం, వయోలిన్ వాద్యాలను నేర్పించటంలో తాల్ సాంస్కృతిక కేంద్రం ద్వారా చేస్తున్న కృషి ప్రశంసనీయం.

ఉగాది పర్వదినాన్ని ఎంతో వైభవంగా జరుపుతారు. గతంలో తాల్ నిర్వహించిన వేడుకల్లో నేను కూడా పాల్గొన్నాను. కరోనా పరిస్థితుల్లో అంతర్జాలం ద్వారా ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

'మా తెలుగు' పేరిట ప్రతి ఏటా తాల్ వార్షిక సంచికలు అందంగా వెలువరిస్తారు. భద్రంగా పదిలపరచుకోవల్సిన విధంగా వాటిని రూపొందిస్తారు. ప్రతి పేజీలోనూ తెలుగుతనం ఉట్టిపడుతుంది.

శ్రీ ప్లవనామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంలో తాల్ కార్యవర్గానికి, ఇంగ్లాండ్‌లో నివసిస్తున్న తెలుగు సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఎంత చక్కనిదోయి! ఈ తెలుగుతోట
ఎంత పరిమళమోయి ! ఈ తోటపూలు
ఏ నందనము నుండి యీ నారు తెచ్చిరో!
ఏ స్వర్ణ దీ జలము
లీ మడుల కెత్తిరో '

అని శ్రీ కందుకూరి రామభద్రరావుగారు కీర్తిస్తే మాతృభూమికి వేల మైళ్ల దూరంలో ఉంటూ 'తెలుగు తోట'ను సంరక్షిస్తూ, పెంచి పోషిస్తున్న తాల్ కార్యనిర్వాహకులకు నా హృదయపూర్వక అభినందనలు.

లండన్ తెలుగు వారందరికీ శ్రీ ప్లవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

నవవత్సరం - నవోత్సాహాన్ని, నవనవోల్లాసాన్నీ - ఉజ్జల వికాసాన్ని కలిగించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను.

మండపం (మండలి బుద్ధప్రసాద్)

## SANDEEP BASSI

DIRECTOR

07976 239312

sbassi@ashramfinancial.com

www.ashramfinancial.com


# ASHRAM Financial

Mortgage & Protection Consultant



**Rt. Hon. Stephen Timms MP**
Labour Member of Parliament for East Ham
House of Commons London SW1A OAA

28th March 2021

Dear Friends,

Thank you for inviting me to your Ugadi celebrations this year, which I will be very sorry to miss.

I would like to convey my heartfelt thanks to members of the Telugu Association of London for the valuable work you do in celebrating Telugu culture and community in the UK, and passing this knowledge on to younger generations.

I am sure the event will be a great success as families in the UK share the festivities with artists, leaders and philanthropists who have travelled from India. Please send my warm greetings to all involved, and allow me to wish you all a very Happy New Year.

With all best wishes,

Yours Sincerely

**Stephen Timms**






Est. 2007

# MAGGI FOODS LTD

where freshness comes first

**Wholesalers, Importers and Distributors of frozen seafood & vegetables, Indian Spices, Sweets and Snacks.**

maggifoods.co.uk

07886110513

maggi@maggifoods.com

Unit 16, Chiltern Business Village,
Uxbridge, UB8 2SN










**Seema Malhotra MP**
Member of Parliament for Feltham & Heston
House of Commons London SW1A OAA

18th March 2021

Dear the Telugu Association of London,

I am delighted to offer my support to your organisation on the occasion of your 15th celebration of Ugadi. Since your foundation, the TAL has done such vital and important work in bringing together the Telugu community in London and raising awareness of Telugu culture and achievements, including in my own constituency, Feltham and Heston.

It is so wonderful to see you celebrate the New Year in the spirit of recognising the past and building tomorrow's success through nurturing achievement and talent within the community. It is this spirit that forms the vibrant and diverse London we all know today.

I wish you and all those attending a very successful celebration and a very happy New Year.

S. Malhotra

Seema Malhotra

# WealthMax
Financial Advisers

## Independent Financial Advisers

Our Advisers offer advice on:

- Protection
- Mortgages
- Pensions
- Wealth Management

AVIVA
ROYAL LONDON
Vitality Health·Life
AEGON
LV= LIVERPOOL VICTORIA
ZURICH

www.wealthmax.co.uk

020 3759 5058

The Mille
London
TW8 9DW

सत्यमेव जयते



19th April 2021

# MESSAGE

On behalf of the High Commission of India, London, it gives me great pleasure to offer warm greetings and felicitations to the Telugu Association of London on the joyous occasion of Ugadi.

This is the day when the Telugu people mark the start of a New Year. As Neem florets and sweet jaggery are offered to acknowledge the varied fortunes that life brings, Ugadi ushers in renewed hope - that mankind will overcome adversities to forge ahead towards prosperity and well being.

Over the centuries, celebrations and rituals have been a fundamental facet of India's multi-cultural society. The Telugu Association of London, as a focal point of Telugu community in the United Kingdom, has made a notable contribution in preserving the cultural heritage of the Telugu diaspora in the United Kingdom.

High Commission of India invites you to support its efforts and initiatives to strengthen the excellent relations between India and the United Kingdom.

I offer all members of the Telugu Association of London my best wishes for your continued success and good health in the New Year.

Happy Ugadi!

G. Kumar

**(Gaitri I. Kumar)**

# JK ACCOUNTANTS

## *Peace of Mind*

so you can concentrate more on your business





*Cloud Bookkeeping and Accounting*





## Our key services are as follows:

- Tax planning & Advice
- Experienced advice to help you structure your tax liabilities
- Company Accounts and Tax
- Approved Accountants for Fuel Service Stations
- HMRC Investigations and Enquiries
- Payroll, Pensions and Auto Enrolment
- Construction Industry Scheme
- Cloud Bookkeeping and Accounting
- IT Contractors – all services at fixed monthly fee
- Business plans and Entrepreneur documentation
- Buy to let Limited Companies for landlords
- Limited Liability Partnership for landlords.

**Chartered Accountancy**

**Making Tax Digital**

**Auto Enrolment**

**Tax Returns for Buy to Let**

*Chartered Certified Accountants and Chartered Tax advisors.*

## Call us T: +44(0)208 471 2200

**10 Woodbine Place, Wanstead, London E11 2RH**
**T: +44(0)208 471 2200 M: 077 5782 6708**
**E: info@jkaccountants.com W: www.jkaccountants.com**

ACCA

CIOT Chartered Tax Advisers

JK ACCOUNTANTS

design&print by www.silverlinegraphics.co.uk



**Ruchi Ghanashyam**
High Commissioner
The High Commission of India
India House, Aldwych, London

21st March 2020

# MESSAGE

I am happy to learn that Telugu Association of London (TAL) is celebrating the 15th Anniversary of its establishment on 28th March 2020. I convey my best wishes to TAL for the successful celebration of their 15th Anniversary.

Tunderstand that TAL is actively showcasing the rich tradition and culture of the Telugu people, not only to the people of UK but also to the Indian diaspora at large. It also provides a platform for the younger Telugu generation to understand and practice Indian and Telugu traditions in their day to day life. Through its activities, TAL can contribute towards strengthening the bond of friendship between the peoples of India and the UK.

It is notable that TAL has been organizing 'Ugadi' celebrations in London to mark the traditional Telugu New Year for the last several years. This year, the Ugadi celebrations attain more significance and fervor, as it coincides with the 15th Anniversary of TAL. I take this opportunity to extend my sincere felicitations to the Telugu community on the auspicious occasion of the traditional New Year Ugadi, which falls on 25th March, 2020.

I wish all success for the celebrations.

**(Ruchi Ghanashyam)**

PropertyMortgages.io
Right Advice at the Right Time




Mortgages | Re-Mortgages | Insurance

**No charge to members of TAL – Telegu Association London.**
Also, if members use **PropertyMortgages.io** they contribute indirectly to TAL's charitable causes.

helpTAL@propertymortgages.io | 0775 9919 700 | www.propertymortgages.io

# కన్వీనర్ సందేశము



**వెంకట్ నీల**

కన్వీనర్

ముందుగా అందరికీ సంతోషదాయమైన ప్లవనామ ఉగాది శుభాకాంక్షలు.

గత సంవత్సరం లో ఎదుర్కున్న సవాళ్ళను అధిగమించి ఈ ఉగాది అందరి జీవితాల్లో సుఖ సంతోషాలను నింపుతుందని ఆశిస్తున్నాను.

ముందుగా నన్ను నేను పరిచయం చేసుకొనివ్వండి. నా పేరు వెంకట్ నీల. గత 20 సంవత్సరాలుగా xu రంగంలో కన్సల్టెంట్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

ప్రతి భారతీయుడి లాగానే నేను కూడా నా కలలను సాకారం చేసుకోవడానికి ఈ నేల మీద అడుగు పెట్టాను. ప్రతి మనిషి కోరుకునే ఆనందాల గృహాన్ని ఇక్కడ ఏర్పర్చుకున్నాను. నా కెరియర్ ప్రారంభ దశలో నేను పుట్టిన దేశం నుంచి, నా స్వంత కుటుంబం నుంచి, సంస్కృతి, సంప్రదాయాల నుంచి దూరంగా ఉండటం బాధ కలిగించింది.

నా కెరియర్ లో విజయాలను సైతం ఈ బాధ తక్కువ చేసింది. అందుకే నేను పుట్టిన నేల పై నా అడుగులు లేక పోవచ్చు కానీ, మనసు నిండా మాత్రం ఆ ధ్యాసనే ఉంది. అదృష్టవశాత్తు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునుటకు మన భావి తరాలకు వాటిని చేరవేయుటకు 2005లో గూూ ఏర్పడింది. తెలుగు వారందరినీ ఒక చోట కలపటంలో విశేషమైన కృషి చేసి మన స్వంత నేలను మరిపించింది ఈ గూూ.

గూూ నిర్వహిస్తున్న ఈ 2021 ఉగాది సంబరాల కార్యక్రమానికి నన్ను నిర్వహణాధికారి గా నియమించినందుకు ధన్యవాదాలు. ఉగాది పర్వదినం నూతన ప్రారంభానికి నాంది అన్నది మునుపటికంటే ఈ సమయంలో ఎక్కువ విశ్వసిస్తున్నాను. గత సంవత్సరంలో మానవ జీవన క్రమంలో ఒక పెద్ద విపత్తు ను సమర్థంగా ఎదురుకున్నాము. ఈ ఏడాది ఇటువంటి సవాళ్ళను అధికమిస్తూ మన లక్ష్యాల వైపు దూసుకుపోతామనే విశ్వాసం నాకున్నది.

ప్రభుత్వం ఇచ్చిన కోవిడ్ మార్గదర్శకాలను అనుగుణంగా ఈ ఉగాదిని అంతర్జాల మాధ్యమంలో ఏర్పాటు చేస్తున్నాం. ఈ పండగ సంతోషాన్ని అందరితో పంచుకునే విధంగా మీ మీ ప్రతిభా పాటవాలను వివిధ రంగాలలో ప్రదర్శించే అవకాశం ఈ వేదిక ద్వారా ప్రపంచ వ్యాప్త ప్రేక్షకులకు అందజేసే ప్రయత్నం చేస్తున్నాం. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అంది పుచ్చుకోవాలని విజ్ఞప్తి. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు తాల్ మరియు వివిధ స్పాన్సర్స్‌కు ధన్యవాదాలు.

అభినందనలతో...

వెంకట్ నీల

# Kriative Windows



## HIGH QUALITY GLAZING AT AMAZINGLY LOW PRICES

We provide high quality energy rated Windows, Doors, Conservatories & Porches to keep your home safe, strong & warm all year around

At Kriative we like to offer an extensive choice of options and the very best service. Whether you have just moved into your property or planning a home improvement project, our team of experts ensure you find the right style and finish to suit all your glazing needs.




| WINDOWS | DOORS | CONSERVATORIES | PORCHES |
|---|---|---|---|
| + Casement | + Composite | + Victorian | + Pitched |
| + Georgian | + French | + Gable | + Gable End |
| + Sash | + Patio | + Lean-To | + Flat Roof |
| + Tilt & Turn | + Bi-Folding | + Bespoke | + To Wall |
| + Bay | + Sliding | + Orangeries | + To Ridge |
| + More | + More | + More | + More |

### Why choose 'A' Rated Energy Efficient Windows for your home...

- Virtually no maintenance
- Reduce your carbon footprint
- Reduce unwanted external noise
- High security multi-point locking
- Save money on your heating bills
- 10 year comprehensive guarantee

We make sure that you're complete satisfaction and peace of mind is our number one priority. So why not simply call us today and a member of our friendly team will be delighted to help answer any questions and arrange a no-obligation, totally free quotation.

**...You're happiness is Guaranteed**

CONTACT US TODAY
FOR FREE QUOTE
OR FRIENDLY ADVICE

info@kriativewindows.com

+ 020 8890 8181

VISIT OUR WEBSITE FOR MORE INFORMATION

kriativewindows.com

your dream home is a call away.....



**Vijay Belide**
Convenor

# Convener's Message

Dear Friends,

I wish all the Telugu people living all over the world a happy Ugadi festival.

I am very glad to be part of the TAL's flagship event "Ugadi Celebrations 2021". I thank TAL committee for providing an opportunity to be part of the event.

Though the celebrations this year are virtual, we had variety of entertainment programmes provided by singers, TV artists along with local talent. I would like to thank all the team members for their endless efforts to make this a memorable programme.

Thanks!

**Vijay Belide**




nlet
New London
**Educational Trust**

# New London Educational Trust

---

New London Educational Trust (NLET) would like to wish you a very Happy Ugadi and that your new year will be a joyful and prosperous one!

NLET is delighted to present a range of services to help you achieve your goals this new year, including:

- NLET Exam Centre, offering professional certifications including Pearson Vue, Microsoft, ACCA, and Functional Skills exams.
- The London Learning Project (LLP) which provides **FREE** learning opportunities for those working in the Health & Social Care, Hospitality and Retail sectors in West London.
- Apprenticeships and 19+ Loan courses in a range of subject areas such as Business & Management, Health & Social Care, IT & Digital Skills.
- The Job Entry Targeted Support (JETS) for Ealing residents affected by unemployment due to Covid to develop skills and find work.

For more information, please contact us on **020 8570 7766** or on **info@nletrust.org**

**www.nletrust.org**

European Union
European Social Fund

Education & Skills Funding Agency

Apprenticeships

matrix

SLC
Student Loans Company



**Hema Macherla**
Editor

# Editorial

**అందరికీ ప్లవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!**

I wish you all a very happy New Year!

As you know, every year at this time, we aim to produce a pristine Maa Telegu magazine for your interest and enjoyment. Unfortunately, last year, the Ugadi celebrations had to be halted and, consequently, so was the printing of our magazine. However, this year we are pleased to be able to bring out a special two-year bumper edition.

What a year 2020 turned out to be! The world was at war with an unknown invisible enemy, an evil virus. People, in millions, were dropping dead like flower petals caught up in a ferocious cyclone. Sadly, one of them was our legendary singer, S. P. Balasubrahmanyam garu. We have paid a tearful tribute to him by printing his picture on the front cover and including a moving article on him written by Sri. Brahmananda Gorti garu.

I am sure that we all have been told by people we know of the loss of loved ones, relatives, friends and colleagues. It has been more than a year since we were all put under house arrest! On the other hand, medical staff, overwhelmed with Covid patients, have been struggling with shortages of PPE, shortages of beds and funding cuts whilst working non-stop day and night, sometimes without even having a weekend break. With such great volume of work and seeing thousands of patients dying, medical workers have been drained not only physically but emotionally too! You can read an excellent personal account on this by Anuradha Bhupatiraju garu. Some fell victims to Covid and lost their lives whilst on duty.

All we have been hearing of since March 2020 is 'loss', always 'loss'. This alarming pandemic has also caused problems for children, teenagers and young adults. The schools being closed has meant that children no longer have that sense of structure through routine and stimulation which formal education provides. Some reports show that many children are likely to be experiencing mental trauma like, worry, anxiety and fear. To be isolated at home with less opportunity to see their friends, the mental well-being of children could suffer. It has been an enormous challenge for parents too. We have an excellent article included in this edition in which a young father, anonymously, gives a personal account of past experiences and the possible effects on the mind of a child.

And so, at last, the darkest year has ended and 2021 has arrived bringing hope and optimism in the form of a worldwide vaccination programme. We owe an abundance of thanks to all the researchers and scientists who wasted no time. They made the impossible, possible. They were relentless in their commitment to finding a vaccine which would eventually destroy Covid 19. Their hard work and ultimate achievement is remarkable. One of the scientists is quoted as saying, 'In the last eleven months, probably ten years work has been done." Along with others, Sarah Gilbert, Professor of Vaccinology at the University of Oxford, led the team which designed a successful vaccine. Francis Collins, Director of the US National Institute of Health, said, "A lot of what has happened this year are things that people would have said were not possible. We have now disproved that scepticism." This incredible achievement brings hope in winning the war against Covid 19 and will ensure freedom, long awaited, for all peoples of the world.

On this occasion, I would like to express my appreciation to TAL for helping the needy, globally, in multiple directions, during this global pandemic.

My sincere thanks to all the writers and artists who contributed their amazing work for this magazine. My heartfelt thanks goes to my co-editor, Rajesh Toleti garu, and our wonderful team, Surya Kandukuri garu, Venkat Neela garu, Vijayakumar Belide garu and Krishna Palakollu garu who worked tirelessly day and night to produce this outstanding edition.

As ever, my gratitude goes to Sita Ponnapalli garu for all her hard work, patience and putting this magazine together so efficiently and beautifully.

I remain, wishing you all, a happy, healthy and peaceful New Year!

**-Hema Macherla**

# SARAVANAA BHAVAN

WORLD'S NO.1 INDIAN VEGETARIAN RESTAURANT CHAIN

## A Terrific Treat For Your Taste Buds

*Flavours From The South India*



## IRVING

8604 N MacArthur Blvd, Irving,

TX 75063. (972) 506-7755



## PLANO

8908 Ohio Dr, Plano, TX 75024

(469) 362-7755

hsbdallas@saravanabhavan.com

www.saravanabhavan.com



**OUT DOOR CATERING | ON SITE COOKING | LIVE DOSA**

INDIA | SINGAPORE | MALAYSIA | THAILAND | HONGKONG | U.A.E | K.S.A | OMAN | QATAR | BAHRAIN | KUWAIT

SOUTH AFRICA | FRANCE | GERMANY | NETHERLANDS | BELGIUM | SWEDEN | CANADA | U.K. | U.S.A. | AUSTRALIA



**రవీందర్‌రెడ్డి గుమ్మకొండ**

*ఫండ్ రైజింగ్ ట్రస్టీ*

# ట్రస్టీ సందేశము

యుకే తెలుగువారందరికి ప్లవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు.

ఇది తెలుగు నూతన సంవత్సరం జరుపుకోవడమే కాదు అంతకంటే ఎక్కువగా చిన్నప్పడి నుండి భావోద్వేగపు అనుబంధం వున్న ఉగాది పచ్చడి ఆస్వాదించడం కూడా. ముఖ్యంగా ఈ సంవత్సరం నన్ను ట్రస్టీగా ఎన్నిక చేసిన తాల్ కమిటీకి మరియు కమ్యూనిటీకి రుణపడి వుంటాను.

ఈ తాల్‌లో మరియు మన ఇళ్లల్లో, మన తెలుగు సంస్కృతిని, పండగలని మన భవిష్యత్ తరాలకు తెలియ చెపుతారని నేను నమ్ముతున్నాను . మనము ఈ తాల్‌లో తెలుగు సంస్కృతీని మరియు పండగల యొక్క విలువలను నేర్పించడానికి ఒక మంచి వేదికను మన పిల్లలకి ఇస్తూ శాయశక్తులా ఈ ఉగాది పండగను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నాము.

తల్లితండ్రులుగా మన పిల్లలకు చిన్నప్పటి నుండే మన తెలుగు పండగల యొక్క పద్దతులను విలువలను నేర్పించాలి. ఈ టెక్నాలజీ యుగంలో పడి మనము ఎక్కడి నుండి వచ్చామో మొదళ్లను మరియు మనని మనమే మర్చిపోతున్నాము. కాబట్టి, మన అందరం ఇప్పటినుండి తప్పక మన భవిష్యత్ తరాలకు నేర్పిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం.

ఈ అద్భుతమైన నూతన సంవత్సరాన్ని గొప్ప ఆరంభం చేయడానికి తాల్‌తో సంబంధం ఉన్న ప్రజలందరికీ మరియు పగలు, రాత్రి పనిచేసిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు.

స్పాన్సర్లు మరియు దాతలందరికీ నిరంతర సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మేము సంఘానికి అర్థవంతమైన సౌలభ్యాన్ని అందించగలమని మరియు మీ ఉత్పత్తులు మరియు సేవలను ప్రోత్సహించ గలమని నేను ఆశిస్తున్నాను.



మీ

రవీందర్ రెడ్డి గుమ్మకొండ

ఫండ్ రైసింగ్ ట్రస్టీ (తాల్)

## Oasis Accountants Limited

OASIS ACCOUNTANTS

* Company Accounts & Tax
* Audit services
* Management Accounts
* Strategic Planning
* Tax returns & Planning
* Bookkeeping & VAT
* Business Startups
* Payroll



Specialised for contractors

ACCA

**Tel: 020 3818 9530**
**Fax: 033 3014 2238**
**Mob: 079 4433 4262**

www.oasisaccountants.co.uk

Building 3 Chiswick Park, 566 Chiswick High Rd
London, W4 5YA, United Kingdom

OASIS WEALTH

LIFE & HEALTH INSURANCE

PENSIONS

MORTGAGES

INVESTMENTS

Oasis Wealth Management Ltd

www.oasiswealth.co.uk

Office Gold, Building 3, Chiswick Park, 566 Chiswick High Road, London, W4 5YA

shankar@oasiswealth.co.uk

T: 020 38189520 | M: 07944 334 262 | M: 07806 690 596



**తాల్‌లో సభ్యులుగా చేరండి!**
**మరపురాని మధురానుభూతులు పొందండి**



తాల్ (తెలుగు అసోసియేషన్ అఫ్ లండన్) ఒక స్వచ్ఛంద సేవాసంస్థగా గడచిన పదిహేను ఏళ్ల నుండి లండన్ పరిసర ప్రాంతాలలోని తెలుగు ప్రజల అభిరుచులు మరియు ఆలోచనలను అనుగుణంగా వ్యవహరిస్తూ తెలుగు ప్రజలకు కొన్ని వేలమైళ్ల దూరంలో ఉన్న మన తెలుగింటి సంస్కృతీ వ్యవహారాలకు దగ్గరగా తీసుకురావటానికి నిరంతరమూ తన వంతు ప్రయత్నం చేస్తూనే ఉంది. ఈ ప్రయత్నంలో ఎన్నెన్నో అడ్డంకులను ఎదుర్కొన్నప్పటికీ ఒక అద్భుతమైన అనుభూతిని పొందుతున్నామనటంలో అతిశయోక్తి లేదు.

పట్టుమని పదిమందితో మొదలైన ఈ సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ ఈనాటికి లండన్ మరియూ పరిసర ప్రాంతాలలో కొన్ని వందలమంది సభ్యులతో దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. గత రెండు సంవత్సరాల కాలంలో వందమందికి పైగా తాల్ సభ్యత్వం తీసుకున్నారని చెప్పటానికి మేమెంతో గర్వపడుతున్నాము. దానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియచేసుకుంటున్నాము.

తాల్ ప్రతీ ఏటా చేసే వివిధ కార్యక్రమాలలో తెలుగు పండుగలను జరుపుకోవడం, సాహితీ చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, వృద్ధులకు సేవాకార్యక్రమాలు పిల్లలకు మరియు పెద్దలకు ప్రతీ శనివారం, ఆదివారం టిసిసి బడులు, బాలలు, మహిళా కార్యక్రమాలు... ఇలా ఎన్నో దైనందిక జీవితానికి సంబంధించిన వాటిని మీకు అందించాలనే తాపత్రయం ప్రతి తాల్ సభ్యుని హృదయంలో పాతుకుపోయినటువంటి విషయం.

అయితే మనం సాధించవలసింది ఇంకా ఎంతో ఉంది. తెలుగు ప్రజల హృదయ ఘోషని, భాషని మనం లండన్ పరిసర ప్రాంతాలలో దేదీప్యమానంగా ప్రకాశింప చెయ్యాలి. మానవసేవయే మాధవసేవగా మనమందరం కలసికట్టుగా పనిచేస్తూ ముందుకుపోవాలి. ఈ సాంస్కృతిక పరిరక్షణ మానవహారం ప్రతిదినం పెరగాలి, వెలగాలి. మన పిల్లలకు మన భాషని, సంస్కృతిని బంగారు పళ్లెంలో పెట్టి వాళ్లకి ఒక బంగారు, నవ సమాజాన్ని ఇవ్వలిసిన భాద్యత మన అందరిది. దీనికోసం మనం అందరం కలసి ఇంకా ఏమి చెయ్యొచ్చో అనేది ఆలోచిద్దాం. మన పిల్లలని ముందుకు నడిపిద్దాం.

తెలుగు యూత్ ఇన్ యూకే : Telugu Youth in UK : This is a closed group on facebook for university students and young people created by Telugu Association of London (TAL) on 1st January in 2016. Main aims are preserve, maintain and carry forward the cultural heritage of Telugu Community in the UK. Assist and propagate cultural, literary, educational, social, economic and community affairs of the people of Telugu Community in UK. Organise periodic Telugu literary, cultural and educational conferences, seminars, workshops to promote TAL objectives, and to collaborate, co-operate, assist and encourage Telugu literary, cultural and educational conferences, seminars in the UK and other countries. Please spread the news to all our Telugu community about this TAL youth group.

తాల్ లాంటి ఒక స్వచ్ఛంద సంస్థలో, మన మాతృభాషకి సంబంధించిన సంస్థలో నిస్వార్థంగా సేవే పరమావధిగా పనిచేయటం మాటల్లో వర్ణించలేనిది.

తాల్ మనందరి సంస్థ. దీనిలో సభ్యత్వం పొందడం మనందరి, భాద్యత. సభ్యత్వం అనటం కంటే సంస్థలో భాగస్యాములుగా చేరండి అనటం సబబుగా అనిపిస్తోంది. కనుక వెంటనే భాగస్వామ్యం పొంది మన తెలుగు సంస్కృతిని కాపాడాలనే మా ప్రయత్నానికి సహకరించండి.

మన సంస్కృతిని మనం కాకపోతే ఇంకెవరు కాపాడతారండి...
ఇంకెందుకు ఆలస్యం వెంటనే తాల్ లో భాగస్వామ్యులు కండి...

మీ

నిర్మల ధూళి

అనిల్ అనంతుల
తాల్ జనరల్ సెక్రటరీ & మెంబర్షిప్ ట్రస్టీ



**Rajesh Toleti**
*Vice Chairman & Trustee*

# తాల్ సాంస్కృతిక కేంద్రం
# తాల్ కల్చరల్ సెంటర్

రాజేష్ తోలేటి



**Giridhar Putlur**
*TCC Trustee*

## తెలుగు వారందరికీ తాల్ సాంస్కృతిక కేంద్రం తరపున ప్లవనామ ఉగాది శుభాకాంక్షలు

తెలుగు భాషా, సాహిత్య,సంస్కృతీ సేవలను అందించటానికి తాల్ కల్చరల్ సెంటర్ ను 2010 అక్టోబర్‌లో వెస్ట్ లండన్‌లో ఉన్న న్యూ లండన్ కాలేజీలో తాల్ ఫౌండర్ మెంబెర్స్ ఆధ్వర్యం లో మొదలయ్యింది.

ఈ తాల్ కల్చరల్ సెంటర్‌ను వెస్ట్ మరియూ ఈస్ట్ లండన్ లోను శని ,ఆదివారాలలోసుమారు 60 మంది విద్యార్థులతో తెలుగు భాష, కర్ణాటక సంగీతం, భారత నాట్యం, కూచిపూడి, బాలీవుడ్ మరియు చెస్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహింపచున్నవి. సంవత్సరంలో సుమారు 39 వారముల తరగతులను నిర్వహిస్తున్నాం.

త్వరలో వయోలిన్/మృదంగం వంటి సంగీత వాయిద్యాల తరగతులు నిర్వహించాటానికి కృషి చేస్తున్నాము. మన భాషని, సంస్కృతిని భావి తరాలవారికి అందించాలనే ఒక ఆశయంతో, ధృఢసంకల్పంతో తెలుగులో తరగతులను నిర్వహిస్తూనే, కవి సమ్మేళనాలను, సాహిత్యవేత్తలతో సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నది.

ఇక్కడ విద్యార్థులకు తాల్ నిర్వహించే ముఖ్య వేడుకలైన ఉగాది, బాలల దినోత్సవం, సంక్రాంతి, త్యాగరాజ ఆరాధనోత్సవంలలో ప్రదర్శించే అవకాశం మూలంగా విద్యార్థుల్లో మనోవికాసం పెంపొందించటానికి ఎంతో దోహదం చేస్తున్నది, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అన్ని వయస్సుల విద్యార్థులకు స్వాగతం పలుకుతోంది.

ఈ తాల్ కల్చరల్ సెంటర్‌ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరిస్తున్న తాల్ వాలంటీర్స్‌కి, విద్యార్థుల తల్లి తండ్రులకు మరియు అధ్యాపక బృందానికి పేరు పేరున కృతజ్ఞతలును తెలుపుకుంటున్నాము.

**టిసిసి కమిటీ:** తాల్ కల్చరల్ సెంటర్‌కి సంబంధించిన అన్ని మార్పులు ఈ టిసిసిలో ఉన్న కమిటీ మెంబెర్స్ ఆమోదం తోనే నిర్ణయించబడును.

**టిసిసి కమిటీ మెంబర్స్:** డా॥ డి.రాములు, డి. రామా నాయుడు, ఎన్. ధర్మవతి, కె. సూర్య, డి. నిర్మల (ట్రస్టీ), గిరిధర్ పుట్లూర్ (ట్రస్టీ), రాజేష్ తోలేటి (టిసిసి ట్రస్టీ)

**టిసిసి వాలంటీర్స్:** అశోక్ మాడిశెట్టి, హేమ, జ్యోతి కస్తూరి గార్లకి తాల్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

మీరు కూడా తమ వంతు సహకారాన్ని అందించాలని కోరుతున్నాము.

TCC WEST:
New London College
75-81,Staines Road
Hounslow TW33H

TCC EAST:
VHP, Hindu Temple
43, Cleveland Road
Illford, IGI, 1HEE

Contact Us : contact@taluk.org
Mobile no's : 07789965240, 07552779944, 07796671379

## తాల్ అధ్యాపక బృందం



శ్రీ రాజేష్ తోలేటి
తెలుగు



శ్రీమతి జ్యోతి కస్తూరి
వాలంటీర్



శ్రీమతి వీణాపాణి
కర్ణాటక సంగీతం



శ్రీమతి శివరాజి
భరతనాట్యం



శ్రీ భరద్వాజ్
బాలీవుడ్ డాన్స్



శ్రీ సూర్య కందుకూరి
టిసిసి సలహాదారు











# కొనసాగుతున్న తాల్ సంస్కృతీ వైభవం 2020 - 2021



తెలుగువారందరికీ శార్వరి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు!

దాదాపు గత 15 సంవత్సరాలుగా తాల్ తెలుగుభాషను, సంస్కృతిని పంచుతూ, పెంచుతూ, బ్రిటన్లో ఉన్న తెలుగువారందరితో కలిసి, 'Unite, Cherish & Share', అన్న ముఖ్య సిద్ధాంతాలతో ముందుకు దూసుకుపోతూంది. బ్రిటన్లో నివసిస్తున్న తెలుగువారి జీవన వాహినిలో తాల్ ఒక ముఖ్య భూమికను పోషిస్తూంది అనడంలో సందేహంలేదు. తాల్ 2019లో కూడా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరుపుకుంది. ఉగాది సంబరాలు తిలకించడానికి దాదాపు వెయ్యిమందికి పైగా బంధుమిత్ర సపరివార సమేతంగా అరుదెంచి ఆనందించారు.

ఈ సందర్భంగా, గౌరవ అతిథిగా శ్రీ చింతకింది మల్లేశంగారు, మరియు సెలెబ్రిటీ ముఖ్యఅతిథిగా సినీ నటులు, కమేడియన్ శ్రీ అలీగారు, మరియు పేరొందిన కళాకారులు వారి ప్రోత్సాహకరమైన ఉపన్యాసాలతో, వాక్చాతుర్యాలతో మరియు వారివారి కళానైపుణ్య ప్రదర్శనల్తో ప్రేక్షకులను అలరించి ఆనందింపచేసారు. ఈ సంవత్సరం డా॥ శ్రీ, రమణ ధన్నపునేనిగారిని జీవితసాఫల్య పురస్కారంతో సత్కరించాము.

**లండన్ నగరంలో దీపావళి:** ఈసారి ట్రఫాల్గర్ స్క్వేర్‌లో దీపావళి ఎంతో ఘనంగా జరుపుకున్నాము. ముప్ఫై వేలమందికి పైగా నగరవాసులు ఈ ప్రదర్శనలు తిలకించి ఆనందించారు.

**బాలలదినోత్సవం:** ఈ సందర్భంగా తాల్ యువత మరియు బాలలు, సాంస్కృతిక కేంద్రంలో అభ్యసించే పిల్లలు కర్నాటక సంగీత కచేరీలు మరియు శాస్త్రీయ నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు.

క్రిస్మస్ సంబరాలు: సుమారు 300 మంది హాజరయిన ఈ కార్యక్రమంలో, పిల్లలు చర్చిలో కారల్ సింగింగ్ మరియు జీసస్ పుట్టుకపై నృత్యనాటిక ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసారు.

**సంక్రాంతి సంబరాలు:** ఈ సందర్భంగా ముఖ్యమయిన అంశాలు, మహిళలు తమ ఇంట్లో చేసిన రుచికరమయిన వంటకాలతో అందరికీ విందుభోజనం అందించారు. గొబ్బెమ్మలు, ముగ్గులు, గాలిపటాలు ఎగురవేయడం, మరెన్నో పోటీలు నిర్వహించి, మన తెలుగింటి ఆచార వ్యవహారాలు భావితరాలకు అందించాలనే తపనతో అందరం కలిసి ఘనంగా పండుగ జరుపుకున్నాము.

శుభాభినందనలతో...
మీ
భారతి కందుకూరి

# కొనసాగుతున్న తాల్ సంస్కృతీ వైభవం 2020 - 2021



దేశ విదేశాలలో వున్న మన తెలుగు వారందరికీ ప్లవనామ ఉగాది శుభాకాంక్షలు.

బ్రిటన్ నలుమూలలలో వున్న తెలుగువారందరినీ కలుపుతూ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టటానికి తాల్ సంస్థ ఒక వేదిక అయిందని తెలియచేయడానికి తాల్ కల్చరల్ ట్రస్టీగా నేను ఎంతో గర్వపడుతున్నాను.

గత ఏడాది pandemic ని ఎంతో ధైర్యంగా ఎదుర్కొని 'అందరూ బాగుండాలి అందులో మనముండాలి' అనే నినాదంతో మన తాల్ ఎన్నో అద్భుత కార్యక్రమాలని మీ ముందుకు తేవడం, మీరు వాటిని దిగ్విజయం చేస్తూ ఈ తాల్‌ని ఇంకో మెట్టు ఎక్కించారనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఇప్పటికే మనం Children's Day 2020, సంక్రాంతి 2021, ఉగాది 2021 లాంటి పండగలు విశేషంగా జరుపుకున్నాం.

అలానే రాబోయే అన్ని పండగలను virtual గా కాకుండా అందరం కలిసి మెలిసి చేసుకోవాలని ఆశిస్తూ... ఆకాంక్షిస్తూ...

మీ
నవీన్ కుమార్

facebook
5 STAR REVIEW RATING

# Thinking about GRAMMAR SCHOOL ?

## Think EDIFYPOD's

# 11+ Classes

- **Classes**—Fun filled and fully interactive
- **Material**—Tailored for 11+ exams and beyond
- **Personalised**—Individual attention and feedback
- **Challenging**—Focused groups and weekly tests
- **Students**—Year4 & Year5 | National & International
- **Coverage**—All subjects | CEM, GL, Independent Schools

FREE TRIAL

*"Edifypod makes new concepts very easy for kids to understand."*

*"The tutor is very approachable and he is really interested in the progress of your child."*

*"Extremely well-organized and engaging. Right balance of education and fun!"*

Jul/Aug

**11+ Regular Classes & 11+ Revision Bootcamp**

**www.EdifyPod.com/FreeTrial**

**07590019843**

***UK's emerging 11+ provider***

# TAL PR, IT, and Communication Team

## What they do, what they did and how you can join hands

Ever since inception, TAL's IT team has been a fundamental part in supporting every TAL activity. IT Team has a big responsibility in making sure all aspects of communication and public relations are handled with accuracy and in a timely manner. This is on top of regular maintenance of TAL Websites and moderation of social media platforms such as Facebook, Twitter and WhatsApp etc.

In these unprecedented times of social distancing, it has never been more important for the IT Team to be pivotal in facilitating TAL's events to take place virtually and bring the community together. TAL's IT Trustee Kishore Kasturi has taken charge and has been faced with a challenge of bringing all events to the virtual stage. This has enabled TAL to consistently maintain the high standards of TAL brand image it has always set for itself.

The tremendous success of recent events TAL Childrens Day, TAL Christmas and TAL Sankranthi celebrations organised virtually echoed the immense efforts of the IT team in fulfilling the TAL's motto 'Unite, Cherish and Share Telugu Culture'. The IT team has played a crucial role in TAL's "Help for International Students" programme aimed at helping students affected by the pandemic.

IT Trustee, Kishore Kasturi expressed his gratitude to the IT team and every volunteer for their tireless contribution.

Whilst the team has been able to achieve this feat with the meagre team it currently has, it aspires to do a lot more with further help from volunteers and additional members willing to join the team. If you are interested in supporting TAL's activities you can volunteer by putting in as little or as much time at your convenience. Please email contact@taluk.org

Visit www.taluk.org for a plethora of information including archives of Maa Telugu magazines, photo and video galleries of past TAL's activities and details of TAL membership, TAL Cultural Centres, TAL Sports, TAL Women's Forum, TAL Lifetime Achievement awardees, TAL Sponsors and press releases etc.

Like TAL Facebook page: https://www.facebook.com/Telugu-Association-of-London-243209456127244/

Follow us on Twitter: https://twitter.com/taluk_org

Subscribe TAL UK Youtube Channel https://www.youtube.com/c/TALUK

### IT SUB-COMMITTEE MEMBERS


**Mr. Kishore Kasturi**
Trustee - IT&PR


**Mr. Rishi Kothakota**


**Mr. Srihar Arige**


**Mr. Gowri Adimulam**


**Mr. Jaswanth Kumpatla**

# తాల్ వార్షిక పత్రిక 'మా తెలుగు' ఆవిష్కరణ

ముఖ్యఅతిథి, ఆవిష్కర్త

## శ్రీ కాళీపట్నం రామారావు



మహనీయులు, వయోవృద్ధులు, ప్రముఖ రచయిత, ప్రతిష్ఠాత్మకమయిన కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డ్ గ్రహీత శ్రీ కాళీపట్నం రామారావుగారు. సాహిత్య ప్రపంచంలో ఆయనను కారా మాస్టారు అనికూడా పిలుస్తుంటారు. అంతర్జాతీయ ఖ్యాతి పొందిన వీరిని గురించి తెలియని వారంటూ ఉండరు. దాదాపు అరవయి ఏళ్లుగా చేసిన వీరి రచనలు సమాజానికి అద్దంపట్టేవిలా ఉంటాయి. వీరి చాలా కథలు రష్యన్ మరియు ఇంగ్లీష్ భాషల్లో కూడా అనువదించబడ్డాయి.

కారా మాస్టారుగా పసిద్ధి పొందిన కాళీపట్నం రామారావు గారు సరళ భాషా రచయిత, కథకులు, విమర్శకులు. వృత్తిరీత్యా ఉపాధ్యాయులయిన వీరు సామాన్యజ్ఞానం కల పాఠకులు సైతం రచనలో లీనమయ్యేలా, భావ ప్రాధాన్య సుప్రసిద్ధ రచనలు చేసారు. 1966లో ఈయన వ్రాసిన 'యజ్ఞం' కథ తెలుగు పాఠకుల విశేష మన్ననలు పొందింది. దోపిడి స్వరూప స్వభావాలను నగ్నంగా, సరళంగా, సహజంగా, శాస్త్రీయంగా చిత్రీకరించారు. ఈ ఒక్క కథ రేపిన సంచలనం, ఈ కథ గురించి జరిగిన చర్చ తెలుగులో ఏ ఒక్క కథకీ జరగలేదంటే అతిశయోక్తి కాదేమో. అవార్డుగావచ్చిన సొమ్ముని మూలధనంగా పెట్టి తెలుగు సాహిత్యంలో ప్రచురించబడిన కథలను భావి తరాలవారికి పొందుపరచాలన్న బృహత్తర ఆశయంతో వీరు 'కథానిలయం' స్థాపించారు. తెలుగు కథకు ఇలాంటి అత్యుత్తమమైన రిఫరెన్సు గ్రంథాలయం ఏర్పరచే కృషి ఇంతకుముందు జరుగలేదంటే అతిశయోక్తి కానేరదు.

**వీరి రచనలు:** యజ్ఞం (నవల), అభిమానాలు, రాగమయి, జీవధార, ఋతుపవనాలు (కథా సంకలనం), కారా కథలు, కథాకథనం, కథాయజ్ఞం మొదలగునవి.

**వీరందుకున్న పురస్కారాలు:** బొమ్మిడాల కృష్ణమూర్తి ఫౌండేషన్ వారి స్ఫూర్తి పురస్కారం, ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్ట్), కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారం, మరియు సెంట్రల్ సాహిత్య అకాడెమీ అవార్డ్.



# తాల్ వార్షిక పత్రిక 'మా తెలుగు' ఆవిష్కరణ

## ముఖ్యఅతిథి, ఆవిష్కర్త
## శ్రీ ఓలేటి పార్వతీశం



మహామహులు వేంకటపార్వతీశ్వర కవులలో ఒకరైన ఓలేటి పార్వతీశంగారి పౌత్రులు, విద్వత్కవి కందుకూరి రామభద్రరావుగారి దౌహిత్యులు, సుప్రసిద్ధ గేయకవి, శ్రీ శశాంకగారి తనయులు, శ్రీ ఓలేటి పార్వతీశంగారు.

వీరి పేరు వినని తెలుగువారు చాలా అరుదుగా ఉంటారు. ఒక శ్రవ్యమాధ్యమం, ఒక దృశ్యమాధ్యమం వెరసి ఒక ప్రసారమాధ్యమం, వీరిని తెలుగు ప్రజానీకానికి సన్నిహితులను చేసింది. వీరు జలవిహార నౌకలపై రూపొందించిన 'మా తెలుగు తల్లికి' దృశ్యమాధ్యమ చరిత్ర లోనే ఒక రికార్డ్ సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టివీ రిలే కేంద్రాలన్నింటిలో నిర్వహించబడిన అనేక కార్యక్రమాల రూపకల్పనలో వీరు ప్రధాన భాగస్వాములు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తొలి ప్రసారకర్త వీరే. శతాధిక లలితగీతాలే కాక చలనచిత్రాలకు కూడా వీరు గేయరచన చేసారు. 'అంకితం' సినిమాకి సంభాషణలు కూడా సమకూర్చారు.



'ఊహనుంచి ఊపిరికి,' 'తెలుగునాట ప్రసారమాధ్యమం' మొదలగు గ్రంథరచనలు చెయడమేకాక 'అమ్మ', 'మహాకవులకు నీరాజనం', 'నా దేశం' వంటి గ్రంధాలకు సంపాదకత్వం వహించారు. అవధానం ఆణిముత్యం అనే కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమయిన 'నంది' అవార్డ్ పొందారు.

ప్రసార కళాప్రవీణ, మధురవచోధురీణ, ఉపన్యాస సుధాకర సాహిత్యరత్న, గేయకళా ప్రపూర్ణ, వక్తృత్వ విశారద, మొదలగు అనేక బిరుదులు సత్కారాలు పొందారు.

## Chief Guest

# మధుర గీతాల సినీకవి
# శ్రీ భువనచంద్ర



ఇదే తరతరాల చరితం అంటూ, తెలుగువాళ్ళు గర్వపడేలా, తరతరాలుగా గుర్తు పెట్టుకునేలాంటి ఆణిముత్యాల్లాంటి 2000 పైగా పాటలు మనకందించిన గొప్ప కవి, రచయిత శ్రీ భువనచంద్రగారు . ఆయనగారి జన్మస్థలం, క్రిష్ణా జిల్లాలోని గుల్లపూడి. పెరిగిన ఊరు చింతలపూడి. గువ్వాగోరింకా అంటూ సిని ఇండస్ట్రీలో 25 యేళ్ళకు పైగా ప్రయాణిస్తున్న వీరు, అయిదు నిముషాల్లో భావోద్వేగాలు మేళవించి పాట రాసివ్వగల మేధావి అని ప్రసిద్ధి. డబ్బింగ్ పాటలకయితే ఇక చెప్పనక్కరలేదు భువనచంద్రగారే ముందుగా గుర్తొస్తారు ఇండస్ట్రీ అందరికీ. సూపర్ హీరోలయిన, చిరంజీవి, నాగార్జున, పవన్ కల్యాణ్ మొదలగు వారందరికోసం రకరకాల లిరిక్స్ రాసారు. అంతేకాక, భువనచంద్ర గారు రచయిత కూడా. వందకు పైగా కథలు, వ్యాసాలు, ఒక నవల కూడా రచించారు. రియాలిటీ షోస్‌లో జడ్జ్‌గా కూడా వ్యవహరించారు. ఇవేకాక, వెల్కం ఒబామా సినిమాలో నటించారు కూడా.

ఆయన సినిమా ప్రపంచంలోకి అడుగిడకముందు, 18 యేళ్లపాటు ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేసారు, ఇండో-పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొని, 4 గౌరవనీయమయిన మెడల్స్ పొందారు. తర్వాత వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని సినీరంగంలోకి అడుగుపెట్టారు.

కళాసాగర్ ఆవార్డ్, వంశీ అవార్డ్, కొవ్వలి సెంటెనరీ అవార్డ్, సముద్రాల అవార్డ్లతో పాటు వంగురి ఫౌండేషన్ ఆనర్ పొందారు భువనచంద్రగారు.









## Special Guest

# ప్రసిద్ధ గాయనీమణి, నటి
# శ్రీమతి ఎస్.పి. శైలజ



జగమెరిగిన కోయిల శ్రీమతి ఎస్.పి. శైలజ గారంటే అతిశయోక్తి ఏమీ లేదు. ఆమె గురించి తెలియని తెలుగు వారంటూ ఎవరూ ఉండరు. వీరు నెల్లూరు జిల్లా కోనేటమ్మ పేటలో సాంప్రదాయ శైవ కుటుంబంలో సాంబమూర్తిగారు, శకుంతలమ్మగార్లకు ఎనిమిదో సంతానంగా జన్మించారు. చిరస్మరణీయులు, అపూర్వ గంధర్వ గాయకులు శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంగారి ముద్దుల చెల్లెలు.

1977లో బాలసుబ్రహ్మణ్యంగారి బృందం విదేశాలలో ప్రదర్శన ఇవ్వడానికి వెళ్తున్నప్పుడు వారికి వీడ్కోలు ఇవ్వడానికి విమానాశ్రయానికి శైలజ కూడా వెళ్లారట. అక్కడ విమానం ఆలస్యం కావడంతో కాలక్షేపానికి సినీ దర్శకుడు చక్రవర్తి సమక్షంలో సరదాగా పాటలు పాడారు. ఆ తర్వాత చక్రవర్తిగారు ఆమెను తొలిసారిగా మద్రాసు పిలిపించి మార్పు (1978) సినిమా కోసం నేపధ్య గాయనిగా పరిచయం చేసారు. వీరు పాడిన పాటలలో సాగర సంగమంలోని 'వేదం అణువణున నాదం', మొండి మొగుడు పెంకి పెళ్ళాంలోని 'లాలూ దర్వాజ కాడా... లష్కర్...' మొదలుగునవి చాలా ప్రసిద్ధి చెందాయి.

శాస్త్రీయ నృత్యంలో శిక్షణ పొందిన శైలజగారు కళాతపస్వి కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన కళాఖండం సాగర సంగమంలో జయప్రద కూతురిగా ఒక కీలకమయిన పాత్ర పోషించి, తను ఒక గొప్ప నటిగా కూడా గుర్తింపు పొందారు. 'వేదం అణువణువున నాదం' అంటూ ఆమె చేసిన నృత్యప్రదర్శన ఆ సినిమాలో ఒక హైలైట్.

ఈమె సుమారు 70 సినిమాలలో చాలామంది నటీ మణులకు గాత్రదానం చేశారు. అందులో మొదటిది పట్నం వచ్చిన పతివ్రతలు. అందులో ఆమె రాధికగారికి తన గొంతునునిచ్చారు. ఈమె గాయనిగానే కాక తెలుగు సినిమాలలో టబూ, సోనాలీ బింద్రే మొదలైన వారికి డబ్బింగు చెప్పారు. ఆ తర్వాత వసంత కోకిలలో శ్రీదేవి గారికి కూడా ఈమే డబ్బింగ్ చెప్పారు.

ఈమె భర్త సినీనటులు శ్రీ శుభలేఖ శుధాకర్‌గారు. వీరికి ఒకే అబ్బాయి- శ్రీకర్.

వీరు దాదాపు 6000 నేపధ్యగీతాలు అన్ని దక్షిణాది భాషల్లోనూ, రెండు హిందీ ఫిల్మ్స్, పైఆజోగ్ లో లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలో పాడారు.

వీరు, ఆంధ్రా స్టేట్ గవర్నమెంట్ అవార్డ్, టివి అవార్డ్, బెస్ట్ న్యూ ఫేస్ అవార్డ్, సితారా మరియు కళాసాగర్ మొదలగు అవార్డ్స్ పొందారు.

వీరు స్వదేశంలోనే కాక, యుఎస్ఏ, యుకె, యుఏయు, సౌత్ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, సింగపూర్, మలేసియా, కువైట్, కెనడా మొదలగు దేశాల్లో తమ గానాభిషేకంతో శ్రోతలను అలరించారు.



# Covid-19 Help for International Students & Help for India



# Covid-19 Help for International Students & Help for India



SAFE GROCERIES
Sanitised Groceries to your doorstep

99.99% SANITISED SO YOU DON'T NEED TO WORRY

86-94, Suite 5 Ashley House High St,
Hounslow TW3 1NH



FREE DELIVERY

Better value at the Same price as your supermarkets

# CHEMICAL FREE SANITISATION

## UK'S FIRST SANITISED GROCERY WITH DOOR TO DOOR DELIVERY

No chemical sanitisation, We use UVC to disinfect, which disables 99.99% of Coronavirus (SARS-CoV-2) and other harmful Viruses & bacterias, leaving you with Virus and Bacteria Free Groceries.

ORDER NOW

**99.9% SANITISED FRESH & LUSH GREEN VEGGIES**

for more Information :
www.safegroceries.co.uk
07459722817

www.safegroceries.co.uk

# తాల్ సర్వసభ్య సమావేశము AGM - 2019

















# తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2019














# తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2019























## తాల్ ఉగాది వేడుకలు TAL Ugadi Celebrations - 2019


























# తాల్ ఉగాది వేడుకలు — TAL Ugadi Celebrations - 2019

















# SOLICITORS

Wheather it is in -country applications or VAF applications, student entrepreneur or work permit visa or human rights appeal or judical reviews,you will have all immigration cases handled with professional case workers who will work hard to bring you results






When family splits it's not easy and we provide all leagal help for you to sort out matters swiftly and effectively:this includes child contact applications,restrain orders. when it comes to family assets take a proffesional advice from our leading family lawyers

We draft will and whenever you need help to obtain probate we have friendly probate team for your help.






Our experienced conveyancers will guide you in every step when your buying dream home. We know what is right for you and deadlines are crucial when buying the property

if you are opening new business or selling your business we help you in drafting agreements.Our expertise in Commercial Law will take stress from your mind and you can rely upon us for your legal issues





We also cover most work related to Criminal and Traffic Offences; We work closely with competent counsels and provide specialised services

502 Great West Rd, Hounslow TW5 0TE England
WEBSITE : www.szsolicitors.co.uk Email: enquiries@szsolicitors.co.uk
Tel:0208 571 1118

# తాల్ దీపావళి వేడుకలు TAL Diwali Celebrations - 2019
























2-3 Central Parade
Ley Street
Ilford
IG2 7DE

# Sathyam
SUPERMARKET

**020 8518 3355**

Fresh Vegetables, Fruits
Asian Groceries - all brands
Butchery, Fresh Fish

Special Discount for TAL members

*Please collect coupons from TAL
*conditions apply

**Free Marked Customer Parking Bays at rear**

# Josh Properties

**020 8518 0444**
5 Central Parade, Ley street,
Ilford IG2 7DE

Total Property Management

Residential Lettings

Residential Sales

Mortgages & Protection

# తాల్ బాలల దినోత్సవం TAL Children's Day - 2019



# NAMASTE INDIA



# తాల్ క్రిస్మస్ వేడుకలు TAL Christmas Celebrations - 2019












# TAL Premier League - 2019



























# TAL Premier League - 2019






















Kundans inc.
being fruitful...

GO OVERSEAS
CONSULTANTS
Future Awaits!

# తాల్ సంక్రాంతి సంబరాలు TAL Sankranthi Celebrations-2020












# తాల్ దీపావళి వేడుకలు TAL Diwali Celebrations - 2020














# తాల్ దీపావళి వేడుకలు TAL Diwali Celebrations - 2020













# TAL Volleyball Tournament - 2020























# TAL Volleyball Tournament - 2020


















Just Mortgages

Rahul Menon offers professional, no obligation advice on mortgages and protection.

Whether you are buying a new property, raising capital or simply looking to remortgage existing borrowing contact Rahul to discuss how he can help make your mortgage work for you.



**Mobile: 07894433425**
Email: rahul.menon@justmortgages.co.uk | Website: www.justmortgages.co.uk

**YOUR HOME MAY BE REPOSSESSED IF YOU DO NOT KEEP UP REPAYMENTS ON YOUR MORTGAGE AND OTHER DEBTS SECURED AGAINST IT.**

Just Mortgages is a trading name of Just Mortgages Direct Ltd, an appointed representative of Openwork Limited, which is authorised and regulated by the Financial Conduct Authority.

Lawfare Solicitors

*Jawid*

***Labour Candidate***
Ph.: +44 7766 054958

M&S SOLICITORS
Building Trust Through Service

*Heena Solicitor*

***Bedfont***
Ph.: +44 7939 340887

మా తెలుగు - ఉగాది వేడుకల ప్రత్యేక సంచిక, 2020-21 - 61

నివాళి



# సినిమాపాటకి కంఠాభరణం

సాయిబ్రహ్మానందం గొర్తి

"బీతోవెన్ మళ్లా పుట్టాడా...? మొజార్ట్ మళ్లీ పుట్టేడా...?
ఎక్కడో దూరంగానున్న ఆళ్ల గురించొద్దుగానీ ద గ్రేట్ ఘంటసాల మళ్లీ పుట్టారా...?
వీరిలో ఎవరైనా పుట్టొచ్చు గానీ...శ్రీపతి పండితారాధ్యుల బాల సుబ్రహ్మణ్యం ఇహ మళ్లీ పుట్టడం జరగదు."
ఎందుకంటే - అసలాయన పోతే గదా పుట్టడానికి...?

కొందరి మరణాలు నమ్మబుద్ధి కాదు.
అందుకే వారు గొప్పవారు.

పైన చెప్పినవి నా మాటలు కావు, ఒక్క చివరి రెండు వాక్యాలు తప్పించి.
సినిమా దర్శకుడు వంశీ, బాల సుబ్రహ్మణ్యం గురించి చెబుతూ, ఇహ లేరన్న తన బాధని దిగమింగుకుంటూ, పొలమారిన జ్ఞాపకాలు పుస్తకంలో రాసినవి.



దక్షిణాదిన, ముఖ్యంగా తెలుగువారికి పరిచయం చెయ్యనవసరం లేని పేరు. గత అయిదు దశాబ్దాలుగా ప్రతీ కుటుంబాన్నీ అలరించిన గళం.

వయసుతో నిమిత్తం లేకుండా అందరూ అభిమానించిన పాటగాడు బాలు. బాలూ పాటని కూనిరాగం తీయని వ్యక్తి ఒక్కరు కూడా ఉండరు అంటే అది అతిశయోక్తి కాదు.

శంకరాభరణం చిత్రాన్ని కంఠాభరణంగా ధరించి యావత్తు భారతదేశానికి తెలుగు పాట గొప్పదనాన్ని అందించిన తెలుగు వాడు.

❖ ❖ ❖

నా చిన్నతనమంతా బాల సుబ్రహ్మణ్యం పాటలతోనే గడిచింది. బాలూ పాటతో పాటే పెరిగాను కాబట్టి ఆయన పాటంటే గౌరవం వుంది.

అప్పుడప్పుడు కొన్ని పాటలలు తిట్టుకున్నా, వినీవిననట్లు దాటేసుకుంటూ, మరలా ఒక మంచి పాట చెవిన పడగానే అంతే ఇష్టంగా తలచుకున్నవీ వున్నాయి.

వయసు పెరిగేకొద్దీ బాలూ పాటలంటే ఇష్టం తగ్గినా అభిమానం మాత్రం తగ్గలేదు. తిట్టుకున్న పాటలు వరస (ట్యూన్) బాగోలేక తప్ప బాలూ పాడడం వలన కానేకాదు.

సంగీతంలో నాకున్న కొద్దిపాటి అవగాహనా, బాలూ మీద అభిమానమే ఈ పరామర్శ.

వెరశి - ఒక చిన్న జ్ఞాపకాల దొంతర.

❖ ❖ ❖

దాదాపు పదేళ్ల క్రిందటి సంగతి.

ప్రముఖ విద్వాంసుడు బాలమురళీకృష్ణగారితో కొన్ని గంటలు గడిపే అవకాశం వచ్చింది. ఆ సందర్భంగా నేనొక వీడియో ఇంటర్వ్యూ చేసాను. దురదృష్టవశాత్తూ ఆ వీడియో నా కళ్ల ముందే చెరిపివేయబడింది.

ఆ ఇంటర్వ్యూలో, 'మీరూ సినిమా పాటలు పాడారు కదా? మీకు నచ్చిన లేదా మెచ్చిన తెలుగు సినిమా గాయకులెవరు?' అని అడిగాను.

నన్ను ఆశ్చర్యపరుస్తూ, 'బాల సుబ్రహ్మణ్యం' పేరు చెప్పారు. నిజానికి నేను ఆశించిన జవాబు- ఘంటసాల లేదా పి.బి. శ్రీనివాస్, సంగీతం వచ్చిన జేసుదాస్!

నా రియాక్షన్ గమనించి, 'సాధన చేసి బాల సుబ్రహ్మణ్యం నాలాగ పాడగలడు; కానీ నేను అతనిలా పాడలేను. యుగళగీతాలకి కావల్సిన జోరూ, హుషారూ నా గొంతులో పలికించాలని ప్రయత్నం చేసినా రాదు,' అన్నారు.

ఆయన జవాబు ఒప్పలేదు నాకు.

'మీరూ యుగళగీతాలు పాడారు కదా...? వసంత గాలికి వలపులు రేగా పాట యుగళ గీతమే కదా?' అని ఎదురు ప్రశ్న వేసాను.

'అది యుగళగీతమే. కానీ ఇద్దరు సంస్కారవంతులైన ప్రేమికుల సరసంలా ఉంటుందా పాట. అందరి గొంతులూ అన్నిటికీ నప్పవు. అంతెందుకూ - ఘంటసాల కూడా చివర్లో చెంగావి రంగు చీరా- అంటూ పాడారు. వినడం వరకూ బాగానే ఉంటాయి,'' అన్నారు.

'పాట చెవిలో కాదు; నాలుక మీద నర్తించాలి. . మనసుచేత పాడించాలి,' అని గట్టిగా అనేసరికి మౌనంగా ఉండిపోయాను.

'అతను పాడిన- మబ్బే మసకేసిందిలే... లాంటి పాట నేను అంత హుషారుగా పాడలేను. అది తమిళంలోనూ ఉంది. అంత గొప్పగా అనిపించదు. తెలుగులో బాలు పాడిన పాట భలే బావుంటుంది...' అని చెప్పారు.

'సినిమాపాటలు పక్కన పెట్టండి. క్లాసికల్ సంగీతం పాడి బాలు మెప్పించారని అనుకోను...' అని అంటే గూగుల్ చెయ్యమని ఒక కన్నడ పాట చెప్పారు.

అది అక్కడే విన్నాం- నాకు బాలు పాడాడంటే నమ్మబుద్ధి కాలేదు.

'ఉమండ్ ఘుమండ్ ఘన ఘర్ జే బదరా' అనే పాట.

'సంగీత సాగర గానయోగి పంచాక్షర గవై' (1995) అనే కన్నడ సినిమాలోది. పాట వినగానే భీమ్‌సేన్ జోషి వయసులో ఉండగా పాడి నట్లనిపించింది. తాన్‌సేన్ స్వరపరిచిన పాటకి, సినిమాలో హంసలేఖ సంగీతం కూర్చారు.

ఆ పాటకి బాలూకి 1995లో బెస్ట్ సింగర్ అవార్డు వచ్చింది. ఆ పాట వింటే ఏ హిందూస్తానీ విద్వాంసుడో పాడేరని అనుకుంటాం. అవకాశమొస్తే తానూ శాస్త్రీయ సంగీతం పాడగలడూ, మెప్పించగలడూ అని నిరూపించిన పాట.

బాలూకి తీరని కోరికల్లో ఒకటి- శాస్త్రీయ సంగీత కచేరీ.

❖ ❖ ❖

సినిమా పాటకి ఒక బాణీనీ, ఒరవడినీ తెచ్చింది ఘంటసాల గాత్రం. ప్రజల నోళ్లల్లో నానేట్లుగా సినిమా పాటకి ప్రాచుర్యం తెచ్చిన వారిలో ఘంటసాల ప్రముఖుడు.

ఆయనకి ముందు నాగయ్య, ఎం.ఎస్. రామారావు ఇంకా ఎంతో మంది పాడినా ప్రజల దగ్గరకి సినిమాపాటని తీసుకెళ్లింది ఘంటసాల. ముఖ్యంగా పద్యాలు. రాగయుక్తంగా పద్యాలు పాడుకోవచ్చు అనేట్లా పద్యాలు పాడి ఒక సరికొత్త బాణీని అందించారు. బాలు సినిమారంగానికొచ్చేసరికే ఘంటసాల గాయకుడిగా, సంగీత దర్శకుడిగా పేరున్న వ్యక్తి.

ఒకసారి 1964లో, మద్రాసులో (ఇప్పటి చెన్నై) ఒక తెలుగు కల్చరల్ అసోసియేషన్ పాటల పోటీ నిర్వహించారు. ఆ పోటీకి జడ్జీలుగా వున్నది సంగీత దర్శకుడు కోదండపాణి, గాయకుడు ఘంటసాల. అప్పటికే ఘంటసాల సంగీత దర్శకుడిగా ఎన్నో సినిమాలు చేసారు. ఆ పాటల పోటీలో బాలూకి మొదటి బహుమతీ వచ్చింది. ఆ విధంగా కోదండపాణి దృష్టిలో పడ్డాడు బాలూ.

సినిమాల్లో పాడటానికి అవకాశాలకోసం అన్ని స్టూడియోలూ కాళ్లరిగేలా తిరిగితే, చివరకి ఒక పాటకి అవకాశం వచ్చింది. అదీ పి.బి. శ్రీనివాస్ తమిళ చిత్రానికి ట్రాక్ సింగర్‌గా.

ఆ తరువాత శ్రీశ్రీశ్రీ మర్యాదరామన్న చిత్రంలో పూర్తిగా పాడటానికి అవకాశమిచ్చింది సంగీత దర్శకుడు కోదండపాణి.

అది సుశీల, బాలూ కలిసి పాడిన 'అహో ఏమి ఈ వింత మోహం...' అన్న యుగళ గీతం. రెండో పాటకి ఒక కన్నడ సినిమాలో అవకాశం వచ్చింది.

కొన్ని కారణాల వలన మర్యాదరామన్న చిత్రం విడుదలకి ఏడాది పైనే పట్టింది. ఈ మధ్యలో కాలచక్రం అనే సినిమాలో పాట పాడాడు. దీనికి సంగీతం కూర్చింది ఎం.ఎస్. వైద్యనాథన్. మర్యాదరామన్నా, కాలచక్రమూ ఒక్క నెల తేడాలోనే విడుదలయ్యాయి.

ఆ తరువాత ఒకటీ, అరా పాటలు పాడినా బాగా గుర్తింపు వచ్చింది, ఏకవీర చిత్రంలో- 'ప్రతీ రాత్రి వసంత రాత్రి...' పాట. ఘంటసాలతో కలిసి పాడాడు. ఇంకా 'ఏ పారిజాతములియ్యగలను సఖీ...' అనే పద్యం కూడా పాడాడు.

ఇదే చిత్రంలో- 'ఎంత దూరమూ, అది ఎంత దూరమూ...' అనే విషాద గీతాన్ని సుశీలతో కలిసి పాడాడు. చిత్రం ఏమిటంటే, ఎన్టీ రామారావుకి బాలూ పాడిన మొదటి పాట కూడా ఇదే.

సోలోగా ఒక సినిమాలో అన్ని పాటలూ పాడిన సినిమా జాతకరత్న మిడతంబొట్లు. ఈ సినిమా హాస్యనటుడు పద్మనాభం నటించి, నిర్మించింది. ఈ సినిమాలో 'దయ చూడవే గాడిదా...' అని హిందోళ రాగంలో ఒక పాటుంటుంది. అందులో లేత గొంతుకతో బాలూ సంగతులు కూడా వేస్తూ పాడుతాడు. హాస్యం తీరున నడిచే పాట వలన అది అంతగా ఎవరికీ ఎక్కలేదు.

ఆ తరువాత 1970లో వచ్చిన సంబరాల రాంబాబు సినిమాలో 'మామా, చందమామా...' పాట బాగా హిట్ అయ్యింది. సుశీల కూడా ఇదే పాట పాడినా, బాలూకే మంచి పేరొచ్చింది. నిజానికి బాలూ పాట బదులు వేరే ఇంకో పాట అనుకున్నారట. సుశీల పాడిన పాట రికార్డింగ్‌లో విని ఆ పాటే పెట్టమని బాలూ అడిగితే ఆయన కోరిక మీద పెట్టారనీ చదివాను.

ఎన్.టి. రామారావు నటించిన శ్రీకృష్ణ సత్య సినిమాలో కూడా బాలూ ఘంటసాల పాటలున్నాయి. అందులో బాలూ 'చందన చర్చిత నీల కళేబర...' జయదేవాష్టపది పాడాడు. కథానాయిక మొల్ల సినిమాలో కూడా ఘంటసాల, బాలూ పాడారు. బాలూ పాడిన, 'మనిషిని బ్రహ్మయ్య మట్టితో చేసెనయా...', పాట మంచి ప్రాచుర్యం పొందిన పాట.

బాలు సినిమారంగానికొచ్చేసరికే ఘంటసాల గాయకుడిగా, సంగీత దర్శకుడిగా పేరున్న వ్యక్తి. ఘంటసాల సంగీత దర్శకత్వంలో ఆలీబాబా నలభై దొంగలు సినిమాలో ఒక పాట పాడాడు బాలు. రామరాజ్యం సినిమాలో, 'ఏమండి లేత బుగ్గల లాయరు గారు...' పాట కూడా ఘంటసాల దర్శకత్వంలోదే. ఘంటసాల సంగీతంలో పాడిన మరో మంచి పాట 'సెలయేటి గలగల, చిరుగాలి కిలకిల...' ఈ పాట తులసి సినిమాలోనిది.

ఇవన్నీ 1973కి ముందు వచ్చిన సినిమాలు. ఆ తరువాత సంవత్సరం 1974లో ఘంటసాల పోయారు.

అలా ఆయన శకానికి తెర పడింది. బాలూ శకం మొదలయ్యింది.

❖ ❖ ❖



దాదాపు 1975 వరకూ బాలూ సినీ సంగీత ప్రయాణమేమీ అంత సాఫీగా లేదు. రామకృష్ణ గొంతు ఘంటసాలకి దగ్గరగా వుందనీ, చాలా సినిమాల్లో ఆయనచేతే పాడించారు.

బాలూ పాటలకి విపరీతమైన క్రేజ్ తీసుకొచ్చిన సినిమా అడవిరాముడు. ఆ సినిమాతో ఎన్.టీ.ఆర్‌కి, ఆలుమగలు సినిమాలో నాగేశ్వరరావుకీ పాడటంతో ప్రేక్షకులూ బావుందిలే అనుకున్నారు. అంతవరకూ కృష్ణ, శోభన్‌బాబులకి పరిమితమైన బాలూ, మిగాతా పెద్ద హీరోలకి పాడటం మొదలయ్యింది.

ఆ వరసలోనే బాలూకి చాలా పెద్ద పేరు తీసుకొచ్చిన సినిమా- సిరిసిరిమువ్వ. అంతకుమునుపు చెల్లెలి కాపురంలో 'చరణ కింకిణులు...' అనే హిట్ సాంగ్ పాడినా, ఈ చిత్రంతో కె. విశ్వనాథ్ సినిమాలకి బాలూ ఆస్థాన గాయకుడిగా మారిపోయాడు. సరిగ్గా అప్పుడే వచ్చిన సోగ్గాడు, వెనువెంటనే రిలీజ్ అయిన సీతామాలక్ష్మి బాలూ పాటలకి ఒక స్థాయినీ, పాపులారిటీనీ తీసుకొచ్చాయి.

ఆ క్రమంలోనే బాలూ పాటకి లభించిన కంఠాభరణం లాంటి సినిమా శంకరాభరణం.

అంతవరకూ, శాస్త్రీయ సంగీతపరంగా వచ్చిన పాటలు పాడలేదన్న అపప్రథ కాస్తా తుడిచిపెట్టుకుపోయి, బాలూ పాటకి తిరుగులేకుండా పోయింది.

❖ ❖ ❖

చాలామంది పాటలు పాడుతారు. పాటకి శృతి, లయ రెండూ ముఖ్యం. ఇవి కాకుండా ప్రతీ గాయకులకీ ఉండాల్సిన లక్షణం 'మాధుర్యం'గా పాడడం.

ఇక్కడ మాధుర్యం అంటే కేవలం గొంతు మాత్రమే కాదు. పాట పాడే పద్ధతి. ఏ పాటైనా ఒక తాళానికనువుగా లయ

వుంటుంది. ఏదో ఒక రాగం లేదా రెండు, మూడు రాగాలు కలిపి ఒక పాటకి వరస కట్టచ్చు. ప్రతీ రాగానికి కొన్ని రాగ లక్షణాలు ఉంటాయి. స్వరాల పొందిక, గమకాలు ఉంటాయి.

మనందరి చెవినీ చేరేది సాహిత్యమే అయినా దాని వెన కుండేది స్వర విన్యాసమే. పాట వరసని (ట్యూన్ని) బట్టి గమకా లుంటాయి.

వాటిని నిర్దిష్ట కాలంలో లయ చెడకుండా, శృతి తప్పకుండా పాడగలిగితే వినడానికి సొంపుగా వుంటుంది. రెండు స్వరాల స్థానంలో నాలుగూ లేదా ఆరు స్వరాలు పలికించడం, అదీ లయ తప్పకుండా పాడటం అంత తేలిక వ్యవహారం కాదు. ఒక్కోసారి ఏకధాటిన పాడుతూ ఊపిరి తీసుకోడానిక్కూడా అందదు.

గొప్ప గాయకులు పాడేటప్పుడు ఈ సూత్రాలన్నీ ఖచ్చి తంగా పాటిస్తారు. కాబట్టే వారి పాటలు వినసొంపుగా వుంటాయి.

ఒక త్యాగరాజ కృతి మామూలు గాయకులు పాడేపాటకీ, మాధుర్యంతో బాలమురళీకృష్ణ లాంటి వారు పాడిన దానినీ మన చెవులు ఇట్టే పసిగట్టేస్తాయి. ఏవిటి తేడా అని చెప్పలేకపోవచ్చు గానీ, వినసొంపుగా ఉంటుంది. మరలా మరలా వినాలనిపిస్తుంది.

తమపాటని ఇంకో మెట్టు పైకి తీసుకెళ్లాలంటే గాయకులు చాలా కృషి చెయ్యాలి. దోషరాహిత్యంగా పరిపక్వతతో పాడగలగాలి.

మనం టీవీల్లోనూ, సినిమాల్లోనూ ఎంతోమంది గాయకుల పాటలు విన్నా అవి ఎందుకు ఆకట్టుకోలేకపోతున్నాయి అని ప్రశ్న వేస్తే కనిపించే కారణాలు ఇవే. ఆ మాధుర్యం రావాలంటే సాధన కావాలి. అందుకే చాలా మంది గాయకులు ఒక స్థాయిదాటి పాడలేక చతికిలబడతారు.

బాలూ వచ్చిన కాలంలోనే, రామకృష్ణ, జి. ఆనంద్ ఇలా కొంతమంది కొత్త గాయకులు వచ్చి సినిమాల్లో పాడారు. రామ కృష్ణకి అనునాసిక స్వరాలు (Nasal Touch) వినిపిస్తాయి. జి. ఆనంద్‌కీ ఈ సమస్య ఉంది. వీరు పాడిన పాటలు ఒక శృతిలో పాడితే బావుంటాయి. ఏ మాత్రం శృతి స్థాయి పెరిగినా మాధుర్యం కోల్పోతాయి.

బాలూకి ఈ సమస్య లేదు. గొంతు బొంగురుపోవడం, ముక్కుతో పాడటం వంటివి లేకపోవడం గొప్ప వరం. బాలూకున్న ఒక ప్రత్యేకత ఏవిటంటే, పాట పాడుతూంటే ప్రతీ అక్షరం స్పష్టంగా వినిపిస్తుంది. పాడేటప్పుడు అక్షరాలు మింగేయడం లేదా దాటు వేయడం కనిపించదు.

అందుకే ఏన్నో ఏళ్లు అప్రతిహతంగా పాడగలిగాడు.

❖ ❖ ❖

సినిమా పాట పాడడం తేలిగ్గా తేసేసే వ్యవహారం కాదు. శాస్త్రీయ సంగీతం పాడేవారు సినిమాపాటంటే కాస్త చులకనగా చూస్తారని అందరికీ తెలుసున్నదే.

శాస్త్రీయ సంగీత కచేరీలు సాధారణంగా ఒక వర్ణమూ, రెండు మూడు త్యాగరాజు, దీక్షితార్ కృతులూ, ఇలాంటి కీర్తనల తోనే వుంటాయి.

వీటిని సాహిత్యంతోనే పాడినా రాగామూ, స్వరమూ అన్నీ నిర్దిష్టంగా వుంటాయి. కొంతమంది చరణాల దగ్గర ఆ సదరు రాగంలోనే స్వరకల్పన చేసి పాడతారు. ఒక్కోసారి కీర్తన ఎత్తు కోవడమే ఆలాపనతో మొదలవుతాయి. ఇక్కడ ఆలాపనా, స్వర కల్పనలు విద్వాంసులు వారి వారి పాండిత్యం చూపిస్తూ పాడతారు. ఆ రకంగా గాయకుల ప్రతిభ శ్రోతలకి తెలుస్తుంది.

కానీ సినిమా పాటవరకూ వచ్చేసరికి చాలా నిబంధన లుంటాయి. ముందుగా పాట ఒక సన్నివేశానికి రాయబడుతుంది. ఆ సన్నివేశంలో సందర్భానికీ, భావానికీ అనుగుణంగా రచ యితలు పాటలు రాస్తారు. తరువాత పాటకి వరస (ట్యూన్) కడతారు. చాలా సార్లు ట్యూన్‌కే రాయబడతాయి కూడా. ఫలానా





రాగమే ఉండాలన్న నియమం లేదు కాబట్టి, ఒక్కోసారి రెండు మూడు రాగాలు కలగాపులగం చేస్తూ వరసలు కడతారు.

సినిమాల్లో గాయకులకి పాట ఇవ్వగానే సాధన చెయ్యాలి. పాడేటప్పుడు ఆ పాత్రల భావావేశనికనుగుణంగా గొంతులో పలికించాలి. పాటలో ఉండే గమకాలూ, విరుపులూ ఇవీ పట్టించుకోవాలి. ఇదంతా ఒక రెండు మూడు గంటల్లో అయిపోతుంది. ఎందుకంటే సంగీత దర్శకుడు వాయిద్యకారులకి (ఆర్కెస్ట్రా) ఏ ఏ స్వరాలు వాయించాలో (Arrangement) ముందుగానే చెబుతారు. సోలో పాటలయితే ఒకరితోనే వుంటుంది. యుగళగీతాలయితే ఇద్దరు గాయనీ, గాయకులు సాధన చేసి పాడుతారు.

మిగతా గాయకులతో పోలిస్తే బాలూ పాట వరస ఇట్టే పట్టేస్తాడు. గ్రహణ శక్తి కూడా చాలా ఎక్కువ. సంగీత దర్శకుడు చెప్పినట్లు అచ్చుగుద్దినట్లు అతి తక్కువ సమయంలో పాడేస్తాడు.

పైగా ఒకేరోజు అయిదు పాటలు పాడితే రికార్డింగ్ స్టూడియో ఖర్చూ, ఇవన్నీ కూడా కలిసొస్తాయి. ఈ రకంగా వారికి కాలమూ, ఖర్చూ రెండూ తగ్గించేవాడు బాలూ. కన్నడంలో ఒక సినిమాకి ఒకే రోజులో 14 పాటలు పాడి రికార్డు చేయించాడు. వినడానికి సంఖ్య బాగానే అనిపించినా, 14 పాటలు రికార్డింగ్ ఆషామాషీ వ్యవహారం కాదు.

అందుకే సంగీతదర్శకులూ, నిర్మాతలూ బాలూ చేత పాడించడానికే మొగ్గు చూపేవారు.

తూర్పు-పడమర అనే ఒక సినిమా వచ్చింది డెబ్భైల్లో. 'శివరంజని నవరాగిణి...' పాటని కేవలం రెండు గంటల వ్యవధిలో బాలూ పాడినట్లు ఒక ఇంటర్వ్యూలో సంగీత దర్శకుడు రమేష్ నాయుడు అన్నారు. ఆ పాట సూపర్ హిట్ అయ్యి బాలూకి ఎంతో పేరు తెచ్చింది.

ఈ పాటకంటే ముందు ప్రతీకారం (1969) అనే సినిమాలో 'నారీ రసమాధురీ...' పాట పూర్తి శాస్త్రీయ సంగీత బాణీలో సత్యం స్వర పరిస్తే బాలూ పాడాడు. కానీ ఆ పాట ఇప్పుడు ఎక్కడా లభ్యం కావటంలేదు.

శంకరాభరణం చిత్రంలో 'శంకరా నాదశరీరాపరా...' పాట పెద్ద హిట్ అయినా, 'రాగం తానం పల్లవి...' పాట గమకాలూ, విరుపులతో సశాస్త్రీయంగా పాడాడు బాలూ. అలాగే 'దొరకునా ఇటువంటి సేవ...' పాటలో శంకరశాస్త్రి పాత్రలో దూరి బాలూ పాడాడా అన్నట్లుగా పాడాడు.

అలాంటిదే సాగర సంగమంలో పాడిన 'నాద వినోదము...' పాట కూడా. సీతారామయ్యగారి మనవరాలు చిత్రంలో 'సమయానికి తగు పాట పాడెనే...', సప్తపదిలో 'అఖిలాండేశ్వరీ...' (ఇది సుశీలతో కలిసి పాడారు), ఆనందభైరవి చిత్రంలో 'బ్రహ్మాంజలీ...', స్వాతికిరణం సినిమాలో 'శివానీ, భవానీ...', ఓ పాపా లాలి సినిమాలో 'మాటే రాని చిన్నదాని ఊసులూ...' - ఇలాంటివన్నీ సశాస్త్రీయంగా పాడిన పాటలు. 'పిబరే రామరసం...' పడమటి సంధ్యా రాగం సినిమాలో చెల్లెలు శైలజతో కలిసి బాలూ పాడిన మరొక మంచి పాట.



ఇంకా పెద్ద పట్టీ ఇవ్వచ్చుగానీ, ఇవన్నీ బాలూ ప్రతిభకి మచ్చు తునకలు. ముఖ్యంగా శాస్త్రీయ సంగీతం ఆధారంగా కూర్చిన పాటలు. జాగ్రత్తగా వింటే అన్ని పాటల్లో గమకాలు స్పష్టంగా తెలుస్తాయి.

"పాడటం దైవదత్తం. అది సాధనతో ద్విగిణీకృతమవుతుంది. ఇన్నేసి తర్ఫీదులు అవసరంలేదు. సంగీతాన్ని అవలోకనం చేసుకో పోతే ఏ పాటైనా పాడచ్చు. మన బాల సుబ్రహ్మణ్యమే దీనికి పెద్ద ఉదాహరణ."

ఒక బాల విద్వాంసుడు మరో బాలూకిచ్చిన కితాబు. మొదటి బాల విద్వాంసుడు- బాలమురళీ కృష్ణ. రెండో ఆయన మనందరికీ సుపరిచితులే.

❖ ❖ ❖

బాలూకి ఉన్న మరో పెద్ద టాలెంటు- మిమిక్రీ. ఇది సినిమా పాటలకి బాగా ఉపయోగపడింది. రాజబాబుకీ పాడగలడు. అల్లు రామలింగయ్యకీ పాడగలడు. మాడాకీ గొంతు సవరించుకోగలడు.

ముగ్గురమ్మాయిలు సినిమాలో 'ఆకాశం నుండి నాకోసం వచ్చావా?' పాట రాజబాబుపై చిత్రకరించారు. బయట పాట వింటే అచ్చు రాజబాబు గొంతులో విన్నట్లే వుంటుంది.

అలాగే అంతులేని కథ సినిమాలో 'తాళికట్టు శుభవేళ...' పాటలో పక్షుల కూతలూ, విమానం ఎగిరే ధ్వనీ- మిమిక్రీ చేసాడు.

'సూడు పిన్నమ్మా పాడు పిల్లడు...' అంటూ చిల్లరకొట్టు చిట్టెమ్మ చిత్రంలో మాడా వెంకటేశ్వరరావు పాడినట్లు అచ్చు గుద్దేసాడు బాలూ.

ఇది కథకాదు సినిమాలో 'అటు ఇటు కానీ హృదయంతోటీ ఎందుకురా ఈ తొందర నీకు...' పాట కమలహాసన్ పాడినట్లే అనిపిస్తుంది.

'ముత్యాలూ వస్తావా? అడిగింది ఇస్తావా?'- అచ్చు అల్లు

రామలింగయ్య గొంతుని దింపేస్తూ పాడాడు బాలూ- మనుషులంతా ఒకటే చిత్రంలో.

జమిందారుగారి అమ్మాయి సినిమాలో 'మంగమ్మా, నువ్వు నడుస్తుంటె అందం...' అంటూ రాజబాబులా గొంతు మెలికలు తిప్పుతూ పాడతాడు.

'కట్టు కథలు చెప్పి నేను నవ్విస్తే...' (పదహారేళ్ల వయసు) పాట విషాదంలో వున్న శ్రీదేవిని నవ్వించడం కోసం పాడే పాట. వింటూంటే మనకీ నవ్వొచ్చేట్లా పాడాడు. ముఖ్యంగా గాడిద అరుపులకి తాళం వేసే చరణంలో.

కేవలం సోలో పాటలు చెప్పాలంటే- ఏ దివిలో విరిసిన పారిజాతమో... (కన్నెవయసు), శివరంజని... (తూర్పు-పడమర), నిదరోయే నదులన్నీ (నాగమల్లి), సిరిమల్లె నీవే... (పంతులమ్మ) మొదలైనవి.

ఇంత వైవిధ్యం ఉన్న గాయకుడు తెలుగు చిత్రసీమలోనే కాదు, ఏ భాషా చిత్రంలోనూ మరొకరు కనిపించరు. ఇలా అందరి పాటలూ తానే పాడేసి మరికొంతమంది గాయకుల అవకాశాలు అపహరించాడన్న అపప్రథ బాలూకి వుంది.

ఎంత నొక్కేద్దామనుకున్నా ప్రతిభ ఫీనిక్స్‌లా పైకి తన్నుకొస్తూనే ఉంటుంది. ఏ పాట పాడినా దానికి పూర్తి న్యాయం

**బాలూ పాడిన నాకు ఎప్పటికీ ఇష్టమైన కొన్ని పాటలు.**

తనువా హరిచందనమా
ఈ రేయి తీయనది
ఓ బంగరు రంగుల చిలకా
శ్రీ చక్ర శుభ నివాసా
ఏ తీగ పూవునో
చీకటి వెలుగుల కౌగిలిలో
కొమ్మ కొమ్మకో సన్నాయి
మావి చిగురు తినగానే
శ్రీరస్తు శుభమస్తు
కలకాలం ఇదే సాగనీ
ఏ కులమూ నీదంటే
మౌనమేల నోయి
తెలుసా నీకు తెలుసా
సిరిమల్లె పూవల్లె నవ్వూ
మనసు పలికే మౌనగీతం
సామజ వర గమనా
మానస సంచరరే
మిన్నేటి సూరీడు
ఎన్నెన్నో జన్మల బంధం
మనిషికో స్నేహం, మనసుకో దాహం
ఓ పాపా లాలీ, ఓ నమః
మలరే మౌనమా (తమిళ్)
హం తుం దోనో జబ్ మిల్ జాయే



చెయ్యగలడని అటు దర్శకులూ, సంగీత దర్శకులూ విశ్వసించారు కాబట్టే బాలూ చేత పాడించారు.

❖ ❖ ❖

హాస్యగీతాలకే బాలూ పరిమితం కాలేదు. ఎన్నో విషాద గీతాలూ పాడాడు. కొన్ని పాటలు వింటూంటే గుండె దొలిచేస్తాయి కూడా.

పూర్వం సినిమాల్లో ఒక సంతోషమైన గీతం, అదే సాహిత్యం తో విషాద గీతం రెండూ ఉండేవి. ఇటువంటి పాటలు ఘంటసాల ఎన్నో సినిమాల్లో పాడాడు. సంగీత దర్శకుడు మహదేవన్ ఇలాంటి పాటలకి పెట్టింది పేరు.

నాలాగ ఎందరో? సినిమాలో 'అనుభవాలకు ఆది కావ్యం...' సంతోష గీతం సుశీల పాడితే, విషాద గీతం బాలూ పాడాడు. ఆ పాటకే బాలూకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి మొదటి నంది అవార్డు వచ్చింది.

ఈ క్రింది పాటలు కొన్ని ఇలాంటివే.

'మామ చందమామ...' (సంబరాల రాంబాబు), 'ఏ తీగ పూవునో...' (మరో చరిత్ర), 'పూచే పూలలోన...' (గీత), 'నీవుంటె వేరే కనులెందుకు...' (స్నేహం), 'అమ్మను మించి దైవమున్నదా?' (20వ శతాబ్దం).

ఇక విషాదగీతలు ఎంతో హృద్యంగా పాడతాడు బాలూ. సినిమా చూడకపోయినా పాట వింటే చాలు మనసుని పిండేస్తాయన్నట్లుంటాయి. ఇవి కాకుండా- సినిమాల్లో కేవలం విషాద గీతాలు నాకు నచ్చినవి-

'ఎవరికి ఎవరు- చివరకి ఎవరు...' (దేవదాసు), 'తకిట తధిమి తందానా...' (సాగర సంగమం), 'ఒక హృదయంలో నా హృదయంలో...' (కల్పన), 'యాత మేసి తోడినా... ' (ప్రాణం ఖరీదు), 'శ్రీదేవి సింగారి సిలకా...' (గృహప్రవేశం), 'కొబ్బరాకు గాలి మబ్బు కేసింది...' (నాలుగుస్తంభాలాట), 'నేనొక ప్రేమ పిపాసిని...' (ఇంద్రధనస్సు), 'ఎడారిలో కోయిల...' (పంతులమ్మ).

ప్రత్యేకంగా పాటల పట్టీ ఇవ్వడానికి కారణం, ఏ యూ ట్యూబులోనో వినే అవకాశం వుంది కాబట్టి.

బాలూ కొన్ని వేల పాటలు పాడాడు. అన్ని పాటలూ చెప్పడం ఎవరికీ సాధ్యంకాదు. పైన ఉదహరించిన పాటలు సాహిత్య పరంగానూ, సంగీతపరంగానూ మంచి పాటలే కాక బాలూ మరింత మనసుపెట్టి పాడిన పాటలు.

❖ ❖ ❖

బాలూ వట్టి గాయకుడేనా? కానే కాదు- సంగీత దర్శకుడు కూడా.

బాలూ సంగీత దర్శకుడిగా అంతగా రాణించలేదని నా అభిప్రాయం. బాలూకి ఏదైనా ఫెయిల్యూర్ ఉందంటే ఇదొక్కటే అని చెప్పాలి.

గాయకుడిగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా, నటుడిగా, వ్యాఖ్యాతగా- ఇలా ఎన్నో విభాగాల్లో తనదైన ముద్రవేసినా, సంగీత దర్శకత్వం వరకూ వచ్చేసరికి చతికిలబడినట్లే అనిపిస్తుంది.

ఆ విషయానికొస్తే, ఘంటసాల ఎన్నో చిత్రాలకి సంగీత దర్శకత్వం వహించాడు. సంగీతపరంగా దాదాపు అన్ని సినిమాలు విజయవంతమైవే. లవకుశ సినిమాలో అన్ని పాటలూ ఈనాటికీ గొప్ప పాటలు.

బాలుకి సంగీత దర్శకుడిగా మొదటి అవకాశం ఇచ్చింది దాసరి నారాయణరావు. ఆ సినిమా, కన్య-కుమారి. అందులో, 'తొలిసంధ్యకు తూరుపు ఎరుపు...' మినహాయించి, మిగతా పాటలన్నీ ఒక మోస్తరు పాటలుంటాయి.

ఆ తరువాత చేసిన సినిమా- కెప్టెన్ కృష్ణ. నిజానికి ఈ సినిమా మొదట రిలీజయ్యింది.

ఈ సినిమాలో, 'కలకాలం ఇదే సాగనీ...' పాట ఒక్కటే శ్రావ్యంగా ఉంటుంది.

ఆ తరువాత సంగీతం చేసిన సినిమా తూర్పు వెళ్లే రైలు. అది తమిళంలో భారతీరాజాకి పెద్ద హిట్ సినిమా.

తెలుగులో తూర్పు వెళ్లే రైలు సినిమాకి దర్శకుడు బాపు. ముందుగా తమిళంలో సంగీతం చేసిన ఇళయరాజానే అనుకున్నారు. ఎందుకో ఆయన సంగీతం చేయలేదు.

ఈ సినిమాలో బాలూ గురించి ఆరుద్రని నేను పాతికేళ్ల క్రితం కలిసినప్పుడు నాకు చెప్పిన ఒక టుమ్రీ.

తమిళ సినిమాలో హిట్ పాటకి దీటుగా ఆరుద్రని పాట రాయమని అడిగారట బాపూ. ఆరుద్ర పాట లేకుండా బాపూ



సినిమా వుండదు. ఆ సన్నివేశపరంగా- 'చుట్టూ చెంగావి చీరా కట్టావే చిలకమ్మా...' పాట రాసారు ఆరుద్ర.

ఇళయరాజా తప్పుకునేసరికి ఎవరా అనుకుంటూంటే బాలూ నేను చేస్తాను అన్నారట. అలా పాటలన్నింటికీ సంగీతం సమకూర్చారు. బాలూ సంగీతమని తెలిసి ఆరుద్ర కంగారుపడ్డారట. ఎందుకంటే ఆయన రాసిన పాటకి ట్యూన్ సరిగా లేకపోతే మంచిగా వచ్చిన పాట పాడైపోతుందని ఆయన బాధ.

బాలూ కట్టిన ట్యూన్ వినేవరకూ ఆయనకి స్థిమితం లేదనీ, బాపూతో చెప్పగానే వెంటనే వినిపించారనీ, ఆ పాట విన్నాక- 'హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకున్నాను. బాలూ చాలా మంచి ట్యూన్ ఇచ్చాడు,' అని చెప్పారు.

ఆ పాట హిట్ అయ్యింది, సినిమా ఫట్ అయ్యింది.

ఎంతైనా పాడటం వేరు; వివిధ రాగాలతో పాటలు కట్టడం వేరూ.

ఆ తరువాత ఒకటి రెండు సినిమాలు చేసినా సంగీత దర్శకుడిగా బాలూ రాణించలేదు. శాస్త్రీయ సంగీతంలో లోతైన అధ్యయనం లేకపోవడం ఒక కారణం కావచ్చని నా అంచనా.

❖ ❖ ❖

బాలూ ధరించిన మరో అవతారం- నటుడు. సినిమాల కొచ్చిన కొత్తల్లోనే అతిథి నటుడిగా చేసాడు. నటుడిగా మొదటి సినిమా- పెళ్లంటే నూరేళ్ల పంట. ఆ సినిమా విడుదలకి నోచుకో లేదు. మహమ్మద్ బిన్ తుగ్లక్ రెండో సినిమా. అందులోనూ అతిథి పాత్రే. తరువాత ఘంటసాల చనిపోవడంతో పాడే పాటల సంఖ్యా పెరిగింది.

అడవిరాముడు పెద్ద హిట్ కావడమూ, తమిళంలో ఇళయ రాజా ప్రభంజనం మొదలవడంతో నటించే ఖాళీ దొరికుండక పోవచ్చు.

సంగీత దర్శకుడు చక్రవర్తితో కలిసి 1981లో పక్కింటి అమ్మాయి చిత్రంలో పూర్తి నిడివి కల పాత్ర చేసాడు. ఆ సినిమా ఓ మోస్తరుగా నడిచింది. నటుడిగా తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ భాషల్లో చేసాడు.

తమిళంలో కేలడి కన్మణి చిత్రం విజయవంతం అవడంతో దాన్ని ఓ పాపా లాలి సినిమాగా డబ్బింగ్ చేసారు. తన పాత్రకి తానే డబ్బింగ్ చెప్పుకున్నాడు. ఆ సినిమాలో 'మాటే రాని చిన్న దాని ఊసులు...' చాలా మంచి పాట. నటుడిగా కూడా పేరొచ్చింది.

ఆ తరువాత కూడా తెలుగులో కొన్ని సినిమాలు చేసాడు. కాస్త గుర్తుండే పాత్ర పవిత్ర బంధం సినిమాలో చేసాడు. ఈ మధ్య తెలుగులో మంచి పేరొచ్చిన సినిమా- మిథునం. ఇది కూడా ఆడలేదు.

కేవలం నటన మాత్రమే కాదు, ప్రత్యక్షంగా కాకపోయినా సినిమా తీసి చేతులు కాల్చుకున్నాడు కూడా.

❖ ❖ ❖

దక్షిణాదిన దాదాపు అన్ని భాషలూ రావడంతో సినిమాల్లో డబ్బింగ్ కూడా చెప్పాడు. నటుడు కమలహాసన్‌కి ఆస్థాన డబ్బింగ్

ఆర్టిస్ట్ బాలూ. కమలహాసన్ మాట్లాడుతున్నట్లే ఉంటుంది. రజనీకాంత్, రఘువరన్, సుమన్ ఇంకా కొంతమందికి తెలుగులో డబ్బింగ్ చెప్పాడు.

గొంతు కంచు కంఠం కాబట్టి చాలామంది హీరోలకి నప్పేది. దానికితోడు మిమిక్రీ వెన్నతో పెట్టిన విద్య కావడంతో డబ్బింగ్ బాగానే అమిరేది.

ఒకటి మాత్రం నిజం- వృత్తిపరంగా ఏభయ్యేళ్లలో ఎప్పుడూ ఖాళీగా లేడు. ఏదో ఒకటి చేస్తూ తనని తాను మార్చుకుంటూ వచ్చాడు. ఆఖరికి పాడుతా తీయగా వంటి కార్యక్రమాలతో టీవీ వైపు కూడా పనిచేసాడు,

పాడుతా తీయగా కార్యక్రమంతో ప్రతీ ఇంటా బాలూ పేరు మార్మోగింది. గతంలో తాను పాడిన పాటల సందర్భాలూ, అనుభవాలూ ఎంతో శ్రద్ధగా వివరాలతో చెప్పడంతో అందరూ ఉత్సాహంగా విన్నారు కూడా.

నిజానికి బాలూకొచ్చినన్ని అవకాశాలు ఏ గాయకుడికీ రాలేదు. వచ్చిన అవకాశాలన్నీ తన విజయపథాలుగా మార్చుకున్నాడు.

ఏ గాయకుడికీ లేనీ, దక్కని ఒక మహత్తర అంశం బాలూకి దక్కింది.

తెలుగు, కన్నడ, తమిళ, మళయాళ భాషల్లో దాదాపు అందరి సంగీత దర్శకుల దగ్గరా పాటలు పాడాడు.

నిజానికి బాలూ తమ సంగీత దర్శకత్వంలో పాడడం వారికి గర్వకారణం అని సంగీత దర్శకులు చెప్పుకునే స్థాయికి ఎదిగాడు.

తెలుగులో ప్రతీ పాటల రచయిత పాటలూ బాలూ పాడాడు. ఒక్క తెలుగనే కాదు, మిగతా భాషల్లో- కన్నడ, తమిళ, మళయాళంలో కూడా.

బాలూ దగ్గర మెచ్చుకోదగ్గ గొప్ప అంశం ఒకటుంది. ముఖ్యంగా డబ్బింగ్‌లో. ఏ భాషలో చెబుతున్నా ఉచ్చారణలో



ఎక్కడా పొరబాట్లు దొర్లేవి కాదు.

తెలుగు సరే మాతృభాష. తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఆయా భాషల నుడికారాన్ని నేర్చుకుని అలాగే డబ్బింగ్ చెప్పేవాడు. వృత్తి పట్లా, చేసే పని ఎడలా ఎంతో శ్రద్ధ వుంటే కానీ ఇలాంటివి సాధ్యపడవు.

ఎదుటివారి ఎడల వినయమూ, కళ పట్ల గౌరవం చూపించడంలో బాలూ ముందుంటాడు.

ఇది బాలుకున్న ఉత్తమ లక్షణం. అందుకే బాలూకి ఎంతో మంది అభిమానులు. వారిలో గాయకులూ, సంగీత దర్శకులూ మొదటుంటారు.

వయసుపైబడినా తన చివరి శ్వాస వరకూ పనిచేస్తూనే ఉన్నాడు, ఒక కర్మయోగిలా!

❖ ❖ ❖

పాడుతా తీయగా అంటూ తెలుగునాట సినిమా పాటలతో ఒక కొత్త కార్యక్రమం చేబట్టాడు బాలూ.

గోల్డెన్ హ్యాండ్ కదా- ఇదీ సూపర్ హిట్టే!

మొదట తెలుగులో మొదలై అన్ని భాషల వారూ ఈ కార్యక్రమాన్ని చేబట్టారు.

ఈ ప్రోగ్రాము దాదాపు ఇరవయ్యేళ్లుగా నడిచింది.

వీటిలో తన అనుభవాలూ, సంగీత దర్శకుల ముచ్చట్లూ, సినిమా పాటలు పాడేటప్పుడు జరిగిన అరుదైన సంఘటనలూ- ఇలా ఎన్నో విషయాలు చెబుతూ ఆ కార్యక్రమానికి వన్నె తెప్పించాడు.

ఎంతోమంది కొత్త గాయనీ గాయకుల్ని పరిచయం చేసాడు.

పిల్లలకి ఎక్కడ ఎలా పాడాలీ, పాడేటప్పుడు సంగతులు ఎలా పలకాలీ, ముఖ్యంగా పాడేటప్పుడు ఎక్కడ, ఎలా ఊపిరి తీసు కోవాలీ, ఉచ్చారణ ఎలా వుండాలీ ఇవన్నీ సుస్పష్టంగా చెప్పడం చాలా గొప్ప విషయం.

ఎవరికి వారు బాగా పాడేను అనుకోవడం సర్వ సాధారణం. కానీ తప్పుల్ని సవరించుకునేలా చెప్పడం, ఇవన్నీ బాలూ అలవాటు చేసాడు, పిల్లలకి.

అలాగే ఎంతోమంది సంగీత దర్శకులనీ, నటుల్నీ అతిథులుగా పిలుచుకొచ్చి వారి అనుభవాల గురించి చెప్పడం, సినిమా పాటల వెనుకున్న కృషినీ, శ్రమనీ విపులంగా వివరించడం ఇవన్నీ గొప్ప విషయాలు.

నభూతో నభవిష్యతి- అన్నట్లుగానే ఇరవయ్యేళ్లు ఈ కార్యక్రమాన్ని నడిపించాడు బాలు.

❖ ❖ ❖

మా చిన్నప్పుడు గుళ్లల్లో ఏవైనా తీర్థాలూ, పుణ్యదినాలూ వస్తే లౌడ్ స్పీకర్లు పెట్టి పాటలు వేసేవారు. అప్పుడు రేడియో, టేప్ రికార్డర్ తప్పించి సినిమా పాటలు వినే అవకాశమే లేదు.

ఆ గుళ్లల్లో ఘంటసాల భగవద్గీత, కుంతీ విలాపం లాంటి ప్రైవేటు రికార్డులు వేసేవారు.

ఘంటసాల చనిపోయాకా బాలూ కూడా కొన్ని ప్రైవేటు రికార్డులు చేసాడు. వీటిలో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి- శివాష్టకం, బిల్వాష్టకం వంటివి. వీటికి సంగీత దర్శకుడు రమేష్ నాయుడు.

దర్శకుడు జంధ్యాల అన్నమయ్య సినిమా తీద్దామని స్క్రిప్ట్ అంతా రెడీ చేసుకున్నారు. ఆ సినిమాకి సంగీత దర్శకుడు రమేష్ నాయుడు.

సినిమా నిర్మాణంలో చిత్రీకరణ కంటే ముందు పాటలు రికార్డింగ్ చేయడం ఒక ఆనవాయితీ. అలా రమేష్ నాయుడు ఓ పన్నెండు పాటలకి పైగా రికార్డ్ చేసారు.

బాలసుబ్రహ్మణ్యం సశాస్త్రీయంగా పాడిన ఆ అన్నమయ్య కీర్తనలు వినడానికి హాయిగా ఉంటాయి. కొన్ని కీర్తనలు అద్భుతంగా పాడాడు. మనసు పెట్టి కాదు, గుండె పెట్టి పాడిన పాటలివి.

ఆ సినిమా ఎందుకో షూటింగ్ కాలేదు. ఈలోగా జంధ్యాల పరమపదించాడు. లేకపోతే తరువాతొచ్చిన అన్నమయ్య పాటల కంటే ఇవే అందరి నోటా నానుండేవి.

బాలూ కూడా భగవద్గీత చేసారుగానీ, ఘంటసాలది విన్నాక ఎవరిదీ వినబుద్ధి కాదు.

బాలూ అయ్యప్ప పాటలూ, క్రైస్తవ గీతాలూ వినదగ్గ పాటలు.

❖ ❖ ❖

ఒకానొక సందర్భంలో బాలూ గురించి చెబుతూ, ప్రఖ్యాత దర్శకుడు బాలచందర్- 'మరో జన్మ వుంటే నన్ను బాలూలా పుట్టించమని దేవుణ్ణి కోరుకుంటాను,' అన్నారు.

కన్నడ వాళ్లయితే దేవుళ్లా ఆరాధిస్తారు. తమిళులు సరేసరి.

*శంకరాభరణం*తో బాలూ భారతదేశమంతా తెలిసినా, గాయకుడిగా హిందీలో అవకాశాలు అంతగా రాలేదు.

బాలచందర్ మరోచరిత్ర సినిమాని *ఏక్ దూజేకే లియే* పేరుతో హిందీలో తీసాడు. బాలూ హిందీలో పాడడం అదే మొదటిసారి. సినిమా సూపర్ డూపర్ హిట్. ఆ ఏడు బెస్ట్ సింగర్ అవార్డు దక్కింది బాలూకి.

ఆ తరువాత మైనే ప్యార్ కియా మరో పెద్ద హిట్. హిందీలోనూ తన ప్రతిభ చాటుకున్నాడు. అవార్డులూ వచ్చాయి.

బాలూ దాదాపు అందరి గాయనీమణులతోనూ సినిమాల్లో పాడాడు.

సుశీల, జానకి, వాణీ జయరాం, ఎల్.ఆర్ ఈశ్వరి, లతా మంగేష్కర్, ఆశాభోంస్లే, అనూరాధా పౌడ్వాల్, చిత్ర, అల్కా యాగ్నిక్, శ్రేయా ఘోషాల్- ఇలా పాతతరం వారితోనూ, ఇప్పటి తరం వారితోనూ పాడాడు. ఏ గాయకుడుకీ దక్కని పెద్ద రికార్డ్ ఇది. అందరిలోకీ జానకీ, సుశీల, చిత్రలతో ఎక్కువ పాటలు పాడాడు.

అన్ని భాషల్లోనూ కొన్ని వేల పాటలు పాడడం, అదీ అయిదారు దశాబ్దాలుగా, బాలూకి మాత్రమే ఉన్న ఏకైక రికార్డు. ప్రతిభావంతుడైన బాలూ ఈ విధంగా అదృష్టవంతుడు; ధన్యుడు.

దక్షిణాది వారికి ఒకే ఒక బాలసుబ్రహ్మణ్యం.

ఇలాంటివారు ఇంకొకరు పుట్టబోరు.

పుట్టినా వీరంత ఎత్తు ఎదగలేరు.

ఎదిగినా- అన్ని భాషలవారినీ అలరించనూ లేరు.

ఇది- పద్మవిభూషణ్ శ్రీపతి పండితారాధ్యుల బాల



## అవార్డుల పంట

పద్మశ్రీ 2001<br>
పద్మభూషణ్ 2011<br>
పద్మవిభూషణ్ 2021<br>
గౌరవ డాక్టరేట్‌లు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ<br>
సత్యభామ యూనివర్శిటీ, చెన్నై<br>
ఆంధ్ర యూనివర్శిటీ<br>
జెఎన్‌టియు, అనంతపూర్<br>
ద ఇంటర్నేషనల్ తమిళ్ యూనివర్శిటీ, యుఎస్ఎ<br>
జాతీయ ఉత్తమ<br>
గాయకుడు పురస్కారం – 1979, 81, 83, 88, 95, 96<br>
నంది పురస్కారం – 25 సార్లు<br>
తమిళనాడు రాష్ట్ర పురస్కారం – 4 సార్లు<br>
కర్ణాటక రాష్ట్ర పురస్కారం – 3 సార్లు<br>
సైమా అవార్డు<br>
తమిళనాడు ప్రభుత్వ అవార్డు 'కలైమామణి'<br>
ఇవేకాక అనేక ఇతర అవార్డులు

సుబ్రహ్మణ్యం, అందరూ ఆప్యాయంగా పిలుచుకునే బాలూకి మాత్రమే సొంతమైన గోల్డెన్ డిస్క్!

నిజానికి బాలూ మనింట్లో మనిషి.

అందుకే అందరం బాలూ అని పిలుచుకుంటాం.

బాలూ అన్న పిలుపు మనసుకి దగ్గరగా వుంటుంది.

బాపూ, రమణలు తాము గీసి/రాసిన 'లీలా జనార్ధనమ్' పుస్తకాన్ని బాలసుబ్రమణ్యానికి అంకితం ఇస్తూ, ఇలా అన్నారు:

"గాయకుడిగా జీనియస్... మనిషిగా అజాతశత్రువు... మాకు ఆయన పరిచయం కలగడం భగవంతుడిచ్చిన వరం."

ఇద్దరు గొప్పవారు గొంతెత్తి మరో గొప్ప వ్యక్తిని స్తుతించారు.

ఈ ముగ్గురూ తెలుగువారవ్వడం మనందరికీ గర్వకారణం.

*(ఈ వ్యాసంలో కొన్ని పాటల సూచికలు ఇచ్చాము. అభిరుచి వున్న పాఠకులు మరలా వి వింటారన్న వుద్దేశ్యంతో - రచయిత)*



# AKSHAYA

**– Sona Masoori Rice –**

10 KG

**Key benefits:**

- 24 months Aged rice
- Low Starch
- Low calories
- Single polished
- Our rice does not clamp or Stick collectively
- Very good for preparing rice varieties such as Lemon Rice, Yogurt Rice, Tomato Rice, Pongal, Bisibillabath, Rice pudding and helps you to make many more rice varieties
- Feels very lite




**Available locations**

1. Hounslow 2. Reading 3. Watford 4. Miltonkeynes 5. Bedford 6. Newcastle 7. Leeds 8. Cardiff 9. Peterborough 10. Didcot 11. Hatfield 12. Kent 13. Feltham 14. Uxbridge

We're looking to expand our locations if you are interested, please contact us for more details.

**Email: aarudratradingltd@gmail.com | Mobile: 07411983553**

# Call: +44 (0) 20 7872 5545

# HDFC

# HOME LOANS

*apni jagah banao*

**www.hdfc.com**

# A Heartfelt Tribute to NHS Heroes & Frontline key workers

# ఎన్‌హెచ్‌ఎస్ హీరోలకు & ఫ్రంట్ లైన్ కీ వర్కర్స్‌కీ హృదయపూర్వక కృతజ్ఞతాంజలి

## అందరికీ ప్లవనామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!

కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూన్న ఈ తరుణంలో, గత సంవత్సరం గుర్తు చేసుకోకుండా ఉండలేకపోతున్నాము. ముఖ్యంగా ఎన్నడూ ఎరుగని, అనుకోని, కనిపించని శత్రువు కోవిడ్ 19 మహమ్మారి దాడి ప్రపంచాన్నే గడగడలాడించి, ఎంతోమంది జీవితాలను తారుమారు చేసిన విషయం మనందరికీ అనుభవోపేతమే. ఇక ఈ మహాసంగ్రామంలో ముందు నిలబడి, ప్రజల ప్రాణాలకోసం తమ ప్రాణాలనే ఫణంగా పెట్టి పోరాడినవారు మాత్రం వైద్య సిబ్బంది. యుకెలో ఈ కొవిడ్ వైరస్ చాలా వేగంగా, విస్తృతంగా వ్యాపించి చేయి జారిపోయే పరిస్థితి. చాలామంది వైద్య సిబ్బంది అవసరం. అందుకని రిటైర్ అయిన డాక్టర్లు, కొత్తగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న జూనియర్స్ కూడా వాలంటరీగా జాయినయి, తమ వంతు సేవను పేషెంట్లకు అందిస్తున్నారు. హాస్పిటల్ బెడ్స్, ఆక్సిజన్, ఫండ్స్ లేని కొరత వలన, వైద్యబృందం నానా ఇబ్బందీ పడ్డారు. తమ రక్షణ కోసం పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ (PPE) సరిగా లేకపోయినా, నిరంతరం శ్రమపడుతూ, చాలామంది ఫ్రంట్ లైన్‌లో ఉన్నవాళ్లు కనీసం వీకెండ్ బ్రేక్ కూడా లేకుండా నిద్రాహారాలు మాని పనిచేస్తున్నారు. పేషెంట్లను కాపాడడం కోసం కొంతమంది మెడికల్ స్టాఫ్ తమ ప్రాణాలు కూడా కోల్పోయారు. శారీరక, మానసిక శ్రమతోపాటు, రోజుకి వేలవేల మరణాలు కళ్లారా చూస్తూ మానసికంగా కూడా కృంగిపోయే పరిస్థితి. అయినాసరే అకుంఠిత దీక్షతో తమ శాయశక్తులా పోరాడుతున్న NHS మెడికల్ స్టాఫ్ అభినందనీయులు. 'గుడులన్నీ మూతపడ్డాయి, గుళ్లో దేవుళ్లు స్టెతస్కోపులు పట్టుకుని హాస్పిటల్స్‌లో కొలువుంటున్నరు' అన్నది మాత్రం అక్షరాలా నిజం. అందుకే ఈ ఉగాది సందర్భంగా, NHS స్టాఫ్, మరియు ఈ పాండమిక్ పరిస్థితిలో, మరియు లాక్‌డౌన్‌లో, ముఖ్యావసరాలన్నీ తీరుస్తూ, నిరంతరం శ్రమించిన మిగతా ఫ్రంట్ లైన్ కీ వర్కర్స్ అందరికీ కూడా మీ ఋణం తీర్చుకోలేనిదంటూ, తాల్ (Telugu Association of London) వినమ్ర కృతజ్ఞతాంజలులర్పిస్తోంది.


డా॥ రాములు దాసోజు


డా॥ లలిత & డా॥ రామచంద్రన్


డా॥ రాధామనోహర్ మాచర్ల


డా॥ గుడుగుంట్ల వెంకటేశం


డా॥ ప్రీతి వెంకటేశం


డా॥ వేణు కవర్తపు


డా॥ కొండా రామచంద్రారెడ్డి


డా॥ కొండా శోభ


డా॥ దివ్య


డా॥ కిరణ్ నిష్టల


అనురాధ భూపతిరాజు


డా॥ వంశీ మాచర్ల



డా॥ కొండా శృతి


డా॥ బిందు దాసోజు


డా॥ వెన్నెల బోయల్ల


డా॥ సుస్మిత ధవళ


డా॥ ప్రియ దాసోజు


డా॥ ఈశ్రీ


డా॥ పూజ ధవళ


రజని సబ్బినేని


విజయ్‌కుమార్ సూదనగుంట

★ THE BRAND YOU CAN TRUST ★



# ANNAPURNA

## PONNI BOILED RICE

★ THE BRAND YOU CAN TRUST ★



# ANNAPURNA

## SONA MASOORI RAW RICE

సోనా మసూరీ రైస్

IMPORTED AND DISTRIBUTED BY

**ARK INTERNATIONAL (UK) LTD**

E-Mail : arkinternationaluk@gmail.com

Phone : 07550757444

*A Tribute to His Royal Highness*

# Prince Philip, the Duke of Edinburgh



TAL is deeply saddened by the news of the demise of H. R. H. Prince Philip, the Queen's husband, the Duke of Edinburgh.

Our thoughts and prayers are with Her majesty the Queen Elizabeth and the Royal family.

Prince Philip dedicated his life in supporting the Queen and people of UK and the Commonwealth.

He set up the 'Duke of Edinburgh Award' scheme to inspire young people to achieve their best in their lives. This is one of his powerful legacies he left to millions of young people.

TAL will always remeber his amazing services.

May his soul rest in peace.

# Programming Guru

Computer Programming lessons for children 6-15 year olds

**Scratch** 6-10 yrs

**Python** 11-15 yrs



**Arduino** 11-15 yrs



**WeDo** 6-9 yrs



**Microbit** 11-15 yrs

**HTML, CSS, JavaScript** 11-15 yrs

## Your Children ARE OUR PRIORITY



ONLINE LIVE LESSONS

1000s of students across the world

## Proven Technique

- ✓ Friendly UK based Staff
- ✓ Weekly LIVE Lessons
- ✓ Homework & exercises given
- ✓ Mid and end term Tests
- ✓ Periodic Progress Reports
- ✓ Certificates given
- ✓ Defined progression levels

+44 7508267957

PROGURU2018@GMAIL.COM

HTTPS://PROGRAMMINGURU.CO.UK/

## ABOUT US

*We are the market leader in online Computer programming classes in the UK. Our enthusiastic staff loves teaching programming to children.*

Register here



https://programminguru.co.uk/register

*Amersham, Buckinghamshire, United Kingdom*

## కృతజ్ఞతాభివందనాలు అక్షర సీతగారు....



గత పదిహేనేళ్ళుగా ‘మా తెలుగు ’ సంచిక ఇంత అందంగా ప్రచురించ గలగడం సీతగారివల్లే సాధ్యం కాగలిగిందంటే అతిశయోక్తి ఏమీలేదు.

మా తెలుగు ఒక కావ్యకన్య అయితే దానికి అన్ని రంగులూ హంగులూ పులిమి ప్రతి పేజీని తమదయిన శైలిలో ఎంతో శ్రద్ధ తీసుకుని అందంగా అలంకరించి ఉగాది నవ వధువుగా రూపొందించి మాకందిస్తున్నారు.

అంతేకాక చివరి క్షణం వరకూ అహర్నిశలూ ఎంతో బాధ్యత తీసుకుని, ఎంతో సహనంతో మేం అడిగిన ఎన్నో మార్పులూ చేర్పులూ చేస్తూ, సహాయసహకారాలు అందించి మా ‘మా తెలుగు’ పత్రిక ప్రచురణ సాధ్యమవ్వడానికి దోహదం చేసిన శ్రీమతి పొన్నపల్లి (అక్షర) సీతగారికి తాల్ కుటుంబం సపరివారసమేతంగా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలుపుకుంటున్నాము.




incepteo
Technology Innovation Entrepreneurship

hello@incepteo.com
+44 2038 074086

ck@incepteo.com
+44 7894 141110

manoj.s@incepteo.com
+44 7983 652825

Incepteo is an innovation-led **'IDEA TO MARKET'** technology partner delivering impactful solutions for start-ups to scale-ups. Incepteo with a background of product entrepreneurship brings start-up know-how & corporate maturity in delivering end-to-end bespoke branding, UX, CTO, Software Development & Hosting & Support services keeping your vision & end goal in mind & ensuring collectively we achieve a great end-user experience, business growth & customer liftime loyalty for you.

## 4 PILLARS OF OUR FOUNDATION

**Idea**
- Discovery & Strategy Workshops
- Ideation & UX Design
- Tech/Digital Strategy (CTO as a Service)
- Branding & Websites

**Build**
- Analysis & Design
- Software Development
- Integrations & Analytics
- Web, Mobile & Cloud Apps

**Sustain**
- Cloud Hosting
- Infrastructure Support
- Application Support
- Cyber Security

**Grow**
- Digital Marketing
- Marketing Automation
- Innovation Strategy
- R&D Pilot Projects

**WE ARE YOUR TRUSTED TECHNOLOGY PARTNERS**

Microsoft Silver Partner · Microsoft Cloud Solution Provider · ISO 27001 · Crown Commercial Service Supplier

## WHAT DO WE DO?

- Web Applications
- Sites & Portals
- Dashboards & Analytics Solutions
- Digital Marketing Automation
- Cyber Security
- Database Solutions
- Custom Business Applications
- Cloud Support & Maintenance
- Cloud Hosting
- Mobile Apps
- Application Support & Maintenance
- End User Help Desk & Support
- Dev Ops
- SaaS Product Development
- MVP, Proof of Concepts & R&D Projects
- API & Data Integration / EDI Solutions Development

Vision Engineering · Access Infinity · GEODIS · CAPIUM · psa · bettor logic

## WHY US?

**We're Innovators**
End to End software services with specialisation in building custom applications.

**We're Entrepreneurial**
Expertise in Idea to Market start-up & scale-up with focus on solutions driven outcomes.

**A 360° Partnership**
We own your vision & works along with you as a 360° technology partner.

**Nimble & Agile**
We have both corporate maturity and start-up agility in delivering solutions on time.

**Insightful & Experienced**
Virtual CTO/CDO teams who can bring in expertise & leadership.

## OUR SUCCESS STORIES

*"Incepteo has been an extension of our company, providing us with reliable technology capacity and the willingness to go the extra mile, to offer every support needed from pre-sales to hosting & maintenance"*
**- Shree Mukku, CEO, Access Infinity**

*"Finding an IT supplier with extensive logistics knowledge provided us with a reliable, flexible, strategic partner"*
**- Matt Pisano, Project Manager, Geodis International Freight Forwarding UK Ltd**

*"Incepteo brought to the table strategic leadership, technology know-how and a larger support system that has been instrumental in achieving growth"*
**- Tushir Patel, CEO, Capium Limited UK**

*"Incepteo team were easy to work with an delivered a great MVP solution in a pressured environment"*
**- Humza Rajput, Head of Software Development, Zsah**

Read More Success Stories here

www.incepteo.com
London, UK • Hyderabad, India • Dallas, USA



# అతడొక త్రివర్ణమాల

కోలేటి పార్వతీశం

గలగలా పారే నీళ్లను చూసి నది ప్రవహిస్తోంది అనుకుంటాం. నదికి ప్రవాహమున్నట్టే, కాలానికి ఉంటుంది. తేడా అల్లా ఎక్కడుందీ అంటే, నీళ్లు ప్రవహించడాన్ని కళ్లు గమనిస్తాయి. కానీ కాలం ప్రవహించడాన్ని కళ్లు గమనించలేవు. నీళ్ల ప్రవాహం కళ్లముందుది కనుక, అనుభూతినిస్తుంది. కాలప్రవాహం గమనించేది కాదు కనుక, అనుభవంలో తెలుస్తుంది. అప్పుడప్పుడు నీళ్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది.

కానీ, కాలానికి క్షణం కూడా స్థిరత్వం ఉండదు. అది ప్రకృతిలోని నైజం. ప్రకృతి మొత్తం కాలాధీనం. ప్రకృతిలోని ఏ అంశమైనా, కాలానికి అనుగుణంగా మారుతూనే ఉంటుంది. ఈ మార్పు విషయంలో సాహిత్యానికీ మినహాయింపు లేదు.

సాహితీ ప్రవాహంలో మార్పులకు ఆనవాళ్లుగా కవిత్వాన్ని మలుపుతిప్పినవాళ్లు కొందరైతే, కవులుగా మలుపులు తిరిగినవాళ్లు కొందరు. ఈ రెండు రకాల వర్గాలకు సంకేత చిహ్నాలుగా నిలిచి సాహితీలోకంలో అహమహమికలుగా నడచినవాళ్లు ఇద్దరున్నారు. ఒకరు శ్రీరంగం శ్రీనివాసరావు, మరొకరు శ్రీరంగం నారాయణబాబు. వయసువారీగా చెప్పాలంటే, శ్రీరంగం నారాయణబాబునే ముందు చెప్పాలి. 1906 ఆయన జనన వసంతం. కవితా ప్రపంచంలో వీరి పరిచయమేర్పడే నాటికే ఇతడొక విలక్షణ వ్యక్తి. ఉక్తిలోనూ, వేషంలోనూ వైలక్షణ్యం ప్రస్ఫుటంగా కనిపించేది. గిరజాల జుట్టు, చుడీదారు పైజమా, ఆ పైన షుర్వా. అచ్చమైన భావకవిగా ఆహార్యాన్ని దిద్దితీర్చుకున్న నారాయణబాబు, తొలిదశలో పదహారణాల భావకవి. వింశతి వసంతాల వయస్సుదాటేనాటికి, 'వలపు చెలమలు' అంటూ కవిత్వ రచన చేసి, ఆనాటి ఆంధ్రపత్రిక ద్వారా, ఈ భావకవి తన అస్థిత్వాన్ని ప్రకటించినవాడు.

*మనకు సహకారియగుచు మన్మథుడు వెదకి*
*వాడి యలుగుల గాడి త్రవ్వంగ క్రొత్త*
*చెలమలేర్పడి తేటలౌజలము లూరి*
*సలవితములైన యీ తీపి వలపు చెలమ*
*లందు తేరిన యవ్వా శ్రీ చందనోప*
*మానురాగ సుధాగంధిలామల ప్రం*
*సన్న పావన తోయముల్ సకియ! యవియు*
*నింకిపోవును. నీవు గ్రహింపకున్న*

ఇలా నవీన కవన మార్గ ప్రధాన రహదారిపైనే పరిచయమైన నారాయణబాబు, చీకటిలో మిణుగురులా వెలిగాడు. 'మిణుగురు మీటు' అనే ఖండికలో.

*మవ్వపు వలపు తారల మువ్వ మ్రోత*
*సవ్వడులు లేని ఈ నిశాసమయమందు*
*చెపవిచుందువు శీద్యోత జీవులకును*
*వెలుగు సరియింప నర్తింపవలయునంచు*

మవ్వపు వలపు తారల మువ్వ మ్రోత అనటం, నారాయణబాబుకు మాత్రమే చేతనైన భావార్థ ప్రకటనాగరిమ. అలాగే సంధ్యావేగమనే ఒక ఖండికలో, నారాయణబాబును గమనిస్తే ప్రకృతి పారవశ్యంలో ఎంతగా మునకలు వేశాడో మనకి తెలిసి వస్తుంది.

*చీకటులు ద్రావి జీవించు చెలియ జూచి*
*వెన్నెలల్ ఆ, విహరించు వెలరిగాంచి*
*సంధిసేయగ మింటను సంధ్య మెరసి*
*రాయబార గీతాలాపరాజిమ్రోయ*
*సంధ్య చివురాకు దోనెలో చల్లనైన*
*తుదీతీన బందువు నా చుక్క తోచెనంత*

విరుద్ధ స్వభావాలు కలిగిన ఇద్దరు ఇంతుల మధ్య, రాయబారం కూర్చేందుకు, సంధి సూత్రంలా సముద్భవించిన తారను, దొన్నెలోని మంచుబిందువులా సంభవించడం, పఠిత హృదయాన్ని పరమానందభరితం చేస్తోంది. అంతేకాదు, ఆయన తొలినాళ్ల కవితల్లో మానవతా సంస్పర్శ, ఒక జీవనాడిలా పెనవేసుకుపోయింది. 'మిణుగురు పాట' అనే ఖండికలో

*ముదురుటాశల జగతి, నిదుర బరువుల క్రుంగే*
*కదలు చీకటి యెదల కాలుకదపగ కలదు.*
*కాలానిలపుకేళ కలగి తొట్రిలు తేట*
*ఈ మిణుగురు పాట*
*ఏ యెడద కోసమో...*

ముదిరిన ఆశ అనడం, జగత్తులో ఆశ ఎంత బలీయమైనదో

అపూర్వంగా ఆవిష్కృతమయింది. మరొక ఖండికలో 'వేశ్య'ను దర్శించిన విధం గమనించండి-

*దంతపు వీజైతేనేమి, ఒళ్లు*
*తెగిపోయిన తీగ బతుకు*
*మేళన చేయని హృదయం*
*నీవ్రేళ్లకు బాధ మిడులు*
*నను ముట్టకు*

వెలకట్టబడిన తనువుతో, వేదనామయిలా జీవించే వెలది అంతరంగా విష్కరణం ఎంత కరుణామయంగా ఉందో.

ఆ భావాలను అక్షరీకరించటంతో మాత్రమే సరిపెట్టినవాడు కాదు నారాయణబాబు. అచ్చమైన భావకవిలా, వాటిని స్వర పేటికలో ఉంచి, స్వరాలలో ముంచి కర్ణపేయంగా పలికించిన వాడు.

*నా నివాసమ్ము తొలుత గంధర్వలోక ఆ*
*మధుర సుషమాసుధాగాన మంజువాటి*
*ఏనొకవియోగ గీతిక*

అంటూ దేవులపల్లిని,

*లోకాలు నాకేలనే*
*కోకిలా బాల కృష్ణుడు చాలు*

అంటూ తురగా వెంకట్రామయ్యని నారాయణబాబు పాడుతూ ఉంటే, ఇంతకన్నా కవిత్వానికి పరమావధి ఏముంది? అని శ్రీశ్రీకి కూడా అనిపించేదట. తనకు ముందరి కవులనే కాదు, తన కాలంలోని యువ కవుల కవితలు కూడా రాగయుక్తంగా పాడుతుంటే, విజయనగరం రసప్లావితమయ్యేదట.

చలువ కళ్లజోడు ధరించినంతకాలం, వేసవిలో కూడా, లోకం చల్లగా ఉందనే భావన కలుగుతుంది. ఆ చలువ కళ్ల జోడును తీసేస్తే, గ్రీష్మతాపం ఏమిటో తెలిసివస్తుంది. అలా చలువ కళ్లజోడును జారవిడిచినవాడు నారాయణబాబు అని సినారె చెప్పిన మాటలు, మనకిక్కడ గమనికలు. అసలు కళ్లతో చూడటం ప్రారంభించటం నారాయణబాబు కవన జీవనంలో ప్రధానమైన మలువు.

'ఏముందీ!' అంటూ గేయం వ్రాశాడు.

*కొమ్మలు తలలూపగ*
*కమ్మని కోకిల కూజితాలకు*
*వెన్నెల విహారములకు కన్నెగాలి కౌగిళ్లకు*
*ఇదా కాలం, కాదంది*

అద్దాలు జారవిడిచాకా, జీవితపు అసలు రంగులు కనిపించాయి. పొరలు తొలగి, ఒడలు రగిలే వేసవి తాపాలు స్పర్శకు అంది వచ్చాయి.

*పాతాళమ్మున పతితులు*
*పలవించే మాటల, జిలిబిలి తేటల*
*చీకటి గుండె కదిల్చే*
*జాలి పాట పాడమంది*
*లోపలకే చూడమంది*

భావ కవిత్వంలోని ఆదర్శవాద కవితా శాఖ నుంచి, వాస్తవిక శాఖకు ప్రయాణించినవాడు, అతి వాస్తవిక, అధివాస్తవిక ధోరణుల విచికిత్సను దాటినవాడు. అతి నవ్యతను అపేక్షిస్తూ ఒక భీభత్స ధోరణిని కూడా ప్రదర్శించినవాడు- ఒకానొక గీతంలో-

*మృత్యువాసంగే*
*మాతృ కరమ్ముల విధవ కానుపు*
*పెదిమల*
*వెలుగై వెలిగి నలుపెక్కింది సంధ్య*

*చచ్చిన తల్లి శవం*
*మెళ్లో గజ్జెల*
*పట్టెడలో*
*ఉల్లాసంగా ఆడుకునే*
*పసిపిల్లాడులా*
*గాలి*

కొత్త చూపు పొంది, కవిత్వాన్ని మరో వర్ణంలోకి మలచుకునే ముందర, ఒకానొక సందర్భంలో నారాయణబాబు తనను గురించి, తానే ఇలా అన్నాడు-

'హృదయములో పొగలు, సెగలు రేగి, వీధి కాలువ నీటిలో, బురదలో ఆపశోపాలు పడిపోతున్న శ్వనాథుడు. ఊరి బయట పొలంలో ఇనకిరణాలు క్రౌర్యంతో, కాయక్లేశ పడుతున్న, సేద్య గాని శరీరం మీద పండిస్తున్న, మర్మమౌక్తికాలతో, ఒక తాజ్‌మహల్ కట్టాలని బుద్ధిపుట్టింది" అంటూ స్వీయావిష్కరణం చేసుకున్నాడు.

నారాయణబాబులో మరో రెండు ప్రత్యేక పార్శ్వాలను ప్రస్తా వించుకోవలసిన అవసరం ఉంది. ఆయనకు, పౌరాణిక కథల పైనా, శాస్త్రీయ సంగీతంపైనా, సమస్కంధమైన అవగాహన ఉంది. ఈ విశేషాంశాల్ని ఆయన కవితాఖండికలే మనకి పట్టి చూపిస్తాయి. బ్రిటిష్ పాలకుల దౌర్జన్యాలపైన ఆహవ శంఖం పూరించిన సమరయోధుడు భగత్‌సింగ్‌ను, శ్వేత ప్రభుత్వం ఉరి తీసింది. ఆనాటి యువతరం, ఈ సంఘటనపై సాగర కెరటంలా విరుచుకుపడింది. భగత్‌సింగ్ జీవసరళిని విశేషంగా అధ్యయనం చేసిన నారాయణబాబు, ఒక ఖండకావ్యమే రచించాలని అను కున్నాడట. ఈ సందర్భంలో ఒక కొత్త పురాణ మార్గాన్ని ఎంచు కున్నాడు నారాయణబాబు. ఒక పౌరాణిక కథన సన్నివేశంలో శివుడు తన ఫాలనేత్ర జ్వాలతో ఇంద్రుణ్ణి భస్మం చేశాడట. ఆ సమయంలో మిగిలిన నేత్రానలాన్ని మూడు

భాగాలుగా విభజించి సింధూ నదీ గర్భంలోను, గంగా గర్భం లోనూ, సాగర గర్భంలోనూ నిక్షిప్తం చేశాడట. నిప్పులాంటి మనిషి భగత్‌సింగ్‌కు ఈ నేపథ్యాన్ని నారాయణబాబు అద్భుతంగా అన్వయించాడు.

*సింధుగర్భమున*
*గంగ కడుపులో లవణ సాగరపు లోతుల్లో*
*దాగిన నేత్రాగ్ని*
*మానవ రూపం దాల్చింది*
*మన్నె వెలిగించింది*
*మిన్నె పొగచూరింది*

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో భగత్‌సింగ్ ఒక అగ్నిశిఖలా వెలిగినవాడు. అందుకే

మంటల్లోనే పుట్టాడు
మంటల్లోనే పెరిగాడు
మంటల్లోనే మడిశాడు

అంటూ నారాయణబాబు, భగత్‌సింగ్‌ను అనలావతార మూర్తిని చేశాడు. ముందు చెప్పుకున్నాం కదా! సంగీతమన్నా ఈ కవికి మహా ఇష్టమని. నారాయణబాబుకు సంగీతంలో అభిని వేశమే కాదు, అభిజ్ఞ వుంది. 'కదన కుతూహల రాగం' అంటూ ఒక రాగాన్ని శీర్షికగా చేసి కవిత చెప్పాడు.

*రుధిర జ్యోతిర్*
*జల్వనా లలనా*
*ప్రియుండ*
*విప్లవ ఋషిని విద్రోహ కలిని*
*ఆహవరంగం నా హృదంతరంగం*
*పగిలిన ఖలేజాలే*
*నా పాటల జలేతాలు*
*మర ఫిరంగినే*
*మహతిగ మీటి*
*కదన కుతూహల రాగం*
*వినిపిస్తాను*
*అగ్గిని కురిపిస్తాను*

ఒక రాగాన్ని శీర్షిక చేసుకుని, కవిత చెప్పిన సందర్భాన్ని ఎంపిక చేసుకుని, కవి సంగీత పరిచయాన్ని అంచనా కట్టలేము కదా! అందుకే ఇదికూడా గమనించండి. ఆగర్భ దరిద్రుల పక్షాన నిలచిన ఈ కవి, మరొక సందర్భంలో దరిద్ర సంగీతాన్ని ఎలా వినిపించాడో చెప్పనా!

*కష్టమైన*
*సంకీర్ణపు*
*నరజాతికి*
*ఆకలి*
*ధ్రువతాళం*
*ఆకలితో*
*నా కడుపు*
*అగ్నివీణ వాయిస్తే*
*దీపకరాగం దిక్కులకెగబ్రాకి*
*ఆకాశం అంటుకుంది*
*ఆర్పండి*
*ఆర్పండి.*

రాగతాళాల లక్షణాలు సాకల్యంగా తెలిసిన కవి నారాయణ బాబు. తన కవన ధోరణికి అనువుగా వాటిని ప్రయోగించాడు. నారాయణబాబు కవిత్వం చాలావరకు గానయోగ్యం. నిజానికి తానే, శ్రవణ శుభగంగా, రాగ భావ తాళ సమన్వితంగా పాడేవాడు. సుప్రసిద్ధ వాయులీన విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడుగారిని, మైసూరు రాజావారు, తమ దర్బారులో సత్క రించిన సందర్భానికి పరవశించి, ఫిడేలు నాయుడిగారి వేళ్లు అంటూ కవిత చెప్పాడు. తదనంతర కాలంలో విజయనగరంలో నాయుడిగారి గౌరవ పురస్సరంగా జరిగిన విందులో వైదిక విద్వాంసులు దానిని స్వరపరిచారు. చొప్పలి భాగవతారుగారు రసరమ్యంగా గానం చేశారట. ఇక్కడ ఇంకొక ఆసక్తికర విషయ మేమిటంటే, నాయుడిగారబ్బాయి బాబూరావు వాయులీన సహకారం అందించారట.

రాత్రిని, జీవితాన్ని పడుగు పేకల్లాగా అల్లి, 'తెనుగు రాత్రి' అంటూ కవిత చెప్పాడు.

*శూన్యమ్మగు చూపులతో*
*శుష్కించిన దేహముతో*
*పేదవాని కదుపుమంట*
*కాలి పేలిపోవు కొర్కె*
*గగనమ్మున చుక్క...*
*... పసితనమున పెండ్లి*
*భర్త పరమ పదము జేర*
*విధవ*
*మసక మసక యౌవనమున్*
*కుసుమించే తల్లి తలపు*
*గుండెల్లో పాలపాట*
*ఆకాశపు పాల బాట*
*ఆంధ్ర యువక జీవనార్తి*
*కాలిన మేడల నుంచి*
*ఆరిన వాడల నుంచి*
*ధూమమ్మెగజిమ్మే*
*చీకటి దుమ్మురేగు*
*తెనుగురాత్రి*

నర్రియవిజాన్ని శ్రీశ్రీ అతి వాస్తవికత అంటే, నారాయణ బాబు అధివాస్తవికత అన్నాడు. ఆ ధోరణిలో మౌనశంఖం పూరిం చాడు. తెలుగు సాహిత్యంలో ఇదొక విలక్షణ ప్రయోగం. అందుకే దీనిని శ్రీశ్రీ ప్రత్యేకంగా ప్రస్తుతించాడు.

*మౌనము శంఖమై చెరగు మాయగ నేత్రపతంగ లింబ ని*
*ధ్యానము కొంగనెత్తురులు త్రాగెడు నల్ల తురాయి పూవుగా*
*వేనలిపై అవే అయిదువేల కుళీర కుఠార దారుణ*
*ప్రాణశిలీంధ్రముల్ తిరుగుబాటు తుపాకి*
*తుపాను కానుపులో*

బుద్ధిబలాన్ని ప్రయోగించి, సవరించే ప్రయత్నాలు చేయ కుండా, సుప్త చైతన్యాన్ని మాటల ప్రవాహానికి వదలిపెట్టాలనే అధి వాస్తవిక మూలసూత్రాన్ని నారాయణబాబు పాటించాడు. కవిగా తానెవరో నారాయణబాబుకి తెలుసు. కానీ లోకానికి తెలియదు. అందుకే తానెవరో చెప్పాడు.

*నా చైతన్యమంతా*
*సప్తసముద్రాల సహస్రకోటి బాహువుల*
*మెరనే నుర్గై చుయ్యిమంది*
*నా ఎముకల మూలుగులో*
*చంద్రోదయమైంది నా శరీరం*
*కాశ్యప భస్మరాశియై తరలించింది*
*నా ప్రాణం భగీరథుడైంది*
*నా వెన్నెముక మీద*
*ఆకాశ గంగా జలపాతం వర్షించింది*

నా పొత్తికడుపు
హిమాచల తనయ
తన చల్లని మంచు హస్తాలతో నిమిరింది

మనిషికి మానసికమైన శృంఖలాలు అనేకం. ఫలితంగా ఊహలూ సంకుచితమే. ఈ శృంఖలాలు తెంచాలంటే ఏదో ఒక ఘాతం గట్టిగా తగలాలి. అలాంటి తాడనమే అధివాస్తవిక

ధోరణి'' అని హెర్బర్ట్‌రీడ్ సర్రియలిజం ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సందర్భంలో అన్న మాటల్ని శ్రీశ్రీ తన అనంతంలో ఉటంకిస్తాడు. అటువంటి తాడనం కోసమే రచన చేస్తున్నప్పుడు మౌనశంఖంపైన ఫిర్యాదు చేయటం సబబు కాదని, ఆరుద్ర సమగ్రాంధ్ర సాహిత్యంలో తీర్మానించారు. నిశ్చితాభిప్రాయాలను ప్రకటించటంలో నారాయణబాబు ముందు వరుసలోనే ఉంటాడనే సత్యాన్ని, ఆయనను అధ్యయనం చేసినపుడు, మనం సుస్పష్టంగా గమనిస్తాం. నారాయణబాబు చెప్పిన ఈ అభిప్రాయం మీద కాస్తతం దృష్టిని లగ్నం చేయండి.

ఈ కాలంలో వాత్సాయనుడు, మనువు కారు. మా ఋషులు మార్క్స్, ఫ్రాయిడ్ వీళ్ళే. భాషాసంపన్నులు మాకు విరోధులు. కావ్య లక్షణాలన్నీ అవలక్షణాలు. వ్యక్తాన్ని వీడి, వ్యక్తావ్యక్తంలో ఈత కొడతాం. ఏదోవిధమైన శక్తి మమ్మల్ని పూనుతుంది. మాచేత వ్రాయిస్తుంది. సాహిత్య వృక్షం మీద కూర్చుని, ఊగిసలాడటం. ఇందులో అనర్థము, ప్రయోజనమూ కూడా ఉన్నాయి.

ప్రయోజనాన్ని వినియోగించుకొని, అనర్థాన్ని విసర్జించడం, కొమ్ములు తిరిగిన కవి చేయగలిగిన పని.

నారాయణబాబు రచనాపర్వంలో కథలు, వ్యాసాలు కూడా ఉన్నాయి. వాటిల్లో సినిమాలున్నాయి. నాటకమూ ఉంది. కొమ్మూరి వెంకట్రామయ్యగారి సంపాదకత్వంలో అప్పట్లో వెలువడిన 'తెలుగు సినిమా' పత్రికలో వ్యాసాలు వ్రాశాడు. అలాగే అబ్బూరి రామకృష్ణారావుగారి 'నటాలి' నాటక కంపెనీలోనూ పని చేశాడు. అయితే ఈ రచనలేవీ నారాయణబాబు అస్థిత్వాన్ని సాహితీ లోకంలో బలంగా ప్రకటించటానికి ఉపయోగపడ్డట్టు తోచదు. నారాయణబాబు అనగానే ఛటుక్కున స్ఫురించేది కవిస్వరూపమే.

ఆరుద్ర ఒక సందర్భంలో అన్నారు. "శాస్త్రజ్ఞులు అతి చిన్న మాత్రలో ఇమిడే ఆహారాన్ని కనిపెడుతున్నారు. నారాయణబాబు కవితలు అలాంటివే. అయితే ఈ మాత్రలు వేసుకుంటే, సత్తువ ఉన్నా, కడుపు నిండదు కనుక, ఆహారం కూడా తినక తప్పదు. ఈ అనవసరపు తిండి ఏనాడు తినడం తప్పుతుందో, ఆంధ్ర సాహిత్యంలో నారాయణబాబు వ్రాసిన అతి చిన్న పాదాల మాత్రల కవిత్వం అర్థమై అరుగుతుంది. అందరూ ఆదరించేదవుతుంది." అంతేకాదు, "కవిత్వంలోనే అరాచకవాది, సాహిత్యంలోనే విప్లవకారుడు. వ్యక్తిగత జీవితంలో నియమాలు, నిష్ఠలూ ఉన్నవాడు. తెల్ల కాగితంలాంటి ఒంటరి జీవితం మీద, చక్కగా రూళ్ళు గీసుకుని, గుండ్రంగా, కుదురుగా ఉన్నంతలో బతికాడు. సుమతీ శతక కర్త సుభాషితాన్ని సూటిగా అమలు పరచినవాడు," అంటూ కితాబు కూడా ఇచ్చాడు.

ఇతర ప్రక్రియల్లోనూ ప్రవేశమున్నా, సంగీతం వంటి కళారూపాల్లో అభిజ్ఞ ఉన్నా, సాహితీలోకంలో శ్రీరంగం నారాయణబాబు, కవిగానే తన అస్థిత్వాన్ని ప్రచలితంగా ప్రకటించాడు. భావకవిగా ప్రారంభించి, అతి, అధివాస్తవిక ధోరణులు దాటి, అభ్యుదయ మార్గంలోనూ కవిత్వం చెప్పి, తెలుగువాళ్ల కవనాకాశంలో అతడొక త్రివర్ణమాలగా ఆవిష్కృతుడయ్యాడు. ❋



# ఒంటరిగానే...

డా॥ మాదిన రామకృష్ణ

చిన్నప్పట్నుంచీ నే వెళ్లనేలేదు
అందరిలా నే చూడనే లేదు
ఇతరుల్లా నే తెచ్చుకోలేదు
సాధారణ వసంతంలో నా కోరికల్ని
అదే మూలం నుంచి నే తీసుకోలేదు
నా (దుఃఖం)బాధ
నా గుండెల్లో ఆనందం ఆ తీరుగానే
నే ప్రేమించినవన్నీ
ఒంటరిగానే ప్రేమించాను
అప్పుడు,నాచిన్నప్పుడు
నా ఈదర బ్రతుకు వేకువలో
మంచీ చెడ్డల లోతుల్లోంచి లాక్కున్నా
ఆ మిస్టరీయే నన్ను ఇప్పటికీకట్టి పడేస్తుంది
జడివాన నుంచీ, జలధారనుంచీ
ఎర్రటి కొండకొమ్ము నుంచీ
సముద్రము అంతా నిండిన అత్తరు వాసనల నుంచీ
శరత్తులో బాలభాస్కరుని బంగారు రంగు నుంచీ
ఆకాశంలో మెరుపులు నన్ను దాటుకుపోయి
వచ్చిన ఆ ఉరుములనుంచీ ,జడివాన నుంచీ
పైని ఆకాశమంతా నీలంగా వుంటే
ఓ మబ్బు మాత్రం
ఏదో ఆకారంలా కన్పడితే
దాన్ని ఓ భూతం అనుకున్నా నేను
అందరిలో కాదు, ఒంటరిగానే!



కథ

# రామానిజం

డా॥ కడియాల వివేకానందమూర్తి

విక్రమార్కుడు మళ్లీ బేతాళుడి శవాన్ని తన భుజం మీద వేసుకుని నడక సాగించాడు.

"విక్రా! దారిలో నీకు శ్రమ అనిపించకుండా వుండేందుకు మరో కథ చెబుతాను విను!" అని బేతాళుడు ప్రారంభించాడు.

చిత్రపతి శివాజీ అనే నిర్మాత వోరోజు తన కాతా దర్శకుడు గణపతిని పిలిచి అడిగాడు- "ఏవోయ్ గనపతీ మన నూతన సిత్రం సూటింగు డేట్లు లెక్కేసావా?" అని.

"గణపతి అంటే నాది వినాయకుడి పేరండి. మరి నేను లెక్కల పతిని కాదండి. లండన్ డేట్లు ఓకె అయితేగాని లెక్క తేల్చలేనండి," అని చెప్పాడు గణపతి.

"మరా డేట్లు తేలేదెప్పుడు?"

"మనం లండనెల్లాలండి. అక్కడ మన కో-డైరెక్టరు లిండన్ గాడితో డిస్కస్ చెయ్యాలండి."

"అయితే ఆలీసం దేనికి? లండన్‌కి యిమానం కట్టించు. ఓ యీకులో తేల్చేద్దాం."

"వీకుదాకా లండన్లో లిండన్‌గాడు వుండన్ అన్నాడండి. హాలీవుడ్ వెళ్లొస్తాట్ట."

"సర్లే- అలాక్కానీ. అద్సరేగాని గనపతీ! వుజ్జాయింపుగా లండన్‌లో మనకేపాటి సూటింగుంటదేంటి?"

"మన కథ సగంపైగా అక్కడే కదండి జరిగేది. మోస్టక్కడే నండి."

"మరా లిండన్‌గాడు తెల్లోడు- యింగిలీసోడు. మనవా వోనవాలు ఆనవాల్లేకుండా వొదిలేసిన తెలుగోల్లం. ఆడితో డిస్కు కసన్ సాగుద్దంటావా?"

"పర్లేదండి. మానేజ్ చెయ్యొచ్చు. మనకోసం యీ మధ్య ఓ పుంజీడు తెలుగు సినిమాలు చూసి కొంచెం తెలుగు నేర్చు కున్నాట్టండి."

'అయితే ఆడు మన సినేమా తెలుగు మాటాడితే సవస్సే లేదు. ఈలోగా యిమానంలో మన కత మల్లా మరోసారి సెప్పు కుందాం."

'మరేనండి. ఫైటిలో బెటరు. ఎయిర్ యిండియాలో బుక్ చేస్తున్నా, మన యిండియన్ ఎయిర్ హోస్టెస్సులు తెల్ల పాసింజర్లని పట్టుకుని నాకుతూ వుంటారండి. మన జోలికి పిలిచినా రారండి. మనం మన కథ ప్రశాంతంగా రివ్యూ చేసుకోవచ్చు."

"సరే అలాక్కానీ."

❖ ❖ ❖

విమానం యెగురుతోంది.

"ఇప్పుడు సెప్పు గనపతీ మన రామానుజం కత."

"రామానుజం కథ అంటే మన భరతమాత భూగోళానికి ప్రసాదించిన లెక్కల దేవుడి కథ. అతి చిన్న వయసులో అనూహ్య మైన గణితశాస్త్ర కోవిదుడిగా ఆవిర్భవించి, ఆర్థిక కష్టాల్లో అట్టడుగు జీవితం గడిపి గణితంలో అగణిత సిద్ధాంతాల్ని కొడిగట్టని మణి దీపాల్లా వెలిగించాడు. కేంబ్రిడ్జిలో ఆరోజుల్లో గొప్ప గణితాచార్యు లైన హార్డీ, లిటిల్ వుడ్‌కు సంభ్రమాశ్చర్యాలు కలిగించి, వారిచేత ఇంగ్లండ్‌కి ఆహ్వానింపబడి, వారి ప్రోత్సాహంతో యెంతో ఎత్తుకి యెదిగి ప్రపంచ గణిత పితామహులచేత సెహభాష్ అనిపించు కున్నాడు. తన లక్ష్యంకోసం తను ప్రాణాధికంగా ప్రేమించిన భార్యకు దూరమైపోయాడు. అలక్ష్యం చేసిన అనారోగ్యంతో ముప్పై రెండేళ్ల అతి చిన్న వయసులోనే అస్తమించాడు. చిత్రపతి శివాజీ గారూ! మీ మాట సాధారణం. మీ మనసు అసాధారణం. నా పేరు గణపతి అయినా గణించడం తెలీని లెక్కలురాని మనిషిని," ఆగాడు గణపతి.

"గనపతీ- నా మాట తీరంతే. నేనూ రామానుజం గురించి యెంతో యిసయం రాబట్టాను. ఆడి లెక్కలు యీరోజు బ్లాకు హోలు సంగతీ- సవాసారం తెల్సుకోడానికి, రీచచ్చికి వాడుకుంటు న్నారట. అన్నిటికీమించి ఆడేవన్నాడో తెలుసా- యీ లెక్కలన్నీ నాకు లచ్చిందేవి సెప్పింది. లెక్కలే దైవం అన్నాడు. మనవీ బొమ్మ లాగితే మన జనాలకి దేవుడున్నాడని రుజూసేసి సెప్పొచ్చు," అని తన చెమర్చిన కళ్లు తుడుచుకున్నాడు నిర్మాత చిత్రపతి శివాజీ.

ఇంగ్లండ్ షూటింగ్, లిండన్‌తో మీటింగ్, ప్రొఫెసర్లు హార్డీ, లిటిల్ వుడ్ రోల్స్ ఫిక్సింగ్ గురించి నిర్మాత, దర్శకుడు ఆలోచి స్తూండగా విమానం లండన్ చేరింది.

❖ ❖ ❖

వైట్ టేబిల్ మీద, బ్లూ లేబిల్ విస్కీ హీరో వుంది. పక్కనే గ్లాసులు వుపపాత్రధారుల్లా వున్నాయి. ఒకపక్క 'రామానుజం' సినిమా స్క్రిప్ట్ వుంది.

టేబిల్‌కి అటూ, యిటూ లండన్ కో-డైరెక్టర్ లిండన్, నిర్మాత చిత్రపతి శివాజీ, దర్శకుడు గణపతి కూర్చుని వున్నారు.

"నమస్కారం లిండన్ దొరా!" అన్నాడు గణపతి.

"అల్లో లిండ!" అన్నాడు చిత్రపతి.

"నామష్ ఖారమ్," అన్నాడు లిండన్.

స్క్రిప్ట్ చేతిలోకి తీసుకుని పేజీలు తిప్పసాగాడు చిత్రపతి.

"డు యూ నీడ్ గ్లాసెస్?" అడిగాడు లిండన్. "ఐమీన్ స్పెక్స్."

"నో గళాసెస్- నేను మామూలుగా బాటిలెత్తి కొట్టేత్తా!" అన్నాడు చిత్రపతి.

"గ్లాసెస్ అంటే ఆడుద్దేశం కళ్లజోడు గ్లాసులని. ఈ దేశంలో కళ్లజోడుని గ్లాసెస్ అంటారు," విడమర్చాడు గణపతి.

"యూ- స్కిరిప్టు లైకూ?" చిత్రపతి.

"వెర్రీ నైస్- నీయమ్మ! యిరాగదిస్తా!" లిండన్.

"యూ తెలుగు- వెల్ స్పీకూ," చిత్రపతి ఓ గుటకేసి.

"నోబడి పీకూ- నాన్ను ఏవడూ పీఖాలేడు," లిండన్ రెండు గుటకలేసి.

"థాట్ ఆఫ్ హార్డీ అండ్ లిటిల్ ఫుడ్! ఫౌండ్ కారెక్టర్స్?"

"తొక్కలోది. ఆల్లే దౌర్భ్యాతార్- నీయమ్మ," లిండన్.

"ఇదేంటి గనపతీ- యీడు రెండు పెగ్గులకే బూతుల్లోకి దిగాడు. మన సినేమా పెంట సైడుగదా?"

"బలేవారే! యీడుంటే మనకి డైలాగ్ రైటరక్కర్లేదు," గణపతి.

"డొంట్ వరీ- మనాంతో ఆడియెన్స్ మైండ్ బ్లాకయిపోద్ది," లిండన్.

"ఈ నాకొడుకు మనకప్పుడే సుక్కలు సూపిత్తున్నాడు," చిత్రపతి.

"పర్లేదు గురూ- వీణ్ని నేను ట్రిమ్ చేసుకుంటా," గణపతి.

"వాట్ యు సెడ్? యూ మీన్, డు ఐ నొ యిండియా. అఫ్‌కోర్స్ ఐ నొ. వియ్ రూల్డ్ యిండియా ఫర్ టు హండ్రెడ్ యియర్స్."

"అర్థమైందిరా యెదవా- బట్ వియ మేం డిస్టురోయిడ్ యువర్ నీ మదరు టంగు యింగిలీసు మోరు మోరు టూ హండ్ర డీర్సు- అండూ- యింకా అదే పన్లో వున్నాంరా లిండన్ లిటుకూ," చిత్రపతి.

"వాణ్నొదిలైండి గురూ! నేను చూసుకుంటా," గణపతి.

"ఏటీ సూసుకునేది. మన డవిరిక్టరు పి. పుల్లయ్యగారి సిలకలా బూతులు గుప్పించేతంటే."

"వాట్ యు సే- మై డియర్ ప్రొడ్యూసర్ నీయమ్మ! లొకేషన్స్... ఐ హేవ్ సెలెక్టెడ్ బ్యూటిఫుల్ లొకేషన్స్ ఇన్ కేంబ్రిడ్జ్," లిండన్.

"థాంకూ- థాంకూ- సర్లే గనపతీ బాటిలయిపోయింది. మన డిస్సుకుసన్ పినిష్. యిక నడు," నిర్మాత చిత్రపతి లేచాడు.

❖ ❖ ❖

దర్శకుడు గణపతి 'రామానుజం' సినిమాకి కావల్సిన లండన్ పనులు అన్నీ పూర్తిచేశాడు. రిటర్న్ ఫ్లైట్ యెక్కే ముందు, నిర్మాత చిత్రపతి శివాజీ దర్శకుడు గణపతితో అన్నాడు-

"గనపతీ! అంతా బానే వుంది. కానీ, వొక్క తెల్లగుంటని కూడా సూద్దం పడలేదు.'

"పర్లేదు సార్- వీళ్లు కూడా మనవాళ్లలాగే వుంటారు."

"బలేవోడివే- యేమాటకామాటే సెప్పుకోవాలి. తెలుపు తెలుపే, నలుపు నలుపే."

"మీరూరుకోండి సార్. తెల్ల పిల్లలు కూడా మన తెలుగు పిల్లల్లాగే- తెలుపైనా వీళ్లకీ ఆశలూ, కేశాలూ వుంటాయి. తేడా అల్లా పాలరాయి మీద కాస్త కేశవర్ధిని వొలికినట్టు- అయినా మనం తీసేది పవిత్రమైన సినిమా- మీరలాంటి ఆలోచనలు మనసులోకి రానివ్వకండి."

"నిజం గనపతీ. నువ్వే రైటు. నడింక మరి. సూటింగులూ, ఆడియో మీటింగులు పబిలిసిటీ, రిలీజు ఆ యాతనంతా పడదాం," అన్నాడు నిర్మాత. ఇద్దరూ కదిలారు.

❖ ❖ ❖

చిత్రపతి శివాజీ నిర్మాతగా, దర్శకులు గణపతి, లిండన్ పనితనంతో 'రామానుజం' సినిమా చిత్రీకరణ పూర్తయింది. ఫైనల్ ప్రింట్ చూశాక చిత్రపతి, దర్శకుడు గణపతిని పిలిచి అన్నాడు

"అంతా బాగానే వచ్చింది కాని గనపతీ, అదేటీ ఆ సివరి సీను అలా తీసావ్?"

"ఏ చివరి సీను?"

"అదేనయ్యా! రామానుజం కిరిమేసన్ అంతిమయాతర సీను. దహనం దగ్గర పట్టుమని పదిమంది కూడా లేరు. సెండాపుకి అయిదారుగురు కంటే కనపడ్డంలా- నాకు బాస యాసైనా, యిసయం యివరంగా తెలుసు. ఆరిబట్టు, బెమ్మగుప్తుడి లెవ లాడిది. అలాంటి లెక్కలదిగ్గజం ఎల్లిపోతుంటే జనం పోటెత్తిపోవాల. ఆల్లదుక్కం వరదైపోవాల," ఉద్వేగంతో చిత్రపతి వూగిపోయాడు.

"అదీ విక్రమార్కా! ఇప్పుడు చెప్పు. ఈ మాటలన్న చిత్రపతి శివాజీకి, దర్శకుడు గణపతి ఏం బదులు చెప్పాడు? ఆ సీను మళ్లీ రీ షూట్ చేశాడా? ఈ ప్రశ్నలకు నువ్వు తెలిసీ సమాధానం చెప్పక పోయావో నీ తల లెక్కపెట్టలేనన్ని ముక్కలై, భారతీయులు కని పెట్టిన- జీరో అయిపోతుంది," అని బేతాళుడు ముగించాడు.

అందుకు విక్రమార్కుడు- "ఓ! బేతాళా! చిత్రపతి కామెంట్ తర్వాత దర్శకుడు గణపతి ఆ సీను రీ షూట్ చెయ్యలేదు. కానీ తన వుద్దేశం యిలా వివరించాడు- 'నిర్మాత గురూ! మీ ఆవేదన అర్థం చేసుకున్నాను. నిజంగా జరిగింది రియలిస్ట్ తీశాను. లక్ష్మీ ప్రసాదం రామానుజం దహన సంస్కారానికి అయిదారుగురు కంటే యెక్కువగా హాజరు కాలేదు. గొప్ప వ్యక్తని మావాడు అని గొప్పలు చెప్పుకోడం, మరికొంతమంది మహామహుల్ని పరాయి దేశాలు గుర్తించాక, మావాడు అని గొప్ప చెప్పుకోడం, శిలావిగ్రహాలు నెల కొల్పడం, సభల సందడి చేయడం తప్ప మర్యాదగా సాగనంపే సంస్కారం, దౌర్భాగ్యులమైన మనకెక్కడిది? అయినా లెక్కల రాజ్యానికి లెఖ్ఖలేనంత సేవ చేసిన శ్రీనివాస రామానుజానికి మన నైజం వొక లెఖ్ఖా? నే చెప్పింది కచ్చితంగా రామానిజం. శ్రీనివాస రామానుజం శ్రీ సంకల్పం వల్ల జన్మించి శ్రీని స్మరిస్తూ పెరిగి విస్త రించి శ్రీభగవన్నామాన్నే స్మరిస్తూ సెలవు తీసుకున్న భగవత్స్వరూపుడు.

అనకాలేచ మామేవ
స్మరన్ముక్త్వా కళేబరమ్!
యఃప్రయాతి సమద్భావం
యాతి నా స్త్యత్ర సంశయః

అన్నారోయ్ గీతాచార్యులు, శ్రీకృష్ణ భగవానుడు," అని బదులు చెప్పగానే, రాజుకి మౌనభంగం కలిగి- బేతాళుడు యెగిరి వెళ్లి మళ్లీ చెట్టెక్కేసి ఆకులూ, కొమ్మలూ లెక్కెట్టుకున్నాడు. ❀



# భావోద్వేగమైన మనసులో మాట

కిరణ్ రెడ్డి

ఉదయాన్నే లేవగానే బోలెడు పనులున్నాయని నా సహధర్మ చారిణి అనగానే, ఉదయాన్నే లేచి ఇద్దరం కలిసి పండుగ పనులు మొదలుపెట్టాము. ఇల్లు వాక్యూమ్ చేసి, తుడిచి పెట్టేలోపు పిల్లలు లేచి స్నానాలు చేసేసి కొత్త బట్టలు వేసుకుని రెడీ అయిపోయారు.

ఉగాది పచ్చడి తయారుచేసి, పూజా కార్యక్రమాలు మొదల గునవి ముగించుకుని, తాతయ్యలకు, అమ్మమ్మ, నాన్నమ్మలకు వీడియో కాల్ చేసి వారి ఆశీర్వాదాలు తీసుకొన్నారు.

పండగ వంటలు ఏంటి అని నేను అడిగితే పెద్ద లిస్టే చెప్పింది మా ఆవిడ. కుడుములు, పులిహోర, బంగాళదుంప కూర, వడ, కుడుములో చారు- ఇలా ఇంకెన్నో. సరే, పాపం తనొక్కతే చేసుకోవాలంటే కష్టం కదా అని నేనూ ఒక చెయ్యి వేసాను. ఈలోపు పిల్లలు కూడా వచ్చి తోచిన సహాయం వాళ్ళు కూడా చేశారు. వంట లన్నీ అయి భోజనానికి కూర్చునే సరికి మధ్యానం అయిపోయింది.

పండుగ వంటకాలతో టేబుల్ నిండిపోయింది. అద్భుతం. 'ఆహా ఏమి రుచి' అనుకుంటూ తినడం మొదలుపెట్టాను. 'ఇవ్వాళ వంటలో అందరి చెయ్యీ పడింది,' అని మా ఆవిడ అన్నప్పుడు 'నిజమే' అనిపించింది. అందరి చెయ్యీ పడిన వంట ముందు పెట్టుకుని, కుటుంబసభ్యులందరితో కలిసి పండుగ విందు చేస్తుంటే ఎంతో తృప్తి. అంతసేపు పడ్డ కష్టం అంతా మరిచిపోయి, దాని స్థానంలో మనసునిండా ఆనందం అలముకుంది.

ఈ కష్టసుఖాల కలయికే కదా ఉగాది పచ్చడి సారాంశం అని మరొక్కసారి గుర్తుకు వచ్చింది.

మన తాల్ కుటుంబం చేసుకోబోయే ఉగాది కూడా ఇలాగే ఉంటుంది అనటంలో నాకేమాత్రం సందేహంలేదు. అన్ని పనులూ అందరూ పంచుకుని కష్టమనుకోకుండా నిస్వార్థంగా చేస్తూ పోతున్నారు. దీని ఫలితం చక్కటి ఉగాది ప్రోగ్రాం రూపంలో వస్తుంది. షడ్రుచులతో విందు చేస్తుంది. తెలుగుదనంతో మనసుకు హాయిగా సేదతీరుస్తుంది. ఇది తాల్ చరిత్రలో మరొక స్వర్ణపుటగా చోటు చేసుకుంటుంది. మనకు తీపి జ్ఞాపకాలు మిగులుస్తుంది.

అందరికీ ప్లవనామ ఉగాది శుభాకాంక్షలు. ❀



# ఉత్సాహాన్నిచ్చేది ఉగాది

గోపరాజు గోపి

తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక ఉగాది
పచ్చని పల్లె వాతావరణంలో అమ్మవార్ల జాతర్లు
నిండుదనాన్నిస్తాయి
తీపి, పులుపు, వగరు, చేదు, కారం, కమ్మదనం
షడ్రుచుల కలయికతో తయారుచేసిన 'ఉగాది'
పచ్చడి ఆహ్లాదకరంగా ఆస్వాదించడంతో
ప్రారంభం అయ్యే నూతన వత్సరం శ్రీ వికారికి
వీడ్కోలు పలుకుతూ...
శ్రీ శార్వరికి స్వాగతిస్తోంది
ఉగాది అంటే తెలుగు సంవత్సరాదే కాదు
పైరు చల్లగా పల్లెవాసుల మనస్సుల్లా
ఉత్సాహాన్ని ఇస్తుంది
సమాజంలోని వేరువేరు వర్గాలవారు గొప్పవారైనా
అన్ని వర్గాలవారు కలిస్తేనే సమసమాజం అదేవిధంగా
తీపి, పులుపు, కారం, చేదు, వగరు, ఉప్పు
కలిస్తేనే సంపూర్ణ ఆరోగ్య జీవనం కలుగుతుంది
నవసమాజం నూతన వత్సరంలో
అందరు కలిసిమెలిసి ఐక్యంగా ఉంటూ ఆనంద
దాయకంగా గడుపుకోవాలని ఆకాంక్షిస్తూ...



# Our Fight With Covid 19

*Dr. Seshagiri Rao Nimmagadda*

March 2021 - I and my wife had Covid 19 infection and suffered terribly for 2 weeks. We developed symptoms 3 and 1/2 weeks ago. I am writing a detailed account to give the perspective of a doctor who suffers from Covid and who at the same time had to act as a career to my more sick wife, while ensuring the protection of two 12 year olds.

The objective of this write up is to share a clear account of what we went though and how we managed to survive, so that it will be of some use to at least some of you and give a perspective that all is not doom and gloom.

I am pleased to let you know that during the last 10 days, we have been making sustained recovery and now we have almost recovered. I am going back to work at my hospital.

I was more worried about my wife's health as she suffers from diabetes and hypertension and was classed as high risk. There were a couple of scary moments during the course of the illness, when her blood O2 levels were dropping to alarming levels and we had to call the ambulance on both those occasions. Luckily she survived without going to hospital. As there is no community testing provision in the UK, we just isolated in our homes with little input from the health services. They are only responding when there is a life threatening emergencies given the volume of patients they were dealing with.

We went through the whole gamut of symptoms in those two weeks- severe body pains (more prominent for my wife), severe dry cough, high temperatures, loss of senses of taste and smell, severe malaise, loss of appetite, fatigue and weakness. It was the most sick feeling I have ever experienced in my adult life. The only thing comparable for me was - suffering from typhoid fever during my childhood. This Covid illness negotiated its two full weeks course and every day presented with a different challenge. It took another week to recover once we were relatively free of active symptoms.

In the last 25 years of my career as a doctor/ psychiatrist in the UK, I have never taken a single day of sick leave and had a wishful thinking to retire with out any sickness record. Covid shattered my sickness absence record and I couldn't go to work at my hospital for 3 full weeks.

Our 12 year old twin girls isolated themselves extremely well in a different part of the house for 14 days. We hardly saw them during that period. They behaved very maturely for their age and with almost discipline. It is heartening that they used to pray for us quietly with all the Gods and Goddesses in the prayer room urging them to get us well soon.

The most positive thing for us in this whole experience is that the kids remained unscathed and are still doing well.

Several of local friends' families also went through the same symptoms and course. Their children also didn't show active symptoms.

The illness has drained our bodies of all the energy and we lost 4 kgs each in two weeks. We are now regaining our strength.

I had a morbid fear of Covid 19 before we contracted it. Many questions used to spin in my mind - what if I get or my wife it or kids get it or my close friends or family members get it; what would be the consequences; will we be spared as it was rampant in our local community; will we get adequate medical

help; what kind of bad news are in store for us; how should we protect our children and so on. We were taking all the precautions recommended by the government, which were changing by the day. The constant grim news about spread of virus gave us a sense of impending doom.

But once we knew we have got it, our attitude changed from apprehension into defiance . We decided to gather our strength to fight it frontally. It was as much a mental battle as it was physical. We took one day at a time to tide over it.

What helped us most was the moral and emotional support along with practical help and advice from my close friends. Some rang us and some kept on sending messages to keep up our morale. Without their help and support it would have been extremely hard for us to have survived. My doctor friends stepped in with timely advice, prescriptions and supply of essential medicines.

One of my close friend very judiciously ordered a Pulse Oxymeter from Houston, in next day delivery, immediately after she knew about our precarious and helpless situation. And it arrived promptly in time. That product was not available in the UK Amazon or any other UK based websites for delivery in less than 10 days. This was the most cruicial gadget that helped me to monitor my wife's oxygen levels in the absence of any help from the local health care system, which has been focusing only on life threatening emergencies. The local primary care medical service disappeared into the ether with a residual telephone message advising us that we should ring 111 for any Covid 19 related matters. The 111 service was a waste of time as after a lengthy wait to get though to them they would advise to follow the general guidance in the NHS website.

Without the pulse Oxymeter in hand my position to monitor my wife's physical condition at home would have been untenable. My friend besides her practical help also acted as our personal doctor, monitored our progress very closely and gave us valuable medical input, support and advice and saw us through the crisis. This was supplemented by advice from several other friends. She would coordinate several pieces of advice and help us decide what was best for us

We followed every piece of advice we have received - gargle with lukewarm water mixed with salt; drink a lot of fluids, including a litre of water with a whole lemon squeezed in to it; try and eat something to give energy to our weakening bodies in spite of loss of appetite; drinking a concoction of turmeric and ginger and pepper boiled in water; take multivitamin supplements along with high dose vitamin C and Zinc, try and eat foods rich in melatonin. All the above were aimed to boost our immunity.

We used paracetamol to control high temperatures and at times, paracetamol and low dose codeine combination medication, aimed to decrease the cough. We used the usual cough medicines for dry cough.

Some friends prescribed specific prayers and we heard the audio recordings of those slokas and mantras and devotional songs.

The other thing that helped us was to stop watching the TV news and confining to only to a couple reliable sources for news papers reports. The pessimistic outlook in the media, focus on negative and depressing things only could have added to the misery when our physical and mental energies were already being drained by Covid 19. Besides, I somehow didn't feel like watching the news and reading too much news, apart from trying to follow the scientific developments on Covid from reliable sources.

I feel sorry that I did not keeep all of you posted as I didn't want to scare monger and add pessimism to the already gloomy picture. I decided I will inform all after we fully recover with some good news.

Now that we have recovered fully, I am able share this news with some optimism, to give some hope to all of you that there is light at the other end of the tunnel. I know many local friends who were lucky enough to get away with minor symptoms. Some had moderate symptoms, but have the overcome the illness without too much suffering. Some like us had significant symptoms and suffered substantially, but have survived without being admitted to hospital. A few required hospital and getting good care. I sincerely wish and pray for them to get well soon and make full recovery.

I wish to finish this update on a positive note. As highlighted in the literature, it is my real life observation that about 80% of the people will suffer only mild to moderate Covid symptoms and make full recovery. Roughly about 15% have moderate to severe symptoms, but no life threatening complications and they will also make full recovery. 5% with severe breathing problems require active treatment in a hospital.

The elderly above 70 and those with pre existing

illnesses including lung problems, heart problems, kidney problems, diabetes, and hypertension are more at risk and should be more careful and follow strict isolation.

Children seem to manage not to have active symptoms and are doing very well when compared to the adults. This is the biggest positive I have noted from my personal observations.

I am repeating here some of general advice from my personal experience, which most of you are well versed with.

Maintain two meters of social distancing, stay at home to protect yourself and others, cover you mouth and nose securely while coughing and sneezing, wash your hands with soap for at least 20 seconds before entering or leaving the house, try and not to touch your face ( mouth, nose and eyes ) with your hands.

If you have symptoms isolate yourself away from the everybody including family members for 14 days and get tested at the earliest if there is such a provision in your country. Community testing is not available in the UK at present and is confined to hospital admitted patients and some front line healthcare staff with symptoms.

Please help those who are vulnerable and needy. Your kindness and compassion to the needy, while keeping yourself safe, will go a long way in saving their lives.

We cannot forget the help of friends and family members, who dropped provisions, food and medicine at our doorstep as we were in total isolation. It was a surreal experience to wave at them and thank them from a distance through the closed windows of our bedrooms.

Covid 19 is a scourge on humanity. But by the moral strength of our humanity, compassion, unity and solidarity we can overcome it. The virus may attack our bodies, but we shall not allow it attack and undermine our spirit. I am confident that we shall overcome this soon.

We sincerely thank all the friends and family who stood by us in the time of need. I wish you all to keep yourselves and your families safe.

# Behind The Blank Stare

*Maureen Deller*

*Chorus:*

*Behind the blank stare,*
*I know she's still there The mother that once I knew*
*Though she speaks without rhyme, or reason or time,*
*A faint light keeps shining through*

*I remember the days when she wasn't this way*
*Times were hard but we didn't care.*
*She painted and sewed and our whole house glowed*
*And music filled the air*
*Now she waits in the hall, staring at the wall*
*Her hands picking at a thread*
*She doesn't see my sister or me*
*As she slowly turns her head*

*I wish I had asked her about her life*
*How it was to be a soldier's wife*
*Working in factories, while he was away*
*Hoping the war would end someday.*
*Sometimes she's back there, without a care*
*She's free, she's happy and young*
*She gives me a smile and we dance for a while*
*To a song in her head being sung.*

*When I look in the mirror, some days I see*
*My mother looking back at me*
*She says "Don't worry I've not gone*
*In you I still live on!"*
*And when you feel low, somehow, you'll know*
*I'm watching over you*
*I'll be by your side wherever you are*
*I'll love you whatever you do.*



# మృతభాషల పంథాలో తెలుగు

చిట్టాప్రగడ పవన్‌కుమార్

తెలుగుబాష కొంచం కొంచంగా మనముందే అంతరించి పోతోంది. తెలుగు సాహిత్యం చదివే వాళ్ల సంఖ్య నానాటికి తగ్గిపోయింది. సాహిత్యం దాకా ఎందుకు, తెలుగులో చదవగలిగే వాళ్లే కరువు అయిపోతున్నారు. ఇంటిలో తల్లితండ్రుల ప్రవృత్తి, బడిలో చదువులు రెండూ తెలుగుని కాటికి పంపిస్తున్నాయి. ఇదే విధంగా సాగితే ఇంకో నలభై సంవత్సరాల్లో తెలుగులో రాసేవాళ్లు ఎవరు ఉండరు. అంటే క్రొత్త రచనలు రావు. ఆ పై నలభై సంవత్సరాల్లో మాట్లాడేవాళ్లు కూడా ఉండరు. 2100 కల్లా తెలుగు మృతబాష అవ్వడం తథ్యం. తెలుగు చచ్చిపోవడం అంటే ఏంటి? పోతన భాగవతం గతించిపోవడం. స్మశానంలో ఉండే నీకు ఇద్దరు భార్యలు ఎందుకు అని శివుడినే నిలదీసిన శ్రీనాథ చాటువుకి చాటింపు లేకపోవడం. దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవ రాయులు ధీమాని మన చేజేతులా చట్టుబండలు చెయ్యడం. తెలుగు చచ్చిపోవడం అంటే - త్యాగయ్య కీర్తనలు త్యజించుకోవడం. కుతుబ్ షా చెరలో రామదాసు వ్యధ వ్యర్థం కావడం. అన్నమయ్య కీర్తనలు లేక బ్రహ్మపాదం మలిన పడడం.

తెలుగు చచ్చిపోవడం అంటే- మధురవాణి మూగబోయి, గురజాడ కన్యాశుల్కం శుష్కించుకుపోవడం. చిలకమర్తిగారి పాడి ఆవు అనాథ అయిపోవడం. గిడుగు పంతులుగారి భాషోద్యమం వెలవెలపోవడం.

తెలుగు చచ్చిపోవడం అంటే- కల్పకల్పాలకు నీడనిచ్చే విశ్వనాథ కల్పవృక్షం పెకలించపడడం. దేవులపల్లి ప్రియభారతిలో భావం భూస్థాపితం చేయడం. శ్రీశ్రీ మహాప్రస్థానం యొక్క పదఝరి ఉడుకురక్తాలలో ప్రవహించకపోవడం.

తెలుగు చచ్చిపోవడం అంటే- చలంగారి మైదానం అభ్యుదయ మైదానం నుంచి కనుమరుగు కావడం. గోపీచంద్ అసమర్థుని జీవయాత్ర భావితరాల జీవయాత్రలలో భాగం కాకపోవడం. రేత్రులలో బాలగంగాధర్ అమృతం ఇక పై కురవకపోవడం. తెలుగు చచ్చిపోవడం అంటే- జాషువాగారి గబ్బిలానికి కూడా కనపడనంత అంధకారంలోకి జారుకోవడం. యద్దనపూడి గారి కథావిన్యాసంలేక కకావికలైపోవడమే. ఆలోచింపచేసే, తీక్షణమైన రంగనాయకమ్మగారి విమర్శలకు చరమగీతం పాడటం.

తెలుగు చచ్చిపోవడం అంటే- చందమామ కథల చల్లని వెన్నెల కరువవడం. పసిపాపల తారంగం తారంగం తారుమారు అవ్వడం. నానమ్మ ఒడిలో పేదరాశి పెద్దమ్మ కథలు కంచికి వెళ్లడం. తెలుగు చచ్చిపోవడం అంటే- పాంచాలి పంచ భర్తృక అని గర్జించిన ఎన్టీవోడి వాగ్ధాటికి వారధి కట్టడం. జంధ్యాల నవ్వుల సుత్తి నిశ్శబ్దం అవ్వడం. బ్రహ్మాండంకే కడుపుబ్బించే మన బ్రహ్మీ కితకితలు లేక నవ్వలేకపోవడం. తెలుగు చచ్చిపోవడం అంటే- అందమే ఆనందం ఆనందమే జీవిత మకరందం అని ఘంటసాల మాస్టారి రసడోలలలో స్నానం చెయ్యలేకపోవడం. మొదటి చూపులో ప్రేమించిన వయ్యారులు జానకమ్మ ఆసరా తీసుకుని తొలిసారి మిమ్మల్ని అని రాగాలు తీయలేకపోవడం. మొదటి చుంబనంలో తేనె కన్నా తియ్యని గానగంధర్వుడు బాలు ఊపిరి పోసిన ఓం నమః ఆస్వాదించలేకపోవడం.

రాగారాగిణి వంటి సూక్ష్మమైన నాటికలతో తెలుగు రంగస్థలానికే వన్నెపూసిన గొల్లపూడిగారి తెలుగు సమయతిమిరంలో అస్తమించవలిసిందేనా? భగ్న ప్రేమికులు ఇంక ప్రేమ లేదని ప్రేమించరాదని అని మనసుకవి కలములో బాలు కంఠంతో విలపించరా? పాతుకు పోయినఆచారాల్ని ఎదిరిస్తూ వేటూరి సూటిమాటల ఆసరాతో శంకరశాస్త్రిని, శంకరా అని ఎలుగెత్తి మొరపెట్టించిన విశ్వనాథుని తెలుగు అంతరించి పోవాలిసిందేనా? ఆది భిక్షువు వాడినేమి కోరేది బూడిదిచ్చే వాడిని ఏమి అడిగేది అని సరళ తెలుగులోమన గుండెల్లోకి చొచ్చుకుపోయి, నిగ్గదీసి అడుగు అని వెన్ను తట్టి కర్తవ్యం గుర్తుచేసి తెలుగు సిరులు మనకి తోడిపెట్టిన సీతారామయ్య తెలుగు సమసిపోవలసిందేనా?

మా తాతలు నెయ్యి తిన్నారు. మీరు మూతులు నాకండి అంటే భాష బ్రతకదు. మా తెలుగు గొప్పది అని పైన ఉదహరించిన రచనలు, పాటలతో అది బ్రతకదు. నవయుగానికి సరిపడే విధంగా తెలుగు నేర్పాలి. క్రొత్త రచయితల రచనలు రావాలి. ఇది ఇవాల్టి

గురించి కాదు. ఈవాళ చంద్రబోస్, అశోక్‌తేజ, అనంత్ శ్రీరామ్ మరియు ఇంకెందరో తెలుగు కేతనాన్ని అద్భుత సామర్ధ్యంతో తమ భుజస్కందాలపై ఎగరవేస్తున్నారు.

కానీ ఇప్పటి నుంచి నలభై సంవత్సరాల్లో తెలుగు పుస్తకాలు రావాలంటే ఈనాటి ప్రాథమిక విద్యార్థి తెలుగు నేర్చుకోవాలి. భాష మీద అభిమానం పెంచుకోవాలి. బాహ్య ప్రపంచంలో అది వాడగలగాలి. ఆవేశం, ఆనందం, ఆర్ద్రత, జాలి, దుఃఖం కలిగినప్పుడు మనసు చలిస్తే వాళ్ల యదలోంచి తెలుగు జాలువారాలి.

కానీ ఈనాడు అటు బడిలోగానీ ఇటు ఇంట్లోగానీ మనం వారికీ వాతావరణం కలగచెయ్యట్లేదు. ఇది ఒక్క ప్రభుత్వం వల్ల అయ్యే పనికాదు. సభ్య సమాజం అందరిదీ. ఎంతమంది తల్లి దండ్రులు తెలుగు పుస్తకాలు కొంటున్నారు. ఎంతమంది వాటిని చదువు తున్నారు. ఎంతమంది వాళ్ల పిల్లలకి తెలిసేలా వాళ్ల ముందు వాళ్లతో కలిసి చదువుతున్నారు? తెలుగులో మాట్లాడమని, చదవమని, రాయమని ప్రోత్సహిస్తున్నారా ? అపార్ట్‌మెంట్‌లో, వీధిలో పండగలు వేడుకలు జరిపేటప్పుడు వేమన పద్యాల పోటీ, తెలుగు నాటకాల సందడి, కథాకాలక్షేపం, కార్టూన్ల సమరం, వక్తృత్వం లేక వ్యాసరచన కూడా నిర్వహిస్తే ఇలాంటివి కూడా ఉంటాయి అని ముందు తరానికి తెలుస్తాయి. వారిలో ఎంతో కొంతమంది వాటి వల్ల ప్రేరేపితులై రేపు ఇంకో సిరివెన్నెలో శ్రీశ్రీయో అయ్యే అవకాశం ఉంది. అలాగే అన్ని బడులు కూడా చేస్తే మన వంతు కృషి చేసినవాళ్లు అవుతాము.

తెలుగు ప్రస్తుత పరిస్థితికి మూలం ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధనే అని వేరే చెప్పే అవసరం లేదు. ఆరవ తరగతి దాకా అందరికీ , ప్రభుత్వ మరియు ప్రైవేటు బడులలో తెలుగులోనే విద్యాబోధన జరిగేటట్టు చట్టం అమలు చేయడం పై పెద్దలు, ప్రభుత్వం నిపుణుల సహాయంతో ఎంతైనా తర్జనభర్జన చేసి నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే మన మాతృభాషకి తిలోదకాలు వదులుకోవలసినదే. భాష ఒక్క మాట్లాడుకునే పనిముట్టు కాదు. ఒక సంఘం, ఒక సాంస్కృతిక సమూహం తరతరాల తమ గుర్తులను, ఆలోచనలను, సాంప్రదాయాలను, విజ్ఞానాన్ని, స్మారక స్థితిని భాషలో నిక్షిప్తం చేస్తారు. ఇది మన అమూల్యమైన సంపద. కాదు కాదు, ఇది రాబోయే తరాలకు అందచేయడానికి మన రక్షణలో ఉంచిన జ్ఞానవాసి.

రండి తెలుగు మాట్లాడుదాం, చదువుదాం, వ్రాద్దాం, నేర్పిద్దాం, ఈ సంపదని పెంపొదిద్దాం, పంచుదాం, నిలుపుదాం.



# ప్రవాసుల జీవనం

వంశీ మునిగంటి

కాసుల చూపుల కన్నులు
కన్నుల నిండా కలలు
కలల వెంట పరుగులు
పరుగు పందాల జీవితాలు
గమ్యం తెలియని గమనాలు

పేగు బంధాలను విడిచిన క్షణాలు
సొంత ఊరితో తెగిపోయిన బంధనాలు
ప్రాణ స్నేహితులతో గడిపిన జ్ఞపకాలు
తిరిగిరావు స్వదేశపు పరిమళాలు

పరదేశంలో కొత్తగా పుట్టే కృత్రిమ సంబంధాలు
పని ఉంటేనే పలకరించే పరిచయాలు
బాధలన్ని నాలుగు గోడల అరణ్య రోదనలు
పంచుకోవడానికి దొరకని ఆత్మీయులు

భాష , పండుగలు పట్టించుకోని ప్రవాసుల భావితరాలు
ఎవరు లిఖించలేరు భవిష్యత్తులో వారి పెళ్లిపుస్తకాలు

గొళ్లెం పెట్టిన ఇంటిలో ఒంటరి అమ్మ నాన్నలు
చూడడానికి వచ్చి చిక్కు కున్న అనాధలు

అంతర్జాలంలో అంగడైన పండుగలు
ఆన్‌లైన్‌కే పరిమితమైన సంబరాలు

బంగారు నగలు అలంకరించుకునే బ్యాంకు లాకర్లు
కట్టుబొట్టు, తాళిబొట్టు అటకనెక్కె సాంప్రదాలు

ప్రవాసుల రెండు గుండెల చప్పుళ్లు
శిధిలమైన గుడి గంటలా మ్రోగలేవు ఎప్పుడూ...



# ఆమెకి రెక్కలిచ్చిన జేబురుమాలు!

కాడ్రేపు వీరలక్ష్మీదేవి

దాదాపు వందేళ్ల కిందటే ఒక పురుష రచయిత చదువుకుంటూ కొత్తగా రెక్కలు విప్పుకుంటున్న స్త్రీల కథ చెప్పడం ఆశ్చర్యమే!

బాపుగారి సినిమా ముత్యాలముగ్గో, గోరంతదీపమో గుర్తు లేదు. అందులో ముళ్లపూడివారి మాట ఉంటుంది. 'ఆడదాని మనసు అద్దంలాంటిది. పెళ్లయ్యేదాకా ఎవరి ప్రతిబింబం పడ్డా పెళ్లికాగానే భర్త మొహంతో ఫోటోగా మారిపోతుంది,' అని.

అప్పుడు చిన్నతనంలో ఇది గొప్ప డైలాగ్ అని అందరం మురిసాం. ఇప్పుడాలోచిస్తే అలా ఆడదాని మనసును భర్త ఫోటోతో ఫ్రేము చేసి గోడకు కొట్టిన మేకుకి తగిలించేస్తేనేగాని దాని జబ్బు కుదరదు. లేదా అది దార్లోకి రాదు అని అర్థమేమో అనే కుశంక కలుగుతోంది

పాపం బాపుగారూ సాక్షాత్తూ శ్రీరామచంద్రుడి భక్తులు కనుక మగవారిని అంటే తమ భర్తలను ఆవిధంగానే భార్యలు కొలుచుకుంటారని భావించి (అలా ఉంటే అలాగే కొలుచుకోవచ్చు. కానీ అలా ఎందుకుంటారు. కానీ చాలా మంది భార్యలు భర్తలు ఎలా ఉన్నా తప్పక కొలుచుకోవలసి వస్తుంది) అలాంటి 'పటం డైలాగ్' రాయించుకుని ఉంటారు. లేదా స్త్రీలపట్ల ఆయనకున్న గౌరవం వల్ల కూడా కావచ్చు.

బుర్రావెంకట సుబ్రహ్మణ్యంగారి జేబురుమాలు కథ నిన్న రాత్రి మళ్లీ చదివినప్పుడు ఆ డైలాగ్ తాలూకు పాత ముక్కవాసన బాగా తెలిసి వచ్చింది.

జేబురుమాలు - బుర్రా వెంకట సుబ్రహ్మణ్యం.

నిజానికి ఈ కథ నేను చాలా ఏళ్లలో చాలాసార్లే చదివాను. కథ నాకు అపసవ్యంగా అర్థమయి ఆయనమీద కొంచెం కోపంగా ఉండేది. కానీ ఇది తెలుగు కథాసాహిత్యంలో పేరు పొందిన కథ. ప్రసిద్ధ సంకలనాల్లో వచ్చిన కథ. రచయిత పేరు చెప్పగానే అందరూ ఈ కథే చెప్తారు. కానీ నాకు వేరే దృష్టితో చదవడం వల్ల ఇదికాక ఈయనే రాసిన 'పారిస్' అనే కథ నచ్చేది.

కానీ నిన్న ఉన్నట్టుండి ఈ జేబురుమాలు కథలోని ప్రతీకాత్మకత ఏమిటో తోచగానే ఆ రోజుల్లోనే ఆయన ఇంత అభ్యుదయాత్మకమైన కథ రాసినందుకు ఆశ్చర్యం కలిగింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటులో అడ్వకేట్ జనరల్‌గా పని చేసిన ఈ రచయిత చాలా తక్కువ కథలు రాసినా వీటిలో గొప్ప పనితనం కనిపిస్తుందని సాహితీవేత్తలు చెప్పే మాటకు ఈ జేబురుమాలు కథే ఉదాహరణ.

పద్మినికి పద్దెనిమిది ఏళ్లు ఉండొచ్చు. ఓ క్రేప్ గుడ్డను అంచులు నగిషీ పనిచేసి జేబురుమాలుగా కుట్టబోవడంతో కథ మొదలుపెడతారు బుర్రావారు.

రెండేసి ఏళ్ల వ్యవధిలో ఆమెకు ముగ్గురు యువకులు పరిచయం అవుతారు. మొదటి యువకుడు మేనత్త కొడుకు చిట్టిశాస్త్రి.

అతనికి పద్మిని అంటే చాలా ఇష్టం. కానీ ఆమె చెన్నపట్నం వెళ్లి పెద్ద చదువు చదవబోతోంది. తనకా స్తోమత లేదు. కానీ తన ప్రేమ ప్రకటించకుండా ఉండలేడు. జాగ్రత్తగా దాచుకున్న డబ్బులతో ఆమెకిష్టమైన పుస్తకం కొని బహుమతిగా ఇస్తాడు.

ఆమె అతనికి తిరిగి ఏదైనా ఇవ్వాలని భావించి పోనీ ఈ జేబురుమాలు కుట్టి ఇస్తానంటుంది. అతను ఆనందపడినా వద్దులే నువు ఇస్తాననడమే చాలు ఇచ్చినట్టే అంటాడు

రెండేళ్ల తర్వాత రెండో యువకుడు లక్ష్మీకాంతం చెన్నపట్నంలో కళాశాలలో ఆమెకు సహవిద్యార్థి. అప్పుడు ఆమె జేబురుమాలు రెండో అంచు కుడుతూ ఉంటుంది.

తిరిగి ఇంచుమించు అదే సంభాషణ.

ఆమెకు లక్ష్మీకాంతం మీద స్పష్టమైన ఇష్టమే. అతనికీ అంతే. కానీ అది ఎంతవరకూ వెడుతుందో లేదా తీసికెళ్లాలో అనే స్పష్టత ఇరువురికీ లేదు. అతనూ ఆమెకు ఓ విలువైన బహుమతి ఇస్తాడు. దానికామె తిరిగి ఏమివ్వను అని ఈ జేబురుమాలు నిన్ననే తీసాను రెండోవేపు కుడుతున్నాను మిగతా రెండువేపులా పూర్తిచేసి నీకే ఇస్తానంటుంది. కానీ అతను కూడా, 'ఇవ్వకపోయినా ఫర్వాలేదు ఇచ్చినట్టే భావిస్తాను,' అంటాడు. ఆమె తీసుకోమని ఎంత చెప్పినా అతను అదే అంటాడు

మరో రెండేళ్ల తర్వాత మధుసూదన్ అనే వారిద్దరి సహవిద్యార్థీ, రచయితా, మరీ ముఖ్యంగా ఆమెకు అభిమాన రచయితా ఆమెకు దగ్గరౌతాడు. చదువులు అయిపోయాయిగానీ అతను పై చదువులకు విదేశాలకు వెళ్లాలనుకుంటున్నాడు. ఇద్దరికీ ఒకరినొకరు వదిలి దూరమవ్వాలని లేదు.

కానీ అతనికి పై చదువుమీద ఉన్న కాంక్ష ఎక్కువ. అదే జయించింది. ఆమెకు అతను తన పుస్తకం ఇస్తే ఆమె అతనికి మూడవవేపు కుట్టబోతున్న జేబురుమాలు బహుమతిగా ఇస్తా

నంటుంది. అతనూ అదే మాట అంటాడు. అంతమాటన్నావు ఇచ్చినట్టే అని.

లేదు నేను పూర్తిచేసి నీకు నువ్వున్న చోటికి పంపుతానంటుంది. మధుసూదన్‌కి ఆమె ప్రేమ తెలిసినా అతని దృష్టి ఆమె మీద కన్న తన పై చదువుల మీదే ఉంది. అందుకని, 'నేనివ్వబోయో జేబురుమాలు ఎప్పుడూ నీ జేబుని అలంకరించే ఉండాలి సుమా,' అంటే, 'మరి చాకలికి వేసినప్పుడో,' అని సరదాగానే పరిహాసం చేస్తాడు.

మధుసూదన్ విదేశాలకు వెళ్లిన రెండేళ్లకి ఆమెకు వేరే అతనితో పెళ్లి అవుతుంది. అయిన వారంరోజులకి మళ్లీ జేబురుమాలు ఆమె నాలుగో అంచు కుట్టడానికని బయటకు తీసింది.

భర్త వచ్చి చూశాడు. ఏమిటంటే మిగిలిన వారికి చెప్పినట్టే దీన్ని క్రేప్ డిషైన్ అనో క్రీప్ డిజైన్ అనో అంటారంది. మిగిలిన వారు విని ఊరుకున్నారు. కానీ ఈ భర్త వెంటనే ఏం క్రీప్ డీషైన్ అని లేదా క్రేప్ డిజైన్ అని ఎందుకనకూడదు అని అడ్డుపడతాడు

అంతేకాదు ఫలానా ఆవిడతో మాట్లాడి స్నేహం పెంచుకో ఆవిడ నలుగురిలో మెలిగేటప్పుడు అందరినీ ఆకర్షించే చిట్కాలు నేర్పుతుంది అంటాడు. అవన్నీ నాకెందుకు అంటే నా భార్యకు అవన్నీ అవసరం అంటాడు.

కానీ పద్మిని ఆమె తనకు నచ్చలేదంటుంది. లోకం అంతా తనకేసే చూస్తున్నట్టూ, తనకేసే చూడాలన్నట్టూ ప్రవర్తిస్తుంది. నాకు నచ్చదా మనిషి, అంటుంది.

'చిన్న చిన్న చమత్కార చేష్టలతోనే మనిషి రాణించడం, రాణించకపోవడం బయటపడుతుంది. తంటాలుపడి శ్రద్ధగా నేర్చుకుంటేనేగాని ఆ చేష్టలు పట్టుబడవు. ఊరికే సిగ్గుపడిపోయి అందరి వెనకా గోడకి జార్లబడి నుంచుంటే ఏం లాభం. ఆవిడ దగ్గర నేర్చుకుంటే ఆవిడని మించిపోతావ్,' అంటాడు

భర్తగా ఆమె మీద ఎంత జులుం చెయ్యాలో అదంతా మర్యాదపూర్వకంగానే చేస్తాడు.

చివరకు ఈ జేబురుమాలు ఏమిటంటాడు. త్వరగా కుట్టమంటాడు. అందరికీ చెప్పినట్టే నాకు ఇలాంటి కుట్లు అల్లిక పట్ల ఓపిక తక్కువ ఏదో సరదాకి మొదలుపెట్టాను అంటుంది

అదేం కుదరదు త్వరగా పూర్తిచేసెయ్. రేపు పార్టీకి వెళ్లేటప్పుడు దాన్ని జేబుమీద అలంకరించుకోవాలి. సాయంత్రం నేను వచ్చేసరికి పూర్తి చేయాలని ఆర్డర్ వేసి వెడతాడు. అలాగే ఆవిడతో స్నేహం చేసి ఆ తళుకుబెళుకు విద్యలన్నీ నేర్చుకు తీరాలి అని ఆజ్ఞాపించి వెడతాడు. కథ అయిపోయింది. ఆమె సమాధానం లేకుండానే కథ అయిపోయింది

జేబురుమాలును ఆమెకు ప్రతీకగా తీసుకుంటే కథ స్పష్టం. ఆమెను ప్రేమించినవారుగానీ ఆమె ప్రేమించినవారుగానీ జేబురుమాలు అందంగా కుట్టి ఇస్తానన్నా అంత మాట చాలు ఇవ్వకపోయినా ఫరవాలేదన్నారు

తీరా భర్త నాకే ఇవ్వాలి అన్నాడు.

మీకు బహుమానంగా ఇస్తే నాకేమిస్తారు అంది.

అంటే నీకు నేను మొగుడునవ్వడమే బహుమానం వేరే బహుమానాలెందుకు అన్నాడు. పైగా దాని మీద నా పేరు కుట్టి ఇవ్వాలి. రేపు సాయంత్రం పార్టీలో అందరి ముందూ దీన్ని ప్రదర్శించాలి. అంటాడు. భార్య కూడా తన అదుపులో ఉండి ప్రదర్శనకు పనికొచ్చే వస్తువు అతనికి. అంటే ఆ చదువుకున్న భర్తకు చదువుకున్న భార్య అన్నమాట.

కానీ ఆమె, 'రేపు మీతో నాకు రావాలని లేదండీ,' అంది.

'మళ్లీ మొదలుపెట్టకు. రేపు నువ్వు రాక తప్పదు. ఆ జేబురుమాలు గురించి బద్ధకించకు. తప్పకుండా తయారుగా ఉండాలి రేపు రాత్రి వాళ్లందరిమధ్యా దాన్ని పైకితీసి చూపించి ఈ నగిషీ పనంతా ప్రత్యేకం నా కోసం నువ్వు కష్టపడి చేసేవని వాళ్లందరితోటీ చెప్పొద్దు మరీ... ఏమంటావు,' అని ఆమె సమాధానం కోసం ఆగకుండా ఆఫీసుకు వెళ్లిపోతాడు

ఇప్పుడు బాపూగారు చెప్పిన 'భర్త మొహం భార్య మనసు అనే అద్దంలో పడి ఫోటోగా మారి' గోడకు ఎలా వేలాడుతుందో అర్థమవుతోంది కదా! కానీ భార్య మొహం అలా భర్తమనసనే అద్దంలో పడి అనలేదు సినిమా రచయిత. గడుసువాడు.

కథలో మరో అంశం. పద్మినికి పెళ్లికి ముందే ముగ్గురు స్నేహితులు ఉండడం, వారు ఆమెను జ్ఞాతంగానో, అజ్ఞాతంగానో ఇష్టపడడం, ఆమెకూడా దాన్ని కాదనలేకపోవడం, ఎంతో కొంత వారి వైపు మొగ్గడం అన్నది.

మోహిత అనే అమ్మాయి తొమ్మిదో చంద్రుడు అని కథ రాసింది ఈమధ్య. చిన్ననాటి నుంచి ఎంతమంది అబ్బాయిలు తనను వలచి వలపించబోయారో చెప్తూ. ఆమె తీసుకున్న కథా వస్తువు నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆమె సాహసానికి అబ్బురపడ్డాను

కానీ దాదాపు వందేళ్ల కిందటే ఒక పురుష రచయిత చదువుకుంటూ కొత్తగా రెక్కలు విప్పుకుంటున్న స్త్రీల జీవితాల్లో ఇలాంటి పురుషుల ప్రవేశాలు, పలు పరిచయాలు, పలు ప్రేమసందర్భాలూ జరగడంలో వింతగానీ అపకీర్తిగానీ లేదనీ, అవి సహజసిద్ధమన్నట్టుగా రాసేడు. ఇదీ ఆశ్చర్యమే.

కానీ ఇందులో ఎవరైనా సరే భర్త పోస్ట్‌లోకి గనక వస్తే ఆ జేబురుమాలు వంటి ఆమెను ప్రదర్శన వస్తువుగా చేయడానికీ, ఇంకా ముక్కుచీదుకోడానికి కూడా వెనకాడరని నిరూపించేడు బుర్రా వెంకట సుబ్రహ్మణ్యంగారు

ఇన్ని రోజులు నేను ఆ పద్మిని ప్రవర్తనలో లోపాలు వెతుకుతూ అలా రాసినందుకు రచయితను నిందిస్తూ కథ చదివేను. కానీ నిన్న మాత్రం జేబురుమాలు పద్మినికి ప్రతీక అనుకోగానే కథ తాలూకు పజిల్ విడిపోయింది.

అంతేకాక అందరిలాగే నాకూ పెళ్లికి ముందు ఏ అమ్మాయి జీవితంలోనూ మరొక మగ పురుగు వాసన తగిలి ఉండకూడదన్న మూర్ఖపు పట్టు నాకు తెలీకుండా ఉందేమో. ఇలాంటి పట్టు వల్లనే ఈ కథ నాకు అపసవ్యంగా అర్థమైనట్టుంది.

అలా ఉండకపోవడం ఆదర్శం కావచ్చు. నేనూ అంగీకరిస్తాను పురుషుడికి కూడా అలానే వివాహానికి ముందు స్త్రీ స్పృహ తగలకుండా ఉండాలని.

ఒక పురుషుడికి ఒకే స్త్రీ, ఒక స్త్రీకి ఒకే పురుషుడు అన్నది గొప్ప ఆదర్శం అని చలంగారు అంటారు. మనుషులు ఎంతో చిత్త సంస్కారం పొందిన తర్వాత సాధించవలసిన ఆదర్శమది అని కూడా అంటారు.

కథారసజ్ఞులు, వేత్తలు కథ చదివి మరోమారు చర్చిస్తే మరిన్ని అందాలు, లోతులూ తెలుస్తాయేమో ఈ కథలో. ❀



కథ

# పిండిమర

రమేష్ కలవల (కౌండిన్య)

“ఏవండి.. ఇక్కడో పిండిమర ఉండాలి?” అని దారిలో పోతున్న మనిషిని ఆపి మరీ అడిగాడు.

“ఏ కాలంలో ఉన్నారు మాస్టారు? పిండిమర మూసేసి చాలా ఏళ్లయ్యింది..” అంటూ వెళ్లబోయాడు అతను.

“దగ్గరలో ఇంకెక్కడైనా ఉందా?” అని అడిగాడు.

“పాత బజార్లో ఉందేమో వెతకండి! అక్కడే గానుగతో చేసే నూనె కూడా బహుశా దొరకవచ్చు” అంటూ నవ్వాడు.

ఆ అన్న మాటలు, వెలికినవ్వులో ఉన్న అంతరార్థం తనకు తెలియకపోలేదు. నీలకంఠం ఇదంతా ముందే ఊహించాడు, ఛాదస్తం కాకపోతే ఈ కాలంలో ఇలా డబ్బాలు పట్టుకొని పిండిమరకు వెళ్లే ఏకైక వ్యక్తి, భర్త ఈ తరంలో తనే అయ్యింటాను అనుకొంటున్నాడు మనసులో. ఇది ఆలోచిస్తుంటే నీర్సం వచ్చింది.

ఇందాక ఆ డబ్బాలు ఎక్కిస్తుంటే ఆటోవాడు ఎగాదిగా చూసాడు. పైగా మూడు చోట్ల పిండిమర కోసం ఆపి అడిగితే విసుక్కోని చివరగా ఈ వీధిలో ఆపి డబ్బులు విసురుగా లాక్కొని వెళ్లిపోయాడు. మళ్లీ ఇంకో ఆటోవాడిని పాతబజారుకు తీసుకు వెళ్లి ఎన్ని అవమానాలు పడాల అని ఆలోచిస్తూ దగ్గరే ఓ బడ్డీ కొట్టుంటే టీ కోసం అక్కడికి వెళ్లాడు.

ఇంతలో ఓ రిక్షా అతను కూడా ఆ ప్రక్కనే బండి పెట్టి, తలకు కట్టిన గుడ్డ విప్పి మొహం తుడుచుకొని ఓ టీ అడిగాడు.

ఆ టీ త్రాగుతూ నీలకంఠం బడ్డీకొట్టు యజమానితో మాట కలుపుతూ, “మీ కొట్టు చాలా ఏళ్లబడి ఉన్నట్లుంది,” అన్నాడు.

“అవునవును,” అని సమాధానం ఇచ్చాడు.

“అయితే ఇక్కడ ఇది వరకూ ఉండే పిండిమర గురించి తెలిసే ఉంటుందే? ఎపుడో తీసేసి ఉండుంటారులెండి” అన్నాడు.

“ఈ కాలంలో పిండిమరకు వెళ్లే సన్నాసులు ఎవరుంటారు లెండి? తీసేసి ఓ పదేళ్లయ్యింది,” అన్నాడు చటుక్కున.

మనసు చివుక్కుమనిపించి ఉక్రోషంతో “మీకు తెలీదు లేండి, నాలాంటివారు ఇంకా ఉన్నారు” అన్నాడు.

అతను నోరు జారినందుకు, “టీ కి డబ్బులు ఇవ్వక్కర్లేదు లెండి,” అన్నాడు పశ్చాత్తాపంతో.

“పాత బజారులో ఎక్కడుందో తెలుసు బాబు,” అన్నాడు ఆ పక్కన టీ త్రాగుతున్న రిక్షా అతను.

ఇతనెవరో దేవుడు పంపించిన వాడు అయ్యుంటాడు అని ఇద్దరి టీ డబ్బులు కలిపి ఇచ్చాడు. తనకు టీ ఇప్పించిన కృతజ్ఞతగా అతను డబ్బాలను రిక్షాలో ఎక్కించగా నీలకంఠం ఎక్కి ఎవరైనా చూస్తారేమోనన్న నామోషీతో టాప్ వేయమని చెప్పి బయలు దేరారు.

“అవునూ నువ్వు ఎంత తీసుకుంటావో అడగనేలేదు. ఎంత దూరం ఉంటుందేం?” అని అడిగాడు రిక్షా అతడ్ని.

“ఎంతోకొంత ఇద్దురులే బాబు” అన్నాడు.

అతను మళ్లీ, “కానీ బాబుగారు చాలా సంవత్సరాల తరువాత పిండిమరకు వెళ్లేవాళ్లని మిమ్మల్నే చూసాను,” అన్నాడు.

నీలకంఠం మనసులో నువ్వూ మొదలెట్టావూ? అను కుంటూ తన బాధ వీడితోనైనా పంచుకుంటే సగం తగ్గుతుందని “నీకు అసలు మా ఆవిడ సంగతి తెలీదయ్యా!” అన్నాడు. ఆ డబ్బాలలో ఓ డబ్బా తీసి తన ప్రక్క సీటులో పెట్టి కాలు వీశాలంగా జాపుకొని అసలు ఇది ఎలా మొదలయ్యిందో చెప్పడం ప్రారంభించాడు.

“మా అమ్మాయికి అనుకోకుండా ఓ ఐదేళ్ల క్రితం అమెరికా సంబంధం కుదిరిందవ్వ! మా అల్లుడు గారు హడావుడిగా పెళ్లి చేసుకొని అమ్మాయిని తీసుకెడిపోయాడు, భలే చిత్రంగా జరిగిపోయింది,” బయటకు తొంగిచూసాడు ఎక్కడ వరకూ వచ్చామా అని.

“ఇద్దరూ ఉద్యోగాలు చేస్తారుట, ఇంక కాపురం ఏం చేస్తారో? ఇంతవరకూ మళ్లీ ఇండియా రావడానికి తీరికబడలేదు. ఐదేళ్లు కదలకుండా ఉంటేగానీ గ్రీన్ కార్డ్ రాదుట,” అన్నాడు.

“అమెరికాకి పిండిమరకు ఏం సంబంధం అని నువు అడిగే లోగా నేనే చెబుతాను,” అంటూ చెపవితూ పోతున్నాడు నీలకంఠం. ఆ రిక్షాతను తాడు లాగి బెల్లు కొట్టాడు, ఎంతకీ జరగకపోతే ఎదురుగా రోడ్డు మీద ఉన్న అచ్చేసిన ఆంబోతుశ్రీతీ ఒక చిరుదెబ్బ వేసాడు. అది కదులుతూ తోకను జాడించడంలో నీలకంఠం మొహానికి తగలడం తృటిలో తప్పింది.

"దీపావళి ఇంకో రెండు వారాలలో పడింది కదూ రెండు రోజుల క్రితం అమ్మాయి ఫోను చేసి పండక్కి అల్లుడిగారితో వస్తున్నామని... ఆయనకు పిండివంటలంటే ప్రాణమని చెప్పడంతో మా ఆవిడకు కాళ్లల్లో చక్రాలు వేసుకు కూర్చుంది," అన్నాడు

రిక్షా అతను మెరక రావడంతో దిగి నెట్టడం మొదలు పెట్టాడు. "దిగమంటావా?" అని అడిగాడు నీలకంఠం.

"అక్కర్లేదు బాబుగారు," అన్నాడు. సగం బాధ వెళ్లకక్కాను కదా బరువు కూడా తగ్గుంటానులే అనుకొన్నాడు. మిగతా సగం చెప్పేస్తే పోతుందని మళ్లీ మొదలుపెట్టాడు.

"అయినా అత్తగార్లకు అల్లుళ్లు వస్తున్నారంటే ఇంత సంతోషం ఎందుకో నాకెపుడు అర్థం కాని విషయమే," అన్నాడు.

"అవును! మా అత్తగారు పండగల కెల్తే చానా బాగా చూసు కుంటారు బాబుగారు," అన్నాడు రిక్షా అతను.

"అదే ఎందుకు? అని అడుగుతున్నాను. మా అల్లుడి ఇష్టాలేంటో తెలియవు, అలవాట్లు ఎరుగము, వస్తే ఏ కోరికలు కోరతాడో అసలే తెలీదు! పైగా పండక్కి అమ్మాయి వస్తోందంటే నలుగురు చుట్టాలు ఊడిపడతారు. ఇవన్నీ ఖర్చుతో కూడిన విషయాలు, ఈ ఆడవాళ్లకు ఏమీ పట్టవు," అన్నాడు. "ఒక్క పండుగ కోసం పదహారు రకాల పిండివంటలు చేసుకొని తినేకంటే అదే సంవత్సరమంతా కావలసినవి ఒక్కొటి చేసుకుంటే అరగక పోవడం అన్న బాధ ఉండదు," అన్నాడు నీలకంఠం.

"పండగ పూటే ఓ నాలుగు పిండివంటలు చేత్తారు బాబు," అన్నాడు.

వీడెవడో పూర్వజన్మలో మా ఆవిడకు తమ్ముడు అయ్యుం డాలి అనుకుంటున్నాడు మనసులో, తనతో ఏకీభవించనందుకు, "త్వరగా పోనీయనయ్యా! ఈ లెక్కన సాయంత్రం చేరేలాగా ఉన్నాము" అన్నాడు విసుగుతో.

"మెరక అయిపోయింది బాబు ఇంత సాఫీగా ఉంటది," అని బెల్ కొడుతూ స్పీడు పెంచాడు.

"షాపులలో దొరికే పిండితో చేస్తే ఏం బావుంటాయి? పిండి మరలో అప్పటికప్పుడు కొట్టించి చేసికొని తింటే వాటి రుచే వేరు, అంటూ మా అత్తగారు సాగదీయడం, వెంటనే వాళ్లు మూట ముల్లె సర్దుకొని ఉన్నపళంగా రావటానికి సిద్ధమయ్యారుట.ఉన్నట్లుండి డబ్బులు ఎక్కడినుండివస్తాయి? పైగా వాళ్ల పినత్తగారు వస్తే భలే సందడిట, ఇంకా ఖాళీగా ఉన్నవార్నందరినీ పిలిస్తే సరిపోదు?" అన్నాడు నీలకంఠం.

"పండక్కి చుట్టాలు వస్తే సందడే కద బా..." అనేలోగా "నువ్వుండవయ్యా! ఆవిడకు వత్తాసు పలుకుతున్నావు. ఇంకెంత సేపు?" అన్నాడు. ఆ రిక్షాని కిర్రు కర్రు శబ్దాలు చేస్తూ ఆ పిండిమర ముందు ఆపాడు.

నీలకంఠం దిగి తలుపు తోసి లోపలకు ఓ రెండు డబ్బా లతో బయలుదేరాడు, వెనుక మిగిలిన మూడు డబ్బాలతో ఆ రిక్షాతను నడిచాడు.

"ఎంత ఇవ్వమంటావు?" అని అడిగాడు ఆ రిక్షా అతన్ని. ఆ మర మోతలో ఏం వినపడుతుంది? ఓసారి గట్టిగా చెబుదామని గట్టిగా "ఎంత ఇవ్వమంటావు?" అని కేకపెట్టేలోగా కరెంట్ పోవడంతో ఆ వీధి చివర వరకూ ఆ కేక వినపడింది.

అతను సౌమ్యంగా, "ఎంతో కొంత ఇప్పించండి," అంటూ మళ్లీ, "తిరిగి ఇంటికి వెళ్లాలికదా బాబు, ఇక్కడే ఉంటాలేండి," అంటూ బయటకు నడిచాడు.

నీలకంఠం కేక విని లోపల నుండి మరమనిషి బయటకు వచ్చాడు. తెల్లరంగు పూసుకున్నవాడిలా సైగలతో వచ్చిన సంగతి అడిగాడు. అంత పెద్దగా కేక పెట్టినందుకు మొహం చిన్నబోయి కంగారులో, "అరిసెలకు శనగపిండి పట్టించుకురమ్మంది మా ఆవిడ," అన్నాడు.

"శనగపిండితో అరిసెలా? సరిగా విన్నారా మీ ఆవిడ చెప్పినవి?" అని అడిగాడు.

వచ్చేముందు రెండుసార్లు ఆవిడకు అప్పచెప్పానంటూ... "అరిసెలకు, ఆట్లకు బియ్యప్పిండి, పకోడీలు, బజ్జీలకు శనగ పిండి, పూరీ, చపాతీలకు గోధుమపిండి..." అంటూ మళ్లీ ముచ్చట గా మూడోసారి అప్పచెప్పాడు. ఇంతలో కరెంటు రావడంతో మళ్లీ మరలు మొదలవడంతో ఓ డబ్బా చేతి కందించాడు.

"ఎంత?" అని అడిగాడు. "అరకిలో" అన్నాడు నీలకంఠం.

"అంతకంటే ఎక్కువ బరువుగా ఉందే," అంటూ మూత తీసి బరకగా కావాలా లేక మెత్తగానా అన్నాడు. మళ్లీ గుర్తు చేసుకొని ఏ రకం కావాలో మర శబ్ధాలలో గొంతు చించుకొని అరిచాడు. అన్ని రకాల పిండిలు పట్టించుకొని ఓ గంటలో బయటపడ్డాడు, రిక్షాలో ఇంటికి బయలుదేరాడు.

"ఇదే షాపులో తెచ్చుకుంటే పది నిమిషాలలో అయ్యేది, ఓ పూట పట్టింది," అని దిగుతూ నసిగాడు.

"పిండిమరలో పట్టిన పిండితో చేసిన వంటల రుచి వేరేగా ఉంటది బాబు," అన్నాడు రిక్షా అతను. ఆ రిక్షాలో రెండు డబ్బాలు తీసుకొని అతను లోపలికి నడిచాడు.

ఖచ్చితంగా మా ఆవిడకు ఏ తోబుట్టువో అయ్యిండాలి అని మనసులో అనుకొని రిక్షా కిందకి దిగాడు. నీలకంఠం అవ తారం చూసి ఆ పక్కనే ఉన్న కుక్క గట్టిగా మొరిగింది. ఆ రిక్షా అతను సమయానికి రాకపోతే ఆ డబ్బా కిందపడేసి పరుగు లంకించేవాడే.

లోపలికి నడిచాడో లేదో, "ఎవరండి మీరు?" అంది ఆ తెల్ల రంగు పూసిన అవతారం చూసి.

ఒళ్లుమండి, "అయ్యగారు పిండి ఇచ్చి రమ్మన్నారండి," అన్నాడు.

"ఆ లోపల పెట్టు బాబు," అంది ఎక్కడో విన్న గొంతు లాగా ఉంది అనుకుంటూ.

"పెడతాను... ఎందుకు పెట్టనూ... సొంత మొగుణ్ణి కూడా గుర్తుపట్టలేనంత పిండి ఒంటికి అంటిందన్నమాట," అన్నాడు.

"సర్కస్‌లో బఫూన్‌లాగా ఏమిటి ఈ అవతారం, కొంపదీసి మీతో పని చేయించాడా ఆ మరలో," అంది. "మీరు అటు వెళ్లాక అమ్మాయి ఫోను చేసిందండి!" అంది.

"ఏంటిట? అల్లుగారికి పానుపు మంచం మీద పడుకోవాలి ఏమైనా కోరిక కలిగిందా? లేక ఉయ్యాలలో ఊగాలని ఉందిట?" వెంటనే వెళ్లి ఏ వడ్రంగి మేస్త్రీ నో తీసుకువస్తాను," అన్నాడు చిందు లేస్తూ.

ఆ ప్రక్కన నుంచున్న రిక్షా అతనితో, "ఎంత ఇవ్వ మంటావు?" అని అడిగాడు.

"మీకు తోచింది.." అంటుండగా, "ఈ పండగకు అల్లుడు వస్తున్నాడు అన్న దగ్గర నుండి ఏమీ తోచడం లేదయ్యా ఈ పిండి బుర్రలో..." అన్నాడు

"మీ వేళాకోళం ఆపండి. అదే చెప్పబోతున్నా అల్లుడు, అమ్మాయి రాకూడదని మీరు కోరుకుంటున్నారుగా ఏ తథాస్తు దేవతలో విని ఉంటారు.. గ్రీన్ కార్డు రాకుండానే అల్లుడుగారి ఉద్యోగం అర్జెంటుగా మారాల్సి వచ్చిందిట. ఇంకో ఐదేళ్ల వరకూ మళ్లీ ఇండియా రావడం కుదరదుట. బహుశా మనల్నే వచ్చే ఏడాది తీసుకెడతామని చెప్పింది,'' అంటూ విసుగుతో లోపలకు నడిచింది.

"ఏంటి? ఇంతా కష్టపడిందంతా వృధాయేనా? అయితే?" అన్నాడు. ఎంతైనా నీలకంఠానికి లోపల ప్రేమ లేకపోలేదు. మళ్లీ అమ్మాయి, అల్లుడు రావడం లేదన్న వార్తతో లోపల గుబులు మొదలయ్యింది. అటు రిక్షా అతన్ని చూసాడు. అతను ఇదంతా గమనిస్తూ అక్కడే వేచి ఉన్నాడు.

"మీ ఇంటికి పండక్కి ఎవరైనా వస్తున్నారా?" అని రిక్షా అతడిని అడిగాడు.

"ప్రతీ పండక్కి మా అబ్బాయి కోడలు రావాల్సిందే బాబు గారు, నాలుగు రకాల వంటలు చేసుకోవాల్సిందే," అన్నాడు

తన జేబులో నుండి ఐదు వందలు తీసి సంతోషంగా ఆ రిక్షా అతనికి ఇస్తూ, "మీరైనా అందరూ కలిసి చేసుకుంటున్నారు కదా! ఇది ఉంచు... దీపావళి పండగ ఓ వారం ముందు వచ్చి కనపడు... మీ అక్కయ్యగారు చేసే బోలెడు పిండివంటలు కొరియర్‌లో అమెరికా పంపాల్సి వస్తుంది. ఈ కాలంలో తరువాత రోజే చేరే కొరియర్లు ఉండే ఉంటాయి," అంటూ రిక్షా అతడ్ని సాగనంపాడు నీలకంఠం. ❃



# జయహో తెలుగుభాష

డా॥ పోల. సాయిజ్యోతి

జయహో తెలుగుభాష
జయహో జయహో తెలుగుభాష
జయ జయహో జయహో అమ్మ భాష ॥జయహో॥

ఉత్పలమాలతో ఊహలు పంచుకొని
చంపకములతో మాలలు కట్టి
ఉపమ, ఉత్ప్రేక్షలతో వర్ణించి
సంధులు, సమాసాలతో
సరాగాలు పలికిస్తూ
తెలుగుభాషకి నిత్యం పాదాభిషేకం చేద్దాం ॥జయహో॥

కందంతో కమ్మని విందులు చేసి
తరువోజతో తాంబూలమేసి
ఆటవెలదితో ఆనందంగా ఆటలు ఆడుకుని
తేటగీతితో ముచ్చట్లాడుకొని
సీసంతో శ్రీరంగని సేవిస్తూ
తెలుగుభాషకి నిత్యం పద్యాభిషేకం చేద్దాం ॥జయహో॥

చమత్కారమూ, వ్యంగ్యాస్త్రాలతో
అబ్బురపరిచే నానుడులతో
తెలుగువారికే సొంతమైన పద్యాలు
అలంకారాలే పద్యానికి ఆభరణాలుగా
ద్వంద్వార్థాలతో పరిహాసాలను కురిపించేలా
మన తెలుగుభాషకి క్షీరాభిషేకం చేద్దాం ॥జయహో॥

'అ'అంటే అనురాగమని
'ఆ' అంటే ఆప్యాయతని
'ఇ' అంటే ఇవ్వమని
విడమర్చి చెప్పేది మన తెలుగుభాష

జయహో తెలుగుభాషకి
ఇదే నా కవితాభిషేకం
జయహో తెలుగుభాషకి
ఇదే నా అక్షరాభిషేకం ॥జయహో॥



# A Journey with COVID-19 Reaching a point of Nirvana

*Anuradha Bhupatiraju*

Life was halted. At the outset in March 2020, we were first informed that our paediatric intensive care unit (ICU), that serves the sickest children, would be transformed into an adult ICU. Suddenly, childcare specialist nurses and doctors were assigned to adult care with one day's notice. Unprepared for this unfamiliar territory, we were in panic with fear and anxiety. At the same time we were aware of our responsibility for the national health COVID-19 is an existential crisis for humans, and we as healthcare professionals would undertake this battle.

By then I was working as Deputy Matron responsible for day to day operations. My immediate tasks were to prepare our staff to accept the reality of working in an unfamiliar setting, risking their lives to save others. We successfully motivated our team to start working with adult patients. Some staff and management came forward and acted as role models. Next challenge was identifying staff who had underlying health issues, e.g. pregnancy, asthma, so we could exclude them from working with COVID-19 patients.

The worst crisis we dealt with on a daily basis was the insufficient of supply of personal protective equipment (PPE). The struggle of wearing PPE felt nothing less than sweltering under the sun while waging war against an enemy force.

On a personal level, my daughter who works in the same hospital was redeployed from her PhD study to clinical duties and was given one day training. WE both worried about my husband and son becoming exposed to virus.

As a leadership team, we worked 70 hours per week - through weekends, behind the scenes, attending meetings with management, coordinating and counselling paediatric nurses to work with adults. Organising short training sessions, managing PPE and drug requirements, as well as updating and liaising with families to see their loved ones via FaceTime, were our main tasks.

Our hospital is known for its high survival rates for cardiac patients due to our highly specialised staff and technologies. Together, we have survived this critical period of the pandemic, and now we are at the end of two long waves. I am genuinely so proud of all we have accomplished as a whole team at Royal Brompton Hospital.

This COVID-19 journey has not been easy for me. Everyone in my social circle has lost loved ones. It was sad that one was unable to travel and see one's own family members depart during these times; I could not be with my beloved brother when he passed away in India.

The families of patients were extremely worried and yet unable to visit their beloved, who were on lifesaving treatment. Families couldn't say proper goodbyes to their loved ones breathing their last breath, instead had to use smart phones. This was heart wrenching to watch.

27/07/2020 Diary entry: "I was in-charge of adult Intensive Care Unit. Heart breaking incident happened on shift. One of our Patient "X" died today - His mum died one week prior to his death, his first unborn child died with tremendous stress for the wife.

Our patient's demise was so peaceful. I said a prayer for him, his beautiful wife (pictured by his bedside), and their unborn child.

Loss of three generations in one family! I have to be strong to support his family spread across three

continents. They requested me to chant their religion's hymn as last rites while I was praying in the presence several extended families from London, India and Australia.

These families were so grateful for my presence and prayers. They sent a special message,"it means a lot" to show their gratitude for my input. This incident changed my worldly perception towards life and death. I became even more philosophical about relationships and my existence. I experienced a feeling of Nirvana."

Following this incident, I received several positive messages from this family and colleagues regarding my input for this particular patient's journey. One of our hospital's Consultant sent me the following message:

"Thank you dear Anu, you have been incredibly brave during this difficult time. When I received the information about this sad news, I heard you were there." This reminded me there is a reason for everyone, and everyone is a reason.

We have had several happy outcomes too when patients recovered from lifesaving treatments and were discharged home. We received bundle of joyful messages with lots of gratitude from several families.

Surviving each day was no less than a victory for each one of us, be it a frontline worker or a team leader. Everyone contributed in a huge way to fight this challenge. These uncertain times have reflected upon and reinforced the importance of healthcare in today's world.

I feel so proud to work with every single member of our wonderful Brompton team of doctors, surgeons, nurses, physiotherapists, perfusionists, pharmacists, biomedical engineers, laboratory staff, non-clinical staff and especially the cleaners, who played a key role in preventing cross infection in the hospital with their rigorous and repeated special cleaning regimes day and night.

It has been an incredible journey with rich experiences, that have absolutely influenced my life. My colleagues and the whole NHS are united in a collective spirit.

I'll never forget the support and kindness expressed by the public to the NHS.

Please stay safe until we come out of this crisis. We are not out of the woods yet, so please take care.

Lastly I pay my respects and tribute to the people who've lost their lives. ❃



# కోవిడ్యుక్త ధర్మం

డా॥ మూర్తి జొన్నలగెడ్డ

ఊరు కాని ఊరు లోన
అపరిచితుల సేవలోన
అద్వితీయ తెలుగు సేన
ఆక్రందపు అంతరాన

అదురు బెదురు లేక నేను
అదను చూచి పలికినాను
కోవిడుకో వేడి కోలు
నువ్వెళ్ళిక వీడుకోలు

లేకుంటేమరి సవాలు
నీకుండదు ఆనవాలు
నువ్వొచ్చింది ఎట్నుంచైనా
నిన్నధోగతి పట్టించైనా!

దూర దూరముగ తొలగి నిలిచి
చేతులెప్పుడు కడిగి కడిగి

మూతులెన్నడు తొడుగు తొడిగి
అలుపు సొలుపు మాట మరచి

మా సేన లెల్లరు సర్వ సిద్ధం
దుర్బల నిర్బల వయో వృద్ధుల
దీర్ఘ వ్యాధి బాధా గ్రస్థుల
మట్టు పెట్టుట అధర్మ యుద్ధం

నీ గెలుపు నాకు వీర స్వరం
నే గెల్చి చూపెద నీకు నరకం
విజయమో వీర స్వరమో
వైరస్సో వేరు కష్టమో

గెలిచి నిల్చిన భావి పర్వం
తోక ముడిచిన కాల గర్భం
ఓ వైరీ నీకిది నమస్కార బాణం
నే గెల్చెద నా జనుల ప్రాణం

# 'కిరణ్ ప్రభ' - వారి సాహిత్యసేవ

డా॥ కె.వి. రమణరావు

'ఎవడు బతికేడు మూడు యాభైలు' అన్నాడు శ్రీశ్రీ. ఎప్పుడైనా ఏ మనిషైనా రెండుమూడు తరాల కాలంలో మాత్రమే జీవించ గలడు. మనుషులు సృష్టించిన నాగరికత మాత్రం ఒక తరం నుంచి మరొక తరానికి నిరంతరంగా ముందుకు వెళ్తూంటుంది.

కొందరు అనేక కష్టనష్టాలకోర్చి నాగరికత ముందడుగేయ డానికి అవసరమయ్యే గొప్ప పనులు తమ జీవితకాలంలో చేస్తూం టారు. అలాంటివారి ఆలోచనలను, శ్రమను గురించి తెలుసు కోవడం, గుర్తించడం ప్రతి కొత్తతరానికీ అవసరం, బాధ్యత కూడా.

ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు మౌఖికంగా, చరిత్ర పుస్తకాలు, స్వీయచరిత్రల్లాంటి వాటి ద్వారా తెలుసుకుంటాము. ఈ తరంలో కొత్తగా అంతర్జాలపు వ్యాసాలు, పత్రికలు, వీడియోలు, ఆడియోలు మొదలైన ఆధునిక రూపాల్లో కూడా ఈ సమాచారం వెలువడుతోంది.

ఎప్పటినుంచో వున్న సాహిత్యం, మొన్నటి తరం నుంచి వచ్చిన సినిమా రెండూ ఎప్పటికప్పుడు సమాజాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా అందులో కొన్ని మైలురాళ్లుగా నిలిచి పోయాయి. ఇప్పటికి ఒకటి రెండు తరాలకింద వచ్చిన సాహితీ రూపాలు, సినిమాలు వాటి వెనకవున్న మనుషులు, వారి ఆశయాలు, మానసిక శారీరక శ్రమ గురించి తెలుసుకోవడం ఆసక్తిదాయకమేకాక ఉపయోగకరం, స్ఫూర్తిదాయకం కూడా.



అలా తెలుసుకోవాలన్న ఆసక్తిగలవారికి 'యూ ట్యూబ్'లో 'కిరణ్ ప్రభ' ఆడియో టాక్స్ ఒక గొప్ప రిపాజిటరి. స్మార్ట్ ఫోన్లున్న ఈ కాలంలో ఒక పెద్ద ఓపెన్ సోర్స్. ఇవి విన సొంపుగా తయారుచెయ్యడంలో ఆయన అనన్యసామాన్యమైన తపనను, ప్రతిభను అంతకుమించిన కృషిని కనబర్చారు.

నిన్న మొన్నటి తరాల ముఖ్యమైన సినిమాలను, వాటి వెనుక గల వ్యక్తులను, సమాజాన్ని ప్రభావితం చేసిన సాహితీవేత్తలను, ఇతరులను కొన్ని వందల సంఖ్యలో ఎంచుకుని వాటిని/వారిని గురించి విస్తృతమైన సమాచారాన్ని సేకరించి, ఆడియో టాక్స్‌గా రూపొందించి అందరికీ అందుబాటులో పెట్టారు. ఆయన ప్రసంగాలను వేలాదిమంది విన్నారు, వింటున్నారు.

ఈ ప్రసంగాలను ఆయన 'బే ఏరియా రేడియో', అంతర్జాల 'టోరి' రేడియో, 'కౌముది ఆడియో టాక్స్' (యూ ట్యూబ్) ల ద్వారా 2011 నుంచి వెలువరిస్తున్నారు. ఇవన్నీ ఇప్పుడు అందరికీ అందు బాటులో యూ ట్యూబ్‌లో లభిస్తున్నాయి.

కిరణ్ ప్రభ ఇవన్నీ లాభాపేక్షలేని ఒక సేవాభావంతోనే చేశా రంటే ఆశ్చర్యం కలుగకమానదు. ఆయన ప్రసంగాల వివరాల్లోకెళ్లే ముందు ఆయన గురించి పరిచయమాత్రంగా నాలుగు మాటలు.

ప్రస్తుతం అమెరికాలో, కాలిఫోర్నియా రాష్ట్రంలోని శాన్ ఫ్రాన్సిస్కో దగ్గర్లో ఉన్న డబ్లిన్‌లో నివాసముంటూ, ఒక సాఫ్ట్‌వేర్ కంపెనిలో మేనేజర్‌గా పనిచేస్తున్న కిరణ్ ప్రభ కృష్ణాజిల్లాలో అతి సామాన్య రైతుకుటుంబంలో పుట్టారు. ఆ జిల్లాలోని శ్రీకాకుళం గ్రామందగ్గరి పాపవినాశం వారి స్వంతవూరు.

వారి చదువు ఆవూరి చుట్టుపక్కల, బందరులో, ఆ తరువాత ఆంధ్ర విశ్వవిద్యా లయంలోనూ జరిగింది. ఎలెక్ట్రానిక్స్‌లో ఎమ్మెస్సీ చేశాక ఆయన కొన్నేళ్లు హైదరా బాదులో ఈసిఐఎల్‌లో పనిచేసి ఆ తరువాత అమెరికా వెళ్లి తదుపరి అక్కడే స్థిరపడ్డారు.

చిన్నప్పటినుంచే సాహిత్యం మీద ఆసక్తి వున్న కిరణ్ ప్రభ విద్యార్థి దశనుంచే కవిత్వం రాశారు. ఆయన వివిధ ఫోటోల మీద రాసిన కవితలు కొన్నేళ్లపాటు 'పల్లకి' వారపత్రికలో ప్రచురింపబడి ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.

ప్రస్తుతం ఆయన ఆడియో ప్రసంగాలు ఇవ్వడమేకాక 2007 నుంచి నిరంతరాయం

గా, స్వంతంగా 'కౌముది' అనే ప్రాచుర్యంగల వెబ్ పత్రికను విశేషరీతిలో నడుపుతున్నారు.

ఆయన ఆడియో టాక్స్ రెండుమూడు తరాలను కవర్ చేస్తూ విస్తృతమైన రేంజ్‌లో ఉంటాయి. క్లుప్తంగా చెప్పాలంటే 'స్వర్గసీమ' నుంచి 'బాషా' వరకు కొన్ని పదులసంఖ్యలో సినిమాలు, బి.యెన్. రెడ్డి నుంచి దాసరి నారాయణరావు వరకు, బళ్లారి రాఘవ నుంచి చిరంజీవి వరకు, కన్నాంబ నుంచి సిల్క్ స్మిత వరకు, సముద్రాల నుంచి సిరివెన్నెల వరకు ఇలా చాలామంది డైరెక్టర్లు, నిర్మాతలు, నటులు, నటీమణులు, రచయితలు, సంగీత దర్శకుల మీద ప్రసంగాలు ఉన్నాయి.

'మహానటి' సినిమా తీయడానికి కలిగిన ప్రేరణల్లో సావిత్రి గారి మీద వీరి ఆడియో టాక్ కూడా ఒకటని అంటారు.

తెలుగు సినిమా ఒకటే కాదు హిందీ, ఇంగ్లీష్ సినిమాలపైన, ఆ రంగాలకు సంబంధించిన అమితాబ్‌బచ్చన్, చార్లీచాప్లిన్, సూపర్ మ్యాన్ క్రిస్టఫర్ రీవ్, సత్యజిత్ రే లాంటి అనేక ప్రముఖ వ్యక్తుల పైన కూడా టాక్స్ ఉన్నాయి.

సాహిత్యరంగానికొస్తే గురజాడ, విశ్వనాథ సత్యనారాయణ, జాషువా, చలం లాంటి అనేకమంది ప్రసిద్ధ రచయితల మీద, వారి రచనలమీద ప్రసంగాలు ఉన్నాయి. ఇవేకాక మనకు తెలిసిన, అంతగా తెలియని చాలామంది స్వాతంత్ర్య సమరయోధుల మీద ఆయన ప్రసంగించారు. ప్రధాని మోడీలాంటి ప్రస్తుత రాజకీయ నాయకుల గురించి కూడా ఆయన చెప్పారు.

అంతేకాక దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, కోడి రామ్మూర్తి, సి.పి. బ్రౌన్, పింగళి వెంకయ్య, యెల్లాప్రగడ సుబ్బారావు, కైలాస్ ఖేర్, హాల్డేన్, మేరీ క్యూరి, మొయినుద్దీన్, సి.కె. నాయుడు, నోబెల్, ఆనంది బాయి, నాజర్, ఆస్కార్ వైల్డ్‌లాంటి విభిన్న రంగాలకు చెందిన ప్రసిద్ధుల గురించి కూడా ప్రసంగాలున్నాయి.

ఒక్కమాటలో చెప్పాలంటే ఈనాటి యువతీయువకులు తెలుసుకోవాల్సిన దాదాపు అన్ని రంగాలకు చెందిన గొప్పవాళ్ల గురించి ఈ ప్రసంగాలు తెలియబరుస్తాయి. కొందరి గురించి పరిచయ మాత్రంగా ఉంటే మరికొందరి విషయంలో సుధీర్ఘంగా ఉంటాయి.

సంఖ్యాపరంగా చూస్తే మొత్తంగా దాదాపు ఎనిమిదివందల రికార్డింగ్స్ ఉన్నాయి. అందులో జీవితచరిత్రలే 350 వరకు ఉంటాయి. కొందరి మీద అరగంట నుంచి గంట వరకు ఒక ప్రసంగమే ఉంటే మరికొందరి మీద కొన్ని గంటలపాటు సీరియల్ భాగాలుగా విభజించి అనేక ప్రసంగాలు చేశారు.

ఉదాహరణకు రచయిత చలం జీవితం 22 ప్రసంగాల నిడివి వుంది. ఇది అన్నిటికంటే ఎక్కువ. మిగతావాళ్లకొస్తే అమితాబ్ బచ్చన్ మీద 16 భాగాలు, బి నాగిరెడ్డి (9 భాగాలు), కార్ల్ మార్క్స్ (8), చాప్లిన్ (8), భానుమతి (7), హీరో క్రిష్ణ (5), సుభాష్‌చంద్ర బోస్ (5), సత్యజిత్ రే (5), వేయిపడగలు (10), షోలే మీద ఆరు, ఇలా వుంటాయి.

ఒకే ప్రసంగమున్నా, చాలా భాగాలుగా ఉన్నా చెపుతున్న దాంట్లో చక్కటి కంటిన్యూటి ఉంటుంది. మనం అన్ని భాగాలూ




ఒకేసారి వినకపోయినా ప్రతిభాగంలోనూ మొదట్లో కొద్దిసేపు రీక్యాప్ ఉంటుంది కాబట్టి ఏ ఇబ్బంది ఉండదు.

ఈ ప్రసంగాలలో ఆయా సినిమాలకు, వ్యక్తులకు, రచనలకు సంబంధించి దాదాపుగా శ్రోతలకు అవసరమయ్యే అన్ని విషయాలూ కిరణ్ ప్రభగారు ఒక క్రమపద్ధతిలో చెప్తారు. ఒక్కో ప్రసంగం నిడివి అరగంట నుంచి గంట పైవరకు ఉంటుంది. ఆయన సేకరించిన సమాచారాన్ని చూసి మనకు ఆశ్చర్యమౌతుంది.

ఈ సమాచారమంతా ఈనాటిది కాదు, ఎప్పటిదో. ఒకేచోట దొరకదు. చాలాచోట్ల నుంచి ముక్కలుగా సేకరించాల్సి వుంటుంది. సేకరించిన సమాచారంలో అంతా పనికిరాకపోవచ్చు. ఎడిట్ చేసు కుని ఒక క్రమపద్ధతిలో అమర్చుకోవాలి. మధ్యలోని గ్యాప్స్‌ని మళ్లీ సేకరించి పూరించుకోవాలి.

ఇంత బృహద్ ప్రయత్నాన్ని చాలావరకు శ్రీ కిరణ్ ప్రభగారు, వారి శ్రీమతి కాంతి కిరణ్‌గారు ఇద్దరే చేస్తారంటే అది నమ్మశక్యం కాని నిజం. గంట ప్రసంగానికి 6 నుంచి 8 గంటల శ్రమ ఉంటుం దని ఆయన అంటారు.

ప్రతి ప్రసంగానికి ఒక పూర్వరంగం, మొదలు, క్రమంగా ఏం జరిగింది, చివరన ఏమైంది ఇవన్నీ కారణాలతో సహా ఉంటాయి. ఐతే వీలైనంతవరకు ఆయన తన స్వంత లేదా ఇతరుల దృష్టితో కాకుండా ఆబ్జెక్టివ్‌గా విషయాన్ని చెప్పడంవల్ల శ్రోతలకు ఒక మంచి ఫీల్ గుడ్ అనుభూతి కలుగుతుంది. మనకు ముందే వారిగురించి తెలిసి, మన అభిప్రాయం మనకున్నా కూడా ఒక సహానుభూతి కలుగుతుంది.

ఒక ప్రదేశంలో వందేళ్లనాటి పరిస్థితులు, అలవాట్లు, సంప్ర దాయాలు, అప్పటి ఆదాయాలు, వస్తువుల రేట్లు, అప్పుడు జరిగిన సంఘటనలు, వ్యక్తిత్వాలు, వాటిమధ్య ఘర్షణలు అన్నీ అలవోకగా సందర్భాన్నిబట్టి ప్రసంగంలో వస్తూ వుంటాయి. మనం ఆరోజుల్లోకి వెళ్లిపోతాం. రూమర్లు, వక్రీకరణలు, వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రయత్నాలు ఇలాంటివేవీ ఆ ప్రసంగాలలో ఉండవు.

ఇక చెప్పే విధానానికొస్తే వినడానికి ప్రతి ఆడియోటాక్ ఒక ఆహ్లాదకరమైన కథ విన్నట్టుగా ఉంటుంది. ఆయన గొంతు మెటాలిక్‌గా, అవసరమైన చోట్ల కావలసిన విరుపులతో ఉండి, ఉచ్చారణ స్పష్టంగా ఉంటుంది. చెప్పే విధానం ఒక ఉపన్యాసంలా కాకుండా ఒక మిత్రుడు పార్కులో ప్రశాంతంగా ఎప్పుడో జరిగిన విషయాన్ని మనతో స్నేహపూర్వకంగా ముఖాముఖిగా చెప్పినట్టుగా ఆసక్తికరంగా అనిపిస్తుందంటే అతిశయోక్తి కాదు.

అంత కష్టపడి విషయసేకరణ చేసి, ఎంతో సమయాన్ని వెచ్చించి తన ప్రసంగ పాఠాలను తయారుచేసుకుని స్టూడియోకెళ్లి టాక్స్ ఇవ్వడానికి ప్రధాన కారణం, 'అవన్నీ తనకెంతో స్ఫూర్తిదాయకంగా ఉండడమే' అని ఆయన అంటారు.

ఆయా వ్యక్తులు ఎంతో తపించి, ఎన్నో తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొని ఆ గొప్ప పనులు చేసినప్పుడు తను వాళ్ల గురించి సమాచారం సేకరించి లోకానికి తెలియజేయడం పెద్ద విషయమేమీకాదని, పైగా అవి విని ఇంకా ఎంతోమంది స్ఫూర్తి పొందే అవకాశం ఉండడమనేది తనకు ప్రోత్సాహాన్నిస్తూందని అభిప్రాయపడతారు.

ఆయన అనుకున్నట్టుగానే శ్రోతలు ఆయన కొన్ని రేడియో టాక్స్ మధ్యలో ఫోన్లు చేసి అయన్ని అభినందిస్తూ, తాము ఎలా స్ఫూర్తిపొందామో చెపుతూంటారు. ఒక్కోసారి ఒక వ్యక్తి గురించి ప్రసంగిస్తున్నప్పుడు ఆవ్యక్తి దగ్గరిబంధువులు ఫోన్‌చేసి తమ అనందాశ్చర్యాలను వెలిబుచ్చుతూ, ఒకట్రెండు స్వీయ అనుభవాలను శ్రోతలతో పంచుకుంటారు.

ఆయన ప్రసంగాలు విన్నప్పుడు మనక్కూడా మనం అభిమానించే వాళ్లు, సినిమాలు, పుస్తకాల గురించి, ఇంకా తెలుసుకోవాల్సిన వాళ్ల గురించి, ఈయన ప్రసంగాలు తయారుచేసి వినిపిస్తే బావుంటుందని అనిపిస్తుంది. పైగా ఇవన్నీ ఏ శ్రమా లేకుండా ఉదయపు లేదా సాయంకాలపు నడకలోనో, డ్రైవింగ్‌లోనో, వెయిట్ చేస్తున్నప్పుడో ఆసక్తిగా వినచ్చుకదా.

ఏది ఏమైనా ఈ మంచి ప్రసంగాలు వినిపిస్తున్న కిరణ్ ప్రభ గారికి, వారి వెనక ఉండి తత్సమానంగా కృషి చేస్తున్న వారి శ్రీమతి గారికి ఈ పత్రికాముఖంగా బహు ధన్యవాదాలు. ఆయన ఇంకా చాలాకాలంపాటు తన ప్రవృత్తికి ఇష్టమైన ఇలాంటి కార్యక్రమాలు చేసి శ్రోతలను అలరిస్తూనే ఉండాలని ఆశిద్దాం.

ఎవరైనా యూ ట్యూబ్ కెళ్లి 'కిరణ్ ప్రభ ఆడియో టాక్స్' అని టైప్ చేస్తే చాలు ఆయన ఆడియో ప్రసంగాలు వస్తాయి. తమకు కావలసిన ప్రసంగాన్ని వినాలనుకుంటే 'కిరణ్ ప్రభ' అని టైప్ చేసి పక్కన ప్రసంగం పేరు టైప్ చేస్తే అదే వస్తుంది. ఆయన ప్రసంగాల యూట్యూబ్ లింక్ ఇది:

కిరణ్ ప్రభ లేదా కిరణ్ ప్రభ ఆడియో టాక్స్ క్లిక్ చేయండి.

ఆయన ప్రసంగాల పట్టిక, లింకులతో సహా ఇక్కడ చూడచ్చు http://koumudi.net/talkshows/index.htm లేదా Koumudi App for iPhones, Podcasts in Spotify, iTunes and Google Music ద్వారా కూడా వినవచ్చు.

*డా॥ కే.వి.ఆర్. రావు. ప్రభుత్వ డిగ్రీకాలేజీలో ప్రిన్సిపల్‌గా రిటైరయ్యారు. రచయిత, కవి. విమర్శకుడు*



# పరమేశ్వరా!

**వై. విద్యాసాగర్**

ఓం నమశ్శివాయ

పంచాక్షరి మంత్రముచే
పరవశించే ఓ పరమేశ్వరా
పంచభూతముల శాసించే
పరమ శివుడవు నీవయ్యా

మానవదేహమే దేవాలయం
ప్రాణము నీవై జీవుడు నేనై
నా సర్వం నీకే అర్పింతునయ్యా
సదాశివుడిగా స్మరింతునయ్యా

శివతత్వం తెలుసుకొంటిని
సత్యం... శివం... సుందరం
అంతా శివుడిగా భావింతునయా
నీవే శివుడిగా తరింతునయా

శివ జ్ఞానమే బ్రహ్మజ్ఞానము
త్రినేత్రమే జ్ఞాననేత్రము
నాగాభరణా ఈశ్వరా
అర్ధనారీశ్వరా మృత్యుంజయా

తలపై గంగతో నెలవంకతో
త్రిశూలంతో ప్రకాశించే
ఆదిదేవుడవు రుద్రుడవు
సకల భక్తుల రక్షకుడవు

గిరీశా హరా శంకరా
మహదేవా చంద్రశేఖరా
ఉమా మహేశ్వర నటరాజా
వీరభద్రా కైలాసపతీ
ఓ మహేశ్వర ఓం పరమేశ్వరా

ఓం నమశ్శివాయ



# తెలుగు యూత్ అసోసియేషన్ బ్రిటిష్ తెలుగు యువతకు తొలి వేదిక

బి. రామానాయుడు

**నాంది (Prologue)**

దాదాపు 6 సంవత్సరాలనాడు (2015) ఇక్కడే పుట్టి పెరుగుతున్న తొలితరం బ్రిటిష్ తెలుగు యువతకు వేదికగా 50 మంది బ్రిటిష్ తెలుగు యువతతో వాట్సాప్ గ్రూపు తాల్ నాయకులు శ్రీమతి నిర్మల ధవళ, శ్రీమతి భారతి కందుకూరిగారి పర్యవేక్షణలో మొదలయింది. ఆలా మొదలైన ప్రయత్నం 19 నవంబర్ 2019 నాటికీ బ్రిటిష్ తెలుగు యువతకు ప్రాతినిధ్యం వహించే ఒక స్వతంత్ర వేదిక ఏర్పాటుకు మార్గం వేసింది. ఇక్కడ పుట్టిన తొలితరం బ్రిటిష్ తెలుగు యువతకు ఏర్పడిన తొలి వేదిక ఇది.

తాల్ దశాబ్ద ఉత్సవం సందర్భంగా ఏర్పడిన సీపీ బ్రౌన్ ట్రస్ట్ కార్యక్రమంలో తెలుగు యూత్‌ని ఏర్పాటుచేసే ప్రయత్నంలో ఉన్నామని తాల్ ప్రకటించింది. దీనికి కొద్ది సంవత్సరాల ముందే మన లక్ష్యాలలో ఒకటైన తెలుగు కల్చరల్ సెంటర్స్ ఏర్పాటుకి నాయకత్వం వహించారు. 2010 మార్చ్‌లో వెస్ట్ లండన్‌లో, అక్టోబర్‌లో ఈస్ట్ లండన్‌లో ఇవి ప్రారంభమయ్యాయి. ఈ దేశానికొచ్చిన మొదటి తరాలు, ఇక్కడ పుట్టి పెరిగే తరవాత తరాల సాంస్కృతిక, సాంఘిక అవసరాల కోసం అలోచించి ఏర్పరిచిన తొలి వేదిక. అనేక కుటుంబాల, వాలంటీర్స్, ట్రస్టీల నిస్వార్థ కృషితో, దాతల సహాయంతో తాల్ ఈ చారిత్రిక మైలు రాళ్లు వేసుకుంటూ వచ్చింది. దీనికి ముందుగా ఏర్పడి దీర్ఘకాలం నడిచిన తెలుగు సంస్థ ఆంధ్ర అసోసియేషన్. తాల్‌కొచ్చిన గొప్ప గుర్తింపు ఆంధ్ర అసోసియేషన్ తాల్‌ని తమ వారసత్వ సంస్థగా గుర్తించడం. 2000 సంవత్సరానికి అటుఇటుగా వచ్చిన తెలుగువారికి వేదికగా ఏర్పడిందే తాల్. తాల్ ముందు వారి కృషిని, తరవాత ఏర్పడిన ETA వారి కృషిని కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం మన బాధ్యత.

16 సంవత్సరాలుగా తెలుగు కమ్యూనిటీ సర్వీస్‌లో నిరాఘాటంగా కొనసాగడానికి వెనుక ఉన్న బలం ఏమిటీ? ఒక్క మాటలో చెప్పాలంటే ఒకరికొకరు తెలియకపోయినా లండన్, దాని చుట్టుపక్కల ఉన్న తెలుగు కమ్యూనిటీ అవసరాల కోసం ఏదయినా చేద్దా మన్న నిస్వార్థంతో కూడిన ఆలోచనతో aacidentalగా కలిసిన కొన్ని మిత్రబృందాల ఆచరణ. అదే భావసారూప్యతతో తదనంతరం కలిసిన మరికొన్ని మిత్ర బృందాలు, కుటుంబాలు.

తాల్ ఏర్పాటులో భాగస్వాములైన వారిలో అత్యధికులు నిస్వార్థంతో పనిచేసారు. సంస్థ ఏర్పడినప్పుడు నవ యువకులుగా ఉన్నవారు దాదాపు అందరూ ఈ ప్రయాణంలో కొనసాగుతున్నారు. వారిలో కొందరు ట్రస్టీలుగా, ఛైర్మన్స్‌గా పనిచేసారు. ఇప్పుడు మూడో తరం నాయకత్వ స్థానాలలో ఉన్నారు. ఏమిటీ దీనివెనుక ఉన్న రహస్యం. ప్రస్తుతానికి యూరోప్‌లోని తెలుగు సంస్థలలో TAL కార్యక్రమాల సంఖ్య, విస్తృతి, లోతు, అంకిత, సేవభావాలు, నిర్మాణబలం రీత్యా ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని భావిస్తాను. దానికి కారణం ప్రధానంగా కార్యకర్తలు, సభ్యులు స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పే ప్రజాస్వామిక వాతావరణం. నాయకులు తమ పదవిని ఒక బాధ్యతగా చూడడం. విమర్శని వ్యక్తిగతంగా తీసుకోకపోవడం. నాయకులు వాలంటీర్స్‌గా ఉండడానికి ముందుకు రావడం. మిగతా తెలుగు సంస్థలతో పోటీ లేకపోవడం. వ్యక్తిగత ప్రయోజనం కంటే సంస్థ ప్రయోజనం ముఖ్యమని నమ్మడం. తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో లాబీయింగ్ కోసం, వ్యక్తిగతంగా హైలైట్ కావడానికి వేదికను ఉపయోగించుకునే వాళ్ల యెడల సభ్యులు అలెర్ట్‌గా ఉండడం. ముఖ్య విషయం కమ్యూనిటీ అవసరాలను గుర్తించి, వాటి కనుగుణ్యమైన వేదికలను, కార్యక్రమాలను రూపొందించి అమలుపరచడం. కమ్యూనిటీలోని కుటుంబాలతో నిరంతర సంభాషణ, సజీవ సంబంధాలు కలిగి ఉండడం, కష్టనష్టాలలో పరస్పర సహకారంతో కలెక్టివ్ స్పిరిట్‌తో పనిచేయడం (దీనినే గ్రాస్ రూట్ వర్క్ అంటారు) కీలకమైనది.

తెలుగు తత్వవేత్త ఒకరు 'comparison is misery for life' అని చెప్పినది వ్యక్తులకేకాదు సంస్థలకు కూడా వర్తిస్తుంది అనిపిస్తుంది. తాల్‌కి మొదటి నుండి మిగతా సంస్థలతో పోటీలేదు. మిగతా సంస్థలతో సుహృద్భావ, ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు ఉన్నాయి. ఎన్ని సంస్థలొస్తే అంత మన బలం పెరిగినట్లు అని, కొత్త సంస్థలకు ఎప్పుడూ ఆహ్వానం పలుకుతుంది తాల్.

లండన్ మేయర్ ఆఫీస్ నిర్వహించే దీపావళి కమిటీలో 10 సంవత్సరాలుగా నిర్వాహక సభ్యసంస్థలలో ఒకటిగా తాల్ ఉండ డానికి మించిన ఇంటెగ్రిటీ ఏముంటుంది. తాల్ ఎప్పుడూ పబ్లిక్ scrutinyకి భయపడదు. ఎందుకంటే తాల్ కార్యక్రమాలు, లెక్కలు, వివిధ సంస్థలతో సంబంధాలలో transparent గా ఉంటాయి.

**నేపథ్యం (Background)**

యువతీ యువకులు అప్పుడప్పుడు కలవడం, తాల్ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చేస్తూ ఉన్న క్రమంలో వారికొక ప్రత్యేక వేదిక అవసరం అని భావించారు. కమ్యూనిటీలో ఉన్న ఎక్కువమంది యువతను కలుపుకు రావడానికి వేదికను విస్తరించాలని భావించారు. అదే సందర్భంలో తెలుగు సినిమా నటుడు పవన్‌కళ్యాణ్‌గారు యూకే వస్తున్నారని తెలిసి తాల్ యూత్ వేదికను అధికారికంగా ఏర్పాటుకు అయనతో ప్రారంభించాలని భావించారు. ఇందులో పాల్గొనడానికి యూకేలో ఉన్న తెలుగు యువతను పాల్గొనమని ఆహ్వానించారు. దాదాపు 150మంది యువతీ యువకులు యూకేలో వివిధ ప్రాంతాల నుండి వచ్చి పాల్గొన్న ఆ సమావేశం గొప్ప ఉత్సహంతో జరిగింది. 18 నవంబర్ 2017నాడు తాల్ యువ సమ్మేళనాన్ని జయప్రదంగా నిర్వహించింది. 2018 తాల్ ఉగాది ఉత్సవంలో తాల్ యూత్ టీంని పరిచయం చేయడం జరిగింది.

ఈ క్రమంలో తాల్ యూత్ ఫోరమ్, యూకేలో ఉన్న తెలుగు యువతీ యువకుల వేదికగా రూపొందితే తెలుగు సమాజానికి ఉపయోగపడుతుందనే ఉదాత్త ఆలోచన చేసారు ట్రస్టీలు, సలహా దారులు, కార్యకర్తలు. అంటే కొత్త వేదిక తాల్‌కు అనుబంధంగా లేకుండా స్వతంత్రంగా నడుస్తుంది. దీనిపై చాలా తర్జనభర్జనలు జరిగాయి. వాదోపవాదాలు జరిగాయి. చైర్మన్ శ్రీధర్ సోమిశెట్టి నాయకత్వంలోని బోర్డు అఫ్ ట్రస్ట్ చర్చలను ప్రజాస్వామికంగా నడిపింది. ఇది సహనానికి పరీక్ష. తాల్ ప్రజాస్వామిక విలువలతో నడవడంలో ఎన్నో పరీక్షలు ఎదుర్కొంది, ఎన్నో పాఠాలు నేర్చుకుంది. గతంలో తాల్ పునరుద్ధరించి నిర్వహించిన సిపి బ్రౌన్ సమాధిని తెలుగు సమాజానికి అంకితం ఇవ్వాలనే నిర్ణయంలో కూడా ఇలానే చర్చలు జరిగాయి.

**తాల్ నిర్ణయం వెనుక ఉన్న కారణాలు**

ఇండియా నుండి వచ్చిన మొదటితరం బయటకు బ్రిటిష్ లాగ, మానసికంగా తెలుగువారిలా ఉంటే, ఇక్కడ పుట్టిపెరిగిన పిల్లలు దీనికి భిన్నంగా ఉంటారు. ఈ వాస్తవాన్ని గుర్తించడం ఒక ఎత్తయితే, దీనితో వ్యవహరించడం హింసాత్మకం అనిపిస్తుంది. ఎందుకంటే కుటుంబ వ్యవహారాలలో ప్రజాస్వామికంగా ఉండడం అనేది మనకు అలవాటు, అంతకుమించి తెలియని విషయం. ఇది పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎదుర్కొనే సంక్లిష్ట దశ. తాల్ కార్యక్రమాలు ఈ దశ నుండి కుటుంబాలను తక్కువ ఇబ్బందులతో దాటించడానికి రూపొందిస్తారు. నామమాత్రమైన తెలుగు సంస్కృతి లో ఉన్న పిల్లలకు వారి జీవితాన్ని నిర్దేశించే విషయాలు పూర్తి భిన్నమై నవి. వాళ్లు భౌతికంగా తెలుగుపిల్లలైనా మానసికంగా కొంత మాత్రమే తెలుగువాళ్లు. ఈ విషయాన్ని తాల్ ప్రారంభించేరోజు విడుదల చేసిన కరపత్రంలో చెప్పాము. రెండు, బ్రిటిష్ సామాజిక, సాంస్కృతిక, ఉద్యోగ రాజకీయ జీవితంలో పెన వేసుకుపోయిన బ్రిటిష్ తెలుగు యువత సామజిక దృష్టికోణం పూర్తి స్వతంత్రమైనది. వాళ్ల అవ సరాలు, లక్ష్యాలు వేరు. కాబట్టి వాళ్లు ఏర్పరుచుకునే వేదికను నడిపే అర్హతలు (నైపుణ్యాలు) మొదటి తరం వారికి ఉండవు. మూడు, తాల్ మన సాంస్కృతిక అవసరాల కోసం ఏర్పరచుకున్న చారిటీ కమిషన్ పరిధిలో పనిచేసే సంస్థ. యూత్ వేదికను తాల్ పరిధిలో ఉంచడం మన యువత భవిష్యత్తుకు మంచిది కాకపోవచ్చు. నాలుగు, వేదిక స్వతంత్రంగా ఉండబోతున్నప్పుడు దానిని యూకేలో ఉన్న అన్ని సంస్థలలో ఉన్న కుటుంబాలలో ఉన్న యువతను ఆహ్వానించే స్వతంత్ర వేదికగా ఉంటే అన్నివిధాలా మంచిది. ఆ రకంగా తాల్ మోటో Unite, Cherish & Share Telugu Culture అన్న ఆదర్శానికి అనుగుణంగా యూకేలో తెలుగు కుటుంబాలకు ఈ వేదిక ఏర్పాటు అర్థవంతమైన చర్య.

వేదిక ఏర్పాటులో భాగంగా యూకేలోని అన్ని తెలుగు సంస్థలతో తాల్ తన ఆలోచనలను పంచుకుంటూ 2019 జులైలో మెయిల్స్ పంపించడం జరిగింది. తమ సభ్యుల కుటుంబాలలో ఉన్న యువతను జరగబోయే సన్నాహక మీటింగ్‌కు పంపించమని కోరడం జరిగింది. ఈ సన్నాహక సమావేశం యువత ఆధ్వరంలో జరుగుతుందని తెలియజేశారు. అత్యంత పారదర్శకంగా జరిగిన సమావేశాలు బ్రిటిష్ తెలుగు యువత వేదికగా ఆవిర్భవించడం తాల్‌కి ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించే విషయం. దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయాలి.

అలా ఏర్పడిందే స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన తెలుగు యూత్ అసోసియేషన్ (TYA), యూకే. కార్యక్రమాలలో తన స్వతంత్రతని కాపాడుకుంటూ, లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని తాల్ ఆశిస్తుంది, ఆ వేదిక సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

ఈ సందర్భంగా తాల్ వాలంటీర్లు, గత, ప్రస్తుత ఛైర్మన్లు, ట్రస్టీలు, సలహాదారులు, సభ్యుల నిస్వార్థసేవలకు, షరతులు లేని మద్దతుకు తెలుగు కమ్యూనిటీ సర్వదా కృతజ్ఞతలతో ఉంటుందని నమ్ముతూ అందరికి ధన్యవాదాలు.



# ఆ రోజుల్లో...

మహేశ్వరీ గెంబలి

మా వారు, శ్రీ మన్మధరావుగారు లండన్ 1968లో వచ్చారు. కొన్ని నెలల్లో తిరిగి ఇండియా వచ్చేయాలని అనుకున్నారు. కానీ తర్వాత మనసు మార్చుకుని నన్ను, పిల్లలను  ఇక్కడికి రప్పించారు. నేను, 1969 సెప్టెంబర్‌లో, ముగ్గురు పిల్లలు, మురళి, రాధ, వళిలతో ఇంగ్లండ్ వచ్చాను. ఇద్దరు పెద్ద అబ్బాయిలు- రాముడు, చందులను ఇండియాలో విడిచి వచ్చినందుకు బాధ, ఎప్పుడూ అలవాటు లేని విమాన ప్రయాణం... దిగులు దిగులుగా అనిపించినా హీత్రో ఎయిర్‌పోర్ట్‌లో మావారిని చూసేసరికి ప్రాణం లేచొచ్చింది.



మొదటి  ఆరు వారాలు ఒకరింట్లో పేయింగ్ గెస్ట్‌గా అతి కష్టంగా గడిపాము. ఆతర్వాత అనుకోకుండా అక్టోబర్‌లో మావారికి లండన్ నుండి సైంట్ ఆల్బన్స్‌కి ట్రాన్స్ఫర్ అయింది. అక్కడ ఇళ్ల రెంట్ చాలా ఎక్కువ కాబట్టి లూటన్‌లో ఒక గుజరాతి వాళ్ల ఇంటిలో రెండు గదులు తీసుకున్నాము. కిచెన్ బాత్‌రూము షేర్ చేసేవాళ్లం. చాలా తక్కువ సామానులు, గిన్నెలు వగయిరా చాలా తక్కువ డబ్బుతో వొచ్చేవి చూసి చూసి కొనుక్కున్నాము. ఆ సంవత్సరం అక్టోబర్‌లోనే చాలా స్నో పడింది. చలి భరించలేక కేటలాగ్‌లో నెల నెల వాయిదాల పద్ధతిలో కోట్లు, రగ్గులు, షూస్ తెప్పించుకున్నాము. ఆ స్నో, ఆ చలి, గాలులు అన్నీ అలవాటు లేనివే.  1970 మార్చ్ వరకూ అలాగే  చాలా కష్టంగా గడిపాము. ఆ తర్వాత తెలిసింది అసలు మార్టిగేజ్ కన్నా అద్దే ఎక్కువ అని.




ఒక చిన్న ఇల్లు కొనుక్కోవాలనే ఆలోచనతో మావారు వీకెండ్స్ కూడా పనిచేసి, ఆ డబ్బుతో 10 పర్సెంట్ డిపాజిట్ పెట్టి ఒక చిన్న రెండు బెడ్ రూముల ఇల్లు కొన్నాము. ఆ ఇంటికి వచ్చిన తర్వాత ఎంతో హాయిగా అనిపించింది. ఇక ఇండియాలో విడిచి వచ్చిన మా ఇద్దరు అబ్బాయిలను  కూడా తెప్పించుకున్నాము కాబట్టి చాలా  సంతోషంగా అనిపించింది. పిల్లల స్కూలు దగ్గర్లోనే ఉండేది. పిల్లల స్కూల్ దగ్గరే ఒక గుజరాతి ఆమెతో పరిచయం స్నేహంగా మారింది. మెల్లమెల్లగా ఈ దేశంలో జీవించడం అలవాటు కాసాగింది.

ఆ రోజుల్లో ఇప్పటిలాగా ఎక్కడబడితే అక్కడ ఇండియన్ షాపులు ఉండేవి కావు. వారానికోసారి పటేల్ అనే అతను వాన్‌లో ఇండియన్ దినుసులు, బియ్యం, కూరగాయలు వగైరా తెచ్చి ఇస్తుండేవారు. మరింకేమయినా కావాలంటే మనం లిస్ట్ ఇస్తే వొచ్చే వారం తెస్తుండేవారు.

అప్పటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకు హస్తిమశకాంతర భేదం అని చెప్పవచ్చు. ఇండియాకు ఫొన్ చేయాలంటే మూడు రోజుల ముందుగా కాల్ బుక్ చేయాలి. ఏ మధ్యరాత్రి కలుస్తుందో తెలియదు. ఒకవేళ కలిసినా అరిచీ అరిచీ చచ్చినా ఒక్క ముక్క కూడా వినిపించేది కాదు. నిమిషానికి మూడు పౌండ్లు చార్జ్ ఉండేది. ముచ్చటగా మూడు నిమిషాలు అరిచి ఫోన్ పెట్టేసే వాళ్లం. అందుకే అప్పుడు ఉత్తరాలే అధారం. అవి చక్కగా చేరితే కనీసం పదిరోజులు పట్టేవి. మన అదృష్టం బాగుంటే వారం రోజులకు చేరేవి. రోజూ ఉదయం పోస్ట్ కోసం వేయి కళ్లతో ఎదురు చూసేవాళ్లం. ఉత్తరం వచ్చిన రోజు పట్టపగ్గాలుండేవి కావు. ఉత్తరాలు ఏ కారణం చేతయినా లేట్ అయితే అంతులేని నిరాశకు లోనయ్యేవాళ్లం. వచ్చిన ఉత్తరాన్ని మాత్రం పదే పదే చదువుకుని నిద్రలో లేపి అడిగినా కంఠతా చెప్పేంత ఇదిగా మనసులో ప్రతి అక్షరం హత్తుకు పోయేంతగా చదువుకునే వాళ్లం. ఇప్పటికీ ఆ ఉత్తరాలు అలాగే దాచుకున్నాము.

అవి అంత అపురూపం మరి. ✽



# Sanskrit Influence on Modern Europe

*Dr. V. Bapuji Rao*

Europe's 'discovery' of Sanskrit: "The Sanskrit language, whatever be its antiquity, is a wonderful structure; more perfect than Greek, more copious than Latin, and more exquisitely refined than either..." (Sir William Jones, Supreme Court Judge of the British East India Company, 1786, Singer 1972, 29).

The European colonial mindset was one of discovery with the goal of ap-propriating the "discovery." One need not look hard to find vivid examples of this in the conquest of the Americas, Africa, and Asia. The "discovery" of Sanskrit and Sanskriti by European scholars followed this model quite well. European scholarship saw potential in the Sanskrit language not only for exploration on its own terms, but also to take back to Europe and use for imperial purposes.

There is a monument to Sir William Jones, the great eighteenth-century British Orientalist, in the chapel of University College, Oxford. This marble frieze shows Sir William sitting on a chair writing something down on a desk while three Indian traditional scholars squatting in front of him are either interpreting a text or contemplating or reflecting on some problem.

It is well known that for years Jones spent time with learned pandits in In-dia to take lessons in Sanskrit grammar, poetics, logic, jurisprudence, and metaphysics. He wrote letters home about how fascinating and yet how complex and demanding was his new learning of these old materials. But this sculpture shows quite realistically-the Brahmins sitting down below on the floor, slightly crouching and bare-bodied with no writing implements in their hands (for they knew by heart most of what they were teaching and did not need notes or printed texts.

In 19th century Europe, Sanskrit was held in great awe and respect, even while the natives of India were held in contempt or at best in a patronizing manner as children to be raised into their master's advanced "civilization."

In 1794 the first chair of Sanskrit in Europe was established in Copenha-gen. In 1808, Schlegel's university had replaced Hebrew and Arabic with Sanskrit. Sanskrit was introduced into every major European university be-tween 1800 and 1850 and overshadowed other classical languages which were often downsized to make way for Sanskrit positions. This frenzy may be compared with today's spread of computer science in higher education. The focus on Sanskrit replaced the earlier focus on Arabic/Persian as the source of intellectual thought.

As a part of this frenzy among Europe's leading thinkers, Sanskrit replaced Hebrew as the language deemed to belong to the ancestors of Europeans - eventually leading to the Aryanization of European identity, which in turn, led to the cataclysmic events of the following century.

Most of the famous European minds of the 19th century, by their own tes-timony, were either Sanskritists, or were greatly shaped by Sanskrit literature and thought by their own testimony. Professor Kapil Kapoor describes how Europeans have benefited from Sanskrit:

The founding of Sanskrit chairs in the first decade of the nineteenth centu-ry, Europe interacted with the Indian thought, particularly in philosophy, grammar, literary theory and literature, in a big way without abandoning its own powerful tradition. In the process, it created, as we have said a new discipline, Historical-Comparative Linguistics, produced a galaxy of think-ers - Schiller, Schelling. Schopenhauer. Nietzsche, Jakobson, Trubetzkoy and above all Saussure - and founded a revolutionary conceptual frame-work which was to influence the

European thought for the next century, Structuralism. (From "Eleven Objections to Sanskrit Literary Theory: A Rejoinder," by Kapil Kapoor, the expanded version of the lecture delivered at Dhvanyaloka on June 11, 2000. See the complete essay on-line at: http:// www.indianscience.org/essays/st es kapoo_eleven.shtml)

To this list of "revolutionary" European thinkers who benefited from San-skrit, one may add many more, such as Bopp, von Humboldt, Grassman, Schlegel, Max Muller, Voltaire and J. S. Mill, Max Mueller's very influen-tial book, "What India can teach us," gave a strong push for the European assimilation of Sanskrit thought. The French, ranging from Voltaire to Re-noir, and the British also learnt a great deal via the Germans. In the 19th century, there was also a shift away from the Enlightenment Project of "rea-son" as the pinnacle of man, and this was influenced by Sanskrit studies in Europe and eventually led to a departure from Aristotelian thought to struc-turalism. Many disciplines in Europe got a boost from the study of Sanskrit texts, including philosophy, linguistics, literature and mathematics.

One of the leading promoters of Aryan theories, Friedrich Max Muller (1823-1900) described the inception of his discipline as the starting point for a new science of human origins: Thanks to the discovery of the ancient language of India, Sanskrit as it is called... and thanks to the discovery of the close kinship between this language and the idioms of the principal rac-es of Europe, which was established by the genius of Schlegel, Humboldt, Bopp, and many others, a complete revolution has taken place in the meth-od of studying the world's primitive history (Olender, 7)

The central theme to this reinvention of European (read "Christian") narra-tive was of origins and, thus, implied destinies. Determining what language was spoken in the Garden of Eden was considered central to this. The new-ly discovered language of Sanskrit and its literature proved to be vast and erudite and the uncovered links between European language and Sanskrit excited the scholars and encouraged an assimilation of this most ancient and profound linguistic culture:

"The comparative study of languages was inspired by Renaissance debates over what language was spoken in the Garden of Eden. By the eighteenth century scholars were persuaded that European languages shared a common ancestor. With the adoption of positivist, "scientific" methods in the nine-teenth century, the hunt for the language of Eden and the search for a Euro-pean Ursprache diverged. Yet the desire to reconcile historical causality with divine purpose remained..." (Olender, jacket)

The rightful rulers of the world had to have been intelligent, moral, active, and industrious - a people willing to explore and expand, conquer and dominate. The concocted Aryan race was assigned this role. Scholars coined various ethno-linguistic terms such as "Indo- European", "Indo-Germanic", and "Aryan" to refer to this newly discovered people, and used these interchangeably to refer to the linguistic family as well as a race.

The key players in the scholastic juggling act who attempted to reconcile the Semitic and the Aryan included several famous European scholars, namely: Renan, Pictet, Max Muller, and Grau.

In the works of Renan, Pictet, Max Muller, and Grau, Christ remained a central figure in the conceptualization of Indo-European civilization. The new religious sciences attempted to treat all religions me way and yet to im-pose a Christian providential meaning on the new comparative order. The very organization of religious data was affected by older hierarchical classi-fications. The cataloguing of and faiths reflected the belief that history was moving in a Christian direction (Olender: 136-7).

These scholars' main objective was to use scientific reason to substantiate theological necessities no matter how far the hard facts had to be bent. Max Muller, in reference to comparative philology, explicitly stated the orienta-tion of his research:

"We are entering into a new sphere of knowledge, in which the individual is subordinate to the general and facts are subordinate to law. We find thought, order, and design scattered throughout nature, and we see a dark chaos of matter illuminated by the reflection of the divine spirit." (Olender, 90-92)

Pictet then attempts to provide philological justification for the notion of "primitive monotheism" by examining Indo-European words for the di-vine. The Sanskrit word deva attracts his attention. Can a word exist with-out a prior meaning? If deva is attested, then so is the implicit sense of "su-perior Being": Shrouded in mystery, the Aryas' idea of God remained in an embryonic state," and their rudimentary monotheism lacked rigor. Pictet readily concedes all this, all the more readily as it is hard to explain why. Having once known the truth, the Aryas should have abandoned it for er-ror. Weak and vacillating as their monotheistic vocation no doubt was, it was nevertheless providential; it would fall to Christianity to nurture the seed first planted by the Aryas. (Olender: 93-98).

*Inspiration from various sources*
*India Centre Magazine August 2019*



# A Blessing in Disguise

*Gouri Srinivasan*

"No matter how dark the cloud, there is always a silver lining and that is what we must look for…"

We are stuck inside for so long, we miss meeting our friends and family, we miss eating out, we miss so many things. But the most important thing is to be kind to ourselves, to let ourselves feel sorry for the state we are in. And then become….. Selfish!! Get thinking -How can we make this pandemic work for us? Here are a few suggestions.

Although we should keep at least 2 metres apart away from another person, we should make an effort to go out. When we go for a walk, the natural environment and outside air help our circulation get stimulated, which means we have more oxygen, our mind calms down and any stress or anxiety we might have, is reduced. This is called Eco therapy.

Connecting to nature relaxes our brains, besides giving us a break; it teaches us more than we can ever learn from books. And it goes without saying that these walks reduce the risk of cardiovascular diseases, diabetes and obesity. Shift to mindful walking. This involves observing the scene as we walk - the shrubs, the nests in trees, the path we're walking on, even the tiny pebbles on or beside the path. Anything. Did you know that even looking out of our windows and viewing nature uplifts our emotions and moods??!!!

Life goes by so fast that we do not have time even to think. We could use this lockdown to slow down and connect to our inner selves in order to understand ourselves better.

Most of us (mainly me!) tend to watch Netflix or TV in general, due to staying at home. This would mean more of sitting down time. We can take this opportunity to expand our knowledge, by watching programmes that are informative. This is also the time when we can spoil ourselves, by reading books. Libraries everywhere, provide us with books when we go online and ask for books that cater to our genre.

We could use this lockdown time to do certain things - What about trying to learn a new language? There's a free app called Duo lingo that is available, which allows you to learn a new language for free. Or why not try out new recipes? This gives us ample time to try out recipes that are healthy to our bodies.

Learning a new craft?? The list is endless. And it's absolutely free! You tube can help us with ideas. We can do pottery even without a kiln. There's air dry clay. If

all else fails, we could use plasticine! Then there's knitting, sewing, DIY, marbling, brewing, painting…. the list goes on and on.

A friend I know has joined the online choir and is having a gala time. We could try this out and sing out loud. The best thing about singing is you do not need to be good at it! Singing makes one mentally alert, reduces stress levels, and rejuvenates us.

Now that the gyms have been shut, and we want to keep our bodies moving, there are many online exercising programmes, including walks in our very own living room. We are spoilt for choice and we can choose to exercise for 5-50 minutes or more. It's very helpful to train our cardio vascular fitness, which in turn increases our stamina, also burning calories at the same time. We  have a variety here, and that includes walking with very little space, jogging, Zumba dancing, simple aerobic exercises and even stair climbing, to name but a few.

Another thing to do to take advantage of this situation is to de-clutter our space. Now is the time to get rid of all the needless junk that we think might

come in handy some time, which sadly never does. Clearing out the space around us, leads to clearing space in our minds, which makes us feel totally relaxed.

We can also help others during this time, by doing voluntary services. Volunteering doesn't just mean doing something for free. We're helping others and this invaluable contribution of our time and talent is highly commendable. There are a multitude of voluntary organisations that are waiting for us. Anyone can volunteer, irrespective of their gender, race or cultural background. As for age, you can volunteer if you are over 18. However, there are organisations that take youngsters of 12 or over, so long as they're working alongside their parents. Here, once again, the list is unending. There are soup kitchens, Salvation Army, the Red Cross, and many many more. The listing is endless.

Working in a garden, or helping out in someone else's garden can work wonders! Gardening empowers us physically, mentally and emotionally. Once we walk into a garden, even a tiny one, our stress level is highly reduced, and we tend to become active. The sunlight helps improve our feel good factor Serotonin, which in turn boosts our mood. Gardening is one of the healthiest hobbies we can pursue. Even if we don't have a garden, we could look after house plants or create a herb 'garden' on our windowsill.

If we're missing out on socialisation, we have to think of new ways to stay connected with the ones we love. We can still talk to friends on video and play online games with them. Surprise someone by giving them a call and asking how they feel. This someone could be a friend or a lonely neighbour. You could join a voluntary service that delivers food or medicine, and have a chat by the doorstep, once again being careful to wear a mask and not going overboard.

The best thing I love to do is doing nothing (making sure I'm looking after myself and with no guilt feelings). It helps me to relax and take a good look at myself inside and out. It's not enough seeking light in a dark tunnel; you have to know how to switch on that light too by finding the light switch.



# Au Bar Francais

*Frances Gordon*

*Who are you, sleeping man*
*With Hemmingway beard*
*And Fisherman's cap, tilted*
*Below your brow*
*Ruddy cheeked and alone*
*In a French Bar*
*Music swamps your silence*
*Governs the atmosphere*
*Chrome, plastic, pin-balled*
*But you decline to hear*
*In another world, private*
*What do you inhabit*
*Yesterdays, tomorrows*
*Sleeping man*
*Clatter clatter, thump thump*
*Clatter clatter, thump thump*
*In your buff coloured coat*
*Amidst laughter and talk*
*You sleep peacefully, resembling*
*A person from the past*
*Your face in repose, saddened*
*Are you an outcast*
*Self imposed, maybe*
*A pariah by choice or circumstance*
*Who knows*
*Are you kind, selfish, gifted or drunk*
*Do you love, tear yourself apart*
*Where do you go, to whom, if any*
*Does she… he… suffer for your art*
*You capture me so*
*You go your own way*
*I sit, refusing to budge*
*I choose to stay*
*Bravo, sleeping man*
*A Votre Sante*

Written many years ago whilst travelling through France with my family. A middle aged man of Bohemian appearance was having a nap in the rather noisy bar where we were taking refreshment. A small glass of Ricard clouded by water stood on the table before him. My imagination ran away with me!



కథ

# ఈ కథ పేరు చివరికి...

జయశ్రీ అట్లూరి

మనందరం కోయిల బాగా పాడుతుందంటాము. ముఖ్యంగా మామిడి చెట్టులో దాక్కుని కనబడకుండా కూర్చుని.. చిగుర్లు తింటూ... కు ఊ..కు ఊ.. అంటూ... వినేవాళ్లు సంగీతప్రియులైనా, ద్వేషులైనా పట్టించుకోకుండా దాని సాధన అది చేస్తూనే ఉంటుంది. దాని గొంతులో నున్నటి గోళీ ఏదో..అక్కడే మెత్తగా తిరుగుతూ, అంతకంతకూ అరుగుతూ ..పాట అంటే కోయిల, కోయిల అంటే పాట అనే విధంగా ప్రఖ్యాతి సంపాదించుకుంది.

చూడటానికి మెత్తగా, అమాయకంగా, మనకి జడవకుండా, మన కళ్లముందే, గింజలేరుకుంటూ అటూ ఇటూ తిరిగే పక్షి... పావురం. పరీక్షగా చూస్తే దాని కంఠం దగ్గర గుండ్రటి వంపులో ఒక రకమైన కంపన కనబడుతుంది. పావురాల గూళ్ల దగ్గరగా వెళ్తే... కువకువ శబ్దాలు వినబడతాయి. వీటి గొంతులో కూడా నున్నటి గోళీ తిరగటానికి వీలులేనంత పెద్దగా ఉందో లేదా అక్కడ చిక్కడి పోయి ఉందో అనిపిస్తుంది. అయినా కోయిల పాడే పాటలు పాడ లేకపోయినా, గూట్లో కూర్చుని చేతనైనట్టు కువకువలాడుతూ పాడు కుంటాయి. ఈ శబ్దం కూడా గుండె గొంతులో కొట్టుకులాడినట్టు... ఒక విధమైన ఆర్తిని పలికించే ప్రయత్నంలా వినబడుతుంది నాకు.

మరో రకం పక్షి కాకి. పాడటం రాదని ఓ మూల కూర్చోదు. పద్దస్తమానం 'కా, కా, కా' అంటూ అరుస్తూ, అందరితో తిట్టించు కుంటుంది. కనీసం అది కూడా ఏదో పాడాలని ప్రయత్నిస్తోందని అర్థం చేసుకోమూ... మిగతా పక్షులు చాలావరకు కష్టజీవులు. ఏదో అవసరమైనంత వరకు సన్న గొంతుతో ... 'బాగున్నావా?', 'ఇవాళ మీ ఇంట్లో కూరేం చేశారు'... ఇంగ్లీషు పక్షులైతే... 'Good morning' 'How are you', 'very sunny today' లాంటి పొడిముక్కలు మాట్లాడుకుంటాయి.

'పగలే వెన్నెలా జగమే ఉయ్యాల...' అనే పాట సన్న గొంతుతో కూనిరాగం తీస్తున్నారు ఎవరో. ఓ అయిదు సంవత్సరాల పాప వింటోంది. 'ఎంత బాగుందీ... ఎవరు పాడుతున్నారు?' వెతికింది. మళ్లీ వినపడలేదు. ఎవరో వింటున్నారని తెలిసి చటుక్కున ఆపేశారు. మళ్లీ ఇంకోసారి... 'సన్నజాజి తీవెలోయ్... సంపంగి పూవులోయ్... చిలిపి చింగారులోయ్... పాపలు... సిరు లొలికే చిన్నారులోయ్' దూరం నుంచి వినబడి పరుగెత్తుకొచ్చింది పాప. అదే గొంతు... అచ్చంగా 'పగలే వెన్నెల'లానే. మళ్లీ ఆగిపో యింది. ఈసారి కొంచెం ఆలోచించింది పాప. అక్కడ అమ్మ తప్ప ఇంకెవరూ లేరు. 'అమ్మా నువ్వు పాట పాడావా?' అని అడిగింది. 'లేదే' అని, పాప ముఖంలో అసంతృప్తి చూసి., 'ఏం పాట?' అని అడిగింది. పాపేదో కూనిరాగం వినిపించింది. వాళ్లమ్మ నవ్వి ఊరుకుంది.

ఎలా ఆ పాటలు వినటం? ఎప్పుడైనా పాప వాళ్ల అమ్మా నాన్నతో పాటు సినిమాకెళ్లేది. ఓ సినిమాలో... 'అందాల బొమ్మతో ఆటాడనా...', 'చిలలపై చిల్వాలు చెక్కినాలూ' అంటూ; అబ్బో... ఇంకెన్ని చినిమాలో... ఎన్ని పాటలో... పాపకి.

పాప ఇంకొంచెం పెద్దయ్యేసరికి ఇంట్లోకి రేడియో వచ్చింది. పాటల కార్యక్రమం వస్తే అక్కడినుంచి కదిలేదికాదు. ఇంక ఇప్పుడు రేడియోలో పాటలు వస్తున్నప్పుడు పాప వాళ్లమ్మ రేడియోతో గొంతు కలిపి కూనిరాగాలు తీసేది. ఇప్పుడు అర్థమయింది... చిన్నప్పుడు పాటలు పాడింది వాళ్ల అమ్మేనని.

'ండియోతో కలిసి పాడటంతో అమ్మకి బయ్యం పోయింది' అనుకుంది పాప. పాప వాళ్ల నాన్న పాడేవారు కాదు. కాని మంచి పాటలు వినేవారు. ఇక పాపకు బస్సులో ప్రయాణం చెయ్యటం ఎంతో ఇష్టం. ఎందుకంటే ఇలా చెప్పింది 'నేను పాట పాడితే, అందలికీ కోపం వత్తుందని బయ్యం. బస్సులో అయితే కిటికీ ఏపు కూచ్చుని, బైటికి చూసుకుంటూ, గడ్డం కిటికీ మీద ఆనిచ్చి ఘట్టిగా, నాకిష్టమొచ్చిన పాటలు పాడుకుంటా. అప్పుడెవలూ ఏమీ అనలు,' అని.

పాప, ఆమె అయింది. ఈ మధ్యలో ఇంకెన్ని సినిమాలో ఎన్ని పాటలో. గ్రామఫోన్, టేపు రికార్డర్, ఇలాంటివి రావటంతో కావలసిన పాటలు కావలసినప్పుడు వినే భాగ్యం మామూలు జనం అందరికీ కలిగింది. చుట్టూ మైకులలో ఎప్పుడూ 'గోదారీ గట్టుందీ...', 'వినుడు వినుడు రామాయణ గాథ...' ఇలా వందల కొద్దీ పాటలు పండితులకీ పామరులకీ కూడ కర్ణానందంగా... కొన్ని సార్లు... కర్ణకఠోరంగా మ్రోగుతూ ఉండేవి.

ఆమె... ఆవిడ అయింది. పాట కూడా... ఎదుగుతూ వచ్చింది వంకరటింకరగా. పాట అడుగునపడింది... బాధ్యతల

బరువుతో. అయినా వాటి తాలూకు రకరకాలవాసనలు ఆవిడను తాకుతూనే ఉండేవి.

ఆవిడ ముసలావిడ అయింది. ఇవ్వాల్టికి... ఆవిడకు తీరిక దొరికింది. బాధ్యతలన్నీ తీరిపోయి మళ్లీ పావురం అయింది. గొంతు కువకువలాడుతూ నిలవనివ్వటల్లేదు. ఎక్కడెక్కడికో ప్రక్కకు నెట్టేసిన పాటలన్నీ ప్రేమగా, చెలమలో నీళ్లు ఊరినట్టు గొంతులోకి జారుతున్నాయి. వాటితో పాటు ఎన్నెన్నో జ్ఞాపకాలు. ఎలా వీటిని మూటకట్టటం? అని ఆలోచించింది. పావురాల గూళ్లు గుర్తొచ్చాయి. వెంటనే 'చుక్కలు చేస్తూ'... రకరకాల గూళ్లు కట్టటం మొదలు పెట్టింది. కొన్నాళ్లకి కట్టడం పూర్తి అయింది.

'ఇలారండి' అని భర్తను పిలిచి గూళ్లు చూపించింది. వాటి మీద 'పరవశం', 'మధురం', 'దైవం', 'నిద్ర' 'పరుగు', 'కనువిప్పు' 'ఈ తరం'... ఇలా పేర్లు ఉన్నాయి.

'మీకు నచ్చిన గూడు మీద చెయ్యి పెట్టండి' అన్నది ఆవిడ. ఆయన 'పరవశం' మీద పెట్టాడు. ఆ గూటిలో ప్రాణం ఉన్నట్టు ఏవో కదలడం మొదలెట్టాయి. ఆయన చెయ్యి తీసేశాడు. కాని 'నిద్ర' గూడు కూడా కదలటం మొదలయిందని చూసి, 'అదేమిటి' అని అడిగాడు. 'అంటే పరవశానికి పరాకాష్ఠ నిద్ర కదండీ..అందుకూ' అందావిడ.

మరి 'పరుగు' ఏమిటి? అన్నాడాయన. అదేనండీ మనం పరుగెత్తినప్పుడు... నిద్రపోకూడదు కదా అంది.

'కొంపదీసి, నన్ను పరుగెత్తమనవు కదా?'

'పోనీ మీరు నడవండి, నేను పరుగెత్తుతాను.'

'అవునులే... నా నడక, నీ పరుగు ఒకటేగా.'

అందులో కొంత నిజం ఉండటంతో మరింత పొడిగించ కుండా ఆ గూడు మీద చెయ్యి వేసిందావిడ.

'మై నేమ్ ఈజ్ షీలా...' మొదలయ్యింది.

చచ్చాంరా బాబూ! ఇక పరుగెత్తక తప్పేటట్టు లేదనుకున్నా డాయన.

చవి చూసే ప్రక్రియే కాబట్టి బ్రతికిపోయాడు. ఆవిడ ఇంకో గూటి మీద చెయ్యి వేసింది. అది 'దైవం'. 'నను బ్రోవమని చెప్పవే... సీతమ్మ తల్లి...' అంటూ రామదాసైన బాలమురళి ఆ గదిలోకి వారి మనసుల్లోకి వచ్చాడు. ఈసారి గూడు 'కనువిప్పు'... 'జగమంత కుటుంబం నాది... ఏకాకి జీవితం నాది...' అని వినిపించింది.

'ఈ తరం' గూట్లో 'హే పిలగాడా..' ' బిలీవర్' 'థండర్' అంటూ ఏవో పాటలున్నాయి. అవేమిటో ఆయనకసలు అర్ధం అవలేదు. 'ఎప్పుడూ మన పాటలేనా ఏమిటి? పిల్లలొచ్చినప్పుడు వాళ్లకి నచ్చేవి ఉండొద్దూ? మొన్న వాళ్లనడిగితే... ఈ పేర్లు చెప్పారు' అందావిడ. పిల్లలంటే మనవడు, మనవరాలు అన్నమాట.

తరువాత 'మధురం'... ఎన్ని జన్మల పుణ్యాల ఫలమో...; వెంటనే ఆ పాట ఆపి... మరే మా మామయ్య... చాలారోజులు టూర్‌కి వెళ్లి... ఇంటికి రాగానే ఈ పాట పాడుకుంటూ ఉండేవాడు. చాలాసార్లు చూశాను. మా అత్తయ్య నవ్వుకుంటూ ఉండేది. అప్పుడు నేను చాలా చిన్నపిల్లని. కాని బాగా గుర్తు. ఇంకో పాట, 'చిలిపి నవ్వుల నిను చూడగానే'... ఇది కూడా పాడేవాడు. 'ఇప్పుడి దెందుకు చెప్పిందబ్బా' అని ఆలోచనలో పడ్డాడాయన. తరువాత పాట... 'నాలో చిలిపి కల నీలా ఎదురయిందా'; తరువాత , 'ఏం సందేహంలేదు...'; పనులలో పడి చాలా మిస్ అయ్యాం అనుకున్నా డాయన.

ఇంకొక గూడు మిగిలింది. అప్పటికే రాత్రి పదిన్నర అయింది. ఆయన కళ్లు వాలుతున్నాయి.

ఆవిడ ఏం చేసిందంటే... ఇదిగో అలెక్సా... లైటు తీసెయ్యి. తరువాత సరిగ్గా పది నిముషాలు చుక్కల్లో పరవశం గూడు పాడించు అంది. సడి సేయకోగాలి...; నీలి మేఘాలలో..గాలి కెరటాలలో; చిగురులు వేసిన కలలన్నీ; ఇంతవరకే తెలుసు వాళ్లి ద్దరికీ; అలెక్సు ఈ పావురాలని నిద్రపుచ్చి గూళ్లు మూసి, చుక్కలు లెక్కెట్టడం మొదలెట్టాడు.

ఇంతకీ ఈ కథ పేరు: పావురాల గూళ్లు.

గువ్వలన్నీ రెక్కలొచ్చి ఎగిరిపోయాక, గూట్లో మిగిలిన పావురాలకి మళ్లీ చిన్న చిన్న గూళ్లు కట్టుకోవటం తప్పనిసరి. ఆవిడ గూళ్లు ఇంకా పూర్తి కాలేదు. కావు కూడా.

PS: Pigeon holes అనే మాట అందరూ వినే ఉంటారు. Spotify music foldersని పావురాల గూళ్లు అని పిలిచాను ఈ కథలో. ❃

# శ్రీ సరస్వతి

**సరసిజ**

శ్రీ సరస్వతి నమోస్తుతే
అంబ శ్రీ సరస్వతి నమోస్తుతే

విరించిరాణీ విపంచిపాణీ
వింధ్య విహారిణీ విమల హాసినీ
విగ్న్య విలాసినీ విరిశిఖమాలినీ
వాణీ వీణా వరప్రసాదినీ

పుస్తక ధారిణీ విద్య ప్రదాయినీ
లావణ్యాంగినీ గగన విన్యాసినీ
లతాంతభూషిణీ మరాళగామినీ
లలిత లలిత కళా నివాసినీ

శ్రీ సరస్వతి నమోస్తుతే
అంబ శ్రీ సరస్వతి నమోస్తుతే



కథ

# అరవైయ్యేళ్లకి చదువుకోకపోయినా మట్టికొట్టుకోనా...

బిందుమాధవి మద్దూరి

ఎవరికైనా అరవైయ్యేళ్లు వచ్చాయంటే సగం జీవితం అయిపోయి నట్లే అని లెక్క వేస్తారు. ఉద్యోగాలు చేసేవారైతే పదవీ విరమణ వయస్సన్నమాట!

అప్పటికి కాళ్లూ... కీళ్లూ పట్టు సడలి నడిచేటప్పుడు... తమ ఉనికిని తెలియచేస్తూ తాళం వేస్తూ ఉంటాయి. కూర్చుని లేచే టప్పుడు కాసేపు (రెండు-మూడడుగులు వేసేవరకు) మన శరీరాకృతి 'గోడ కుర్చీ' వేసినట్లు కనిపించటం కూడా కద్దు!!

ఇక డయాబెటిస్‌లు, బీపీలు, థైరాయిడ్లు సరేసరి! వద్దన్నా వచ్చి చేరే ఆభరణాలు! వినికిడి శక్తి కూడా కొంచెం తగ్గుతుండోయ్! పేర్లు ఓ పట్టాన గుర్తురావు!

మనకొచ్చే ఆరోగ్య సమస్యలని దృష్టిలో పెట్టుకుని... ఖర్చు లెక్కువవుతాయని పాపం... బ్యాంక్‌వాళ్లు సీనియర్ సిటిజెన్లకి ఓ శాతం వడ్డీ కూడా ఎక్కువిస్తారు.

ఇక రైళ్లల్లో... విమానాల్లో... ఛార్జీల్లో రాయితీలు... తితిదే వారైతే ప్రత్యేక దర్శన సౌకర్యాలు కూడా కల్పించారు!!

❖ ❖ ❖

అలాంటి 'సీనియర్ సిటిజెన్' హోదా వచ్చేసిన తరుణంలో... నా స్నేహితురాలు మంగళ తన రచనావ్యాసంగం మొదలుపెట్టింది. అప్పటివరకూ ఎన్నడూ కలం పట్టి ఓ వ్యాసం కానీ, వార్తాపత్రికలకి ఓ ఉత్తరం కానీ వ్రాసిన దాఖలాలు లేవు.

మొదలుపెట్టటం ఆలశ్యం... పుంఖానుపుంఖాలుగా కథలు, నవలలు, కవితలు... ఇలా అన్ని సాహిత్యప్రక్రియల్లోనూ రాసేసి పత్రికలకి పంపటం మొదలుపెట్టింది. అనతికాలంలోనే తన రచనలతో పుస్తకాలు పబ్లిష్ చేసి నలుగురి దృష్టిలో పడింది. ఒక సంవత్సరం గడిచేసరికి తన కథలకి రెండు-మూడు పత్రికల నించి బహుమతులు కూడా అందుకున్నది!

మంగళ రచనలు చదువుతున్న పాఠకులు ఫోన్ చేసి... 'మేడం స్పోర్ట్స్ మీద అంత మంచి కథ సాధికారంగా రాశారు! మీరు స్పోర్ట్స్‌పర్సనా?' అని ఒకరు '...ఈ నవలలో సమకాలీన సామాజికాంశాలు... ప్రభుత్వ పథకాల గురించి ఎంతో అనుభవంతో చర్చించారు... మీరు ప్రభుత్వాధికారా?' అని ఒకరు '...బ్యాంకింగ్ రంగం గురించి అతి సూక్ష్మమైన విషయాలు కూడా క్షేత్రస్థాయి అనుభవంతో వ్రాశారు... మీరు బ్యాంకరా?' అని ఒకరు అడగటం మొదలు పెట్టారు.

ఇంకొకరు ఓ అడుగు ముందుకేసి... 'మీ రచనలు ఈ మధ్యనే ఎక్కువగా వస్తున్నాయి... మీరు రచనావ్యాసంగం ఎప్పుడు మొదలుపెట్టారు? తప్పుగా అనుకోకండి... మీ వయసెంత?' లాంటి ప్రశ్నలు కూడా సంధించారు.

❖ ❖ ❖

మా మంగళ పెళ్లినాటికే ఉద్యోగం చేస్తున్నది. ఉద్యోగ రీత్యా అనేక ప్రదేశాలు తిరగటంవల్ల (తప్పనిసరిగా) రకరకాల మనుషులతో (మనస్తత్వాలతో), పరిస్థితుల్లో పనిచెయ్యటం వల్ల గుణాత్మకమైన అనుభవం సంపాదించింది. కొంతకాలం స్వయం ఉపాధిలో ఉండి ఆ అనుభవం కూడా సంపాదించింది.

ఇది చాలక ఉమ్మడికుటుంబంలో వ్యక్తిని వివాహం చేసుకుని, ఆ భారం వహించటంవల్ల ఆర్థిక అవసరాలు... నలుగురితో సర్దుబాట్లు... పెద్దలతో మసలుకోవటంలో వచ్చే కష్టాలు, సుఖాలు కూడా మంగళ అనుభవాన్ని మరింత పదునెక్కించాయి.

ఇంకా పదిహేనేళ్ల సర్వీస్ ఉండగానే పిల్లలకి తన అవసరం ఉంటుందని స్వచ్ఛంద పదవీ విరమణ పథకం కింద రిటైర్మెంట్ తీసుకున్నది.

పిల్లలు పోటీ పరీక్షలకి సిద్ధమవుతూ బిజీగా ఉంటే తను కూడా దూరవిద్య ద్వారా పీజీ చదివింది. అప్పటివరకు తనకున్న ఉద్యోగ అనుభవం ఈ కోర్స్ చెయ్యటానికి ఉపయోగపడింది.

పిల్లలు పెళ్లిళ్లు చేసుకుని ఎవరి జీవితాల్లో వారు స్థిర పడ్డాక... ఇక వారి నిత్యకృత్యంలో తన అవసరం ఉండదు కనుక ఏదైనా కొత్తగా చెయ్యాలని ఉవ్విళ్లూరింది.

అదుగో అప్పుడే మా ఇంకొక స్నేహితురాలు... 'మీకున్న బహుముఖ అనుభవాన్ని అక్షరీకరిస్తే ఎంతోమందికి ఉపయోగ పడుతుంది! మీరు చెప్పే విధానంలో మీ అనుభవం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది! మీరు రచనలు చెయ్యటం ప్రారంభించండి,' అని

మాట వరసకంటే మంగళ తన రచనావ్యాసంగాన్ని తన అరవయ్యో ఏట మొదలుపెట్టింది.

❖ ❖ ❖

'అరవైయేళ్లకి చదువుకోక మట్టికొట్టుకోనా' అని పెద్దలు ఆ వయసుని ఏమీ చెయ్యలేని చేతకాని వయసు కింద జమకట్టేస్తారు. ఇక వానప్రస్థానికి వెళ్లటమే సరైనది అని కూడా సలహాలిచ్చేస్తారు. కానీ... అప్పుడే మన ఆలోచనల్లో ఒక స్పష్టత... ఒక విషయాన్ని గురించి బహుముఖ అవగాహన... పని చెయ్యటంలో ప్రజ్ఞ పెరుగుతాయని ఒప్పుకుని తీరాలి.

అసలు నన్నడిగితే... ఆ వయసులో ప్రారంభించే పనిలో అనుభవాల ద్వారా వచ్చే పరిణతి పెరిగి తప్పులు, పొరపాట్ల శాతం ఖచ్చితంగా తగ్గుతుంది!

నిర్ణయాల్లో తొందరపాటుతనం ఉండదు. ఆచి తూచి అడుగులేస్తారు. లాభ-నష్టాలు బేరీజు వేసేంత ఆర్థిక అనుభవం వస్తుంది! నిబ్బరం అలవాటవుతుంది.

క్షణికమైన ఆకర్షణలు... వ్యామోహాలు ఉండవు!

అందుకే 'అరవైయ్యేళ్లకి చదువుకోవటమా...' అని మనని మనం కించపరుచుకోకుండా నచ్చిన వ్యాపకం ఆత్మవిశ్వాసంతో ప్రారంభించాలి అంటాను! ఏమంటారు?

ఉదాహరణకి... ఒక వంట తీసుకోండి... సులువులు... మెళుకువులు... నైపుణ్యాలు బాగా పెరుగుతాయి. ఇంట్లో దైనందిన జీవితంలో చేసే ప్రతి పనిలోనూ... అప్పటివరకు ఆ విషయంలో ఎందరినించో మనం నేర్చుకున్న విషయాల సమ్మేళనంతో... మనదైన కొత్త పంథాని అమలుపరుస్తాం!

పిల్లల పెంపకం విషయం తీసుకోండి!

పిల్లల బలాలు... బలహీనతలు... గ్రహణశక్తి... నైపుణ్యం... బాగా అర్థమౌతాయి. మనం పిల్లల్ని కని... పెంచే వయసులో ఉండే ఉద్వేగం... ఆరాటం... అసహనం... వారు సాధించాల్సిన లక్ష్యాలకోసం వెంపర్లాట... మనకి అరవైయేళ్లు వచ్చి... మన మనవలని చూసేటప్పుడు... వారి తల్లిదండ్రులు (అంటే మన పిల్లలన్న మాట) చేసే కసరత్తుంతా ఒక అర్థరహితమైన ప్రక్రియలాగా కనిపిస్తుంది.

"వారిని హాయిగా ఒళ్లు అలిసిపోయేలాగా ఆడుకోనివ్వండి! పొద్దస్తమానం చదువు... చదువని చెండుకు తినకండి! వారిలో సృజనాత్మకత పెరగాలంటే వారిచేత జనరల్ పుస్తకాలు చదివించండి! అసలు పిల్లల మేధ పెరగాలంటే... పంచతంత్రం కథలు చదివించండి," అని సలహాలు ఇవ్వగలిగే స్థితి మనకి అరవై ఏళ్లకే వస్తుంది.

అప్పటివరకు మనం గడిపిన జీవితం... యుక్తవయసులో జీవితం... జీవనం కోసం మనం పడ్డ ఆరాటం అంతా అర్థరహితమైన అభ్యాసంలాగా మన గురించి మనకే అనిపిస్తుంది!

❖ ❖ ❖

మా మంగళ మానసికస్థితి కూడా... తను రచనావ్యాసంగం మొదలుపెట్టినప్పుడు అచ్చం అలాగే ఉన్నది. ఏదైనా ఒక విషయం గురించి కూలంకషంగా ప్రస్తావించాలంటే మన అనుభవం తక్కువగా ఉండే వయసులో అది సమగ్రంగా ఉండదు.

మనం చెప్పే సూచనలు, సందేశాల పరిధి కూడా తక్కువగా ఉంటుంది. ఆ మాటే... తన రచనలు చదివి అభిమానం కురిపించి, ప్రోత్సహిస్తున్న అభిమానుల ప్రశ్నలకి సమాధానంగా చెప్పింది.

ఒక్క రచనావ్యాసంగం అని కాదు... అరవై దాటాక యోగాసనాలు వెయ్యటం అప్పుడే ప్రారంభించేవారు ఉంటారు.

రిటైర్ అయ్యాక స్వచ్ఛందసేవ చేసేవారు అనేకమంది ఉంటారు.

కొన్ని కంపెనీల వారు 'కాంట్రాక్ట్' ప్రాతిపదికన అలాంటి సీనియర్ సిటిజెన్ల సర్వీసులు ప్రత్యేకంగా వాడుకుంటూ కూడా ఉంటారు!

పూర్వం రోజుల్లో లాగా ఇప్పుడు ఎవరికీ ఎక్కువమంది పిల్లలు ఉండట్లేదు. ఉన్న ఒకరు... ఇద్దరు చదువులు అయిపోయేసరికి... ఎప్పుడెప్పుడు రెక్కలు కట్టుకుని అమెరికానో... ఆస్ట్రేలియానో ఎగిరిపోదామా అని చూస్తూ ఉంటారు.

పిల్లలు వారి దారి వారు చూసుకోగానే... రిటైర్ అయిన తల్లిదండ్రులకి చేతిలో తగినంత పనిలేక బోలెడు ఖాళీ!! ఇంకా ఒంట్లో ఓపిక ఉంటుంది. ఏదో ఒక సామాజికస్పృహ ఉన్న కార్యక్రమమో...రచనావ్యాసంగం లాంటి వ్యాపకమో లేకపోతే అదేదో డిమెన్షియా (మతిమరుపు) జబ్బుట. అది వచ్చేస్తుంది. కాబట్టి 'చదువో' 'ఆటో' 'పాటో' 'వ్యాయామమో' 'రచనో'... కనీసంలో కనీసం 'పజిల్స్', 'గడి నుడి', 'పదకట్టు' లాంటివో చేస్తూ ఉండండి... లేకపోతే మీ పేరు మీరు మర్చిపోతారు అని మానసిక నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఇవన్నీ వినీ... వినీ ఒంటపట్టించుకుని... మంగళ రచనలు చెయ్యటం ఒక వ్యాపకంగా పెట్టుకున్నది. తన అనుభవాలు పంచుకున్నట్టూ ఉంటుంది... ఒంటరితనం తెలియకుండా కాలక్షేపంగానూ ఉంటుంది అని!

ఒకసారి రచనంటూ చేశాక అది నలుగురి దృష్టికి తీసుకెళ్లాలి. దాని గురించి ఎదుటివారి అభిప్రాయం తెలుసుకోవాలి! పత్రికలకి పంపితే... వాళ్లు ఇష్టమైతే వేసుకుంటారు, లేకపోతే లేదు! కాబట్టి వ్రాసిన రచనలని నలుగురితో పంచుకోవటానికి పత్రికలే అక్కర్లేదు. ఇంచక్కా ఇప్పుడు సామాజిక మాధ్యమాలొచ్చి బోలెడు సుఖంగా ఉన్నది... అని ఏదో ఒక గ్రూప్‌లో పోస్ట్ చేస్తున్నది.

నిముషాల మీద అభిప్రాయాలు... వ్యాఖ్యలు... విమర్శలు... లైక్‌లు... డిస్‌లైక్‌లు... ఇలా స్పందనలు తెలిసిపోతున్నాయ్.

ఇప్పుడు చెప్పండి... 'అరవైయ్యేళ్లకి చదువుకోక మట్టికొట్టుకోనా! అని సామెతని పాతపద్ధతిలో ఆలోచిద్దామా? కొత్త పద్ధతిలో అందులో ఉండే లాభాలని గుర్తించి... సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించి మన విజయానుభవాలు... మంగళలాగా... నలుగురికీ పంచి వారికి స్ఫూర్తినందిద్దామా!! ❁



# విలువైన సమయము

లాస్యప్రియా పత్రి

చికాగో మహానగరంలో, శీతాకాలంలో, కొంకర్లు పోయే చలిలో, రాత్రి చీకట్లను చీల్చుకుంటూ సూర్యుడు ఉదయించాలా వద్దా అన్న సంధిగ్ధావస్థలో ఉన్నప్పుడు అలారం మ్రోగింది.

నిద్ర నిండిన కళ్లను తెరువలేక, వెచ్చని దూవేని తొలగించ లేక, లేవక తప్పదుకదా అని అనుకునే లోపలే టైం వెన్నుతట్టి లేపింది. తప్పనిసరిగా పిల్లల కొరకు కుడికాలు నేలమీద మోపి, భూమాతకు నమస్కరించాను.

మన దినము భూచక్రంలాగ తిరుగుతుంది అనడములో ఆశ్చర్యమేమి లేదు అనుకుంటూనే హడావిడిగా రెడీ అయి, పిల్లలను స్కూల్‌కు దింపుతున్నప్పుడు ఒక కార్ వెనకాల ఒక కార్ నిద్రలోనే తూగుతున్నాయా అన్నట్టుగా, రాత్రి కప్పుకున్న మంచుదుప్పటి సరిగా తొలగించుకోకుండానే, గుడ్డిదీపాలు వెలిగించుకుని, ముఖాలు వేలాడేసుకుని నడవలేక జారుకుంటూ వెళుతున్నాయా అన్నట్టుగా ఉన్నాయి.

ఇక పిల్లల ముఖకవళికలు చూస్తే, పాపం కొందరు నిద్రలో నడుస్తున్నట్టుగా, హోంవర్క్ పూర్తి చేసీచేయక టీచర్ ఏమంటుందో అని అదిరే గుండెల అలజడితో ఉన్నట్లుగా స్కూల్ వేపు చీమ నడకలతో అడుగులు వేస్తూ... ఆడపిల్లలు దువ్వుకొని దువ్వుకోక, స్నానం చేసారోలేదో కానీ, లిప్‌స్టిక్కులు పులిమిన పెదాలతో, కళ్లనిండా కాటుకతో పార్టీకి వెళ్తున్నారా అన్నట్టు చూడముచ్చటగా ఉన్నారు. ఇక మగపిల్లలా, చెవుల్లో రెండు వైర్లు వేలాడుతూ కొందరు, సైకిళ్లమీద సవారీ చేస్తూ మరికొందరు. పాపం దించడానికెవరూలేరేమో, మంచుమీద నడుస్తూ తొక్కుడు బిళ్ల ఆడుతున్నట్టుగా విన్యాసాలు పోతూ, ఆ చలిలో తంటాలు పడుతున్న కొంతమంది పిల్లలను చూస్తే ఎందుకో నా గుండె తరుక్కుపోయింది.

ఆ ఊపిరి ఆడని తొందరలో పాపం టీచర్స్, పెద్ద ఫామిలీకి సరిపోయే కాఫీ మగ్ ఒకటి పట్టుకుని, మరో చేతిలో లంచ్ బ్యాగ్, భుజానికి ఓ త్రాగే నీళ్ల ప్లాస్టిక్ డొక్కు వేలాడేసుకుని, కొంకర్లు పోయే చలిలో కూడా ఫాషన్లు మరువక, హై హీల్స్, పొట్టి స్కర్ట్, నిద్రమబ్బు నవ్వుతో కనిపించారు.

ఇదంతా రోజూ చూస్తున్న నాకు టైం కన్న ముందే పరుగెడుతున్నామని పాత ఆలోచన జ్ఞప్తికి వచ్చింది.

నేనూ చాలామంది ఆడపిల్లల్లాగే పెళ్లి చేసుకుని బయటి దేశానికి వచ్చి కాలమనే కడలిలో కొట్టుకుపోతున్న ఒక వెర్రి వెంగళప్పనే.

సగం పైగా జీవితం చూసిన మా నాన్న దగ్గర నేను 28 ఏళ్లు పెరిగినా కూడా, ఆయన చెప్పిన ప్రతిమాటా చెవులు వినేవి కాని, మనసు జీర్ణించుకోలేకపోయేది. అయితే ఒకసారి మానాన్న నా దగ్గరికి వచ్చినప్పుడు, ఆయన నన్ను వదిలి స్వర్గలోకానికి వెళ్లే సమయం ఆసన్నమైందని తెలిసినప్పుడు, 'నేను నీతో కలిసి తృప్తిగా కాలం గడిపినట్లుగా లేదు నాన్నా,' అని కళ్లనీళ్లు చిప్పిలగా అన్నాను.

అప్పటికే భార్యను, తల్లిని పోగొట్టుకున్న ఆయన, 'నా చేయి పట్టుకో, కళ్లు మూసుకొని స్పర్శను అనుభవించు తల్లీ,' అన్నారు.

నా 28 ఏళ్లు వృధాగా గడిచిపోయినవి కదా అనిపించిన నాకు, ఆ ఒక్క క్షణం, ఆయన చేతిని పట్టుకున్న ఆ క్షణం మాత్రం అలాగే నిలిచిపోయింది. ఆ స్పర్శ మాత్రమే నిజం మిగతా అంతా శూన్యం అనిపించింది.

అప్పుడు గాని నాకు సమయం విలువ తెలిసిరాలేదు. ఆ ఒక్కక్షణం ఎన్నిసార్లో మనసును తట్టి లేపిన నాకు, రోజులో ఎన్ని క్షణాలు ఉంటాయో, ఆ విలువైన క్షణాలను అనుభవించకనే వృధా చేస్తున్నామా, జీవితానికి గమ్యమే తెలియకుండా పయనిస్తున్నామా? ఇంత పరుగు అవసరమా? అనిపించింది.

ఏదో ఆనదం ఎప్పుడో వస్తుందని కాకుండా ఏ పని చేసినా మనసుతో అనుభవించి వర్తమానం కాలంలో పూర్తిగా నివసించినప్పుడు, అసంతృప్తే వుండదని మా నాన్న ఇచ్చిన సందేశం నేను ఆచరించాలనే ఒక చిన్న ఆశ! ❋



# వర్తమానం లేని భవిష్యత్

రమణారావు బోయల్ల

'అల వైకుంఠపురంలో' లేదు,
'Frozen2' లేదు
దీపావళి లేదు, సంక్రాంతి లేదు
రంజాన్, క్రిస్టమస్, న్యూ యియర్ అంతకన్నా లేదు
బర్త్‌డే పార్టీ లేదు, రిటర్న్ గిఫ్ట్స్ లేవు
డిస్నీల్యాండ్ లేదు, లెగోల్యాండ్ లేదు
పార్కుల్లో ఏముంది,
పచ్చటిగడ్డి, చెట్లు, పక్షులు తప్ప
ఆటలూ పాటలూ
కడుపేవన్నా తిండి పెడతాయా, చెప్పండి!
డైనింగ్ టేబుల్ దగ్గర డిస్కషన్స్ లేవు
పొడుకొనే ముందు కథలు లేవు
ఆట లేదు, పాటా లేదు
నవ్వు లేదు, అల్లరి లేదు
హాస్యం లేదు, చమత్కారం లేదు
వ్యంగ్యం అంతకన్నా లేదు
అన్నిటికీ మించి బాల్యం లేదు!
ఫుట్‌బాల్, కరాటే, స్విమ్మింగ్ మానిపించండి
టీవీలు, మొబైల్ ఫోన్లు చాలా ప్రమాదం!
లేట్‌గా పడుకొని, త్వరగా లేవా
నిద్రదేముంది, తరవాతయినా పోవచ్చు!
మా ఇంటికి ఎవరూ రాకండి, ప్లీజ్
మేమూ ఎవరి ఇంటికీ రాలేము, సారీ!
అమ్మా, ఈసారి సెలవలకి ఇండియా రాలేము
హాలీడేస్‌లో బయటకా,
అమ్మో, ఎంత టైమ్ వేస్ట్
మీకసలు అర్థం కావడంలేదు,
దయచేసి
అర్థం చేసుకోండి!
ఇది మాకు జీవన్మరణ సమస్య
మా అమ్మాయికి,
గ్రామర్ స్కూల్ ఎంట్రెన్స్ పరీక్షలొస్తున్నాయ్!



# కరుణ లేని కరోనా

వ్యాకరణం అచ్యుత రామారావు

ఎక్కడ పుట్టావో ఎవరికీ తెలియదట
ఎందుకు వచ్చావో అర్థమవటం లేదట!
చైనీయులని గజగజా వణికిస్తూ
ఎంచుకున్నావట వారి 'వూహాన్' నగరాన్ని
నీ దండయాత్రలో మొదటి బలి పశువుగా!
వికటాట్టహాసాలతో,దారుణ్యమైన దౌష్టీకంతో
విజృంభిస్తున్నావట వాయు గమనంతో,
నాశనం చేస్తున్నావట ప్రపంచ సామాజిక
భద్రతని నీ కబంధ హస్త విన్యాసాలతో!

నిన్నెలా అధిగమించి అవరోధించాలో
అవగాహనలేని ప్రభుత్వ యంత్రాంగాలు
సుడిగాలికి చిక్కిన పిట్టల్లా నిస్సహాయులై
తడబాటుతో తప్పటడుగులు వేశారన్నది నిజం!

కానీ, కంకణం కట్టుకుని కలిసికట్టుగా
దేశ విదేశాలలోని మేటి మేధావులు
నీ అంతం చూడాలనే ఏకైక ధ్యేయంతో
ప్రవేశించారదిగో నూతన పరిశోధనల రంగంలో!

మానవాళినే కబళించి నాశనం చేయాలని
బయలుదేరిన ఓ కరుణ లేని కరోనా రక్కసీ
ఆరంభములో తడబడిన మా అగచాట్లను చూసి
రంకెలు వేస్తూ చంకలు గుద్దుకోకు సంతోషంతో!

దిద్దుకొన్నాము మా పొరపాట్ల అగచాట్లని
నిలదొక్కుకుని ప్రారంభించాము మా జైత్రయాత్ర
నీ అంతు చూసి తీరుతాము అతి తొందరలో
కాపాడుకుంటాము మానవజాతి మనుగడని నిశ్చింతగా!



కథ

# రిటైర్డ్ హస్బెండ్

శ్యామలాదేవి దశిక

ఏమిటీ.....ఇవ్వాళ లంచ్‌కి ఏం చేస్తున్నావు అంటారా?

ఏదో ఒకటి చేస్తాలేండి...బ్రేక్ ఫాస్ట్ చేసి గంటన్నా కాలేదు, అప్పుడే లంచ్ ఏంటీ అంటూ ప్రశ్నలు.

మీరు రిటైర్ అయిన తర్వాత నాకు పనీ... మీకు హడావిడి ఎక్కువైంది. అస్తమానం కాలుగాలిన పిల్లిలా పైకీ కిందకీ తిరగడం... లేదంటే నా చుట్టూ తిరగడం.

సాయంకాలం వంటేమిటీ... పప్పుపులుసులోకి కారం అప్పడాలా... మెద్రాస్ అప్పడాలా? రేపు దోశెల్లోకి అల్లం పచ్చడి గట్టిగా చేస్తున్నావా లేక జారుడు పచ్చడా?... అంటూ ఎంక్వయిరీలు మొదలు పెడతారు.

పోనీ పాపం కదా అని, అడిగినవన్నీ చేసిపెడుతుంటే అంతలోనే 'నువ్విలా వండి పెడుతుంటే నా ఆరోగ్యం ఏంకాను? రేపటి నుంచీ ఇవన్నీ ఆపేసి లంచ్‌కి సాలెడ్లు... రాత్రికి చపాతీలు చెయ్యి,' అంటూ అక్కడికేదో నా తప్పిదమైనట్టు ఇంకో కొత్త పురమాయింపులు ఇవ్వడం.

ఇన్నేళ్లు ఉద్యోగం... ఉద్యోగం... అంటూ ఇల్లు వాకిలీ పట్టకుండా ఏం చెప్పినా నిమ్మకు నీరెత్తినట్టు ఉండేవారు. ఉన్నట్టుండి ఇప్పుడు తగుదునమ్మా అంటూ అన్నింట్లో వేళ్లు పెడుతున్నారు! ఇన్నేళ్లొచ్చినా ఎప్పుడు ఏ పని చెయ్యాలో తెలీదు. మొన్నటికి మొన్న ఓ పక్క వియ్యాలవారు వచ్చే టైం అయిందని నేను గాబరా పడిపోతుంటే, మీరు గుట్టుచప్పుడు కాకుండా అటకెక్కి కూర్చున్నారు. అమ్మాయి అత్తగారు 'వేర్ ఈజ్ యువర్ హస్బెండ్' అంటే తెల్ల మొహం వేసి చిన్నపిల్లాడిని వెతుక్కున్నట్టు మీకోసం ఇల్లంతా వెతకాల్సి వచ్చింది. ఏమన్నా అంటే 'నువ్వేగా ఆరునూరైనా ఆదివారం లోపల యాటిక్ సర్దాలి' అన్నావు అంటూ నెపం నా మీదకు నెడతారు.

ఇన్నాళ్లు ఏ సాయం అడిగినా 'అదుగో ఇదుగో' అంటూ ఏళ్లకు ఏళ్లు గడిపేవాళ్లు. ఇప్పుడు 'లేడికి లేచిందే వేళ' అన్నట్టు మీ మనసుకు ఏది తోస్తే అది చేసెయ్యడమే. ఓ సమయం సందర్భం ఏమీలేదు. పోనీ ఏ ఒక్క పనన్నా సరిగ్గా చేస్తారా... పూర్తి చేస్తారా అంటే అదీలేదు. అన్నీ సగంలో ఒదిలెయ్యడం, ప్రతి దానికీ ఏదో ఒక కారణం చెప్పటం.

'ఇంట్లో సరైన టూల్ లేదు. వెధవ! ఇన్‌స్ట్రక్షన్స్ సరిగ్గా ఇచ్చి చావలేదు... రాంగ్ సైజు... ఇప్పుడు ఈ మాడల్‌లో రావడం లేదుట... దిస్ ఈజ్ నాట్ ది రైట్ వెదర్'... అంటూ సవాలక్ష సాకులు చెప్తారు.

'కొత్తవి పెడతా' అంటూ కిచెన్ కాబినెట్స్ నాబులన్నీ ఊడపీకి మూడు నెలలైంది. కొత్తవి పెట్టటం మాట ఎలా ఉన్నా ఉన్నవాటిని చెత్త బుట్టదాఖలు చేసిపారేసారు. రోజు కాబినెట్ తలుపులు తీసుకోవాలంటే చచ్చే చావుగా ఉంది.

పైన బెడ్రూములో వాకిన్ క్లాజెట్‌ని 'వరేవా! అనేటట్టు చేసేస్తా చూసుకో!' అంటూ అందులో ఉన్న సామానంతా తెచ్చి గెస్టు రూములో పడేసి ఇప్పటికి పదిరోజులైంది. ఇంతవరకు ఎక్కడా ఉలుకు పలుకులేదు. ఇంకా ఎందుకు మొదలుపెట్టలేదు అంటే 'ఎలా రీ డిజైన్ చెయ్యాలా అని ఆలోచిస్తున్నా' అంటారు. ఏం చెయ్యాలో తెలీకుండానే ముందస్తుగా అక్కడివన్నీ ఎందుకు కదిల్చారుటా? అయినా పొద్దస్తమానం ల్యాబ్‌లో వేలాడుతూ పేషంట్ల మీద ఎక్సపర్‌మెంట్లు చేసే మీకు, కాబినెట్స్ గురించి.. క్లాజెట్ల గురించీ ఏం తెలుసునని కమిట్ అయ్యారు?

వింటర్‌లో ఒక్కరోజు టెంపరేచర్స్ పైకెళ్లాయని ఉన్నపాటున ఓ పొట్టిలాగు తగిలించుకుని, 'గరాజ్ అంతా గజిబిజిగా ఉంది... సర్దిపారేస్తా,' అంటూ సామానంతా తీసికెళ్లి లంబాడివాళ్లు పరిచినట్టు డ్రైవే మీద పరిచి పెట్టారు. మన పక్కింటి జో 'ఆర్ యు హావింగ్ గరాజ్ సేల్?' అంటూ జోకేసాడు! మీరు ఉద్యోగం చేస్తున్నన్నాళ్లు నా ప్రాణం హాయిగా ఉందని మీరు ఉద్యోగం మానేశాక తెలిసింది. మీ ప్రాజెక్టులు... రిపేర్లు కాదు కాని ఇల్లంతా నానా కంగారుగా ఉంది. ఎక్కడ అడుగుపెట్టాలన్నా భయంగా ఉంది. ఎప్పటిలా నేను చూసుకుందాం అంటే 'మే హూనా' అంటూ వెంటనే రంగప్రవేశం చేస్తారు.

పోనీ కాస్త బయట పనులు చెప్దామంటే అదో తంటా! రెండు

వస్తువులు పట్టుకు రమ్మంటే పది వస్తువులు పట్టుకొస్తారు. ఏమన్నా అంటే 'సేల్ లో ఉన్నప్పుడే కొనుక్కోవాలి. రిటైర్ అయిన తర్వాత వెయిట్‌తోపాటు ఖర్చులు కూడా పెరుగుతున్నాయి,' అంటూ జోకులేస్తారు! ఇన్నేళ్లైనా ఇంట్లో ఏ రకం పాలు వాడతామో తెలీదు. వొంటికి వాడుకునే బాడీ వాష్‌కీ, తలకు వాడుకునే షాంపుకీ తేడా తెలీదు. ఏ క్యాపాన్ ఎక్కడివ్వాలో తెలీదు. ఏది కలుపుమొక్కో ఏది మంచిమొక్కో తెలీదు. తీరి కూర్చుని... ప్రతి సంవత్సరము వాటంతట అవే వచ్చే మొక్కలన్నీ చెప్పాపెట్టకుండా పీకి పడేసారు.

బయటికి వెళ్తుంటే చాలు 'నేనూ వస్తా' అంటూ నాకూడా బయల్దేరుతారు. పోనీ వచ్చినవాళ్లు మౌనంగా ఉండి నా పని నన్ను చేసుకోనిస్తారా అంటే అదీలేదు. మిమ్మల్ని మన షాపులకు తీసుకెళ్లం అంటే పిల్లలతో టాయిస్ స్టోర్ కెళ్లినట్టే!

'దోసకాయలు తీసుకో. దోసావకాయ తిని చాలా రోజులైంది... పెద్ద వంకాయ తీసుకుంటున్నా... నిప్పులమీద కాల్చి వంకాయ పెరుగు పచ్చడి చెయ్యి,' అంటూ అక్కడికక్కడే మెన్యూలు... రెసిపీలు ఫిక్స్ చేసెయ్యడం. 'ఇదిగో భవానీ! బెండకాయలు తీసుకోకు... వాటికి నా ఈడుంది,' అంటూ స్టోరులో నలుగురూ వినేటట్టు వార్నింగులు ఇవ్వడం.

'అవన్నీ చూడ్డానికే తప్ప తినడానికి బావుండవండీ,' అన్నా వినిపించుకోకుండా, 'నా చిన్నతనంలో...' అంటూ చెరుగ్గడలు... సపోటాలు... సీతాఫలాలు... ఏవి కనిపిస్తే అవి తీసుకోవడం ఇంటికొచ్చాక ఛీఛీ! తూథూ! అంటూ గార్బేజ్ పాలు చెయ్యడం. ఆ వస్తువులు కొనుక్కునే సంబరంలో మన బండి ఎక్కడోపెట్టి మర్చిపోతారు. లేదంటే మన వస్తువులు తీసికెళ్లి ఇంకోళ్ల బండిలో పడేస్తారు.

మీరు ఏమి చెయ్యక్కరలేదు, నేను చేసుకోగలను. అలవాటైన పనులే కదా అంటే 'ఊరికినే ఉన్నాను కదా ఇప్పుడన్నా నీకు సాయం చెయ్యనీ,' అంటారు.

మీ మనసు నాకర్థమైందిలేండి...

వెనక మా చిన్నప్పుడు ఓసారి అన్నయ్యను, నన్ను ఇంట్లో వొదిలి, చెల్లెల్ని తమ్ముడ్ని తీసుకుని మా అమ్మానాన్న పెళ్లికి వెళ్లారు. జాగ్రత్తగా ఉండమని... బుద్ధిగా ఉండమని చెప్పి, వెళ్లే ముందు నాన్న, అన్నయ్యకు కొద్దిగా చిల్లర డబ్బులు ఇచ్చి వెళ్లారు. అమ్మానాన్న ముందు అలాగే అని తల ఊపి వాళ్లు అటు బస్సెక్కగానే మేము విజృంభించాం! మొదటిసారిగా ఇంట్లో ఎవరూ పెద్దవాళ్లు లేకుండా ఉన్నామేమో... మా సంతోషానికి పట్ట పగ్గాలు లేకుండాపోయాయి! ఇద్దరం ఇల్లంతా ఇష్టం వచ్చినట్టు పరిగెత్తాం. ఆ తర్వాత వంటింటి గూట్లో ఉన్న పంచదార డబ్బా ముందు పెట్టుకుని పండగ చేసుకున్నాం!

మర్నాడు పొద్దున్నే అమ్మ పై అలమరలో సత్తుడబ్బాలో దాచి ఉంచిన పచ్చి వేరుశెనగ పప్పులన్నీ పరగడుపున మెక్కాం. మధ్యాహ్నం మస్తాను సాయిబు సైకిలు చప్పుడు విని పరిగెత్తుకుంటూ వెళ్లి ఇద్దరం ఐస్ ఫ్రూట్ కొనుక్కున్నాం. చీకటి పడుతూండగా, సెంటర్లో రోజా సాయంకాలం బసవరాజు బడ్డీ కొట్టు ముందు, పొయ్యి పెట్టి సాంబయ్య వేసే ఉల్లిపాయ పకోడీలు... పుల్ల పునుగులు పట్టుకొచ్చాడు మా అన్నయ్య. 'నీకు ఎక్కువ వచ్చాయంటే నీకు ఎక్కువ వచ్చాయని' దెబ్బలాడుకుంటూ ఇద్దరం రెండు పొట్లాలు ఖాళీ చేసాం! మర్నాడు అమ్మావాళ్లు తిరిగి వచ్చేసరికి అన్నయ్య, నేనూ పొట్టలు పట్టుకుని వేలాడిపోతూ మంచానికి అతుక్కుపోయి ఉన్నాం. మళ్లీ మామూలుగా లేచి తిరగటానికి మాకు నాలుగు రోజులు పట్టింది.

మా ముప్పైఆరు గంటల స్వాతంత్ర్యాన్ని ఆబగా వాడేసుకోవాలని చిన్నతనంలో మేము ఆత్రత పడినట్టే ఇన్నాళ్లు ఇంటి విషయాలు ఏమి పట్టించుకోని మీరు, ఇప్పుడు ఒక్కసారిగా అన్నీ చెయ్యాలని, నాకు శ్రమ తగ్గించాలనీ తెగ ఆరాట పడిపోతున్నారు.

నలభై అయిదేళ్ల కిందట అమెరికాలో జీవితం మొదలుపెట్టినప్పుడు నాకంతా అయోమయంగా, భయంగా ఉండేది. అన్నింటికీ మీవంక చూసేదాన్ని. డాక్టర్ పట్టా ఉన్న మీరు, 'అమెరికాలో ఎవ్వరూ ఇంకోళ్ల మీద ఆధారపడరనీ... ఇక్కడ అందరికీ అన్ని పనులు వచ్చి ఉండాలి,' అంటూ నా అశక్తతను, అసమర్థతని ఎత్తి పొడిచారు. ఇంగ్లీషులో గబగబా నాలుగు వాక్యాలు కూడా మాట్లాడలేని నేను, కారుని మొగవాళ్లు మాత్రమే నడుపుతారని అనుకునే నేను, మీ పుణ్యమా అని చాలానే నేర్చుకున్నాను!

మీరు తెల్లవారుజామునే హాస్పిటల్‌కు వెళ్లినా... ఎప్పుడో అర్ధరాత్రి ఇంటికి వచ్చినా, ఇన్నేళ్లుగా ఇంట్లో జరగవలసిన పనులు జరుగుతూనే వచ్చాయి. ఇంటి విషయమైనా పిల్లల విషయమైనా. ఇంకో విషయమైనా ఎప్పుడో తప్ప మీదాకా రానీకుండా ఇన్నాళ్లు అన్నీ నేనే చూసుకుంటున్నాను. మీ కోసం... పిల్లల కోసం... మన ఇంటి కోసం... నేను చేస్తున్న పనులు, పడుతున్న శ్రమ, తీసుకునే నిర్ణయాలు మీకు 'ఓస్ ఇంతేనా' అని తేలిగ్గా అనిపించవచ్చు. కానీ... మీ వృత్తిలో మీ విజయాల వెనక మీ శ్రమ ఉన్నట్టే, ఈ ఇంట్లో సుఖసంతోషాల వెనక నా కృషి... నా కష్టం కూడా ఎంతో ఉంది. ఉద్యోగం మానేసి ఖాళీగా ఉండటంతో మీకు అన్నీ తెలుసునని, అలవోకగా ఇంటిని నడపగలననీ అనుకుంటున్నారు. మీరు నిజంగా నాకు సాయం చెయ్యాలనుకుంటే ఓ పని చెయ్యండి!

మీలాంటి డాక్టర్ల దగ్గరకు కుర్ర డాక్టర్లు వచ్చినప్పుడు, 'మేము వేసే ప్రతి అడుగుని జాగ్రత్తగా గమనించి శ్రద్ధగా నేర్చుకుని వృద్ధిలోకి రండి,' అని వాళ్లకు బోధిస్తారుగా?! అలాగే మీరు కూడా కొన్నాళ్లపాటు భక్తిగా నా వెనకాలే ఉంటూ, ఇంట్లో ప్రతి పని నేను ఎలా చేస్తానో, ఎందుకు చేస్తానో, నాకెలా కావాలో గమనించి బుద్ధిగా నేర్చుకోండి. అప్పుడు ఈ ఇంటి బాధ్యత అంతా మీ చేతుల్లో పెట్టేసి నేను హాయిగా రిటైర్ అయిపోతా! సరేనా?!

ఏమిటీ... సుఖంగా ఉన్న ఈ ప్రాణాన్ని అనవసరంగా రొష్టు పెట్టటం ఎందుకు, ఈసారికి ఇలాగే కంటిన్యూ అయిపోదాం అంటారా?!!!

*తొలి ప్రచురణ: మధురవాణి సంచిక 2016*



# వలస కూలీ

రాజేష్ తోలేటి

**ఉత్కళిక పద్య లక్షణములు**

జాతి (రగడలు) రకానికి చెందినది.
8 నుండి 12 అక్షరములు ఉండును.
2 పాదములు ఉండును.
ప్రాస నియమం కలదు, అంత్య ప్రాస నియమం కలదు.
ప్రతి పాదమునందు నాలుగు 3 మాత్రలు గణములుండును.

కూడు లేదు గూడు లేదు
ఏడ పోను రూక లేదు
కూలి నాలి ఊసు లేదు
ఆలి దాలి సెయ్య లేదు

మాయదారి రోగమొచ్చె
పోయె జాము ముంచు కొచ్చె
ఉన్న చోట ఉండ లేక
కన్న ఊరి దారి సాగె

మూతి ముక్కు గుడ్డ కట్టె
రాతి గుండె బిడ్డ నట్టె
నెత్తి మీద గంప పెట్టె
బత్తి చమురు సేత పట్టె

చుర చుర సూరీడు కాచె
కర కర మంటలన్ దాచె
కులం మతం జాడ లేదు
హలం బలం జార లేదు

కూలి వాడు, గాసగాడు
పాలెగాడు, సేద గాడు
వలసకూలి అయ్యెనాడు
అలుపెరగని గురుతు వీడు



# బ్రతుకు సేద్యం

రవి కిషోర్ పెంట్రాల

ఏపుగా నింగినంటుతూ
ఫలపుష్పాలతో విరాజిల్లుతూ కొన్ని
కాలానికి ఎదురీదుతూ
కొన ఊపిరితో బ్రతుకీడుస్తూ కొన్ని
ఓనాడెపుడో నాటిన కలల మొక్కలు
వాటి స్థితిగతుల తలుస్తూ నడుస్తూ...

పున్నమి పండువెన్నెల్లో తలంటుకొన్నట్టు
వెండివన్నెల ఉంగరాల జుత్తుతో ఓ తాత
బొత్తిగా దాపరికం లేదని ఎత్తిపొడుస్తూ
అమవాస్య రేతిర్ని తలపాగా చుట్టుకొన్నట్టు
నిగనిగలాడే నల్లటి సిగతో ఓ బామ్మ!

ఊహల వ్యవసాయంజేస్తూ
ఎవరికో సాకారమైన పంటనుజూస్తూ
భూమికి జానెడు పైన నడుస్తూ
గాల్లో గీతలు గీస్తూ ఓ యువకుడు
ఎదురు రాళ్లని జూపి ముకుతాడేస్తూ భార్య!

ఆశలవిత్తులు సంచులనిండా భుజాన్నేసుకొని
నేలేదైనా నెలేదైనా విత్తేస్తామంటూ
ప్రపంచ గమనం సొంతం మారుస్తామంటూ
అకాశమంత స్థైర్యంతో ఓ కుర్రదీ కుర్రాడు!

బ్రతుకు సేద్యానికి జంటకై వెదుకు బ్రహ్మచారులు
సహచరి వియోగాన కాడి దించేసి జ్ఞానయోగులు
ఆనందాల సిరుల పంటలు పండిస్తూ పిల్లలు
అమ్మ చంకన అన్నీ గమనిస్తూ మా వూరి పార్కులో
నవ్వులు పూయిస్తూ కేరింతలతో పసిపాపలు!



కథ

# ఖాళీ కుర్చీ

సుమంత దేశ్‌పాండే

ఖాళీ కుర్చీ చూడగానే బరువెక్కిన హృదయం గతంలోకి జారుకుంది.

అది గంగపల్లి అనే కుగ్రామం. ఎటుచూసినా పచ్చని పంట పొలాలు, మామిడితోటలు, కొండలు, గుట్టలు. చిన్న మూసీనది పాయ ఎక్కడినించో వచ్చి పరిచినట్టున్న బండల మధ్యనించి సెలయేరులా గలగలా ప్రవహిస్తూ ఉండేది. వీటన్నింటి మధ్యా ఇక్కడ కొన్ని అక్కడ కొన్ని ఇళ్లు. పొలాల మధ్యలో మా ఇల్లు. దానికి కూతవేటు దూరంలో బామ్మగారిల్లు. బామ్మ ఆరోజుల్లో పేరుకు తగ్గట్టు అచ్చం పార్వతీదేవిలా ఉండేది. పసిమిఛాయ, నుదుట పెద్ద కుంకుమ బొట్టు, కాటుక దిద్దిన ఆకర్షణీయమయిన చూడగానే ఆకట్టుకునే కళ్లు. తెల్లజుట్టు, వడితిప్పి వేసిన కొప్పు, కొప్పు నిండుగా మల్లెపూలో, బంతిపూలో ఏదో ఒక పూలదండ చుట్టుకుని ఉండేది.

ఆ విశాలమయిన ఇంట్లో బామ్మ, తాతగారు ఇద్దరే. వాళ్ల ఒకే ఒక్క అబ్బాయి అమెరికాలో ఉండేవాడు. మొదట్లో తరుచుగా వచ్చినా, రానురాను నాలుగయిదేళ్లకోసారి వచ్చేవాడు. కొడుకు, అతని కుటుంబం వస్తున్నారంటే నెలముందు నుంచే, ఒక పెళ్లి చేస్తున్నంత హడావుడి పడిపోతూ పిండివంటలన్నీ చేసి, ఇల్లంతా సున్నం వేయించి సంబరపడిపోయేది బామ్మగారు. అతను ఎన్నిసార్లు వీళ్లను అమెరికా రమ్మన్నా ససేమిరా అనేది బామ్మ.

"ఇక్కడ అలవాటయిన ప్రాణాలు, ఎంతో ఇష్టపడి కట్టుకున్న ఇల్లు, ఈ వూరు, పొలాలు ఇవన్నీ విడిచి రాలేమురా. నువ్వే తరుచుగా వస్తూ ఉండు," అనేది.

ఎందుకో చిన్నప్పటినించీ, "కాసేపు దీనితో ఆడుకుని పంపిస్తానే పిల్లా," అంటూ మా అమ్మనడిగి నన్ను ఎత్తుకుని తమ ఇంటికి తీసుకెళ్లేది. నాకూ బామ్మ ఇంటికి వెళ్లాలంటే పండుగలా ఉండేది. ఆమె ఇంట్లో చేసే రకరకాల పాతకాలం పిండివంటలంటె నాకు మహా ఇష్టంగా ఉండేది. ఆమె పనుల్లో నేనూ చిన్న చిన్న సహాయాలు చేసేదాన్ని. స్కూల్ నుంచి కూడా ముందు బామ్మ ఇంటికి వెళ్లి ఆమెను చూసింతర్వాతే మా ఇంటికి వెళ్లేదాన్ని. ఎన్నో కథలు, తెలియని విషయాలు చెపుతుండేది. ఆమె చెపుతూంటే అలా వినాలనిపించేది. ఒక్కరోజు వెళ్లకుంటే, "హామె పిల్లా, నిన్న ఎందుకు రాలేదే?" అని అలిగినట్లుగా అడిగేది.

ఆ తర్వాత పెళ్లి కావడంతో నేను హైద్రాబాద్ రావాల్సి వచ్చింది. ఎప్పుడయినా పండుగకు పుట్టింటికి వెళ్తే ముందుగా బామ్మ ఇంటికే వెళ్లేదాన్ని. నన్ను చూడగానే ఆమె కళ్లల్లో మెరుపు, ముఖంలో ఆనందం అంతాఇంతా కాదు. ఆమె నిష్కల్మశమయిన ప్రేమకు నా కళ్లు చెమర్చేవి, మాటలతో చెప్పలేని ఒక అనూహ్యమయిన భావంతో నోరు మూగబోయేది. తర్వాత తర్వాత, పిల్లలు, సంసారం గొడవల్లో పడిపోయి నాకు గంగపల్లి వెళ్లడం ఎప్పుడో కానీ వీలుపడకపోయేది.

ఆ తర్వాత తాతగారు పోవడంతో ఒంటరిగా మిగిలిపోయిన బామ్మను కొడుకు తనతోపాటు అమెరికా రమ్మని ఎంతగానో బ్రతిమాలాడు. కానీ ఆమె తాతగారితో పంచుకున్న ఆ ఇల్లు ఆ పరిసరాలు విడిచి, అమెరికా వెళ్లనని ఖచ్చితంగా చెప్పేసింది.

ఇంతలో వచ్చింది, మనుషుల మధ్య కంచెలు వేస్తూ, కనిపించని సంకెళ్లు వేస్తూ, ఎవరిళ్లల్లో వాళ్లను తలుపుల వెనకే బందీలు చేస్తూ, కారుణ్యం లేని కరోనా మహమ్మారి. మనిషి మనిషిని కలిసేది లేదు. గాలి గడపను దాటేది లేదు. భయం నోరును విప్పేది లేదు.

మందు లేదు, మాకు లేదు మారణహోమానికి అడ్డులేదు. అపస్మారక స్థితిలో రోగులు, అసహాయ స్థితిలో వైద్యులు. ఒకరు కాదు ఇద్దరుకాదు, కోట్లాది జనం కరోనావాత పడుతూనే ఉన్నారు. ఒక ఊరుకాదు, ఒక దేశం కాదు, ప్రపంచం మీదే పడగెత్తి బుస కొడుతూ, విషం కక్కుతూంది కరోనా. ఓ కరోనా మనిషంటే ఎందుకు ద్వేషం? ఆపలేవా ఈ మారణహోమం? నెలల తరబడీ కారాగారంలో ఉంచి తర్వాత ఇక మీ మీ జాగ్రత్తలో మీరుండండి అని చేతులెత్తేసింది ప్రభుత్వం.

దాదాపు రెండేళ్లు కావస్తూంది బామ్మను చూడక. ఆమే పదే పదే కళ్లల్లో మెదిలి ఆమెను చూడాలని మనసు ఆరాటపడసాగింది.

గంగపల్లిలాంటి పచ్చని పల్లెటూరులో కారుచిచ్చులాంటి కరోనా దూరడానికి వీలుండదు అనుకుంటూ బామ్మను చూడడానికి బయల్దేరాను.

చిన్న మట్టిబాటగుండా నడుచుకుంటూ ఆత్రంగా బామ్మవాళ్ల సందు తిరిగాను.

వరండాలో బామ్మ కుర్చీ దూరం నుంచే కనిపించింది. నిజానికి అది తాతగారిది. మొదటిసారి వాళ్ల కొడుకు అమెరికా నుండి వచ్చినప్పుడు కొనిచ్చాడు ఆ రాకింగ్ ఛెయిర్. రోజూ సాయంత్రం అందులో ఠీవిగా కూర్చుని ఊగుతూ రామాయణం, మహాభారతం, కార్తీక పురాణం లాంటివి చదివి వినిపించి అర్థం చెపుతుంటే, బామ్మగారు ఎదురుగా నవారు అల్లిన స్టూల్ పై కూర్చుని ఎంతో భక్తిశ్రద్ధలతో వింటుండేది.

తాతగారు పోయినతర్వాత ఆమె ఆ కుర్చీని అపురూపంగా చూసుకునేది. దానిపై తాతగారి జరీ ఉత్తరీయం పరిచి, ఆయన ఉన్నట్టే ఊహించుకుని, 'ఈరోజు ఏం వంట చేయమంటారు? ఈ బెండకాయలు ఎంత లేతగా ఉన్నాయో చూడండి. కూర చెయ్యమంటారా? లేక నిన్న లచ్చుమ్మ తెచ్చిన ములక్కాయలతో పులుసు చేయమంటారా? ఏమన్నారు? నీ ఇష్టం అంటున్నారా? సరేలెండి ఎప్పుడూ ఉన్నమాటేగా!' అంటూ కుర్చీతో సంభాషించేది. అది చూసి మనసు తరుక్కుపోయేది.

సాయంత్రాలు మాత్రం ఆ కుర్చీ వరండా ముందుకు జరుపు కూర్చుని వచ్చేపోయేవాళ్లను ఆప్యాయంగా పలకరిస్తూ, మంచీ చెడూ ఆరా తీసేది.

బామ్మ అంటే ఆ ఊళ్లో అందరికీ గౌరవం. పొలాల్లో పనిచేసే వాళ్లు పాముకాటుకు గురయినా, తేలు కుట్టినా బామ్మ దగ్గరికే తీసుకొచ్చేవారు. ఆమె వాళ్లకు మంత్రమో, మందో, పసరో వేసి ప్రాణాలు కాపాడేది. అందరికీ పెద్దదిక్కు, పేదలకు అన్నపూర్ణమ్మ తల్లి, అనాథలకు ఆప్యాయతను పంచే బామ్మ ప్రేమకు కొలమానం లేదు.

అలాంటి బామ్మను త్వరగా చూడాలని మనసు ఉవ్విళ్లూరు తుంటే వడివడిగా అడుగులేస్తూ బామ్మ ఇల్లు చేరుకున్నాను.

బామ్మ లేదు కుర్చీలో. లోపలెక్కడో పనిచేసుకుంటుందేమో అనుకునేలోపలే తలుపుకున్న తాళం వెక్కిరించింది. ఈ సమయంలో ఎక్కడికి వెళ్లినట్టు బామ్మ? అనుకుంటూ అప్పుడే అటుగా వస్తున్న మల్లయ్యనడిగాను.

"అయ్యో అమ్మా ఇంకెక్కడి బామ్మ! కరోనా రక్కసి ఆమెను మింగేసిందమ్మా," అని బావురుమన్నాడు అతను.

ఒక్కసారిగా కాళ్లకింద భూమి కదిలిపోయింది. గుండెలో గునపం గుచ్చిన బాధ.

అవాక్కై స్థాణువులా నిలబడిన నాకు మసకగా కనిపించింది ఒంటరిగా మిగిలిన బామ్మ ఖాళీ కుర్చీ. వెలితిగా, గుండె గుబులుగా, గాలి వీచినప్పుడల్లా అల్లల్లాడుతూ, అటూ ఇటూ ఊగుతూ, ఆ చీకటి వరండాలో కీచు కీచుమని గోల పెడుతూ, దీనాతి దీనంగా మిగిలిపోయింది బామ్మగారి ఖాళీ కుర్చీ. ❀



# స్వప్నంలో ప్రేమగీతం

**రూపేష్ ఆదిమూలం**

నిదురపోయె మనసా, ఇది నీకు తెలుసా!
మనసెరిగిన నెలరాజే, నీ తోడై వచ్చాడని.

నిదురలోన కలలన్నీ, కల్లలు కాబోవని
ఉలికిపడే నీ తనువే, ఊసులుగా చెపుతోంది.

నీ ఊహల ఆశలు, నీ తలపుల మేఘాలై
వలపు వాన కురిసిందని, వయసే విహరిస్తోంది.

చెలికాడి చిరుస్పర్శ, తనువంతా తాకిందని
ఎరుపెక్కిన నీ చెక్కిలి, సిగ్గుల మొగ్గవుతోంది.

కళ్లు తెరిచి కనులారా అభిరాముని చూడాలని
వడివడిగా నీ హృదయం చిరు చప్పుడు చేస్తోంది.

తనువు త్వరపెడుతుంటే, కలలు కనే కనుపాప
ఆ రూపం కనుమరుగవుతుందని, తను కలవరపడుతోంది.

కలవరమే ఒక వరమౌనని, నీ ప్రియుడే నీ జతయని,
కలతలేని నీ నగవే, జోల నీకు పాడుతోంది.

నిదురపో ఓ మనసా, విహరించవే ఓ వయసా
కలల అలలలో, అతని ఒడి ఊయలలో

నీ కలలే ఈ ఇలలో, నీ ప్రేమ కుటీర లోగిలిలో
నీ ప్రియుని కౌగిలిలో, శాశ్వతమౌ అతని సన్నిధిలో.



కథ

# పుత్రోత్సాహం

ఉప్పులూరి మధుపత్ర శైలజ

రంగుదీపాల విద్యుత్‌కాంతులతో శోభాయమానంగా వెలిగిపోతున్న కళ్యాణమండపానికి చేరుకున్నారు మధుకర్, రజని దంపతులు.

వారి ఒక్కగానొక్క కుమారుడు శ్రీకాంత్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీకాంత్ స్నేహితుడు హర్ష తన పెళ్లికి వీరిని ప్రత్యేకంగా ఆహ్వానించాడు.

శ్రీకాంత్ ఫోనుచేసి, "నేను వచ్చే పరిస్థితిలో లేను, మీరు మాత్రం హర్ష పెళ్లికి తప్పనిసరిగా వెళ్లండి. మా ఇద్దరి మధ్యనున్న స్నేహమెంత బలమైనదో మీకు తెలుసు కదా," అన్నాడు.

పెళ్లిపందిరిలో హడావిడీగా ఉన్న హర్ష నాన్నగారు, మధుకర్ దంపతులను చూస్తూనే పెళ్లివేదిక దిగివచ్చిఆప్యాయంగా స్వాగతం తెలిపి, వీరికి కావలసి ఏర్పాట్లను చూడమని తన సోదరునికి చెప్పారు.

పెళ్లి తంతు మొదలయ్యింది. హర్ష వినాయకుడి పూజను పూర్తి చేశాడు. పెళ్లికూతురిని వేదికపైకు తీసుకు వచ్చారు. తన అమ్మానాన్నల మధ్యలో కూర్చున్న పెళ్లికూతురితో జీలకర్ర బెల్లం పెట్టించారు పురోహితులు. తరువాత కన్యాదానం జరిగింది. మంగళసూత్ర ధారణకు సిద్ధమౌతున్నాడు హర్ష. మేళాలు జోరందుకున్నాయి. పెద్దలంతా జంటలుగా వేదికపైకి వెళ్లి నూతన వధూవరులపై అక్షింతలనేస్తున్నారు.

పెళ్లి కార్యక్రమాలనన్నింటిని గమనిస్తూ, ప్రతి సన్నివేశాన్ని నిశితంగా చూస్తూ వివశురాలౌతోంది రజని. హర్ష స్థానంలో తన బిడ్డ శ్రీకాంత్‌ను ఊహించుకోవటంతో వచ్చిన భావోద్వేగమది. పెళ్లికూతురి స్థానంలో, బెడ్‌మీద బ్యాండేజితో ముఖం మాత్రమే కనిపిస్తున్న మౌనిక కళ్లముందు కదలాడింది.

శ్రీకాంత్ తాళి కట్టేశాడు. అలాగే తనలోకంలో ఉండిపోయిన రజని చెయ్యిపట్టుకుని, "పదపద, హర్షను దీవించి వద్దాం," అంటూ వేదిక వద్దకు తీసుకెళ్లాడు మధుకర్.

భోజనాలు ముగించుకున్న తరువాత, "ఇంకాసేపు కూర్చుందామా?" అన్నాడు మధుకర్.

"మనల్ని ఇంత ఆనందంగా కూర్చుని మాట్లాడుకునేలా చేసాడా శ్రీకాంత్? నలుగురు అడిగే ప్రశ్నలకు సమాధానమేమివ్వాలో తెలియని స్థితిలోకి నెట్టేశాడు. ఎవరైనా అబ్బాయి విషయం అడగకముందే వెళ్లిపోవటం మంచిది," అంటున్న రజనీను భుజంపై తట్టి ఓదార్చి, ఇంటికి తీసుకొచ్చేశాడు మధుకర్.

"మన బంధువులు, స్నేహితులందరూ మన శ్రీకాంత్‌ను చూసి, ఎంతగా దిష్టి పెట్టేవారో? మీ సర్కిల్‌లో ఆ రాఘవరావు గారు తన కూతురిని మనవాడికి చేసుకుంటే నాలుగు విల్లాలనే కట్నంగా ఇస్తానన్నారు. అంతెందుకు మా తమ్ముడు, మేనకోడలిని నీ కోడలు చేసుకోవే అక్కా, నా ఫార్మాస్యూటికల్ కంపెనీ వాడి చేతుల్లో పెడతాను అనేవాడు. అయితే డబ్బుకోసం కాదు నేను బాధపడేది. డబ్బు ఇవాళ ఉంటుంది రేపు పోతుంది," అంటూ దారి పొడుగునా మనసులోని బాధను బయటకు వెళ్లగక్కుతూనే ఉంది రజని.

నిద్రకుపక్రమిస్తూ మంచంపైజేరి, "వాడు ఈ అమ్మాయిని నేను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని పంపిన ఫొటోలలో ఆ పిల్ల బాపూగారి కుందనపు బొమ్మలా ఉంది. ఆ కారు యాక్సిడెంట్‌లో తన తల్లిదండ్రులను దూరంచేసుకోవడమే కాదు తన చేతులు, ముఖం, కళ్లు తప్ప మిగిలిన శరీర భాగలను కూడా పోగొట్టుకుంది. ఆమెకు ఓ అక్క ఉందికదా, ఆ అక్క చెల్లెలి బాధ్యత తీసుకోలేకపోయిందా? ఇక ఆ అమ్మాయి సంసార జీవితానికి అనర్హురాలని డాక్టర్లు చెప్పినా మనవాడి చెవులకెక్కలేదు. మనతో చెపితే కాదంటామని, పెళ్లి చేసుకున్న తరువాత మనకు విషయం చెప్పాడు," దుఃఖంతో గొంతు పూడుకుపోతోంది రజనీకి.

"ఇక వాడి ఆలోచన వదిలిపెట్టి, ప్రశాంతంగా పడుకుని నిద్రపో! అయిపోయిన పెళ్లికి బాజాలెందుకు చెప్పు? తన ప్రేమ అంతఃకరణమైనదన్నాడు కదా శ్రీ. ఆ అమ్మాయితో ఏం అవస్థలు పడుతున్నాడో, ఓసారి వెళ్లి చూసొద్దామంటే రానంటావు. పోనీ వాళ్లనే ఇక్కడకు తీసుకొచ్చి మన వ్యాపారాలను శ్రీకు అప్పగించేసి, మనం కోడలికి అవసరమైన సాయం అందిద్దామంటే దానికీ నీవు ఒప్పుకోలేదు."

"పంతాలకు పోయి మనం వాణ్ణి పట్టించుకోకపోయినా, వాడి స్నేహితులు, కోలీగ్స్ వాడి దగ్గరకు వీకెండ్స్‌లో వెళ్లివస్తునే ఉన్నారు. శ్రీ తన భార్యను ఎంత ప్రేమగా, శ్రద్ధగా చూసుకుంటున్నాడో నాకప్పుడప్పుడు ఫోన్లో చెప్తూనే ఉన్నారు.

"ఆదిత్యయితే ప్రతి ఆదివారం నాడు వీడియో కాల్ చేసి వాడి బాగోగులు కనుక్కుంటూనే ఉన్నాడు. మనవాడు చాలా

ప్రశాంతంగాను, ఆనందంగానూ ఉన్నాడుట. ఆ అమ్మాయి వీల్ చైరులో ఉండే మన శ్రీ సహాయంతో కొన్ని పనులను తనంతట తానుగా చేసుకుంటోందిట. వాళ్లు ఒకరినొకరు అర్థం చేసుకుంటు సంతోషంగానే ఉన్నారుట.

"పోయిన వారం ఫోను చేసినప్పుడు, 'మీరేమీ వాడి గురించి బాధపడకండి అంకుల్! వాడు మౌనికపై జాలితోగాని, వ్యామోహంతోగాని ఆ పెళ్లి చేసుకోలేదు. నిజమైన, నిర్మలమైన ప్రేమ ఉండే ఆ పని చేసాడు. చేసుకున్నందుకు మౌనికను పువ్వుల్లో పెట్టి అపురూపంగా చూసుకుంటున్నాడు,' అని చెప్పాడు ఆదిత్య.

"శ్రీ విషయంలో నీవు సమాధానపడలేక బాధపడుతూ, నన్ను కూడా ఇబ్బంది పెడుతున్నావు," అన్నాడు మధుకర్.

భర్త అనునయించినకొద్దీ, రజనీకి శ్రీకాంత్ తాలుకు జ్ఞాపకాలు ఒక్కసారిగా గుర్తుకు రాసాగాయి.

❖ ❖ ❖

మూడు సంవత్సరాల క్రితం ఫిబ్రవరి పధ్నాల్గునాడు జరిగే ప్రేమికుల దినోత్సవం వేడుకలో శ్రీకాంత్, మౌనికలు ఒకరినొకరు మొదటిసారిగా చూసుకున్నారు. మౌనిక అక్క అమల, శ్రీకాంత్‌తో పాటు పి.జి.చేసింది. ఇద్దరికి ఒకే కంపెనీలో ఉద్యోగాలు వచ్చాయి.

అమల తండ్రి ఉద్యోగరీత్యా ఇండియా నుండి వచ్చి, అమెరికాలోనే సెటిలయ్యారు. సొంత ఇల్లు కూడా ఏర్పాటు చేసుకున్నారు. అమల పిలుపుపై శ్రీకాంత్ వాళ్లింటికి వెళ్లటం, ఆ ఇంటిని, చుట్టూపెంచిన పూలతోటను చూసిన శ్రీకాంత్‌కు ఇండియాలోని తమ ఇల్లు గుర్తుకొచ్చింది. 'మంచి అభిరుచిగల వ్యక్తులు' అనుకున్నాడు.

అమల తల్లిదండ్రులు, మౌనికలతో పరిచయం, కబుర్లాడటం జరిగింది. శ్రీకాంత్‌కున్న ఆసక్తులు, ఆశయాలను అమల ద్వారా తెలుసుకున్న మౌనిక అతనిపట్ల ఆకర్షితురా లయ్యింది. అదిమొదలు చాలాసార్లు శ్రీకాంత్ వాళ్లింటికి వెళ్లటం జరిగింది.

ఇంటి చుట్టూ పెంచిన తోటలో మౌనిక రకరకాల పూల మొక్కలు, పళ్ల మొక్కలను వేసింది. 'గార్డెనింగ్ అంటే తనకు చాలా ఇష్టం,' అని శ్రీకాంత్‌కు చెప్పింది. తనకు కాలేజిలో స్నేహితులు ఎక్కువలేరని, ఇంటిలోని పుస్తకాలు, మొక్కలే తన నేస్తాలని, ఎక్కడన్నా పార్టీలు జరిగిన తాను వెళ్లనని, ఎక్కువగా వివేకానందుడు, రామకృష్ణ పరమహంస, రమణ మహర్షి రచనలను చదువుతూ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటానని, కృష్ణశాస్త్రి గారి పాటలను ఎక్కువగా వింటాను అని చెప్పింది.

అన్నీ విన్న శ్రీకాంత్, 'ఈ అమెరికాలో కూడా తన ఆలోచనలకు, అభిప్రాయాలకు దగ్గరగా వచ్చిన వ్యక్తిని మొదటిసారిగా చూస్తున్నాను,' అనుకున్నాడు.

ఒకసారి భోజనాలయ్యాక తన గదికి శ్రీకాంత్‌ను తీసు కెళ్లింది మౌనిక. నాలుగు గోడలు సప్తవర్ణ శోభితమైన రవివర్మ చిత్రాలతో కనువిందు చేస్తున్నాయి. షల్ఫ్‌లలో ఉన్న తంజావూర్ పెయింటింగ్స్, పొందికగా అమర్చిన గీతాంజలి జగ్గయ్యగారి తెలుగు అనువాదం, భగవాన్ రమణమహర్షి లేఖలు, వివేకానంద బోధలు, రామాయణ, భారత, భాగవత గ్రంధరాజాలతో గది ఆకర్షణీయంగాను, ఆహ్లాదంగాను ఉంది. వీణ వాయిస్తూ రెండు పాటలను పాడింది మౌనిక.

అలా ఇద్దరి అభిరుచులు, వ్యక్తిత్వాలు చక్కగా కలిసిపోయాయి. దాంతో అనతికాలంలోనే శ్రీకాంత్‌కు ప్రాణ స్నేహితురాలిగా మారిపోయిన మౌనికకు, మానసచోరుడయ్యాడు శ్రీకాంత్.

ఒక ఆదివారం శ్రీకాంత్ రాకపోతే అక్కనడిగేది. తన దగ్గర అతని సెల్ నంబరున్నా మాట్లాడేదికాదు. ఒకరి కళ్లలోకి ఒకరు చూడటంకాదు వాళ్ల ప్రేమ, ఒకరి హృదయాన్ని మరియొకరు తడిమి చూసుకునేవారు. అయినా ఎవరి హద్దులలో వారు ఉండేవారు. ఇద్దరూ ఇంకా తమ భావాలను బయటపెట్టలేదు. వారి మధ్యన ఉన్నది ఆకర్షణ కాదు, ఆరాధన, అనురాగం అని ఇంట్లోని మిగతా వారికి అర్థమయ్యింది.

అమలకు వాళ్ల బావతో పెళ్లి కుదిరింది. మౌనిక అత్తయ్య మామయ్యలు కూడా అమెరికాలోనే ఉండటంతో, పిట్స్‌బర్గ్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో శ్రావణమాసంలో పెళ్లి చేశారు. ఆ పెళ్లిలో మౌనిక తండ్రికి సొంత కొడుకులాగా, వెనకవెనకనే నిలబడి పనులన్నింటిని చక్కపెట్టాడు శ్రీకాంత్. మౌనిక బంధువులందరికి శ్రీకాంత్ అంటే సదభిప్రాయం ఏర్పడి, చాలా ఇష్టమైన వ్యక్తి అయ్యాడు.

పెళ్లి తరువాత అమల తన బావ ఉద్యోగం చేసే రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ పెట్టుకుని వెళ్లిపోయింది. అదిమొదలు మౌనిక, శ్రీకాంత్‌తో ఫోనులో మాట్లాడసాగింది.

ఓ శెలవరోజున తనను, "ట్యూలిప్ తోటలకు తీసుకెళ్లండి," అని అడిగింది మౌనిక.

"అలాగే వెడదాం! అమ్మానాన్నలను కూడా తయారుగా ఉండమను," అని చెప్పాడు శ్రీకాంత్.

ఎప్పుడూ సాహిత్యంలో ఒక్కో క్యారెక్టర్ పట్టుకుని చర్చించుకోవటంతోనే సాయంత్రాలన్ని గడిపేసే వారి ప్రవర్తనను గమనిస్తున్న మౌనిక తల్లిదండ్రులు, వాళ్లిద్దరినే వెళ్లమని చెప్పారు. ఒంటరిగా ఆడపిల్లను పంపిస్తున్నామనే భయమేమి కలగలేదు వారికి.

ఆరోజు శ్రీకాంత్ వచ్చేటప్పటికి తెల్లని వస్త్రాలతో దేవ కన్యలా మెరిసిపోతోంది మౌనిక. 'తోటలోని కొలనులో విరిసిన తెల్ల కలువలా ఉంది,' అనుకుంటూ తన మనసులో విరిసిన భావనకు అక్షరరూపం ఇచ్చాడు శ్రీకాంత్. ఇద్దరు, మౌనిక తల్లిదండ్రులకు బైబై చెప్పి బయలుదేరారు.

ట్యూలిప్ తోటలలో అన్ని మూలలను కలియతిరుగుతూ ఆ ప్రకృతి దృశ్యాలను తమ కెమెరాలలో బంధించారు. ఆ తోటలో పూలమధ్య వనకన్యలా ఉన్న మౌనిక, అలవోకగా ఓ కవితా మాలికతో శ్రీకాంతుని బంధించింది

"ఉదయించే భానుని కిరణానివి నీవు, వికసించే కమలాన్ని నేను, వంశీమోహనుడవు నీవైతే, నీ రాగఝురిలో మైమరిచే రాధను నేను, ఆలంబన నీవైతే, అశాలతను నేను, కరుణా సముద్రుడవు నీవు, కన్నీటి పడవలో నేను, అనంతమూర్తివి నీవు, అల్పజీవికను నేను, ప్రేమైక జీవివి నీవు నీ ఆత్మస్వరూపాన్ని నేను," అని పాడుతూ తన్మయత్వంలో ఉంది మౌనిక.

"నీ కవితాగానానికి నాదో చిన్న బహుమానం," అంటూ ఆమె వేలికి ఉంగరం తొడిగాడు శ్రీకాంత్.

అలా ఎంతసేపు ప్రకృతితో మమేకమైపోయారో వారికే తెలియలేదు. పార్లర్‌లో ఐస్‌క్రీం తిన్న తరువాత మౌనికను ఇంటి దగ్గర డ్రాప్ చేసాడు శ్రీకాంత్.

ఆ రాత్రి భోజనాలదగ్గర తన వేలికి ఉన్న ఉంగరాన్ని

చూపించి విషయం తల్లికి చెప్పింది మౌనిక. పక్కనే ఉన్న తండ్రి నిశ్శబ్దంగా అంతా విన్నాడు. అమ్మాయి నిర్ణయంలో తప్పు లేదనిపించింది ఆయనకు.

అక్కడ శ్రీకాంత్ కూడా తన తల్లితండ్రులకు మనసును విప్పి చెప్పి, తోటలో తీసిన మౌనిక ఫొటోలను, వీడియోలను పంపాడు.

"చాలా మంచి పని చేశావురా శ్రీ! మాకు శ్రమ తగ్గించావు. అమ్మాయి చూడచక్కగా ఉంది. 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా ఉంది మీ జంట. శభాష్!" అన్నాడు మధుకర్.

తన తమ్ముడి కూతురితో శ్రీకాంత్ పెళ్లి చేయాలనుకున్న రజనికి ఇదంతా నచ్చలేదు. అందుకే చాలాసేపు మౌనంగానే ఉంది. తాను కాదన్నా ఈ పెళ్లి ఆగదని అర్థమైన ఆమె, "సరే, సాధ్యమైనంత తొందరలో ముహూర్తాలు చూస్తాం. మీరు ఓ నెల ఇక్కడ ఉండేలా రండి. పెళ్లి వేడుకలన్నీ ఇక్కడే జరుగుతాయి. మన బంధుబలగం అంతా ఇక్కడే ఉన్నారుగా," అంది.

జరిగిన సంగతులన్నింటినీ మౌనికకు ఫోనులో చెప్పాడు శ్రీకాంత్. మౌనిక ద్వారా విషయం తెలుసుకుని, "పెద్ద పిల్ల అమల పెళ్లి ఇక్కడే చేసాం. ఇప్పుడు ఇండియాలో పెళ్లి చేయాల్సి వస్తోంది. మధుకర్‌గారికి ఒక్కగానొక్క కొడుకాయే. బంధువులు, స్నేహితులందరితో అంగరంగ వైభోగంగా శ్రీకాంత్ పెళ్లి చేయాలని ఉందేమో వారికి? అలాగే మనమే ఇండియా వెళ్లి పెళ్లితంతు పూర్తి చేద్దాం," అనుకున్నారు మౌనిక తల్లితండ్రులు.

పెళ్లికి ఇంకా నాలుగు నెలల టైం ఉంది. ఓసారి అమల వాళ్ల దగ్గరకు వెళ్లి, పిల్ల ఎలా వుందో చూసొద్దాం అనుకొని మౌనికతో పాటు బయలుదేరి వెళ్లారు. ఓ రెండు వారాలలో తిరిగి వస్తామని శ్రీకాంత్‌కు ఫోనులో చెప్పింది మౌనిక.

ఈరోజు, 'మౌనికావాళ్లు తిరిగి వస్తారు, వెళ్లి కలవాలి,' అనుకొంటూ ఆఫీసు పనిలో బిజీగా ఉన్నాడు శ్రీకాంత్. ఇంతలో సెల్ మోగటంతో, తెలియని నెంబర్ నుండి వచ్చిన, ఆ కాల్ 'ఎవరు చేశారబ్బా?' అని రిప్లయి బటన్ నొక్కాడు.

"మీరు అర్జంట్‌గా మా హాస్పటల్‌కు రావాలండి. కార్ యాక్సిడెంట్ కేస్. పేషంట్ దగ్గర ఉన్న ఫోనులో మీ నుండి వచ్చిన కాల్ ఉండటంతో మీకు చేస్తున్నాం," అని సమాచారం వచ్చింది.

ఆఫీసులో పర్మిషన్ తీసుకుని హాస్పటల్‌కు హుటాహుటిన వెళ్లాడు శ్రీకాంత్. అప్పటికే అమల, ఆమె భర్త వచ్చి ఉన్నారక్కడ.

"శ్రీకాంత్ ఎంత దారుణం జరిగిపోయిందో చూడు? ఇంకా సేపట్లో ఇంటికి చేరుకునేవారు. ఇంతలో ఈ ఘోరం జరిగిపోయింది. ఇప్పుడు చెల్లి, నేను అమ్మానాన్నలను పోగొట్టుకుని అనాథలమైపోయాం. మౌనిక... దానికి దెబ్బలు బాగా తగిలాయి. స్పృహలో లేదు," అంటూ బావురుమంది అమల.

శ్రీకాంత్ డ్యూటీ డాక్టర్‌ను కలసి మాట్లాడాడు. "మౌనికకు శరీరమంతా దెబ్బతింది. రెండురోజులు ఆగితేగానీ అమ్మాయి పరిస్థితిని చెప్పలేం," అన్నాడు డాక్టర్.

బరువెక్కిన గుండెతో, మరణించినవారికి అంతిమ సంస్కారాలు నిర్వహించటంలో అమల భర్తకు చేదోడువాదోడుగా నిలచాడు శ్రీకాంత్.

కొన్ని ఆపరేషన్స్ చేసిన తరువాత, 'మౌనిక ప్రాణానికి ముప్పులేదు,' అన్నారు డాక్టర్లు. 'రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. అందువల్ల ఆవిడ ఇకపై వీల్‌చైర్‌కే పరిమిత మవ్వాల్సి ఉంటుంది. సంసారజీవితానికి పనికిరాదు. ఆమెను ఇంకా అయిదారు నెలలు చంటిపిల్లలా ఎల్లవేళలా చూసుకోవాలి. ఈ స్థితిలో ఉన్న ఈమెను ఎవరు చూసుకుంటారు?" అని అడిగాడు డాక్టర్.

ఆయనడిగిన ప్రశ్నలకు 'మౌనిక దగ్గర నేనుంటాను' అని చెప్పలేకపోయింది అమల. భర్తను సంప్రదించాలని బయట కొచ్చింది. "మీతో మౌనిక విషయం మాట్లాడాలి బావా," అంటూ డాక్టర్ చెప్పిన సంగతులను చెప్పింది.

"మనం ఇద్దరం జాబ్‌లకు వెళ్లాలి కదా! ఓ హెల్పర్ దొరికితే మన దగ్గరకు తీసుకెళ్లవచ్చు. ఆలోచిద్దాంలే. కంగారుపడకు," అన్నాడు అమల భర్త.

పక్కనే ఛెయిర్‌లో కూర్చుని అమల చెపుతున్న మాటలను వింటున్న శ్రీకాంత్‌కు ట్యూలిప్ తోటలో మౌనిక పాడిన 'ఆలంబన నీవైతే, అశాలతను నేను, కరుణాసముద్రుడవు నీవు, కన్నీటి పడవలో నేను' అన్న పదాలు గుర్తుకువచ్చి దాని భావం ఒక్కసారిగా మనసులో మెదలి తన కర్తవ్యాన్ని తెలిపింది.

'ఇది నా ప్రేమకు సిసలైన అగ్నిపరీక్ష. ఇందులో నేను ఓడిపోకూడదు. నా పవిత్రమైన, నిర్మలమైన ప్రేమతో మౌనికకు నా హృదయాన్నే నందనవనంగా మలుస్తాను,' అనుకుంటూ బయట కెళ్లాడు. సాయంత్రం పూలదండలతో తిరిగి వచ్చాడు.

అమలతో చెప్పి, సాటి పేషంట్లే సాక్షులుకాగా, నర్స్‌ల కదలికలే బాజాభజంత్రీలుగా, డాక్టర్ల సూచనలు వేదమంత్రాలుగా, తనకు గుడిలో పూజారిగారిచ్చిన పసుపుతాడును మౌనిక మెళ్లో మూడు ముళ్లేశాడు. అప్పటివరకు అచేతనంగా ఉన్న మౌనిక అంతరంగమే స్పందించిందో ఏమో, పెదవులపై చిరునవ్వొకటి వచ్చింది.

శ్రీకాంత్‌తో, "ఇది కలా? నిజమా? నాకు ఓ కంట కన్నీరు, మరోకంట పన్నీరు వస్తున్నాయి. నీవు చేసినపని పదుగురు మెచ్చేదే అయినా, మీ పెద్దలొప్పుకోరు. ఎందుకింత సాహసానికి ఒడిగట్టావు? మౌనిక జీవితాంతం తోడునీడగా నిలవగలవా? లేక ఇది క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయమా?" అంది అమల.

తన చిరునవ్వునే సమాధానంగా ఇచ్చి, అందరికి స్వీట్స్ పంచాడు శ్రీకాంత్. తండ్రికి ఫోనులో పరిస్థితులను వివరిస్తూ, "మౌనిక అనాథ కాదు. ఏరోజైతే ఆమె వేలికి ఉంగరం తొడిగానో, ఆ రోజు నుండి నా మనస్సాక్షిగా ఆమే నా భార్య. నేను ప్రేమించిన అమ్మాయి వేరొకరి దయపై జీవించాల్సిన స్థితిలో ఉండకూడదనే స్వార్థంతోనే ఈరోజు ఈ పెళ్లి చేసుకున్నాను. నేచేసిన ఈ పనికి అమ్మకు నాపై బాగా కోపం వస్తుంది. మీరు నచ్చచెప్పండి," అన్నాడు శ్రీకాంత్.

అలా శ్రీకాంత్ కొత్త కాపురం మౌనిక ఇంటిలో మొదలయ్యింది. ఒక 'డే మెయిడ్'ని ఏర్పాటుచేసి తాను ఉద్యోగానికి వెళ్లేలా వీలు కల్పించుకున్నాడు. వీలైతే రమ్మనమని అమ్మానాన్నలకు చెప్పాడు.

"నేను రానుగాక రాను. నీవేమైనా నా మాట విన్నావా?" అని పలవరిస్తున్న రజనిని భుజం పట్టుకు లేపి కూర్చోపెట్టి, "కాసిని మంచినీళ్లు తాగు. ఎన్నిసార్లు 'శ్రీ'ను గురించిన కలలు కంటావు. పేగుబంధం ఎక్కడికి పోతుంది. మనసులో వాడిపై అంత ప్రేమ పెట్టుకుని, బయటకు మాత్రం వాడిని సాధిస్తున్నాననుకుంటావు. తెల్లవారాక వాడితో మాట్లాడు. ప్రస్తుతం హాయిగా నిద్రపో," అంటూ రజని మెడ వరకుకి దుప్పటి కప్పాడు మధుకర్.

ఇది జరిగిన ఆరునెలలకు మధుకర్‌కు ఓ వీడియో పంపాడు ఆదిత్య. "అంకుల్ ఈ వీడియోను ఆంటీకు చూపించండి," అని చెప్పాడు.

అమెరికాలోని ఓ యూత్‌క్లబ్ వాళ్ళు ఏర్పాటుచేసిన ఫ్రెండ్స్ మీట్ పార్టీ అది. "వినోద కాలక్షేపాలలో భాగంగా ఈరోజు మనం ఓ ప్రేమజంటను ఎన్నుకోవాలి. అందువల్ల ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న వారు తమ తమ అనుభవాలను అందరితో పంచుకుంటే న్యాయనిర్ణేతలు వారిలో నుండి ఒక ఉత్తమ ప్రేమజంటను ఎంపిక చేస్తారు," అని ప్రకటించారు నిర్వాహకులు. కొన్ని జంటల పరిచయాలయ్యాక, శ్రీకాంత్, మౌనికల ఛాన్స్ వచ్చింది.

"నాకు మౌనిక అంటే ఆరాధన, ఆమె అంతఃసౌందర్యం, నిర్మలమైన మనసును చూసి ప్రేమించాను. విధివశాత్తు ఆమెకు యాక్సిడెంట్ అయ్యింది. అయినా ఆమెపై జాలితో కాకుండా, కలసిన మా అభిరుచులు, మనసుల విలువల ప్రకారం ఆమెకు సుఖంలోనైనా, కష్టంలోనైనా తోడు నిలుస్తాననే భావనతోనే ఓ రోజు ఆమె వేలికి ఉంగరం తొడిగాను. చిన్నతనంలో మా అమ్మ నేర్పిన రామాయణంలోని సీతారాములే నాకు ఆదర్శం.

"భర్త అడవికి వెళ్లాల్సి వస్తే తాను కూడా రాజభోగాలను వదలి నారచీరలు కట్టి రాముని అనుసరించింది సీత. అదే సీతను రావణుడు అపహరిస్తే, రాక్షస సంహారంచేసి తిరిగి చేపట్టాడు రాముడు. వారి నడవడికలే శిరోధార్యమని నమ్మిన నేను, మౌనికకు వచ్చిన కష్టంలో, ఆమెను వదిలి ఎలా వెళ్లగలను. అందుకే జీవితాంతం ఆమెను ఆ భగవంతుడు నాకు ఇచ్చిన అపురూప కానుకగానే చూసుకుంటాను," అన్నాడు శ్రీకాంత్.

ఇక మౌనిక తన అనుభవాన్ని చెపుతూ, "నాలాంటి వ్యక్తికి అన్ని పనుల గురించి జీవితాంతం ఒకరిపై అధారపడటం అంటే అది అత్మహత్యాసదృశ్యమే. హాస్పటల్‌లో స్పృహలేకుండా ఉన్న నన్ను మంచి మనసుతో, నైతిక విలువలకు ప్రాధాన్యమిస్తూ, నే తోడునీడగా ఉన్నంత కాలం నీవు అనాధవు కాదు అని జీవితంపై కొత్త ఆశలను రేకెత్తించిన ఆదర్శమూర్తి నా శ్రీకాంత్.

"నేను సంసారజీవితానికి పనికిరానని తెలిసినా అతని నిర్ణయంలో మార్పు రాలేదు. నను ఓ చంటిపిల్లలా బుజ్జగిస్తూ, లాలిస్తూ, తను ఆఫీసుకెళ్లిన సమయంలో నా అవసరాల గురించి ఆయాను ఏర్పాటుచేశాడు.

"నాపై ఆకాశమంత ప్రేమను చూపే ఆవ్యక్తికి ఏమివ్వనూ, ఇంకేమివ్వనూ, నా మనసే తనదైతే ఏమివ్వను. నా మౌన ఆరాధనా సుమాలు తప్ప," అంటున్న మౌనిక గొంతు బాధతో మరి పలకలేక పోయింది.

నిర్వాహకులు, శ్రీకాంత్ జంటనే ఆ ఏటి ఉత్తమజంటగా సత్కరించారు. "వీరి నుండి ఎన్నో విషయాలలో యువత స్ఫూర్తిని పొందాలి. బాహ్య సౌందర్యానికన్నా అంతఃసౌందర్యానికి ఉన్న విలువను గుర్తెరగాలి. ప్రేమ వివాహాలు విఫలం కావటంలో, పెద్దల వ్యతిరేకత కారణంగా చెపుతారుగానీ, ప్రేమికుల మనోనిబ్బరం ముందు మిగిలిన విషయాలు అడ్డుగోడలు కావనే విషయం శ్రీకాంత్ ఋజువు చేశాడు.

"తన కొడుకును వివేకానందుని మార్గాన నడిపిన శ్రీకాంత్ తల్లి, తన కుమారునికి వెన్నెముకగా నిలచింది. బాహ్యంగా కుమారుని పనికి సమ్మతిని తెలియజేయకపోయినా, శ్రీకాంత్ మనోబలానికి కారణం మాత్రం అతని మాతృమూర్తే. శ్రీకాంత్, మౌనికల ప్రేమగుర్తుగా ఈ పుస్తకాల సెట్‌ను, స్వయంచోదిత వీల్‌ఛైర్‌ను కానుకగా అందిస్తున్నాం," అంటూ పార్టీను ముగించారు.

వీడియోను చూసిన రజని, "ఏమండి మనం పిల్లల దగ్గరకు వెడదామండి. శ్రీకాంత్‌కు ఇష్టమైన పిండివంటలు, అమ్మాయికి నగలు, బట్టలు అన్నీ తీసుకెడదాం. పరాయిదేశంలో కూడా తన నడవడిక వల్ల, నాబిడ్డ ఎంతగా పేరు తెచ్చుకుంటున్నాడో! అటువంటి వాడిని ఇన్నాళ్లుగా అలక్ష్యం చేశాను," అంది.

"హమ్మయ్యా! 'శ్రీ' పై నీకోపం పోయిందా! అలాగే మనం వాడి దగ్గరకు వెడదాం," అన్నాడు మధుకర్.

కొడుకు చేసిన గొప్ప పనికి పుత్రోత్సాహంతో ఆ దంపతుల హృదయాలు వెన్నెల జలపాతాలయ్యాయి. ✽



# గుండెలోని గువ్వలు

**అరవిందా రావు**

గుండెలోని బాధలన్నీ
గూళ్లుకట్టి కూర్చున్నాయి
గూళ్లలోని బాధలన్నీ
గువ్వలుగా మారాయి

వాటికి ఎగరాలని ఆశ
ఎగిరిపోవాలని ఆశ
ఎగరలేమనే నిరాశ
రెక్కలున్న గువ్వలే కాని
ఎగరలేని గువ్వలు ఇవి
గూడు దాటలేని గువ్వలివి

ఓ గూటిలో ఒక బాధ
ఓ గూటిలో ఒక గాథ
ఓ గూటిలో ఒక వ్యథ

కొన్ని రాత్రులు నిదురిస్తాయ్
కొన్ని రాత్రులు కుదిపేస్తాయ్
కొన్ని రాత్రులు వాటి మౌనం
కొన్ని రాత్రులు వాటి దైన్యం

లోకం వినలేని రోదన ఇది
లోకం వినగూడని శోకం ఇది
తలుపుల్లేని గూళ్లు ఇవి
అయినా
ఎగరలేని గువ్వలు ఇవి!!!

# An Open Letter From A Parent

*Anonymous*

My brother was born when I was two and a half years old.

I don't remember it now but my parents have always said that I reacted very badly towards his birth. I even attempted to harm the newborn by throwing my toy cars at him. I cried constantly, sometimes for a whole day and made a big fuss whenever my mother held him or fed him.

Now I wonder why. Was I jealous because he was getting all the attention? Or was I sad because I was not getting the attention that I used to get? Was it possible at that age to experience such emotive feelings?

For a child it can be hard to express feelings. For parents, of course, this can be a challenging and frustrating time.

In most children, psychological and emotional needs are so great, yet they are not capable of expressing their innermost thoughts. In this situation, how a parent can/how can a parent understand a child's mental state and give support?

Now, as a parent myself, I think the only help parents can give, when faced with issues like this, is to take their child's feelings seriously and remind their son or daughter often that they are loved and are very special. Speak to them about the positive aspects of their character and encourage them to focus on their strengths so that the child will develop compassion, resilience, confidence and self-worth.

Every child is different and their needs are different.

I can only give my experience as an example. As a toddler I was boisterous, talkative and sometimes naughty. At school, I felt different, became anxious and did not fit in. To make things worse, I was bullied constantly. I didn't know how to cope. As I struggled with my emotions, things went downhill. I became mute and withdrawn. I was terrified to say a word to anyone at school in case I would get ridiculed. When my teachers asked questions, even though I knew the answers, I didn't answer. For that I was constantly picked on by one of the teachers which made the situation worse, more complicated and miserable for me. I hated myself. I wished I hadn't been born, to the extent that I wanted to end my life.

My parents were unaware of any of this. They were busy in their own world with their high-flying jobs, social commitments, etcetera. They didn't have much time for me. Even when I needed them, they were not available. I struggled mentally, not knowing how to work through my problems. I lost interest in all the things that I used to enjoy. I didn't participate in school activities or outings at all. On the surface I might have appeared quiet and calm and dumb but inside I had explosions of anger like a volcano and floods of distress like lava. My stomach felt knotted and I felt nauseous constantly. Never relaxed. If I had a physical injury, I would put a plaster over it but what could I put on an emotional injury? Where could I find a plaster for the emotions?

Now, as a new parent, I look at my child and I am overwhelmed with love. I want to protect and

cherish this innocent and vulnerable tiny human being. I want no harm, mental or physical, to come to him. In order to understand my child, I shall need to spend time with him. Of course, my wife and I are busy working hard to provide for the family but I know it is important to spend quality time with our child. I have to be determined and make sure I am there for him. 'We must try to have regular family meals,' I said to my wife. Meal times help not only physical development but also emotional. If we don't make time to spend with our child now, before we know it he will be grown up and leaving home. We must make time to build strong relationships with our children.

I have, therefore, made myself some promises, like:

If my child fails a test, I shouldn't get upset or angry but talk to him and understand his feelings about the situation. However small his problem may seem, I shouldn't take it lightly and brush it under the carpet.

My childhood experience has not only happened to me. I have seen many children suffer mental trauma for many reasons, such as being unable to get good grades, being betrayed by friends, not being good at sports. To be scolded by a teacher in front of the whole class can be heartbreaking and humiliating for a child.

Every now and then, I shall encourage my child to write a letter of love to himself. This letter will celebrate his positive qualities and traits. Writing a diary could help to record his thoughts and feelings. Identifying the emotions is crucial.

Instead of just saying insignificant dry words like okay or good, I must develop my use of language in order to describe accurately my emotions. Perhaps that may enable my child to express his feelings also.

When I was fifteen, one day my mother was late coming home from work. My younger sister was complaining that she was hungry. Suddenly I thought, why did we have to wait for her to come home and cook? Why can't I cook? I went into the kitchen and managed to put a meal together. I still remember how happy my mother was. She appreciated my efforts so much and thanked me profusely for thinking and taking the responsibility. From then on, I developed an interest in cooking. It helped me to gain some self-confidence. So, this is a sign that I must express my genuine appreciation frequently for the good things my son does.

For obvious reasons, I didn't do well at A-Levels. In fact, my grades were not as good as my parents had expected. I was disappointed, not for the grades but for not fulfilling my parents' wishes. They wanted me to become a doctor. Ashamed and embarrassed, I felt so down. I wanted to kill myself. I even stopped talking to my parents.

Then one night, I received a letter by post. I was surprised to see that it was from my Dad. He wrote, saying: It's not the end of the world. Please do not give up. Keep trying. He would always be there to support me no matter what. Even now, that letter means so much to me! My dad might not have noticed an immediate change in me but after seeing the letter, something had changed in me. Things didn't change right away but at least I came to know that he would be there for me. I knew my parents loved me unconditionally.

Most of the time, it was impossible for me to convey my heartfelt emotions face to face, so I carried on writing letters instead to release my pent up emotions; to my parents, to my brother, to my classmates and teachers and even to the bullies. I never sent them out but I kept them in a box, hidden under my bed. It helped.

When I first held my newborn, I was over the moon. I felt it was a blessing, a gift from the Gods. I know there will be challenges along the journey of parenting but I must promise myself to remember this exhilarating moment of pleasure and wonder. It will probably be easy to forget these precious moments, especially if my child becomes rebellious, angry, stubborn or disrespectful. But I just pray, I/shall never forget this sense of marvel. I have made a promise to myself to be there for my child, to listen to him, to connect with him. I know from experience, it is communication that matters most.

So please, may I make a request to all parents to invest time to build up and strengthen the most precious of relationships with your children.

Thank you.

Youth Section



# A Gothic Story

*Sophia Anya Macherla*

"Beep, beep, beep, beep" I woke with a jolt, tempted to slam the snooze button on my alarm clock. I hadn't slept a wink these past few days, not with the absurd noises that I could have sworn were coming from Grandma's room. Lazily I got out of bed and reached for my dressing gown. As I did so, I could hear a muffled voice, which sounded like my mother's. Swiftly I put on my slippers and headed to where the voices and faint cries were coming from – which was my Grandma's room. Upon entering the lonely room, my mother, who was sobbing quietly to herself, was holding the frail hands of my Grandma. Instantaneously I knew Grandma was ill. Overwhelmed and anxious, uneasy and curious, I dragged my jelly – like legs towards Grandma's bed and comfortingly put my arms around her. Quietly Mother left the room not wanting to wake the pale old lady. I could hear her talking to Father about how the doctor had said she had seen something startling and at such an old age she was not likely to live any longer. Tears welled up in my eyes as I saw my Grandma lying on the bed in utter shock. After all I had such a close bond with her and wanted to make more precious memories. Waking up, she raised her head and put out her shaky hand in it was a rather small purple box.

"Open it when you hear the voice, and only when you hear the voice". She said faintly.

Before I could ask any more questions Grandma fell unconscious and flopped down and that's when I knew my idea of creating new memories had gone down the drain.

It was a crisp autumn morning and the daylight was seeping through my curtains filling my room with brightness. Despite the weather I was feeling blue and empty. Once again, I hadn't got any sleep, I thought that now Grandma had gone it would be easier as it may have been her making the peculiar noises, however this time it sounded like it was coming from my own bedroom. I brushed the thought away and climbed out of my bed without rushing. Now that Grandma's presence was gone the house seemed lonely. I was lonely. Each morning, normally, I would bring up Grandma's breakfast (cornflakes and an orange and mango smoothie) after she'd eaten, we'd talk for hours on end and she would always tell me about how ghosts were real, but I was old enough to figure out they most certainly were not. When Mother nagged me to do my schoolwork, Grandma would always calm her down and insist I could stay for a while. Although, I treasured the memories they were simply just not there anymore. My thoughts travelled around in circles but always came back to when Grandma had given me the small purple box. I still remember her exact words: "open it when you hear the voice, and only when you hear the voice". The words played in my mind like a broken record. Over and over again. Surely Grandma was out of her mind. What voice am I supposed to listen out for? One night the thought of opening the small, purple box crept up on me, however the least I could do was keep the promise I had made and although she may have been talking nonsense, I trusted her. I always have and I always will. I may as well wait until I supposedly heard 'the voice'.

"Lauren, come down for dinner". My Mother's

voice called. Although I wasn't at all hungry, I decided to go down as after all Mother and Father were upset about Grandma's death, and the last thing I wanted them doing was worrying about me not eating. On the table lay three nicely polished plates, it hurt that Grandma was not joining us. This was my first dinner without her. It was rather awkward, Father tried asking me about my day, but I just replied "good" as I didn't really want to start a conversation. Grandma would always lift the spirits and keep us talking. Feeling upset I asked to be excused from the table and I went upstairs not looking back at my chicken pie. Glumly I got into bed and for the first time I fell straight to sleep. At exactly midnight I awoke to the familiar sound I hear every night, only this time I could hear voices on top of the other noise that I couldn't seem to explain. Louder and Louder. With that I scrambled out of my bed and approached the door. To my surprise there was no one there but the voices were loud, and I could hear them from outside my room. Suddenly I could make out what the voices were saying.

"Grandma is always right; Grandma is always right. Open it, open it". As the voices repeated and grew louder, I became more and more puzzled. Was I in a dream? That's when it suddenly occurred to me that this was what Grandma was on about 'The voice'. Feeling uneasy I went under my bed covers hoping the noises would be blocked out. I couldn't escape. The voices are always with me. I was left with no choice; Nervously I approached the white cabinet, where the purple box lay and reluctantly, I opened the box, not knowing what to expect. Nothing. Nothing was in the box. Slightly relieved, I turned back but out of the corner of my eye I caught a glimpse of an illuminous green light. I couldn't help but look round. Wishing I had never turned around, I was faced to face with what looked like a ghost, but not just any old ghost Grandma's ghost.

"Come to Evelyn Graveyard! Be there by midnight and learn the truth". Whispered the ghost.

And before I could ask anything or say anything Grandma disappeared into the darkness, just like she had done when she was handing me the purple box. She left me speechless and astonished. Evelyn Graveyard was where Grandma had been buried. At the mere thought of returning to the graveyard where Grandma was once buried, gave a chill down my spine. Suddenly, my thoughts were interrupted by Father. "Lauren what are you doing up at this hour?" Whispered Father.

"Umm nothing I couldn't get to sleep ". I replied slightly overwhelmed at the situation I had just experienced.

"Okay well try and get some rest, you don't want to be tired tomorrow". Said Father exhaustedly.

"I certainly don't", I said under my breath.

As I went down for breakfast the next morning, I reassured myself that today wasn't going to be too bad, besides it was only Grandma. She couldn't hurt me, could she? At the back of my mind I was thinking I should tell Mother and Father, but Grandma would probably never respect me again, she's always complaining that me and her never get to talk in private. All day I could not keep focus on my schoolwork, and when I did manage to pick up the pencil and write an answer, it seemed to always be wrong. All my thoughts drifted towards what it would be like entering the sinister Graveyard. Finally, when I was tucked into bed, and when my parents did manage to fall asleep, I snuck out leaving a note on my strewn bed saying I went out on an early run – just in case I wasn't back before morning.

As I hastily ran along the path, excitement rushed through me about supposedly seeing Grandma again and hearing her sweet gentle voice explaining what an earth was going on. Reluctantly, I squeaked open the rather rusty gate, as I did so a jet-black raven squawked a soulless song. The Graveyard gave of a deadly and unwelcoming atmosphere. Just as I was about to turn back, I thought about how desperate Grandma must be. Just as the thought hit me, I carried on the daring journey, so frightened I was surprised I could walk. As my hairs stood on end, I saw the evil shadow of a bat flutter past as if to threaten me and its eyes darted frantically at me, looking hungry. The raven, once again squawked, as if to give me a warning. "Snap". I couldn't hear my heart, and then something or someone touched my shoulder, trembling I bravely turned around my hair spinning in the movement. I wish I hadn't. Gobsmacked, I knew at once I had learnt the truth. I had learnt it the hard way though. I wasn't sure how to express what I had just discovered, but all that came to mind was the game of chess.



# Ira Celebrates Ugadi!

*Harshita Chavali*

Ira woke up with a sense of happiness. It was Ugadi!! Finally, Telugu New Year had arrived at last and Ira was positively brimming with delight. Such an occasion was certainly not to be missed. She rushed down the stairs, her long black hair flowing behind her as her tiny feet touched the brown, smooth, wooden floor. Ira ran down the stairs skipping the last step on purpose, feeling brave as she did so. Her laughter echoed through the living room and looking up she saw her dad towering above her, tying fresh mango leaves to the entrance of the house. He smiled upon her arrival, "Would you like to help me Ira?" he said. "Of course, I would!" she replied enthusiastically as she clambered onto her father's shoulders, she was now taller than everyone! Inhaling the sweet smell of the mango leaves she finished tying them up. She and her father stood back admiring their handiwork.

Ira had finished getting ready and was putting on her new dress that had been sent by her grandmother all the way from India. It was the highlight of the day. The dress was a royal orange colour adorned with golden leaves and flowers, beautifully embroidered on. The skirt reached past her ankles and her bangles jangled delightfully whenever she moved. She truly felt like an Indian Princess.

Running down the stairs again, she was welcomed by the appetizing smell of authentic Telugu cuisine. Ira's mouth watered at the thought of her mother's homemade sweets and her personal favourite, tamarind rice. But her mother was outside meticulously working on rangoli patterns, her hand carefully drawing out beautiful patterns. Ira grinned at her mum and hoped one day she would be able to do it with the same level of patience like her.

The tv was blaring with sound. Ira's father and mother were watching the predictions for the year according to the auspicious Telugu calendar( Panchanga Sravanam ). It showed important dates and days to be remembered.

Another highlight of the day had come, the eating of the Ugadi pachadi . It consisted of: Neem flowers for bitterness, Jaggery for sweetness, Chillies for a kick of spiciness, Tamarind juice for sourness, Salt and Mango for tanginess. Ira stared at the bowl and asked aloud "Why are there so many different flavours?"

"Well you see, the different flavours represent different things in life it shows both how beautiful and unpredictable life can be. Even though challenges come your way, you must be able to overcome them."

Ira nodded in understanding, she felt like an intellect already. Ugadi was really her favourite festival and she was happy to spend it with her family. In the evening they went to a Telugu movie, which Ira enjoyed thoroughly. What a busy day it had been! She woke up the following morning with only one thought in her head. When was the next Ugadi?



## The Great War

*Sahasra Thotakura*

*Within the treacherous trenches,*
*Ransacking rodents lurk around*

*Slithering through slimy sludge*
*Ready to fight the huns*

*Several hearts thump behind*
*Ribcages; life memories flash*

*Before their eyes*
*Tears trickle down cheeks like the*

*Blood streaking around the battlefield*
*The demonic battlefield beckons;*

*Hungry for blood and bone*
*Madmen hunt like hostile hyenas*

*In the jungle*
*For death is yet to come*



## Lockdown

*Kristina Massey*

*Lockdown at home like in a prison*
*One person in the house very lonely*
*Covid 19 -  virus causing so much trouble*
*Kind NHS doing so much*
*Do not go out Do not mix with people*
*One person dying every second*
*Worst year ever what is next*
*No school no play no wonder kids are bored*



## Lockdown

*Eliana Himani Massey*

*A  cage with a lost key*
*A door without a handle*
*A heart with no way to set free*
*A car without a manual*

*Why are we suffering*
*When will this end*
*We are all hoping*
*We have a friend*

*A ray of hope rises*
*A  glimpse of the future uncovers*
*This could end our crisis*
*The vaccine has been discovered*



## My Life in Lockdown

*Neo Kiran Massey*

*My life in lockdown has been a great experience.*
*I enjoyed being at home with my family.*
*Spending time with each other, we became very close*
*I have enjoyed playing games and discovered new things*
*I started writing a book with my grandma on zoom*

*Now, being back at school is really good*
*I loved to see my friends again*
*Now as the vaccine has come*
*Things can go back to normal again*

# Little Heroes - Aneesh & Aadarsh




In May 2020, Aadarsh Arige - 8 years & Aneesh Arige 14 years, took over the cycling challenge to cover 250km in 10 days. They have raised £557.50 for NHS and TAL's charity work for Covid cause.

Aneesh and Aadarsh thought the NHS was doing an amazing job at managing the Coronavirus and they wanted to do their part towards fighting COVID-19, during this uncertain period.

They even donated all their piggy bank money and pocket money. After seeing 100-year-old Captain Tom's inspirational act of walking 100 laps and raising over £32.79 million for the NHS, the brothers decided to fundraise doing what they could, cycling 250km in total in just 10 days.

They have raised £557.50 for NHS and for the people struggling feed their families.



# Mother

*Sidharth P - Srinath*

*You are the torch in the darkness,*
*That we can always trust to save us*
*From the terror of the dark.*
*You are the teacher in the school of life,*
*Who we can always learn from.*
*You are the star*
*In the darkest night.*
*You are the strong woman*
*Amongst a crowd of undecided people.*
*You are the kind, gentle person,*
*Who we wish to be.*
*You are the wife,*
*Who helps her husband*
*When he does not know what to do.*
*You are the person*
*Who never gives up even in the hardest of times.*
*You are the hard-working employee*
*Who works always hard*
*With a picture of her sons on her computer*
*To tell her that she is working for*
*Her most beloved possessions.*
*You are our mother.*
*So have a wonderful day mum!*

# ACHIEVEMENTS



**Siddharth P-Srinath** is a 11 years old boy, who successfully attained a place in prestigious Tiffin Grammar school in Kingston.

He, not only a brilliant student but also shows interest in writing poems. He is a very good guitarist and holds 'Grade 6' from Trinity and now preparing for his Grade 7. Alongside of it, he is also training for vocal and Piano. His great passion is Music and has been a part of many musical ensembles. With his experience, Siddarth takes interest in helping younger kids for their 11+ exams.



**Samhitha** is 13 year old, living with her parents Rao, Jyotsna and her elder sister Sruti in Little Chalfont, Buckinghamshire. Samhitha started learning piano at the age of 4. She is currently preparing for Grade 7 ABRSM exam. Samhitha has also learnt Western violin and completed Grade 6, but piano is her favourite instrument. Now and then she experiments, learns and plays pieces outside the grade curriculum on her own. Recently she won a 3rd place in Chesham music festival from a piece she has completely learnt on her own. Samhitha has been participating in Watford, Ruislip and Northwood music festivals for the past few years and has won many gold, silver and bronze medals.

Samhitha also learns Bharathanatyam dance and Carnatic vocal music. She enjoys playing badminton and is part school badminton squad.

Specialists in
**INDIAN AND SRILANKAN GROCERIES**

# SAKTHI
## Cash & Carry

639-643 Cranbrook Road,
Ilford Gants Hill, IG2 6SX
Phone: 020 3876 7999

























All kinds of Lentils,
Rice & Masalas

**For All range of Groceries, Fish and Vegetables**

# SUBHODAYAM
Infra (OPC) Private Limited

## INVESTMENT OPPORTUNITY
### IN RESIDENTIAL PLOTS



**RAJAHMUNDRY**

G-1, NIHARIKA APARTMENT,
NEAR TTD KALYANAMANDAPAM,
DANAVAIPET, RAJAMAHENDRAVARAM,
A.P., INDIA-533103.



**VISAKHAPATNAM**

#43-7/13, 2ND FLOOR, SAMPADA GALAXY,
BALAYYA SASTRY LAYOUT, WARD 11,
VISAKHAPATNAM,
A.P., INDIA-530013



**TIRUPATHI**

#401, VIGHNESH TOWERS,
LEELAMAHAL CENTER,
TIRUPATHI,
CHITTOOR DISTRICT, A.P., INDIA-517 501



**HYDERABAD**

FLAT NO 401, SRINILAYAM APARTMENTS,
KALVARY TEMPLE ROAD,
NEAR MIYAPUR METRO STATION, MIYAPUR,
HYDERABAD - 500072 TELANGANA